# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

# DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 29, 2016

## TUESDAY, 29th MARCH, 2016

14వ శాసన సభ 7 వ సమావేశం, వాల్యూం– 13 నంబరు–3

**14TH L.A. 7 – SESSION, VOL— 13 NO.-3**

శక సంవత్సరం–1937, ఫాల్గుణ –21

**21-Pharlguna, 1937 – S.E.**

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు– 500 004.

**LEGISLATURE SECRETARIAT**

**PUBLIC GARDENS, NAMPALLY**

**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కారదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>శ్రీమతి డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**(14వ శాసన సభ)**

**(ఏడవ సమావేశము : పద్నాల్గవ రోజు)**

**మంగళవారం, మార్చి 29, 2016**

**సభ ఉ.గం.9.00 ని. లకు ప్రారంభమైనది**

**(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)**

--------------

# విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00 ని.) | ..... | 5 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 5–48 |
| 3. | సభముందు ఉంచిన పత్రములు | ..... | 48–49 |
| 4 | సభకు ఆర్థిక పద్దులు సమర్పణ | ..... | 49–50 |
| 5. | శూన్య గంట (జీరో అవర్) | ..... | 50–63 |
| 6. | పిటిషన్స్ | ..... | 63–64 |
| 7. | డిమాండ్స్‌పై చర్చ మరియు సభ ఆమోదం | ..... | 64–120 |
| 8. | అనౌన్స్‌మెంట్ (స్వర్గీయ ఎన్.టి.రామారావుగారి అసెంబ్లీ ప్రసంగాల పుస్తకం విడుదుల గురించి) | ..... | 120 |
| 9. | పట్టిసీమ ఎత్తిపోతల పథకంపై ముఖ్యమంత్రిగారిచే ప్రకటన మరియు సభ కార్యక్రమం | ..... | 121–146 |
| 10. | డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి 125వ జయంతి సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారి తీర్మానం | ...... | 146–177 |
| 11. | 'బాహుబలి' మరియు 'కంచె' తెలుగు చలనచిత్రాలు ఉత్తమ చిత్రాలుగా ఎంపిక కావడంపై ముఖ్యమంత్రి గారిచే అభినందన తీర్మాన ప్రవేశం. | ..... | 177–179 |
| 12. | సభ వాయిదా (సా.గం.5.22 ని.) | ..... | 179 |


## అనుబంధం


I) కోత ప్రతిపాదనలు సభకు సమర్పణ(156-158)

II) కోత ప్రతిపాదనల ఓటింగ్–తిరస్కృతి(87–158)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

హైదరాబాద్

**మంగళవారం, 29వ తేది మార్చి, 2016**

* * *

**(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

* * *

MR SPEAKER: Now, the Question Hour. Question No: 2192 (131) is postponed at the request of the Member. Question No. 2222 (132) Minister for Backward Classes Welfare.

ప్రశ్న నెంబర్: 2222 (132) సర్వశ్రీ కోన రఘుపతి, రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన (ఆర్థిక శాఖ మంత్రి గారు) వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి గారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ఉన్నత కులాలలోని పేదవారికి మద్దతునివ్వడానికి ప్రభుత్వం ఏవైనా ప్రత్యేక పథకాలను చేపట్టడమయిందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

<u>వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ (శ్రీ కొల్లు రవీంద్ర,మచిలీపట్నం) :</u>

అ) అవునండి.

ఆ) ఉన్నత కులాలలోని పేదవారికి మద్దతుగా అమలు చేయబడుతున్న పథకాలు ఈక్రింది విధంగా ఉన్నాయి.

1. వెనుకబడిన తరగతుల ప్రీ-మెట్రిక్ హాస్టళ్లలో ఇబిసిలకు 6 శాతం చొప్పున ప్రవేశాలను సమకూర్చడమవుతున్నది.

2. వెనుకబడిన తరగతుల నైవాసిక పాఠశాలలో ఇబిసిలకు 2 శాతం చొప్పున ప్రవేశాలు.

3. సంతృప్తికర స్థాయి ప్రాతిపదికన ఇబిసి విద్యార్థులకు బోధనారుసుం తిరిగి చెల్లింపు.

4. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమం అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమం అభివృద్ధి సంస్థ ద్వారా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలవారికి ఆర్థిక సహాయాన్ని సమకూర్చడమవుతున్నది.

5. ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమ సంస్థ లిమిటెడ్‌ను ఏర్పాటు చేయడమయింది. విద్య పోటి పరీక్షల కోసం కోచింగు, నైపుణాభివృద్ధి మొదలగు అంశాలలో వివిధ సంక్షేమ పథకాలను అమలు పర్చడమవుతున్నది.

అలాగే, ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ లిమిటెడ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. విద్య మరియు పోటీ పరీక్షల కోసం కోచింగ్, నైపుణ్యాభివృద్ధి మొదలగు అంశాల్లో వివిధ సంక్షేమ పథకాలను అమలుచేయడం జరుగుతుంది.

* * *

శ్రీ కోన రఘుపతి (బాపట్ల): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు అందరికి కూడా తెలిసిన విషయమే. రాజకీయంగా కూడా అనేక సందర్భాల్లో మనమందం కూడా ఎదుర్కొంటున్నటువంటి ఒక సమస్య. రిజర్వేషన్స్ పెట్టి చాలా కాలమైనా, దాన్ని ఇంకా కొనసాగిస్తున్నటువంటి పరిస్థితుల్లో చాలా సెక్షన్స్ నుంచి మనం అనేక సందర్భాల్లో అనేక ప్రశ్నలను ఎదుర్కొనవల్సిన పరిస్థితి వస్తోంది. పేరుకైతే ఓ.సి.లుగా ఉంటూ, ఓ.సి.లుగా ఉన్నటువంటి ఈ జాతుల్లో కూడా ఆర్థికంగా వెనుకబడి సతమతమవుతున్నటువంటి వాళ్లు ఎంతో మంది ఉన్నారు. ఈ రోజున కాపు సామాజిక వర్గం గురించి మాట్లాడినా లేకపోతే బ్రాహ్మణ సామాజిక వర్గం గురించి మాట్లాడినా, వీళ్లిద్దరే కాదు ఇంకా చాలా వర్గాలు ఓ.సి.ల్లో ఉన్నారు. ప్రతిచోట ఇదే ప్రశ్న ఉత్పన్నమవుతున్నటువంటి క్రమంలో ప్రభుత్వం గానీ, రాజకీయ పార్టీలు గానీ, అందరం కూర్చొని ఆయా వర్గాల్లో ఆర్థిక అసమానతలేవైతే ఉన్నాయో కులాలకతీతంగా మనం దీని మీద చర్చించుకోవల్సిన అవసరముంది. Forward Communities లో కూడా ఉన్నటువంటి ఈ సమస్యను ప్రత్యేకించి విద్యారంగంలో వాళ్లు ఎదుర్కొంటున్నటువంటి సమస్య చాలా తీవ్రంగా ఉందనేటటువంటి మాట ప్రతి ఒక్కరు కూడా ఒప్పుకోకతప్పదు. ఈరోజున ఎవరం కూడా రిజర్వేషన్స్‌కు వ్యతిరేకం కాదు. రిజర్వేషన్స్‌కు మనం అనుకూలంగా ఉంటూనే ఆర్థికంగా మనం టాలెంట్‌ను ప్రక్కన పెట్టేటటువంటి పరిస్థితి రాకూడదు. ఆర్థికంగా వారికి సపోర్ట్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే మాటను ప్రతి ఒక్కరు కూడా అంగీకరిస్తారు. ఈరోజున కులాల మధ్య, మతాల మధ్య విద్వేషం రాకుండా, విచక్షణ పెరిగి రిజర్వేషన్స్ మీద అనవసరమైనటువంటి చర్చలకు వెళ్లకుండా Forward Communities లో కూడా విద్య, వైద్యరంగాల్లో మనం ఇవ్వాల్సినటువంటి చేయూత ఇవ్వాల్సి ఉంది. వాళ్ల

అభివృద్ధి కోసం ప్రభుత్వం చేసేది మొక్కుబడిగా ఉండటం కాకుండా దానికి ఒక saturation విధానం ద్వారా ఆయా వర్గాలకు తృప్తినిచ్చే విధంగా మనం అనేక కార్యక్రమాలను చేయాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉంది.

MR SPEAKER: O.K., please conclude.

శ్రీ కోన రఘుపతి (బాపట్ల): అధ్యక్షా, ఇందాక మంత్రివర్యులు సమాధానం చెబుతూ బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంబంధించి ఒక బ్రాహ్మణ సంక్షేమ సంస్థ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. అలాగే, కాపు సామాజిక వర్గానికి సంబంధించి కూడా ఒక కాపు సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వారు చెప్పారు. కానీ, అది చాలదు. ఈరోజు రెండు సామాజిక వర్గాలు అడిగారు కాబట్టి ఆ ఇద్దరికి ఇచ్చామనో, ఆ రెండు సామాజిక వర్గాల ప్రజానీకాన్ని మనం రాజకీయంగా ఆకర్షించాలనే ఉద్దేశంతో వారికి ఏదో న్యాయం చేశామనేది కాకూడదు. అదే విధంగా ఓ.సి.లకు సంబంధించిన విషయాలను కూడా మనం సుదీర్ఘంగా చర్చించాల్సిన అవసరముంది. ఓ.సి.లకు కూడా ప్రభుత్వం మేలు, న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే విషయాన్ని ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి): అధ్యక్షా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, వాళ్లు ఏ సామాజిక వర్గానికి సంబంధించిన వారైనా సరే ముఖ్యంగా ఓ.సి.లకు సంబంధించిన వారెవరైనా సరే, అవసరమైన వారందరిని కూడా ప్రభుత్వం ఆదుకోవల్సిన అవసరముంది. ఆ విధంగా ప్రభుత్వం వ్యవహరించవల్సిన అవసరముంది. ఈరోజు ఏదైనా ఒక agitation చేసి, ప్రభుత్వానికి ఇబ్బంది తెచ్చిన పరిస్థితి కనిపిస్తేనే వాళ్లకు ప్రత్యేకమైన దృష్టిని ప్రభుత్వం సారించడమనేది కరెక్టు కాదు. ఈరోజు కాపు సామాజిక వర్గానికి సంబంధించి మరియు బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంబంధించి ఏవైతే కార్పొరేషన్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదో, ఆ విధంగానే అనేక ఓ.సి. కులాలేవైతే ఉన్నాయో ముఖ్యంగా కోమట్లు కానివ్వండి, పద్మనాయక వెలమలు కానివ్వండి, అలాగే మా సోదరుడు అద్దంకి ఎమ్మెల్యే గారు చెబుతున్నారు. అనేక మంది ఉన్నటువంటి వారి సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్లు కూడా ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని చెబుతూ, తప్పనిసరిగా వారి వర్గానికి కూడా ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నారు. కాబట్టి, ఆయా సామాజిక వర్గాలేవైతే ఆర్థికంగా వెనుకబడి ఉన్నారో వాళ్లకు ప్రభుత్వం ఈనాడు ఇస్తోన్న కేవలం ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి వాటికే పరిమితం కాకుండా అన్ని విధాలుగా ఆయా ఓ.సి. వర్గాలను పైకి తీసుకురావడానికి, చేయూతనివ్వడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే, కేవలం ఏదేని సామాజిక వర్గం ఉద్యమం చేస్తేనే ఆ సామాజిక వర్గానికి ప్రభుత్వం నుంచి సదుపాయాలను కల్పిస్తుందనే ఆలోచనను ప్రభుత్వం

మానుకుని కరెక్టుగా ముందు సర్వే చేసి ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించాల్సి ఉంది. గుర్తించి ఎవరైతే వెనుకబడిన వర్గాలున్నాయో ఆయా వర్గాలకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం నడుచుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మంత్రి గారు......

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం): అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరిన విధంగా ఉన్నత వర్గాల్లో కూడా ఆర్థికంగా చాలా వెనుకబాటుతనం ఉందనే విషయాన్ని ప్రభుత్వం గమనించే వాళ్లను ఇబిసిలుగా గుర్తించి ప్రభుత్వం తరఫున స్కాలర్‌షిప్పులను ఇవ్వడం జరుగుతోంది. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. ఇంకా ఆర్థికంగా ఆయా వర్గాలను బలోపేతం చేయాలని గౌరవ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తప్పకుండా వారిచ్చినటువంటి మంచి ఆలోచనను ప్రభుత్వం పరిశీలిస్తుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారు....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బల ప్రదర్శన చూపిస్తేనే గానీ ప్రభుత్వం డబ్బులిచ్చే పరిస్థితి కనబడటం లేదు. చాలా సంతోషం. ప్రభుత్వం కాపు సామాజిక వర్గానికి రూ.వెయ్యి కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. అదే విధంగా బ్రాహ్మణ సామాజిక వర్గానికి కూడా బడ్జెట్‌లో రూ.65.00 కోట్లు కేటాయించడం జరిగింది. కానీ, అప్పర్ క్యాస్ట్‌లో కూడా Economically Backward people చాలా మంది ఉన్నారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించినప్పటికి కూడా న్యాయం జరగడం లేదు. దయచేసి మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, మంత్రి గారిని కోరేదేమిటంటే, Economically Backward people in Upper Castes people కు కూడా, ఆ సామాజిక వర్గాలకు కూడా ప్రభుత్వం న్యాయం చేయవల్సిందిగా నేను మీ ద్వారా కోరుతున్నాను. కేవలం ఫీజు రీయింబర్స్‌మెంటో లేకపోతే స్కాలర్‌షిప్పు క్రింద ప్రభుత్వం ఇవ్వడమే కాదు, కేవలం స్కాలర్‌షిప్పులకు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే కాపు సామాజిక వర్గానికి రూ.1000/-కోట్లు అవసరమా? కానీ, న్యాయంగా చూడండి. ఎవరు ఎంత మంది ఉన్నారని గానీ, percentage of people ఎంత మంది ఏ సామాజిక వర్గానికి చెందిన వారున్నారనే నిజాన్ని ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరముంది. Upper Castes ఎంత మంది ఉన్నారు, ఎంత మందికి ఏ విధంగా proportionate గా ఇవ్వాలనే విషయమై ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచించవల్సిన అంశం. లేదంటే చాలా disparity క్రింద ఫీల్ అవుతున్న భావన మాత్రం పబ్లిక్‌లో ఉంది. ఆ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకుంటున్నాను.

**09.10AM (2)**

మిస్టర్ స్పీకర్ ః బుచ్చయ్య చౌదరి గారూ..

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వెనుకబడిన తరగతులకు, జాతులకు న్యాయం చేయాలనే విషయంలో రిజర్వేషన్స్ వచ్చాయి. ఇంకా పేదరికం పోలేదని రిజర్వేషన్లు కొనసాగించుకుంటూ పోతున్నాం. ఇదే సందర్భంలో తారతమ్యాలు పెరిగిపోతున్నాయి. ఒకనాడు అగ్రవర్ణాలుగా చలామణి అయిన వారు కూడా ఈరోజు పేదరికంలో మగ్గిపోతున్నారు. వారిలో కొంతమంది విద్యావంతులు అయినా అనేకమంది పేదవారు చిన్న చిన్న కుల వృత్తులు చేసుకుంటూనో, కూలీనాలీ చేసుకుంటూనో బ్రతికే పరిస్థితి ఉంది. అగ్రవర్ణాల్లో పేదవారున్నారు. వారు రెడ్లు కావచ్చు, కమ్మ కావచ్చు లేదాబ్రాహ్మణులు, వైశ్యులు, వెలమలు అన్నీ కులాల్లో చాలాపేదవారున్నారు. యాచకవృత్తి చేసుకునే వారూ ఉన్నారు. ప్రతినిత్యం మేము చూస్తుంటాము.

వైశ్యులు వ్యాపారాల్లో  బాగున్నారు అనుకుంటాము. మేము ఒక శాసనసభ్యునిగా క్రింది స్థాయిలో పరిశీలనకు వెళ్లినప్పుడు అనేకమంది తినేందుకు తిండి కూడా గడవని వారు ఉన్నారు. ఇళ్లు లేనివారూ ఉన్నారు. వారికి తగు నిష్పత్తిలో కేటాయింపులు జరుగడం లేదు. దయచేసి ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఈరోజు మారుతున్న పరిస్థితుల్లో పేదరికమే హద్దుగా, అగ్రవర్ణాల్లోని పేదవారికి కూడా సహాయం చేయడానికి ప్రత్యేక పథకం తీసుకువస్తారా లేదా అని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారూ..

శ్రీ కొల్లు రవీంద్ర ః అధ్యక్షా, గౌరవ సభ్యులు బ్రాహ్మణ కార్పోరేషన్, కాపు కార్పోరేషన్ గురించి మాట్లాడటం జరిగింది.  ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఈ కార్పోరేషన్సను ఏర్పాటు చేసి, నిధులు కేటాయించడం జరిగింది. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఉన్నత వర్గాలకు కూడా న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. పరిశీలన చేసి తప్పకుండా వారికి కూడా న్యాయం చేయడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చన్ నం.2036. మినిష్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్.

ప్రశ్న నంబరు.2036

సభ్యులు శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ, ఎంఎల్ఎ

గౌరవనీయులైన పురపాలక పరిపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలో రింగు రోడ్లను వేయడానికి గుర్తించిన పట్టణాల సంఖ్య ఎంత ?

ఆ ) ధర్మవరం పట్టణానికి రింగురోడ్డు వేసే ప్రతిపాదన ఏదైనా ఉందా ?

ఇ ) అయితే, ఆ వివరాలేమిటి ?

**పురపాలక పరిపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.నారాయణ) ః**

అ ) అవునండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రింగు రోడ్లను వేయడానికి పదకొండు పట్టణాలను గుర్తించడమయింది.

ఆ ) భవిష్యత్‌లో అవసరాన్నిబట్టి చేపట్టడమవుతుంది.

ఇ ) పైన పేర్కొన్నట్లుగా.

మిస్టర్ స్పీకర్ ః శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ గారూ..

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం) ః ధన్యవాదాలు అధ్యక్షా, ధర్మవరం పట్టణంలో చేనేతకారులు అత్యధికంగా ఉన్నారు. దాదాపు రెండు లక్షల జనాభా కలిగి ఉన్నారు. జిల్లాలో దాదాపు 40.45 చదరపు కిలోమీటర్లతో అతిపెద్దదిగా, ధర్మవరం స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా ఉంది. తాడిపత్రి వైపు నుండి ధర్మవరం పట్టణం మీదుగా సిమెంట్ లారీలు కాని, గ్రానైట్ లారీలు కాని రోజుకు నాలుగు నుండి అయిదువేల లారీలు వెళ్లుతుంటాయి. రెండు మూడు రోజులకు ఒక యాక్సిడెంట్ జరుగుతుంది. మాకు రింగ్ రోడ్డు కాని, కనీసం బైపాస్ రోడ్డు అయినా ధర్మవరం పట్టణానికి కావాలని రిక్వెస్ట్ చేస్తున్నాం. ధర్మవరంలో చేనేతలు అత్యధికంగా ఉన్నారు. గౌరవ మంత్రి గారిని తమద్వారా కోరేదేమంటే రింగ్‌రోడ్డు ఇవ్వలేకపోతే బైపాస్ రోడ్డు అయినా ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అంతేకాకుండా అనంతపురం నుండి నూతన రాజధాని అమరావతికి నాలుగు లేన్స్ జాతీయ రహదారి మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఏర్పాటు చేయబోతున్నారు. దాంట్లో భాగంగా నాయినపల్లి క్రాస్, బచ్చలపల్లి, ధర్మవరం, పుట్టపర్తి, బెంగళూరుకు దగ్గరగా, ఉండే ఈరోడ్డును కూడా జాతీయ రహదారిగా నాలుగు లేన్ రహదారిగా విస్తృతపరచాలని రిక్వెస్ట్ చేస్తున్నాం. ఈ

రహదారిలో రోజుకు నాలుగు అయిదువేల లారీలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. కాబట్టి ఈ రహదారిని జాతీయ రహదారిగా మార్చాలని కోరుతున్నాం. ముఖ్యంగా ధర్మవరం పట్టణానికి ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు కనీసం బైపాస్ రోడ్డు అయినా ఇవ్వాలని మంత్రిగారిని కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్ ః ఎ. చాంద్ భాషా గారూ..

శ్రీ ఎ. చాంద్ భాషా (కదిరి) ః ధన్యవాదాలు అధ్యక్షా, అనంతపురం జిల్లా కదిరిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు జూన్ 14వ తేదీన పర్యటించిన సందర్భంలో కదిరికి రింగ్‌రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాని ఇంతవరకు ఆ దిశగా పనులు ప్రారంభం కాలేదు. సర్వే కూడా పూర్తి కాలేదు. 19-03-2015న నేను ప్రశ్నించగా, రూ.35 కోట్లతో బైపాస్ ప్రతిపాదన ఉంది. మొదటి దశ పనులకు ప్రతిపాదనలు పంపిచామని చెప్పారు. ఇప్పటికి సంవత్సరం అయినా కూడా ఆ రూ.35 కోట్లు కేటాయింపు జరుగలేదు. బైపాస్‌రోడ్డు విషయం ఎక్కడా ప్రస్తావన కూడా రాలేదు. తమద్వారా కోరేదేమనగా ఆనాడు ముఖ్యమంత్రి గారు రింగ్‌రోడ్డు ఏర్పాటు చేస్తామని ప్రకటన చేశారు కనీసం బైపాస్ రోడ్డును అయినా ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాం. కదిరి నుండి బెంగళూరుకు వెళ్లే సిమెంట్ లారీల ప్రమాదంతో సుమారు 25మందికిపైగా చనిపోయారు. కాబట్టి బైపాస్ రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తిచేయాలని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ప్రభాకర చౌదరి గారూ..

శ్రీ వి.ప్రభాకర్‌చౌదరి (అనంతపూర్ అర్బన్) ః మాజిల్లా కేంద్రంలో నాలుగు లేన్ల రింగురోడ్స్‌కు రూ.474కోట్లతో RDCకి, DPRs కూడా పంపించడం జరిగింది. త్వరితగతిన ఆ పనులు చేపట్టేందుకు వివరాలను తెలియజేయాల్సిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారూ..

శ్రీ పి.నారాయణ ః అధ్యక్షా, ధర్మవరంలో లక్షా మూడు వేలమంది జనాభా ఉన్నారు. 42.05 చదరపు కి.మి.ల విస్తీర్ణంలో ఉంది. అయితే 24-08-1993 జి.ఓ.నం.521 ప్రకారం మాస్టర్ ప్లాన్ చేయబడింది. అందులో 60 అడుగుల రోడ్లు 6 ఉన్నాయి. తాడిమర్రి, గొట్లూరు, గుంతకల్లు, రేగడిపల్లిరోడ్డు, మేడాపురం, ధర్మవరపు రోడ్డు, అదేవిధంగా 100 అడుగుల మాష్టర్ ప్లాన్ రోడ్లు 5 గుర్తించబడ్డాయి. తాడిపర్తి, అనంతపురం, కళ్యాణిదుర్గం, బెంగళూరురోడ్డు, పుట్టపర్తి రోడ్డు అయితే 80 అడుగులతో ఒక రింగు రోడ్డును ప్రతిపాదించడం జరిగింది. దాని పొడవు 22కిమి. ఇది మాష్టర్ ప్లాన్‌లో చేయడం జరిగింది. తదుపరి అక్కడ పాపులేషన్‌ను చూసుకొని అవసరాన్ని బట్టి భవిష్యత్తులో

రోడ్లు వేయడం జరుగుతుంది. సభ్యుల రిక్వెస్ట్‌ను కచ్చితంగా పరిశీస్తాం. గౌరవ సభ్యులు ప్రభాకర చౌదరి గారు చెప్పిన విషయంపై కూడా పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నంబరు 2305. మినిస్టర్ ఫర్ ఇరిగేషన్.

<u>ప్రశ్న నంబరు .2305</u>

సభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ఎంఎల్ఏ

గౌరవనీయులైన జల వనరుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రకాశం జిల్లా, గిద్దలూరు నియోజకవర్గంలో ఉన్న చెరువుల సంఖ్య ఎంత? ప్రధాన సరఫరా కాలువలు లేని చెరువుల సంఖ్య ఎంత ?

ఆ) ప్రధాన సరఫరా కాలువలు కలగి ఉన్న చెరువుల సంఖ్య ఎంత ? ప్రధాన సరఫరా కాలువలు లేని చెరువుల సంఖ్య ఎంత ?

ఇ ) సరఫరా కాలువలు లేని చెరువులకు, వాటిని సమకూర్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా ? అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

**జల వనరుల శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు) :**

అ) గిద్దలూరు నియోజకవర్గంలో మొత్తం 177 చెరువులు ఉన్నాయి.

ఆ) మొత్తం 50 చెరువులు ప్రధాన సరఫరా కాలువను కలిగి ఉన్నాయి మొత్తం 127 చెరువులకు ప్రధాన సరఫరా కాలువ లేదు.

ఇ) ప్రధాన సరఫరా కాలువ లేని వాటికోసం, సరఫరా కాలువలను సమకూర్చడానికి ఇప్పటి వరకు ఏవిధమైన ప్రతిపాదన లేదు.

మిస్టర్ స్పీకర్ : అశోక్ రెడ్డి గారూ..

శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి (గిద్దలూరు)ః అధ్యక్షా నా నియోజకవర్గంలో దాదాపు 177చెరువుల నుండి 30వేల ఎకరాలకు కాలువలు ద్వారా సాగునీరు అందుతుంది. ఇందులో ముఖ్యంగా రాష్ట్రంలోనే అతి పెద్దది అయినటువంటి కంభం చెరువు నుండి అందించడం జరుగుతోంది. ఈ కంభం చెరువు దాదాపు 450 సంవత్సరాల క్రితం నిర్మించిన చెరువు. 36 అడుగుల లోతు ఉన్నటువంటి చెరువు దాదాపు 10 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతోంది. ఈ చెరువు కింద దాదాపు 30 కి.మీ.ల పొడవు ఉన్న కాలువల ద్వారా నీరు అందించడం జరుగుతోంది. అందులో 10 కిలోమీటర్ల కాలువల్ని బాగుచేయడం జరిగింది. మిగిలిన 20 కిలోమీటర్ల కాలువలు బాగుగా లేని కారణంగా ఆ చెరువులకు సంబంధించి 10 వేల ఎకరాలకు నీరు అందించేందుకు ఇబ్బందిగా ఉంది.

నియోజకవర్గంలో దాదాపు 127ఎకరాల నుండి 30వేల ఎకరాలకు 177చెరువుల నుండి నీరు అందుతుంది. కాలువల రిపేర్లు చేస్తే ఇంకా 10-15వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశముంది. అంతేకాకుండా 2013లో ఏదైతే వర్షాలు పడి మా నియోజకవర్గంలో చెరువులు తెగిపోయాయో అందులో 9 చెరువులకు ఇంకా రిపేర్స్ చేయలేదు. ఆ కారణంగా సాగునీటితోపాటు, త్రాగునీటికి కూడా ఇబ్బందులు రావడం జరుగుతోంది. తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, కంభం చెరువుకు సంబంధించిన కాలువల్ని బాగుచేయాలని, తెగిపోయిన 9 చెరువులను మరమ్మత్తులు చేయించి సాగునీరు అందించాలని కోరుతున్నాను. మాకు సకిలేరు వాగు ఉంది, ఆవాగుపై చెక్ డ్యామ్ నిర్మించినట్లైతే, ఆ ప్రాంతంలో భూగర్భ జలాల మట్టాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుంది. కాబట్టి కంభం చెరువు కాలువల ఆధునీకరణ, సకిలేరుపై చెక్‌డ్యాం నిర్మాణం, తెగిపోయిన చెరువులను మరమ్మత్తు పనులు చేపట్టి నియోజకవర్గంలోని ఎక్కువ పొలాలకు నీరు అందించాల్సిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రవికుమార్ గారూ..

**9.20 am (3)**

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి) ః స్పీకర్ సర్, మీద్వారా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో సాగర్ ప్రాజెక్టు కిందే కాకుండా, చెరువుల కింద కూడా దాదాపు చాలా పెద్ద ఎత్తున వ్యవసాయం జరుగుతోంది. దాదాపు 600 పై చిలుకు ఇరిగేషన్ ట్యాంకులు ప్రకాశం జిల్లాలో ఉన్నాయి. దాదాపు 1.35 లక్షల ఎకరాల ఆయకట్టు చెరువుల కింద ఈరోజు వ్యవసాయం జరుగుతోంది. కానీ ఇవాళ పరిస్థితి చూస్తే, చిన్న సన్నకారు రైతులు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు చెందిన చిన్న చిన్న రైతులందరూ ఎకరం, రెండు ఎకరాలు ఉన్న రైతులందరూ కూడా

చెరువుల కింద వ్యవసాయం చేస్తూ ఉన్నారు. ఇవాళ ప్రభుత్వం తీసుకున్న 'నీరు-చెట్టు' కార్యక్రమం ద్వారా చాలా పెద్ద ఎత్తున ఆయుకట్టు stabilization జరుగుతుందని మేమందరం కూడా ఆశించాము. ఏదైతే 'నీరు-చెట్టు' కార్యక్రమం తీసుకొన్నారో, ఆ కార్యక్రమం ద్వారా బండ్స్ strengthen అవుతాయి, అదేవిధంగా ఏవైతే చెరువుల కింద పంట కాలువలు ఉన్నాయో వాటిన్నటినీ కూడా రిపేర్లు చేస్తారని, పూడిక తీయడం, గండ్లు పూడ్చటం ఇవన్నీ జరుగుతాయని మేము పెద్ద ఎత్తున ఆశించాము. కానీ ఇవాళ ఆ పూడికను తీసి, ఎక్కడైతే పూడిక తీశారో అవన్నీ తీసుకెళ్లి బయట ప్రదేశాలలో లెవలింగ్‌లకు, వాటికి వీటికి అమ్ముకోవడం తప్ప, ఏ ఒక్క చెరువుకి కూడా strengthen చేయడానికి ఎక్కడ కూడా వాడట్లేదని మీద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఆ చెరువులను strengthen చేసే కార్యక్రమాన్ని తీసుకోవాలని కోరుకొంటున్నాను.

MR SPEAKER: Please conclude.

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి) : సర్, అదే చెరువులో ఒక పక్క NREGS కార్యక్రమం చేస్తున్నారు, ఒక పక్కనేమో 'నీరు-చెట్టు' కింద పూడిక తీసే కార్యక్రమం చేస్తున్నారు. ఏదైతే NREGS కార్యక్రమం చేస్తున్నారో అవి కూడా 'నీరు-చెట్టు' లో మిషన్స్ కింద పెట్టేసి బిల్లులు చేసుకునే కార్యక్రమం మా జిల్లాలో జరుగుతుంది.

MR SPEAKER: Please conclude.

శ్రీ గొట్టిపాటి రవికుమార్: సర్, ఇవాళ వెనుకబడిన జిల్లాలకు కేంద్రప్రభుత్వం ఒక్కో జిల్లాకు దాదాపు రూ.50 కోట్లు చొప్పున నిధులు ఇవ్వడం జరిగింది. ఈ నిధులు కూడా 'నీరు-చెట్టు' క్రింద తీసుకునే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఏమైనా ఉందా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సంజీవయ్యగారు.

శ్రీ కిలివేటి సంజీవయ్య (సూళ్ళూరుపేట) : ధన్యవాదాలు అధ్యక్షా. సుళ్లూరుపేట నియోజకవర్గానికి సంబంధించి మెర్రి కాలువ అని, పిటిఎస్ ఛానల్ అని రెండు ప్రధానమైన కాలువలున్నాయి. ఈ మెర్రి కాలువ పూడుకుపోయింది. Encroachments కూడా ఉన్నాయి. ఈ మెర్రి కాలువ సుమారు 17 చెరువులకు నీళ్లు అందిస్తుంది, దీనిపైన సుమారు 20,000 ఎకరాలు ఆధారపడి ఉంది. ఇది పూడిపోయినందువల్ల, ఎన్‌క్రోచ్‌మెంట్స్ అయినందువల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మొన్న 'నీరు-చెట్టు' లో చేస్తారని చూశాం, కానీ దాంట్లో ఏ పనీ చేయలేదు. నీరు సరిగా పారనందువల్ల ఎక్కడికక్కడ రైతులు వాళ్ల సొంతంగా గుంటలు తవ్వేస్తున్నారు. అందువల్ల మీద్వారా

మంత్రిగారిని కోరేదేమంటే, ప్రధానమైన ఈ మెర్రి కాలువలోని పూడికను తీసి, మళ్లీ లైనింగ్ కూడా చేయవలసిన అవసరం ఉంది. ఇది సూళ్లూరుపేట మునిసిపాలిటీలో సుమారు 5 కిలోమీటర్ల దూరంలో మునిసిపల్ టౌన్‌లో ప్రవహిస్తోంది. ఈ కాలువను మురికి కాలువ కూడా ఈడ్చేస్తుంది. కాబట్టి దీనికి రిటెయినింగ్ వాల్స్ కట్టి, ఆ మురుగును కాలువలోకి రానీయకుండా చేసి, రైతులకు సాగునీరు అందించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః వెంకటరెడ్డిగారు.

శ్రీ జంకె వెంకట రెడ్డి (మార్కాపురం) ః ధన్యవాదాలు అధ్యక్షా. మా నియోజకవర్గంలో దాదాపు 100 చెరువులుంటే వాటి ద్వారా 20,000 ఎకరాలకు సాగు నీటి పారుదల ఉంది. అయితే ముఖ్యంగా మార్కాపూర్ పట్టణంలో ఒక చెరువు ఉంది. అది మొత్తం 600 మీటర్ల విస్తీర్ణం గల చెరువు. అక్కడ దాదాపు 1000 ఎకరాలకు పారుదల కూడా ఉంది. ఈమధ్యన 565 నెంబరు గల నేషనల్ హైవే వేస్తున్నారు. ఈనాడు మార్కాపూర్ నుంచి పోయే కాలువలన్నీ కూడా ఆ హైవేవాళ్లు పూడ్చేసారు. రేపు వరదలు వచ్చి గుండ్లకమ్మకు నీరు వచ్చి, చెరువు నిండితే ఆ స్లూయిస్‌లు అన్నీ కూడా ఎలా పోవాలో తెలియని పరిస్థితి. దాని వల్ల ఆ రోడ్డు మరియు ఆయకట్టు కూడా దెబ్బ తింటుంది. నిన్ననే గౌరవ మంత్రి గారికి కూడా రిప్రజెంటేషన్ ఇచ్చాను. ఆ స్లూయిస్‌లు పెట్టడం ఒకటి, అలాగే అలుగు నుంచి వచ్చే నీరు, అక్కడ 146 మీటర్ల కెపాసిటీ గల అలుగు వంతెన ఉంటే, అది తీసేసి 5 మీటర్ల వంతెనే పెట్టారు. దానివల్ల ప్రమాదం ఉంది కాబట్టి, గౌరవ మంత్రిగారు దానిమీద వెంటనే చర్యలు తీసుకొని, ఆ స్లూయిస్‌లు, పంట కాలువలు అన్నీ ఏర్పాటుచేయాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు (మైలవరం) ః అధ్యక్షా, గిద్దలూరు నియోజకవర్గంలో దగ్గర దగ్గర 13 MI Tanks, రాచర్లలో 13, కొమరోలులో 9, బేస్తవారి పేటలో 9, కంభంలో 3, అర్థవీడులో 6, మొత్తం 53 చెరువులున్నాయి. అట్లాగే పంచాయతీరాజ్ చెరువులు కూడా ఒక ఉన్నాయి. ఈ 177 చెరువులలో కూడా 19,424 ఎకరాలు సాగు అవుతూ ఉంది. సకిలేరు, గుండ్లకమ్మ, అదేవిధంగా జంపలేరు, లోకల్ వాగులో కేచ్‌మెంట్స్‌లో వచ్చిన నీళ్లనీ కూడా అక్కడున్న చెరువులకు వెళ్తా ఉన్నాయి. తప్పకుండా ఏదైతే చెక్‌డ్యామ్స్ విషయంలో గాని, చెరువు కట్టలను బలోపేతం చేసుకోవడంలోగాని, స్లూయిస్ బాగుచేసుకోవడం ఇవన్నీ ఈ సంవత్సరం కూడా జల సంరక్షణ కార్యక్రమాలు చాలా పెద్ద ఎత్తున చేపట్టాం. అట్లాగే గత సంవత్సరంలో కూడా, గౌరవ సభ్యులు అడిగినట్లు ప్రకాశం జిల్లాలో కానివ్వండి, నెల్లూరు జిల్లా సుళ్లూరుపేటలో కానివ్వండి, మార్కాపురం ఏరియాలో కానివ్వండి, అన్నీ

కూడా రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం ఏవైతే చెరువులున్నాయో, ఈ చెరువులన్నిటిలో కూడా జల సంరక్షణ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. గత సంవత్సరం మనం మొదలుపెట్టిన 'నీరు-చెట్టు' కార్యక్రమం ద్వారా సుమారు 16.77 కోట్ల క్యూబిక్ మీటర్లు చెరువులోని మట్టిని బయటకు తీసుకెళ్లి రైతులు పొలాలకు, ఇల్లు మెరక చేసుకోవడానికి ఉపయోగించుకున్నారు. దగ్గర దగ్గర 11.81 కోట్ల క్యూబిక్ మీటర్లు మనం ఈ 'నీరు-చెట్టు' కింద చేసుకుంటే, అట్లాగే పేద కార్మికులు కూడా 4.62 కోట్లు క్యూబిక్ మీటర్ల మట్టిని ఉపాధి హామీ కింద చేశారు. అదేవిధంగా ఈ 100 ఎకరాల చెరువుల లోపు గానివ్వండి, 100 ఎకరాల పైబడ్డ చెరువులు గానివ్వండి, మొత్తం గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులందరూ కూడా ఈ ఏప్రిల్, మే, జూన్ నెలలో, వర్షాలు వచ్చే వరకు కూడా ఈ జల సంరక్షణ కార్యక్రమాలలో భాగస్వాములవ్వాలి. ఎందుకంటే నిన్న గౌరవ ప్రధానమంత్రిగారు కూడా 5 లక్షల నీటికుంటలు తవ్వమని చెప్పిన సందర్భంలో, మన రాష్ట్రంలో ఈ 'పంట సంజీవని' కింద ఆల్‌రెడీ గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో లక్ష పంట కుంటలు మొదలుపెట్టారు. సుమారు 8.50 లక్షల 'పంట సంజీవని' కుంటలకు ఆదేశాలిచ్చారు. ఎక్కడికక్కడ, ప్రతీ జిల్లా కూడా లక్ష కుంటలు టార్గెట్ చేసుకుని ఈ 'పంట సంజీవని' కింద ఈ కుంటలు తవ్వే కార్యక్రమం ఒక పక్క, రెండవ పక్క చెరువులు, కట్టలు, ఏవైతే చెక్ డ్యామ్స్ కానివ్వండి, రిపేర్లు కానివ్వండి, ఎందుకంటే ఇవాళ physometers పెట్టిన తర్వాత రాష్ట్రం మొత్తం సాగు నీటికి ఇబ్బంది లేని పరిస్థితిని తీసుకురావాలన్నది మా ప్రభుత్వ ధ్యేయమని మీద్వారా సభలో గౌరవ సభ్యులకు కూడా తెలియజేస్తున్నాను. జల సంరక్షణా కార్యక్రమాలను రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలలో మనం అభివృద్ధి చేసుకోవాలి. ఒక్క అనంతపురం జిల్లాలోనే మీరు చూసుకుంటే ఏవిధంగా భూగర్భ జలాలన్నీ కూడా పడిపోయాయో మనందరికీ తెలుసు. వీటిని మనం పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకోవాలంటే తప్పకుండా ఈ 'నీరు-చెట్టు' కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములం అవ్వాలి. ఎక్కడా ఎటువంటి అక్రమాలకు తావు ఇవ్వకుండా ఉపాధి కార్మికులు ఎవరైతే పని చేస్తున్నారో, వాళ్ల కార్యక్రమాలన్నీ కూడా విడిగా జరుగుతున్నాయి. ఈ జల సంరక్షణ కార్యక్రమాలలో Rural Development Department ను, Panchayat Raj Department ను, Municipal Administration Department ను, Forest Department ను అందర్నీ కూడా సమన్వయం చేసుకుని, Monsoon బాగా రావాలని ఈ సంవత్సరం కోరుకొంటున్నాం. Monsoon వచ్చినప్పుడు పడ్డ వర్షపు చుక్కను మనం ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలో ఆ విధంగా సద్వినియోగం చేస్తాం. నెల్లూరులో, చిత్తూరులో, కడపలో, అదేవిధంగా అనంతపురంలో మనం కొద్దిమేర చేసుకుంటే, అక్కడ భూగర్భ జలాలు పెరిగి ఇవాళ చెరువులలోకి నీళ్లు రావడం జరిగింది. తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినట్టు మార్కాపురం కానివ్వండి, కంభం కానివ్వండి, ప్రకాశం జిల్లా కానివ్వండి, అన్ని మెట్ట ప్రాంతాలలో కూడా ఏవైతే 45,000 చెరువులు ఉన్నాయో ఆ చెరువులన్నింటిలో కూడా అందరు ప్రజా ప్రతినిధులు చాలా పెద్ద ఎత్తున భాగస్వాములు అవ్వాలని

గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా చెప్పారు. ఈ ఏప్రిల్, మే నెలల్లో ఉదయం పూట ప్రాజెక్టుల్లో, కాలువలన్నింటిలో తిరిగి ఆ పనులు వేగవంతం చేయటం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాలలో జన్మభూమి గ్రామ కమిటీ సభ్యులు, నీటి సంఘ సభ్యులు రైతులందరితో కూడా సమావేశాలు ఏర్పాటుచేసి, మీమీ గ్రామాల్లో ఏవిధంగా భూగర్భ జలాలున్నాయి, వాటిని సమృద్ధిగా పెంచుకోవడానికి ఈ చెరువులు బాగుచేసుకోండి, ఈ cascades బాగుచేసుకోండి, మీ ఏరియాలో ఈ చెరువు ఉంది, ఆ చెరువు కింద మూడు, నాలుగు చెరువులు కలుపుకోవచ్చు అని చెబుతున్నాం. కాబట్టి, జిల్లా కలెక్టరుని, జిల్లాకొక చీఫ్ ఇంజనీర్‌ని బాధ్యతగా పెట్టి, S.E. (Operations) ని ఈ ముగ్గురికి కూడా ఆదేశాలిచ్చి ఎక్కడికక్కడ water mopping చేస్తున్నాము. ఎందుకంటే పడ్డ వర్షపు చుక్కని మనం ఒడిసిపట్టుకున్నట్లయితే minor irrigation కింద, చిన్న నీటి కుంటల కింద, చెరువుల కింద పెద్ద ఎత్తున ఆయుకట్టు సాగుచేసుకునే అవకాశముంది. తప్పకుండా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఎంత లక్ష్యంగా పెట్టుకున్నామో, ఈ చెరువుల మీద బతికే ఈ చిన్న, సన్నకారు, పేద రైతులు, మనం వాటిని బాగుచేసుకోవాలని పెద్ద ఎత్తున నిధులు కూడా ఖర్చు పెట్టాలని ప్రభుత్వం ముందుకు వెళ్తూ ఉంది. దయచేసి గౌరవ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మీద్వారా రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. (గౌరవ సభాపతినుద్దేశించి) మీరు కూడా స్వయంగా 'నీరు-చెట్టు' కార్యక్రమాల్లో పాల్గొని, చెరువులలో పొక్లెయిన్ల ద్వారా మట్టిని ఎత్తి ట్రాక్టర్లలో పోసి గత సంవత్సరం భాగస్వాములయ్యారు.

మీద్వారా రాష్ట్ర ప్రజలకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. స్వయంగా ముఖ్యమంత్రిగారే ఈ రెండు నెలలు 13 జిల్లాలలో అన్ని ప్రాజెక్టుల దగ్గరకూ, అన్ని ట్యాంకులదగ్గరకూ వెళ్లి రైతులను ప్రోత్సహించాలని, ప్రజలను చైతన్యం చేసి, భాగస్వాములు చేయాలని, నీటియొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని చెప్పారు. ఎందుకంటే 1254 physometers పెట్టాము. మీ స్మార్ట్ ఫోన్లో online లో CM Dash Board లో గంట గంటకీ సమాచారం ఇస్తున్నాము. ఇంతకు ముందు విచ్చలవిడిగా బోర్లు వేసి పాపం రైతులు నష్టపోయి లక్షల రూపాయలు దెబ్బతిన్నారు. ఇవాళ మీ గ్రామంలో, మీ మండలంలో, మీ నియోజకవర్గంలో ఏ మేరకు గ్రౌండ్ వాటర్ ఉంది, ఏమి జాగ్రత్తలు తీసుకోవాలి అనేది satellite mapping చేసి ప్రతీ శాసనసభ్యునికి అందరికీ పంపిస్తాను. దయచేసి అందరూ కూడా భాగస్వాములై ఈ 'జల సంరక్షణ' కార్యక్రమాలను పెద్ద ఎత్తున జయప్రదం కావాలని కోరుతున్నాను.

**9.30am** (4)

MR. SPEAKER : Question No.2409, Minister for Social Welfare.

ప్రశ్న నెం.2409 (135)

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

**గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం & సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

ఎ) కోవూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో కమ్యూనిటీహాల్స్ మంజూరు కోరుతూ ప్రతిపాదనలను పంపిన విషయం ప్రభుత్వానికి తెలుసా ;

బి) అయితే, ఎప్పటిలోగా వాటికి ఆమోదం తెలపడమవుతుంది ;

సి) మంజూరు చేసిన నిధుల వివరాలు ఏమిటి ; కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది ?

సాంఘిక సంక్షేమం & సాధికారత శాఖ మంత్రి (శ్రీ రావెల కిశోర్ బాబు) ః

ఎ) కోవూరు అసెంబ్లీ నియోజక వర్గానికి, ఇందుకూరుపేట మండలం రావూరు గ్రామంలో ఒక కమ్యూనిటీ హాల్‌ను మంజూరు చేయడమయింది.

బి) ఏదైనా మండలం నుండి ఏదైనా ప్రతిపాదన అందినట్లయితే స్థలం లభ్యత, స్థలం విస్తీర్ణం మొదలైన వాటిని తగురీతిగా తనిఖీ చేసి జిల్లా కలెక్టర్ వెంటనే మంజూరు చేస్తారు.

సి) కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం గ్రామ పంచాయతీ స్థాయిలో అంచనా వేసిన వ్యయం రూ.7.50 లక్షలుగా ఉన్నది. కార్య విధానాన్ని తగురీతిగా పాటిస్తూ టెండర్‌లను పిలవడం ద్వారా వెంటనే నిర్మాణాన్ని చేపట్టడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ ః పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి గారూ.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి (కోవూరు) ః ధన్యవాదాలు అధ్యక్షా. మా కోవూరు నియోజకవర్గంలో సుమారుగా 2 లక్షల 25 వేల మంది ఓటర్లు ఉన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు కావస్తోంది. ఈరోజు మంత్రి గారు ఒక చిన్న గ్రామంలో కమ్యూనిటీ హాలును మంజూరు చేశామని వారు చెప్పడం జరిగింది. అత్యంత బాధాకరం. పూర్తిగా తీరప్రాంతమైనటువంటి నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో తప్పనిసరిగా సామాజిక భవనాల నిర్మాణానికి ఎంతో ఆవశ్యకతగలదన్న విషయాన్ని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను.

ఎందుకంటే, సంవత్సరంలో రెండు, మూడు సార్లు తుపాను వచ్చే పరిస్థితి ఉంది. సామాజిక భవనాలు ఏర్పాటు చేసినట్లైతే, గ్రామాల్లో ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు కలగడంతోపాటు అక్కడ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునే అవకాశముంది. మంత్రిగారు ఒక్కొక్క గ్రామ పంచాయితీకి రూ.7.50 లక్షలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గ్రామ పంచాయితీ పరిధిలో అయితే ఫరవాలేదు గానీ, మండల పరిధిలో రూ.7.50 లక్షలు నిధులు సరిపోవు. కాబట్టి, డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి పేరు మీద పెద్ద ఎత్తున సామాజిక భవనాలను మంజూరు చేయవలసిన అవసరముంది. తుపాను లాంటి ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు, అక్కడున్నటువంటి ప్రజానీకానికి తుపాను షెల్టర్‌గా కూడా ఉపయోగించుకునే అవకాశముంటుంది. నెల్లూరు జిల్లాలోనే ఎక్కువగా హరిజనులతోపాటు, గిరిజనులు నివసించేటువంటి ప్రాంతం కోవూరు నియోజకవర్గ పరిధిలోనే ఉంది. మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున సామాజిక భవనాలని మంజూరు చేయవలసిన అవసరముంది. పేద వర్గాలు నైపుణ్యం పెంచుకోవడానికి ఆ భవనాల్లో శిక్షణ తీసుకోవడంతోపాటు, చిన్న చిన్న కుటుంబాల వారు శుభకార్యాలు చేసుకోవడానికి ఉన్నటువంటి అవకాశాన్ని గమనించి, తప్పనిసరిగా ఈ సామాజిక భవనాలను ఏర్పాటు చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా ఇంతవరకు కోవూరు నియోజకవర్గ పరిధిలో రోడ్ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులు కూడా మంజూరు చేయలేదు. దాన్ని కూడా తప్పనిసరిగా దృష్టిలో పెట్టుకొని, కోవూరు నియోజకవర్గానికి న్యాయం చేసి, మా ప్రాతంలో ఉన్నటువంటి హరిజన, గిరిజన కాలనీలకు సంబంధించి తప్పనిసరిగా ఆదుకోవాల్సిన అవసరముందని మంత్రిగారిని కోరుతూ స్థలాల విషయంలో ఇప్పటికే మంత్రిగారికి ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగింది కాబట్టి ఆ ప్రతిపాదనల్ని సహృదయంతో పరిశీలన చేసి, తప్పనిసరిగా మంజూరు చేయమని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీనివాసులు గారూ...

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు (కోడూరు) : అధ్యక్షా, కమ్యూనిటీ భవనాలు అత్యంత ముఖ్యమైన భవనాలు. మా రైల్వే కోడూరు నియోజకవర్గంలో దాదాపు 3 లక్షల మంది ప్రజలున్నారు. దాదాపు 100 పంచాయతీలున్నాయి. 5 మండలాలున్నాయి. కేవలం మండలాల పరిధిలోనే కమ్యూనిటీ హాల్స్ ఉన్నాయి. 100 పంచాయతీల్లో కమ్యూనిటీ హాల్స్ ఎక్కడా లేవు. గతంలో కొన్ని ప్రపోజల్స్ జిల్లా కలెక్టరు గారికి పంపించడం జరిగింది. మిగిలిన 70 కమ్యూనిటీ భవనాలకు సంబంధించి మీ ద్వారా సాంఘిక సంక్షేమ శాఖామాత్యులకి పంపిస్తున్నాను. అదేవిధంగా రూ.7.50 లక్షలు అంటున్నారు. మేజర్ గ్రామ పంచాయితీల్లో రూ.7.50 లక్షలు సరిపోవు. గతంలో స్త్రీశక్తి భవన్‌లు పెట్టినప్పుడు, సర్గీయ రాజశేఖర రెడ్డి గారు ఒక్కోదానికి రూ.25.00 లక్షలు పెట్టడం వలన పటిష్టమైన బిల్డింగ్ ఏర్పడింది. కాబట్టి, అందుకు అనుకూలంగా రూ.7.50 లక్షలను enhance చేయాలని కోరుతున్నాము. అదేవిధంగా ఈ కమ్యూనిటీ హాల్స్ ఉపయోగమేమంటే, చాలా మంది weaker sections, SC,ST and BC లు other communities కు సంబంధించిన వాళ్ళు కూడా, నైపుణ్యత పెంచుకునేందుకు శిక్షణనిచ్చుకోవడానికి అధారంగా ఉంటుంది. మహిళలకు ట్రైనింగ్ ఇచ్చేందుకు అనుకూలంగా ఉంటుంది. అవసరమున్న ట్రైనింగ్స్‌కీ, ఉద్యోగావకాశాలకూ, ఒక సమూహంగా డిస్కస్ చేయడానికీ ఈ వెన్యూ ఆధారంగా ఉంటుంది. కాబట్టి, రూ.7.50 లక్షలను త్వరితగతిన రూ.15.00 లక్షలుగా enhance చేసి, రెవెన్యూలో గానీ, ఎక్కడైనా గానీ ఇబ్బంది లేకుండా, జన్మభూమి కమిటీ సిఫార్సులు లేకుండా డైరెక్టుగా శాంక్షన్ చేయాలని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఐజయ్య గారూ..

శ్రీ ఐజయ్య ఎక్కలదేవి (నందికొట్కూరు) : అధ్యక్షా, మాది కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం. SC Constituency. మా నియోజకవర్గంలో సుమారు 120 గ్రామాలున్నాయి. ఈ 120 గ్రామాల ప్రజలు డా. బాబా సాహెబ్ అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్స్ కట్టించుకోవాలని చాలా ఇష్టపడుతున్నారు. ఇప్పటికే నేను చాలా అర్జీలు ఇవ్వడం జరిగింది. కానీ, ఒకటి కూడా నిర్మాణంలోకి రాలేదు. మంత్రివర్యులు కూడా ఇప్పుడు ప్రామిస్ చేశారు. నా దగ్గర ఉన్న అర్జీలను నేరుగా మంత్రిగారికి ఇస్తూ, కాపీని కలెక్టరు గారికి కూడా ఇస్తాం. వాటిని ఖచ్చితంగా sanction చేయాల్సిందిగా కోరుతున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టరు గారూ...

శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు) : అధ్యక్షా, కమ్యూనిటీ హాల్స్ అనేవి గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్మించాలంటే రూ.7.50 లక్షలు, మండల స్థాయిలో నిర్మించాలంటే రూ.25.00 లక్షలు, మునిసిపాలిటీస్, రెవెన్యూ డివిజన్‌లో అయితే రూ.50.00 లక్షలు, జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో అంబేడ్కర్ భవనాల రూపంలో అయితే కోటి రూపాయలు... ఈ విధంగా sanction చేస్తున్నాం.

సభ్యులు చెప్పినట్లుగా, కమ్యూనిటీ హాల్స్ అనేవి దళిత, గిరిజనులకు ఒక సమావేశ మందిరంగా ఉపయోగపడుతుంది. స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు, ట్రైనింగ్స్ ఇచ్చేందుకు, లైబ్రరీలు పెట్టుకోవాలన్నా, కమ్యూనిటీస్‌కు సంబంధించినటువంటి ఎలాంటి విషయమైనా, ఎలాంటి ఈవెంట్ అయినా అక్కడ జరిపించుకోవడానికి వీలుగా ఉంటుంది. 28 Youth Training Centers ని 13 జిల్లాల్లో నిర్మాణం చేశాం. అవన్నీ కూడా 7,00,000 S.ft. భవనాలు. వాటన్నింటినీ కూడా Skill Development Corporation కు skill development కోసం ఇచ్చాము.

గ్రామ పంచాయితీ లెవల్లో రూ.7.50 లక్షలు, మండల స్థాయిలో రూ.25.00 లక్షలు, మునిసిపాలిటీస్, రెవెన్యూ డివిజన్‌లో రూ.50.00 లక్షలు, అంబేడ్కర్ భవన్‌లు కోటి రూపాయలు. ఇవాళ పెరిగిన ధరల దృష్ట్యా, స్టీల్, సిమెంట్, లేబర్ చార్జీలు పెరిగిన దృష్ట్యా వీటిని పెంచడమనే విషయం కూడా పరిశీలనలో ఉంది. Saturation mode లో టార్గెట్ అనేది లేకుండా ఎక్కడ అవసరమైతే అక్కడ, గ్రామాల్లో గానీ, మండలాల్లో గానీ, రెవెన్యూ డివిజన్స్‌లో గానీ, హెడ్ క్వార్టర్లలో గానీ కమ్యూనిటీ హాల్స్, అంబేడ్కర్ భవన్స్ మంజూరు చేస్తాం. డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా అన్ని నియోజకవర్గాల్లో, అన్ని గ్రామాల్లో అన్ని మండలాల్లో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది.

MR. SPEAKER : Question No.2421, Deputy Chief Minister for Home.

ప్రశ్న నెం.2421 (136)

సర్వశ్రీ
గడికోట శ్రీకాంత్ రెడ్డి,
వై. విశ్వేశ్వర రెడ్డి,
అత్తర్ చాంద్ బాషా,
ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (హోం & విపత్తు నిర్వహణ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్ర ప్రభుత్వంచే ప్రకటించబడిన కరువు ప్రభావిత మండలాలకు ఏదేని ప్రత్యేక నిధులను మంజూరు చేయడమయిందా ; అందుకు సంబంధించి జిల్లా వారీగా వివరాలు తెలపండి ;

బి) ఇప్పటి వరకు ఆయా మండలాలల్లో కరువు నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ;

సి) రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొంటూ కరువు ప్రభావిత మండలాల్లో సాగునీరు, త్రాగునీటి కోసం ప్రభుత్వం ఏదైనా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించిందా ?

ఉపముఖ్యమంత్రి (హోం & విపత్తు నిర్వహణ) శాఖ మంత్రి (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప) ః

ఎ) అవునండీ. జిల్లా వారీగా విడుదలైన నిధుల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

బి) ప్రభుత్వం కరువు ప్రభావాన్ని తగ్గించడానికి అనేక చర్యలను తీసుకోవడమయింది. రంగం వారీగా వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) అవునండీ. శాఖ వారీగా కార్యాచరణ ప్రణాళికలను సభా సమక్షంలో ఉంచడమయింది.

# శాసనసభ ప్రశ్న నెం.2421 లోని ఎ, బి, సి ఖండాలకు సంబంధించి సభా సమక్షంలో ఉంచిన వివరాలు

ఎ) విడుదల చేసిన ప్రత్యేక నిధుల వివరాలు

(రూ. కోట్లలలో)

| వరుస సంఖ్య | జిల్లా | ఎస్.డి.ఆర్.ఎఫ్ నుండి ఆర్.డబ్ల్యు.ఎస్. కోసం విడుదల చేసిన నిధులు | ఎస్.డి.ఆర్.ఎఫ్ నుండి యు.ఎల్.బిల కోసం విడుదల చేసిన నిధులు | ప్రత్యామ్నాయ పంట విత్తనాల కోసం వ్యవసాయ శాఖ విడుదల చేసిన నిధులు | పశు సంవర్థక శాఖ విడుదల చేసిన నిధులు |
|---|---|---|---|---|---|
| 1. | చిత్తూరు | 22.50 | 15.00 | 1.15 | 9.86 |
| 2. | అనంతపురము | 10.00 | | 4.66 | 12.48 |
| 3. | ప్రకాశం | 9.00 | | 1.19 | 4.98 |
| 4. | గుంటూరు | 9.00 | | | 2.66 |
| 5. | కర్నూలు | 5.00 | | 0.56 | 4.27 |
| 6. | కడప | 2.00 | | 1.15 | 5.26 |
| 7. | కృష్ణా | 2.00 | | 0.28 | 1.28 |
| 8. | పశ్చిమగోదావరి | 0.35 | | | |
| 9. | తూర్పు గోదావరి | 0.15 | | | |
| 10. | విజయనగరం | | | | 0.84 |
| 11. | శ్రీకాకుళం | | | | 4.74 |
| 12. | నెల్లూరు | | | | 1.63 |
| | మొత్తం | 60.00 | 15.00 | 8.99 | 48.00 |

a) రంగం వారీగా ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలు

నీటి సరఫరా (ఆర్.డబ్ల్యు.ఎస్ & యు.ఎల్.బిలు)

1. రాష్ట్ర స్థాయిలో ప్రతి నిత్యం నీటి కొరత ప్రాంతాలను పర్యవేక్షించడం
2. (i) త్రాగు నీటి రవాణా (ii) ప్రైవేటు బోర్ బావులను అద్దెకు తీసుకోవడం (iii) పైప్ లైన్లు, బోరు బావులు, పంప్ సెట్లను మరమ్మత్తులు చేయడం ద్వారా త్రాగునీటి ఎద్దడిని తగ్గించడానికి తాత్కాలిక చర్యలు.

3. గ్రామీణ ప్రాంతాలల్లోని 425 జనావాసాలకు నీటిని రవాణా చేయడమవుతున్నది. గ్రామీణ ప్రాంతాలల్లోని 42 జనావాసాలలో 46 ప్రైవేటు బోరు బావులను అద్దెకు తీసుకోవడమయింది.

వ్యవసాయ శాఖ

- రూ.8.98 కోట్ల వ్యయంతో 2015, ఖరీఫ్ కాలంలో ఆగంతుక ప్రణాళిక క్రింద, రైతులకు 0.32 లక్షల క్వింటాళ్ల పరిమాణంగల పలు రకాల ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేయడమయింది (50 శాతం మరియు 33.33 శాతం)
- దెబ్బ తిన్న పంటల గణనను పూర్తి చేసి ఇన్ పుట్ సబ్సిడీ నిమిత్తం రూ.7437.80 కోట్లుగా లెక్కించడమయింది. కేంద్ర ప్రభుత్వం నుండి నిధుల విడుదలైయిన వెంటనే రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేయడమవుతుంది.

ఉద్యానవన శాఖ

1. సూక్ష్మ సాగు నీటిని ప్రోత్సహించడం.
2. జలాశయాలను ఏర్పాటు చేయడం (సాగు నీటి కుంటలు)
3. నీటి పరిరక్షణ కోసం మల్చింగ్ విధానం.
4. సంకర జాతి కూరగాయాల విత్తనాలను పంపిణీ చేయడం.
5. దెబ్బతిన్న పంటల గణనను పూర్తి చేయడమయింది. నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించే నిమిత్తం రూ.7.49 కోట్లు అవసరమున్నది.

పశు సంవర్ధక శాఖ

1. చిన్న, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల సరఫరా చేయడం. పశుగ్రాసం విత్తనాల పంపిణీ కోసం ఇప్పటి వరకు రూ.9.17 కోట్ల మొత్తాన్ని వ్యయం చేయడమయింది.
2. విపత్తు నిర్వహణ ప్రాతిపదికపై 5.48 ఎల్.ఎం.టిల పశుగ్రాసం దిగుబడి అంచనాతో పశుగ్రాసం సాగు క్రింద 54800 హెక్టార్ల పరిధిలో 27400 క్వింటాళ్ళు పశుగ్రాసం విత్తనాలను పంపిణీ చేయడమయింది.
3. పశుగ్రాసం తరుగును కనిష్టం చేయడానికి 50 శాతం మరియు 75 శాతం సబ్సిడీపై రూ.1.97 కోట్ల మొత్తంలో 2 హెచ్.పి, 908, 3 హెచ్.పి, 230 5 హెచ్.పి 75 పశువుల మేత కోత యంత్రాలను పంపిణీ చేయడమయింది.
4. పశు గణానికి రక్షితమైన త్రాగునీరు అందించడానికి జిల్లా పరిపాలన యంత్రాంగం సహాయంతో గ్రామాలలో ప్రస్తుతం ఉన్న త్రాగునీటి తొట్టెలను వినియోగించుకోవాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులను ఆదేశించడమయింది.

5. పిపిపి ప్రాజెక్టు క్రింద 2.50 లక్షల క్వింటాళ్ల పచ్చిగడ్డి, 1.00 క్వింటాళ్ల టిఎంఆర్ పశుగ్రాసం బ్లాక్ లను సరఫరా చేయడానికి చర్యను కూడా తీసుకోవడమయింది.

ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్

- 359 కరువు ప్రభావిత మండలాలన్నింటిలో (కడప అర్బన్ మినహాయించి) వేతన ఉపాధిని ప్రస్తుతమున్న 100 రోజుల నుండి 150 రోజులకు పెంచుతూ 31-08-2015 తేదీగల జి.ఓ.ఎం.ఎస్.నెం.85 ద్వారా ఉత్తరువులను జారీ చేయుడమయింది. 6.37 లక్షల కుటుంబాలకు 100 రోజులకు మించి పని అవసరమున్నది. కరువు పరిస్థితుల క్రింద 318.43 లక్షల పని దినాలను కల్పించాలని ఆశించడమయింది.
- భూగర్భ జలాల రీఛార్జ్ మరియు రక్షిత సాగునీటి కోసం అన్ని జిల్లాలలో పెద్ద ఎత్తున సాగునీటి కుంటల (పంట సంజీవిని క్రింద) త్రవ్వకాన్ని కూడా చేపట్టడమయింది.

బి) శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక

నీటి సరఫరా

- రవాణా, ప్రైవేటు వాహనాలను అద్దెకు తీసుకోవడం, బోరు / బహిరంగ బావులను శుభ్రం చేయుడం / లోతు చేయడం, పంపింగ్ ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపడం ద్వారా నీటిని సరఫరా చేయుడానికి తక్షణ చర్యలను తీసుకోవడం కోసం రూ.158.21 కోట్లతో ఆర్.డబ్ల్యు.ఎఫ్. అగంతుక కార్యాచరణ ప్రణాళికను రుపొందించింది.
- రూ.112.00 కోట్ల మొత్తంతో 110 పట్టణ స్థానిక సంస్థలలో త్రాగునీటి ఎద్దడిని తగ్గించడానికి ప్రజా ఆరోగ్య శాఖ కూడా వేసవి కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది.

వ్యవసాయ శాఖ

1. భూ సారం, తేమ పరిరక్షణ చర్యలు - నేల తేమను మెరుగుపరచడానికి లోతుగా దున్నడం, సాగు నీటి కుంటల నిర్మాణం, జీవద్రవ్యం సాగు అనుసరించడం ద్వారా సహజస్థితిలో ఉండే తేమను ప్రోత్సహించడం.
2. భూసారాన్ని మెరుగు పరచడం - ప్రతి 25-30 ఎకరాల ప్లాట్ లలో మట్టి నమూనా మరియు విశ్లేషణ ప్రత్యేకించి భూసారం, భూగర్భ జలం సహజ వనరుల మ్యాప్ లు మరియు నేలలోని సేంద్రీయ పదార్థాన్ని మెరుగుపచడం.

3. భూ క్షేత్ర శాస్త్రం ఆచరణలు - బహుళ పంటలు, అంతర్ పంటలను ప్రోత్సహించడం, విత్తనాలను చల్లడానికి సరైన సమయాన్ని ఎంచుకోవడం, వర్షభావాన్ని తట్టుకోవడానికి పంట మార్పిడి, పంటలు అనావృష్టిని తట్టుకునే విధంగా మెరుగుపరచడం.
4. వ్యయం తగ్గింపు చర్యలు - తక్కువ విపత్తు / కరువును తట్టుకునే పంటలు, సమీకృత సాగు వ్యవస్థను ప్రోత్సహించడం.
5. రక్షిత సాగునీరు - సూక్ష్మ సాగునీరు (స్ప్రింకర్లు రెయిన్ గన్ లు, డ్రిప్) చాలు సాగు, సేంద్రీయ సహజ సాగు పద్ధతులను ప్రోత్సహించడం, పటిష్ట నీటి సంరక్షణ, 60-75 సెం.మీ. వరకు భూమిలోపల వరకు దున్నడం మరియు నీటి పంపకాల ఏర్పాట్లకు వీలు కల్పించడం.
6. భూగర్భ జల నిర్వహణ - రైతుల ఆదాయాలను మెరుగుపరచడం కోసం సాగు వ్యవస్థల విధానాన్ని స్వీకరించడం, నేలలో జీవ ద్రవ్యాలను,సేంద్రీయ పదార్థాలను మెరుగుపరచడానికి పొలాల గట్లపై మొక్కలను నాటడం.
7. అవగాహన కల్పన సామర్థ్యం పెంపు - ఎలక్ట్రానిక్, వార్తపత్రికల మాధ్యమం ద్వారా అవగాహనాన్ని కల్పించడం, విజ్ఞానాన్ని తాజాపరచడం.

ఉద్యానవన శాఖ

1. అనంతపురము, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు పండ్లతోటల కోసం జీనవ రక్షణ సాగునీటి కార్యక్రమానికి రూ.13.12 కోట్లు మంజూరు చేయడమయింది.

2. వేసిన పంటలు అంటే, వేరుశెనగ, మిరప, పప్పు ధాన్యాలకు జీవన రక్షణ సాగునీరును కల్పించడం ద్వారా రబీకాలంలో 1000 ఎకరాలలలో రెయిన్ గన్ టెక్నాలజీని ప్రదర్శించడమయింది.

3. కస్టం హైరింగ్ ప్రాతిపదికపై ఆంధ్రప్రదేశ్ లోని కరువు ప్రభావిత జిల్లాలలో రైయిన్ గన్ ల ద్వారా రక్షిత సాగునీటిని అందించడం కోసం పెద్ద ఎత్తున విస్తీర్ణానికి వర్తింపజేయడానికి వ్యవసాయ శాఖ ప్రమేయంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమయింది.

పశు సంవర్ధక శాఖ

1. పంచాయతీ రాజ్ శాఖ మరియు ఆర్.డబ్ల్యు.ఎస్ ద్వారా పశువులకు త్రాగునీటిని సరఫరా చేయడం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమయింది.

2. స్థానిక యంత్రాంగం ప్రమేయం ద్వారా గ్రామాలలో ప్రస్తుతమున్న 7394 నీటి తొట్టెల ద్వారా త్రాగునీటిని సమకూర్చడానికి చర్యను ప్రారంభించడమయింది.

నీటి పారుదల శాఖ

- మెరుగైన "నీటి సంరక్షణ, సుస్థిర నిర్వహణ" ద్వారా ఆర్థిక అసమానతలను తగ్గించటానికి పేదరికాన్ని నిర్మూలించి కరవు రహిత రాష్ట్రంగా చేసే దార్శనికతతో ప్రాధమిక రంగ మిషన్ క్రింద నీటి సంరక్షణ మిషన్ నీరు చెట్టు సబ్-మిషన్ క్రింద కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించడమయింది.
- నీరు చెట్టు కార్యక్రమం క్రింద రూ.422.26 కోట్ల వ్యయమయ్యే సుమారు 52915 నీటి సంరక్షణ నిర్మాణాలను రాబోయే అయిదు సంవత్సరాలు అంటే 2015-16 నుండి 2019-20 వరకు నిర్మించాలని ప్రణాళికను రూపొందించడమయింది.
- సాగునీరు, గ్రామీణాభివృద్ధి, భూగర్భ జల, అటవీ, ఏ.పి.ఎస్.ఏ.సి వంటి నీటిని సంరక్షించే శాఖలు - మరియు వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య పరిశ్రమ, పశుసంరక్షణ, ఆర్.డబ్ల్యు.ఎస్, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి వంటి నీటి వినియోగ శాఖలలో నీరు చెట్టు కార్యక్రమం అంతర్ శాఖీయ కలయిక కార్యకలాపంగా ఉంది.

MR. SPEAKER : Srikanth Reddy garu.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి) : అధ్యక్షా, ఈ వేసవి కాలంలో ఇన్ని రోజులూ ఈ సభలో కరువుపైన చర్చ జరగలేదు. ఈ ప్రశ్నోత్తరాల సమయంలోనైనా కరువు పైన సుదీర్ఘంగా చర్చిస్తే బాగుంటుందని మీకు విన్నవిస్తూ, త్రాగునీటి సమస్య గ్రామీణ ప్రాంతాల్లో చాలా ఎక్కువగా ఉంది. గతంలో Central Government నుంచి వచ్చిన నిధులని 50 శాతం సర్పంచులకూ, 30 శాతం మండలానికీ, 20 శాతం జెడ్పీలకూ కేటాయించే పరిస్థితి ఉండేది. ఇప్పుడు 100 శాతమూ సర్పంచులకు వెళ్తోంది. ఆ సర్పంచులకు ఇచ్చింది ఖర్చు పెడదామనుకుంటే, దానిలోనుంచి 30 శాతం State Government direct గా electricity కి అని deduct చేసుకుంటుంది. 50 శాతం Cement Roads కొరకు తీసుకుంటుంది.

**9.40 AM(5)**

మిగిలిన నిధుల్లో గ్రామీణ ప్రాంతాలలో Hand Bores, Motors repairs కు వచ్చినా చేయలేని పరిస్థితి ఏర్పడింది. ప్రతి గ్రామీణ ప్రాంతాలలో ఒక గ్రామానికి 10 నుంచి 15 habitations ఉంటే అన్ని habitations లలో motors, hand pumps ఉండే పరిస్థితి ఉంది. అవన్నీ రిపేర్ చేయలేని పరిస్థితి వస్తుంది. దానికితోడు గతంలో CPWS Schemes జడ్పీ నుంచి maintain అయ్యేవి. ఇప్పుడు ఆ నిధులు కూడా లేని పరిస్థితులున్నాయి.

నిధులు చాలా కేటాయించామన్నట్లుగా మంత్రి గారు చెబుతున్నారు. మండలాల వారీగా, జిల్లాల వారీగా త్రాగు నీటికి చూస్తే చాలా తక్కువగా ఉన్నాయి. సర్పంచుల నుంచి తీసుకున్న నిధులను కూడా, Central Government నుంచి వచ్చే NREGS ను ఉపాధి హామీకి daily labour క్రింద వచ్చే వాటి నుంచి తగ్గించి CC Road వీరే చేస్తున్నట్లుగా Central Government Funds వాడుతున్నారు. National Highways, కరువుకు Central Government Funds వాడుతున్నారు. State Government నుంచి నిధులు ఇచ్చే పరిస్థితి లేదు.

త్రాగునీటి సమస్యను శాశ్వత పరిష్కార మార్గాలుగా, ఒక గ్రిడ్ ఏర్పాటు చేస్తారంటే అది కూడా చేయడం లేదు. మేము 'నీరు-చెట్టు' కు ఖర్చు పెట్టడం వల్ల భూగర్భ జలాలు చిత్తూరు, కడప జిల్లాలలో ఉప్పొంగిపోతున్నాయని ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ శాఖా మంత్రి గారు నిన్నామొన్న చెబుతున్నారు. అయ్యా, అవి ఉప్పొంగింది, మీరు పది రూపాయల పని చేసి రూ.90 జేబులో వేసుకోవడం వల్ల కాదు. చెన్నైలో తుపానులు వస్తే దాని పుణ్యాన అక్కడ వర్షాలు పడితే, మేము నీరు పైకి లాగేశాం అన్న పరిస్థితిని తీసుకొస్తున్నారు. అది వాళ్లు (అధికారపక్షంను ఉద్దేశించి) వాస్తవంగా గుర్తుపెట్టుకోవాలి. మిగిలిన చాలా జిల్లాలలో కరువు పరిస్థితి ఆ రకంగా ఉంది. రైతుల ఆత్మహత్యలు ఏ రకంగా ఉన్నాయో జిల్లాల వారీగా వివరాలు వారి దగ్గర ఉంటాయి.

అదే రకంగా రూ.1,010 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ రావాల్సిన పరిస్థితి వస్తే అందులో రూ.430 కోట్లు కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేసిన తరువాత మిగిలింది స్టేట్ కాంట్రిబ్యూషన్ ఇవ్వడం లేదు. పంటకు గతంలో enumeration అస్సలు జరగడం లేదు. ఒక పంట సరాసరిగా 75 శాతం పండితే 80 శాతం పండిన కూడా గిట్టుబాటు లేని పరిస్థితి ఉంది. గతంలో 50 శాతం పండితే కరవుగా ప్రకటించేవారు. ఇప్పుడు 30 శాతం పండినా కరవు కాదంటున్నారు. ఈ రకంగా రైతులకు అన్ని రకాలుగా అన్యాయం జరుగుతోంది. దానిని కూడా దృష్టిలో పెట్టుకోవాలి. రైతుని ఆదుకోవాలి.

కరవు మండలాల వివరాలు ఈరోజు ఉన్నది రేపు ఉండదు, రేపు ఉండేది మర్నాడు ఉండదు. అంతా కన్ఫ్యూజన్ చేస్తారు. కరవు మండలాలకు శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం అందడం లేదు. Central Government కు రూ.2400 కోట్లు కావాలని రాశామంటారు అక్కడి నుంచి రూ.400 కోట్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. దానిని కూడా ఏవిధంగా ఖర్చు చేస్తున్నారంటే, వీళ్లు (అధికారపక్షంను ఉద్దేశించి) 'నీరు-చెట్టు' కార్యక్రమానికే పెట్టుకుంటారు. అది చాలా అవినీతిమయమైన పరిస్థితి. కరవుకు ఈ నిధులు సరిపోవు. స్టేట్ గవర్నమెంట్ కూడా ఆదుకొని, కరవు మండలాలలో కనీసం రుణమాఫీ పూర్తి స్థాయిలో చేసే పరిస్థితిని తీసుకొరావాలని మీ ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Visweswara Reddy garu.

శ్రీ వై.విశ్వేశ్వర రెడ్డి (ఉరవకొండ)ః సార్, త్రాగునీటికి సంబంధించి ప్రధానంగా ఇంతకు ముందు గౌరవ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు లేవనెత్తినట్లుగా చాలా దారుణమైన పరిస్థితి ఉంది. మా జడ్‌పీ చైర్మన్ గారు అధికార పార్టీకి సంబంధించిన ఆయన. ఆయన మాకు లెటర్ రాశారు. ఈ నిధుల విడుదలకు సంబంధించి మీరు ఒత్తిడి తీసుకురండని, ఆయని చెప్పిన దాని ప్రకారం మా జిల్లాలో పైప్‌లైన్ ప్రాజెక్ట్ నిర్వహణ, ఇతర వాటి కోసం 2014-15 సంవత్సరానికి సంబంధించిన బకాయిలు రూ.75 కోట్లు ఉన్నాయి. 2015-16 సంవత్సరానికి సంబంధించిన బకాయిలు రూ.79.41 కోట్లు ఉన్నాయి. మొత్తం ఈ Drinking Water Projects కు రూ.155 కోట్లు ఒక అనంతపురం జిల్లాకే బకాయిలు ఉన్నాయి. ఇందులో రూ.10 కోట్లు మాత్రమే విడుదల చేశారు. పైప్‌లైన్స్ నిర్వహిస్తున్న వారికి జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేవు. అసలు నిధులే విడుదల చేయడం లేదు. ఈ విషయాన్ని సీరియస్‌గా పరిగణించాలని కోరుతున్నాను. జిల్లాలోనే ఇంత అవసరాలు ఉంటే రాష్ట్రమంతా ఎంత అవసరముంటుందో?

ఇంకో విషయం, కరవు మండలాలకు సంబంధించి గత సంవత్సరం జులైలోనే దాదాపు 54 శాతం మైనస్ (-) వర్షపాతం వచ్చింది. అయితే కరవు మండలాలకు సంబంధించిన ప్రకటన చాలా ఆలస్యంగా ఈ ప్రభుత్వం ఎందుకు చేయాల్సి వచ్చింది? అక్టోబర్‌లో 196 కరవు మండలాలుగా ప్రకటించి నవంబర్‌లో 163 మండలాలను ప్రకటించారు. చివరికి ఎంత ఆలస్యంగా పంపారంటే నవంబర్‌లో సెంట్రల్ మినిస్టర్ గారు హైదరాబాదుకు వచ్చినపుడు వ్యవసాయ శాఖ మంత్రి, ఏపీ నుంచి మాకు ఇప్పటి దాకా నివేదిక రాలేదని, కేవలం, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్నాటక నుంచి మాత్రమే నివేదికలు వచ్చాయన్నారు. కొత్త దాని ప్రకారం ఇప్పుడు జూలై నుంచి కూడా పంపొచ్చు. జూలై నెలలోనే పంపి ఉండవచ్చు. సెప్టెంబర్ కంతా వాళ్లు పంపడం వల్ల కర్నాటకకు ఒక్కొక్కటికి రూ.1500 కోట్లు, రూ.2000 కోట్లు వస్తే మనకు కేవలం రూ.450 కోట్లు మాత్రమే వచ్చాయి. చాలా సీకోస్ట్ ఉన్న ప్రాంతం, తుపానుకు గురయ్యే ప్రాంతం. Disaster Management కు సంబంధించి ఒక ఆఫీసర్ కూడా లేనటువంటి పరిస్థితి ఉంది. దీనిని, అగ్రికల్చర్‌ను రెండింటిని ఒకే డైరెక్టర్ చూస్తున్న పరిస్థితి ఉంది.

దీనితోపాటు మరొక్క అంశం సార్, అనంతపురం జిల్లాకు సంబంధించిన సమస్యను మొన్న నేను రైజ్ చేశాను. దానికి మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఈ సంవత్సరం ఇన్‌పుట్ సబ్సిడీ ఒక్క రూపాయి అనంతపురం జిల్లాకు ఇచ్చే అవకాశం ఉందా, లేదా, enumeration ఎందుకు ఆపేశారని నేను అడుగుతున్నాను. నిబంధనలు సడలించైనా మాకు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

MR.SPEAKER: Kalava Srinivasulu garu.

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) : సార్, విభజన చట్టం అమలు నేపథ్యంలో కరవుపీడిత రాయలసీమ జిల్లాలకు గానీ, ఉత్తరాంధ్ర జిల్లాలకు గానీ కేంద్ర ప్రభుత్వం ఒక్కో జిల్లాకు ప్రత్యేకంగా రూ.50 కోట్లు సంవత్సరానికి ఇస్తుంది. ఇప్పటికీ జిల్లాకు రూ.100 కోట్లు రావడం జరిగింది. దీనిని జిల్లాలో భూగర్భ జలాల మట్టాన్ని పెంచుకోడానికి, అలాగే త్రాగునీటి అవసరాలు ఎక్కడైతే ఉన్నాయో వాటిని తీర్చడానికి ప్రాధాన్యం ఇచ్చి Agriculture Based Areas కాబట్టి వ్యవసాయాన్ని ఎలా లాభసాటిగా మార్చాలన్న దానిపై ఈ మూడు అంశాలకు సబంధించి ప్రాధాన్యం ఇచ్చి చేపట్టే ఆ స్వేచ్ఛ ఆయా జిల్లా కలెక్టర్లకే ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అలాగే ఆయా జిల్లాలలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. సభ్యులు విశ్వేశ్వర రెడ్డి గారు చెప్పిన దానిలో ఈ త్రాగునీటి పథకాలు ప్రధానంగా అనంతపురం జిల్లాలో భూగర్భ జలాల మట్టం చాలా దిగువన పడిపోవడం వల్ల బోర్లు వేస్తే నీరు పడని పరిస్థితి ఉంది. దాని వల్ల surface water ఆధారంగా...... అంటే తుంగభద్ర ఎగువ కాలవ ఒకప్పుడు సాగునీటి కాలవ అయితే ఇప్పుడు దాదాపు 9 టీఎంసీల నీరు త్రాగునీటికి ఖర్చు అవుతున్న సందర్భాన్ని అనంతపురం జిల్లాలో మనం చూస్తున్నాం.

సమగ్రమైన త్రాగునీటి పథకాలు ఏవైతే ఉన్నాయో వాటి నిర్వహణ వ్యయం సంవత్సరానికి రూ.90 కోట్లకు పైగా అవుతోంది. దానివల్ల జిల్లా పరిషత్తుకు వచ్చే నిధుల నుంచి వాటిని ఖర్చు పెట్టాల్సిరావడం వల్ల, జిల్లా పరిషత్తుకు నిధుల సమస్య ఉండడం వాస్తవం. కానీ 'నీరు–చెట్టు' కార్యక్రమం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రధానంగా ఈరోజు భూగర్భ జలాలను పెంచేదానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. దానిని అనంతపురం జిల్లాలో ఇంకా ఎక్కువగా పంట సంజీవనీ ద్వారా లక్ష farm ponds నిర్మించాలనే లక్ష్యంగా పెట్టుకొని ఈరోజు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందించదగ్గ విషయం. దీనిని మరింత విస్తృతంగా చేస్తుంది. ఈ సమస్య ఈరోజు ఉత్పన్నమైన సమస్య కాదు. దశాబ్దాల కాలంగా నిర్లక్ష్యానికి గురైన ప్రాంతం కాబట్టి ఈరోజు దానిని రివైవ్ చేస్తూ భూగర్భ మట్టాల జలాన్ని పెంచడానికి, త్రాగునీటి అవసరాలు తీర్చడానికి, సాగునీటి విస్తీర్ణం పెంచడానికి జరుగుతున్న కృషికి అందరూ కూడా సహకరించడంతోపాటు, ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉంది. గౌరవ మంత్రి గారు దానిని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాన్ని విస్తృతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.SPEAKER: Chand Basha garu.

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి) : ధన్యవాదాలు అధ్యక్షా. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా అనంతపురం జిల్లా ఎడారి జిల్లా. ఇలాంటి జిల్లాలో త్రాగునీటి కోసం చాలా ఇబ్బందులున్నాయి. మా కదిరి నియోజకవర్గంలో దాదాపు 800 నుంచి 1200 అడుగులు బోరు వేస్తే నీరు పడే పరిస్థితి లేదు. మొన్న పడిన తుపాను వర్షాలకు కొద్ది మటుకు నీళ్లు వచ్చాయి. మోటర్లు వేయలేని పరిస్థితి, hand

pumps ఉన్నాయో వాటిని మెయింటెనెన్స్ జిల్లా పరిషత్ పరిధిలో ఉంది కాబట్టి జిల్లా పరిషత్‌ల నిధుల కొరత ఉన్నందున మొన్న వచ్చిన వర్షాలకు బోర్లల్లో నీరు వచ్చినా కనీసం hand pumps ను రిపేర్లు చేయడానికి డబ్బులు లేక hand pumps అస్తవ్యస్థంగా, నిరుపయోగంగా ఉన్నాయి. వర్షాలు పడిన తరువాత కూడా కనీసం వాటిని రిపేర్లు చేయడానికి నిధులు లేని పరిస్థితి ఉంది.

కనుక అనంతపురం జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి త్రాగునీటి కోసం, మార్చి నెల పూర్తి అయిపోయింది. ఏప్రిల్ నెల నుంచి త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంటుంది. దీనిపై ఉప ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చర్య తీసుకొని, ఈ కరవు జిల్లాను ఏ విధంగా ఆదుకోవాలో, త్రాగునీటి సమస్య రాకుండా ఏవిధంగా చర్యలు తీసుకోవాలో, ప్రభుత్వం తగిన రీతిలో నిధులు కేటాయించి, త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

MR.SPEAKER: Dy. Chief Minister garu.

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప (పెద్దాపురం) : గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో కరవును ఎదుర్కోడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

ముఖ్యంగా కరవురహిత రాష్ట్రంగా చేయాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు...

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: One minute, yes Jaganmohan Reddy garu.

**09.50AM. (6)**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల) : అధ్యక్షా, కరవుకి సంబంధించి వాకౌట్ చేయబోతున్నాం. అందుకనే we need 5minutes of time. అధ్యక్షా, ఒకవైపేమో మా ప్రభుత్వం చేస్తున్న చర్యల వల్ల భూగర్భ జలాలు విపరీతంగా పెరిగాయి అని చెప్పుకుంటూ వస్తున్నారు. ఇక్కడ పరిస్థితి చూస్తే, కొన్ని జిల్లాల్లో తుపాను కారణంగా కొద్దో, గొప్పో భూగర్భ జలాలు పెరిగాయి. కరవు తాండవిస్తోంది అని చెప్పి, ఏ రకంగా ప్రజలు నీటి కోసం కిలోమీటర్లు, కిలోమీటర్లు పోవలసి వస్తోంది అని ప్రతీ పేపర్లోను ఈ విధంగా ఫోటోలతో సహా రాస్తున్నారు. (కొన్ని వార్తాపత్రికలను సభలో చూపించారు.)

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

అధ్యక్షా, దీంట్లో ఉన్న ఫొటోల ప్రకారం శ్రీకాకుళం జిల్లా, విజయనగరం జిల్లా, తూర్పుగోదావరి జిల్లా అయితేనేమి ఉపాధి పనులు సరిగ్గా జరగడం లేదని, ఉపాధి కోసం రూ.100కోసం వంద కిలోమీటర్లు ఏరకంగా ప్రయాణం చేయవలసి వస్తోంది అనే పరిస్థితి పేపర్లో రోజు చూస్తున్నాం (కొన్ని వార్తాపత్రికలను సభలో చూపించారు.) ఇది గుంటూరు జిల్లాకి సంబంధించి.

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

అన్నీ ఈనాడు సార్. మీ అఫిషియల్ గెజిట్. నేను వేరే పేపర్నుంచి చదవడం లేదు. మీ అఫీషియల్ గెజిట్ నుంచే చదువుతున్నా.

(అధికారపక్షసభ్యులచే అభ్యంతరం)

ఇవన్నీ రోజూ కనపడుతున్న ఆర్టికల్స్. ఇంత దారుణంగా కరవు తాండవిస్తున్నది అన్న సంగతి అందరికీ తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం తరపున నుంచి వాళ్లు చేసింది ఏమిటంటే అక్టోబరు 4,5వ తారీఖు మామూలుగా usualగా కరవు మండలాలు declare చెయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వం ఈలోపల enumeration పూర్తి చేసి అక్టోబరు 5వ తారీఖు కల్లా మాగ్జిమమ్ టైమ్లో కరవు మండలాలు declare చెయ్యడం అయిపోవాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం కరవు కింద 2015-16కి సంబంధించి అక్టోబర్ 27 న 196 మండలాలు డిక్లేర్ చేసింది. దాని తరువాత రెండవ దఫా కరవు మండలాల కింద నవంబరు 21వ తారీఖున మరో 163 మండలాలు డిక్లేర్ చేసింది. ఇక్కడ ఆశ్చర్యం ఎందుకు అనిపిస్తుంది అంటే, నవంబరు 17, 18, 19 తేదీలలో వరదలు వచ్చిన పరిస్థితుల్లో, నవంబరు 21వ తారీఖున మరో 163 మండలాలు కరవు మండలాలుగా డిక్లేర్ చేస్తారు. ఏమి జరుగుతోంది అంటే, కరవు మండలాలు డిక్లేర్ చెయ్యడం, తరువాత enumeration చేసే కార్యక్రమాలు ఇవన్నీ ఎప్పుడు చేస్తారు? అక్టోబరు 5వ తారీఖుకల్లా అన్నీ కంప్లీట్ చేసి కేంద్రానికి మనం నివేదికలు పంపించాల్సింది పోయి మనం నవంబరు 21వ తారీఖున 163 మండలాలు కరవు మండలాలుగా డిక్లేర్ చేస్తే ఏ రకంగా మనకి సహాయం అందుతుంది. అక్టోబరు 5వ తారీఖున జరగవలసిన కార్యక్రమం నవంబరు 21తారీఖు వరకూ జరగడం లేదూ?

మిస్టర్ స్పీకర్: ప్లీజ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, దాంట్లో భాగంగానే కేంద్రానికి మనం రూ.2343కోట్లు కావాలి అని అడిగితే, కేంద్రం కేవలం ఒక దఫా రూ.433కోట్లు మరో దఫా రూ.280కోట్లు ఇచ్చింది. అంటే కేంద్రం ఇచ్చింది మూడవవంతుకి కూడా సరిపోవడం లేదు అని మళ్లీ మనమే మాట్లాడుతున్నాం. కేంద్రానికి మనం ఎప్పుడు పంపించాలి, ఎప్పుడు పంపించాం అని లెక్కలు వేసుకుంటే ఇవన్నీ కూడా

మనం చేతులారా సరిగ్గా స్పందించని కారణంగా జరుగుతోందని చెప్పి తేటతెల్లమవుతోంది. ఒకవైపున కరవు తాండవిస్తుంటే, మరోవైపున కేంద్రం నుంచి తెచ్చుకోవలసినవి సకాలంలో మనం రిపోర్టులు పంపించక తెచ్చుకోలేని పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపున చూస్తే చివరికి 2015-16కి సంబంధించి ఇన్‌పుట్‌సబ్సిడీ ఇంతవరకూ రూపాయి అంటే రూపాయి కూడా రైతులకు అందలేదు. ఇంతకన్నా దారుణమేదీ ఉండదు. పోనీ నీళ్ల కేటాయింపులకి సంబంధించి ఆర్.డబ్ల్యూ.ఎస్. కింద ప్రభుత్వం చేస్తున్న కేటాయింపులు ఏమిటి అని చూస్తే మంత్రిగారికి అడిగిన ప్రశ్నకు సమాధానం మంత్రిగారే లిఖిత పూర్వకంగా ఇచ్చారు. ఇక్కడ కొన్ని జిల్లాలు చదువుతాను. కడప ఆర్.డబ్ల్యూ.ఎస్. కింద నిధులు కేటాయించింది రూ.2కోట్లు. మా పులివెందులకు పార్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మాకు డ్రింకింగ్ వాటర్ వస్తుంది. 8నెలల నుంచి అక్కడ పనిచేస్తున్న వాళ్లకు కనీసం జీతాలు ఇవ్వడం లేదు. అంతటి దారుణంగా ఆర్.డబ్ల్యూ.ఎస్ పనితీరు కనిపిస్తోంది. ఇంతకముందే మా విశ్వేశ్వరరెడ్డి అన్న చెప్పాడు.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె. ప్లీజ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః తెలుగుదేశం పార్టీకి చెందిన అనంతపురం జిల్లా జెడ్.పి.ఛైర్మన్ అసెంబ్లీలో దయచేసి అడగండి అని మాకు లేఖలు రాస్తున్నారు. రూ.155కోట్లు డ్రింకింగ్ వాటర్ లిఫ్ట్‌ల కోసం అని అడుగుతుంటే ఇచ్చింది రూ.10కోట్లు. ఈవిధంగా చాలీచాలని కేటాయింపులన్నీ కూడా ప్రతీ జిల్లాకు మనం చేస్తున్నాం. ఇదేరకంగా ఇంతకముందు నేను ఫొటోలు చూపించిన కృష్ణా, గుంటూరు, తూర్పుగోదావరి, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లా అన్ని జిల్లాలు చూపించా. మీరు డ్రింకింగ్ వాటర్ కోసం ఆర్.డబ్ల్యూ.ఎస్. కింద కేటాయింపులు చేసింది తూర్పుగోదావరి రూ.15లక్షలు, పశ్చిమగోదావరికి రూ.35లక్షలు. ఇవి ఏరకంగా సరిపోతాయి? రాతపూర్వకంగా మీరు ఇచ్చిన జవాబు ఇది. ఇంతటి దారుణంగా మీరు కరవు వచ్చినా పట్టించుకోలేని పరిస్థితి కనిపిస్తోంది.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె. ప్లీజ్ కన్‌క్లూడ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః కాబట్టి మేము నిరసన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాం.

(ప్రతిపక్షసభ్యులందరూ షేమ్ షేమ్ అంటూ సభ నుంచి వాకౌట్ చేశారు)

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారూ..

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం) ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కరవు మీద చాలా సీరియస్‌గా తీసుకుని ఎప్పటికప్పుడు మంత్రివర్గంలో, అధికారులతో సమావేశాలు పెట్టి కరవుని ఎదుర్కోవాలని చెప్పి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. ఎప్పుడూ కూడా కరవు మీద అశ్రద్ధ చెయ్యలేదు. ఎందుకంటే కరవు రహిత రాష్ట్రంగా చెయ్యాలనే ఉద్దేశంతో చంద్రబాబునాయుడుగారు

ఎప్పుడూ ముందుకు నడుస్తున్నారు. అయితే మన ప్రతిపక్షనాయకులు కొంతమంది ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారు. గ్రామీణ నీటిపారుదల కోసం నిధులు వేసవికాలంలో ఎస్.ఐ.ఎస్.డి.ఆర్.ఎఫ్. నుండి మంచినీటి సరఫరా కోసం రూ.76కోట్లు ఇప్పటికే విడుదల చేయ్యడం జరిగింది. అవసరమైతే మరిన్ని నిధులు కూడా విడుదల చెయ్యడం జరుగుతుంది.

ఇన్‌పుట్ సబ్సిడీ కింద పంటనష్టానికి enumeration ప్రక్రియ పూర్తయ్యింది. కరవు కింద రూ.732కోట్లకి కేంద్రానికి ప్రతిపాదన పంపిచడం జరిగిందని తెలియజేస్తున్నాను. అలాగే విశ్వేశ్వరరెడ్డిగారు అడిగిన దానికి గాను రూ.76కోట్లు నీటికోసం విడుదల చెయ్యడం జరిగింది. రూ.156కోట్లు గ్రామీణ నీటికోసం విడుదల చెయ్యడం జరిగింది.

అలాగే కరవు మండలాలను ప్రకటించే విషయంలో సెప్టెంబరు 30వ తేదీ వరకు వేచిచూడవలసిన అవసరం ఉన్న మేరకు కరవు నివేదికను తయారు చేసి కేంద్రానికి పంపడం జరిగింది. అక్టోబరులో వర్షాలు సరిగ్గా రాకపోయిన పరిస్థితిని సమీక్షించి, తిరిగి 163 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం జరిగింది.

అలాగే నీరు-చెట్టు కార్యక్రమం గురించి కాలువ శ్రీనివాసుల గారు చెప్పారు. నీరు-చెట్టు కార్యక్రమం ద్వారా పంట సంజీవని అనే ప్రతిపాదన ద్వారా ప్రతి జిల్లాకు లక్ష నీటి కుంటలను తవ్వాలని ముఖ్యమంత్రిగారు చంద్రబాబునాయుడు గారు ప్రతీ మీటింగులోను కూడా భూగర్భ జలాలను పెంచాలనే ఉద్దేశంతో తప్పనిసరిగా చెయ్యాలని చాలా గట్టిగా పట్టుదలతో నీటికుంటలు తవ్వించాలని సంకల్పంతో ఉన్నారని తెలియజేస్తున్నాను. ఛాంద్‌భాషాగారూ నిధుల కొరత ఉందని చెప్పారు. నిధుల కొరత లేదు. ఆర్.డబ్ల్యూ.ఎస్.శాఖ అడిగినన్ని నిధులు విడుదల చేస్తోందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారు కొన్ని విషయాలు చెప్పారు. అక్టోబరులో 196 మండలాలను నిర్ధారించడం, నవంబరు నెలలో తిరిగి అక్టోబరు నెలలో వర్షం పడిందని మండలాలను తిరిగి సమీక్షించుకుని 163 మండలాలుగా ప్రకటించామన్నారు. అంటే మనకి మొదట విడత కొన్ని మండలాలు ప్రకటించాం. రెండవ విడత కొన్ని మండలాలు ప్రకటించాం. అక్కడ పరిస్థితిని బట్టి, నార్మ్స్‌ని బట్టి ఏదైనా ఒక మండలాన్ని కరవు మండలంగా ప్రకటించాలంటే నార్మ్స్ రావాలి. ఆ నార్మ్స్ ప్రకారం ప్రకటించడం జరిగిందని తెలియజేసుకుంటున్నాను. అలాగే కేంద్రానికి నివేదిక లేటుగా పంపించారని చెప్పారు. ఎప్పుడూ కూడా ముఖ్యమంత్రిగారు కేంద్రానికి మాకు నిధులు కావాలి అని అడుగుతుంటారు. అధిక వర్షాలు వచ్చాయి, కరవు వచ్చింది అని ఎప్పటికప్పుడు కేంద్రానికి రిపోర్టు ఇచ్చి, అలాగే కేంద్రహోంమంత్రి గారిని కూడా కలిసి ఎప్పటికప్పుడు మాకు నిధులివ్వాలని చెప్పి గౌరవ

ముఖ్యమంత్రిగారు పర్స్యూ చేసి అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఈరోజు కరవు వచ్చింది. కరవు కోసం రాయలసీమలో కరవు ఉంది కరవుని దాటాలి. ఎట్టి పరిస్థితుల్లోను కరవుని పారద్రోలాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ కూడా ప్రయత్నం చేస్తున్నారు. అన్ని చర్యలు కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now Question No.2464, Minister for Irrigation. ఈరోజు వారి పుట్టినరోజు. శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం.2464

శ్రీ శ్రీరాం రాజ గోపాల్, ఎం.ఎల్.ఏ.,

(ఈ సందర్భంలో ప్రతిపక్షసభ్యులు సభలోనికి ప్రవేశించారు)

**గౌరవనీయులైన జలవనరుల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) జగ్గయ్యపేట నియోజక వర్గంలోని ఆయకట్టు రైతులకు సాగునీటిని సరఫరా చేసేందు కోసం కృష్ణా నదిపై ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టును మంజూరు చేసేందుకు ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఆ) అయితే ఆ వివరాలేమిటి?

**జలవనరుల శాఖా మంత్రి(శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు)** ః

అ) అవునండీ.

ఆ) ఇది రూపకల్పన దశలో ఉన్నది. పథకాన్ని రూపొందించిన తరువాత వివరాలను తెలియజేయడమవుతుంది.

( పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినందుకు సభాపతిగారికి మంత్రి శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు ధన్యవాదాలు తెలియజేశారు.)

మిస్టర్ స్పీకర్ః రాజగోపాల్ గారూ..

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట) ః నమస్కారం అధ్యక్షా, మంత్రిగారు సానుకూలంగా ఉందని చెప్పారు. చాలా సంతోషం. అదేవిధంగా వారికి ఈరోజు పుట్టినరోజు సందర్భంగా వారికి

శుభాకాంక్షలు తెలుపుతూ, జగ్గయ్యపేట నియోజకవర్గానికి సంబంధించినటువంటి ఈ ప్రాజెక్టు, దీనికి ప్రత్యేకంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ నుంచి డి.వి.ఆర్. (దేవినేని వెంకటరమణ కెనాల్) అదేవిధంగా దామోదరం బ్రాంచ్ కెనాల్ మంగాపురానికి లక్ష ఎకరాలకు సంబంధించినటువంటి ప్రశ్న. పూర్తిగా మాకు 14టిఎంసి నీళ్లు రావలసి ఉండగా 6,7టిఎంసిల నీరు మాత్రమే ఇస్తున్నారు. ఈ ఏడు పూర్తిగా అత్యల్ప వర్షపాతం వలన ఒక్కచుక్క నీరు కూడా ఇవ్వలేదు. ఈ విషయాన్ని మంత్రిగారు ఉమామహేశ్వరరావుగారి దృష్టికి తీసుకువెళ్లాక వారు స్వయంగా వచ్చి కృష్ణా నదిలో ఎక్కడైతే ముత్యాల గ్రామం దగ్గర లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఏర్పాటుకి ప్రతిపాదన ఉందంటే వారే స్వయంగా వచ్చి దానిని పరిశీలించారు. ఈ విషయాన్ని ప్రత్యేకంగా మంత్రిగారు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్తే వారు కూడా సానుకూలంగా స్పందించారు. మేము ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఈ పథకాన్ని ఏదైతే కేంద్రప్రభుత్వంలో PMKSY ఏదైతే స్కీము ఉందో, ఆ స్కీము ద్వారా ప్రతిపాదన పంపించి మా రైతాంగాన్ని ఆదుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**ఉ.10.00 (7)**

అదేవిధంగా పోలంపల్లి ప్రాజెక్టుకు 2004లో శంకుస్థాపన చేసినప్పటికీ ఆనాటి ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికీ అసంపూర్తిగానే మిగిలి ఉంది. దానిని కూడా మంత్రి ఉమా మహేశ్వర రావు గారు స్వయంగా పరిశీలించారు. తెలంగాణా ప్రభుత్వ బార్డరులో వున్న ప్రాజెక్టు అది. దానికి ఈ మధ్య ఎక్స్‌పర్ట్స్ కమిటీని కూడా మంత్రి గారు పంపించారు. తెలంగాణా ప్రభుత్వంతో మాట్లాడి ఆ ప్రాజెక్టుకు ఇరువైపులా కరకట్టలను నిర్మించడం ద్వారా ఆ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకొచ్చి మున్నేరు ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ (కొవ్వూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా మంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు. ఇందాక కరువు గురించి సభ్యులు మాట్లాడినప్పుడు దాని పరిష్కారం కొరకు తీసుకున్న చర్యల గురించి మంత్రి గారు వివరించడం జరిగింది. నా నియోజకవర్గంలో నాలుగు ఎత్తిపోతల పథకాలున్నాయి. అక్కడ ఎకరానికి 65 బస్తాలు పండించేలా చేసి రైతుల మనసులను దోచుకున్న పరిస్థితి మంత్రి దేవినేని ఉమ గారికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది. ముఖ్యంగా ఇప్పుడు నేను మాట్లాడదలచుకున్నదేమంటే, ఎత్తిపోతల పథకాలున్న ప్రాంతాలలో బోర్లు వేసుకోవటానికి అనుమతులివ్వటం లేదు కాబట్టి, వాటికి అనుమతించి ఉపరితల గోదావరి నీటికన్నా భూగర్భ జలాలను వాడుకోవటానికి అనుమతిని మంజూరు చెయ్యాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.రవీంద్రనాథ రెడ్డి (కమలాపురం) : థాంక్యూ సర్, థాంక్యూ వెరీ మచ్. మా కమలాపురం నియోజకవర్గంలో వల్లూరు మండలం చాలా కరువు పీడిత ప్రాంతం. అక్కడ కుందూ నదిమీద

ఎత్తిపోతల పథకాన్ని ప్రపోజ్ చేస్తూ ఆర్‌ఐసి ద్వారా ఇరిగేషన్ వాళ్లు పంపించటం జరిగింది. ఆ మండలంలో ఐదు చెరువులున్నాయి. అవన్నీ గొలుసుకట్టు చెరువులు కాబట్టి, ఒక్క చెరువునైనా నింపగలిగితే మిగతా చెరువులన్నింటినీ నింపే అవకాశముంటుంది. దాదాపు పది వేల ఎకరాలకు నీరందించే అవకాశముంటుంది. కాబట్టి నేను మినిస్టర్ గారిని మీ ద్వారా రిక్వెస్ట్ చేసేదేమంటే, ఆ పథకానికి రూ.60 కోట్లు కేటాయించినట్లయితే పది వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించగలిగే పరిస్థితి ఉంటుంది. అలాగే మిగతా నా నియోజకవర్గంలో 82 చెరువులుండగా వాటిలో ఎనిమిది చెరువులను మాత్రమే 'నీరు-చెట్టు' కార్యక్రమం కింద తీసుకోవటం జరిగింది. మిగిలిన చెరువులకు కూడా ఆ కార్యక్రమాన్ని విస్తరించినట్లయితే నా నియోజకవర్గంలోని మిగతా ప్రాంతాలలో ఉన్న చెరువులన్నీ నిండి అభివృద్ధి చెందే అవకాశముంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు (మైలవరం) : అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీరాం తాతయ్యగారు చెప్పినవిధంగా జగ్గయపేట నందిగామ నియోజకవర్గాలలో దగ్గర దగ్గర దేవినేని వెంకటరమణ బ్రాంచ్ కెనాల్ క్రింద 45,600 ఎకరాలు, పోలంపల్లి కెనాల్ క్రింద 19,200 ఎకరాలు,దాములూరు మేజర్ కెనాల్ క్రింద 26,400 ఎకరాలు, మొత్తం 91,200 ఎకరాలు నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద నీరు అందని పరిస్థితి ఉంది. నల్గొండ నుంచి ఇటు 21వ బ్రాంచ్ కెనాల్ చెరు మాదారం ట్యాంక్ ద్వారా ఈ ప్రాంతాలకు నీరు రావలసిన అవసరం వుంది. అదేవిధంగా మున్నేరు ఆయకట్టు క్రింద నీరు రావలసిన పరిస్థితులలో పైనున్న వర్షాభావ పరిస్థితులకారణంగా శ్రీశైలం ప్రాజెక్టులోకి నీరు రాకపోవడం వల్ల ఈ ఆయకట్టు చాలా ఇబ్బందిపడుతోంది. దాని మీద గత డిసెంబర్‌లో అక్కడి నీటి సంఘ అధ్యక్షులు, మాజీ మంత్రి శ్రీ నెట్టెం రఘురామ్ గారు, ఎమ్మెల్సీ జనార్ధన్ గారు, గౌరవ సభ్యులు శ్రీ రాం తాతయ్య గారి నాయకత్వంలో ఆ కాలవల మీద తిరిగి కృష్ణానది నీళ్లను మా సోదరుడు స్వర్గీయ దేవినేని వెంకటరమణ 1998లో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రపోజ్ చేస్తే 1999లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో 50 వేల ఎకరాలకు లిఫ్ట్ చేసి జగ్గయ్యపేట, నందిగామ రైతాంగాన్ని కాపాడాం. అదేవిధంగా వీళ్లందరూ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లగానే ముత్యాలు దగ్గర సోర్స్ ఉంది కాబట్టి లక్ష ఎకరాలను సాగులోకి తీసుకురావచ్చని మాకు ఆదేశాలివ్వడంతో దానిపై ఎపిఎస్ఐడిసి ఆధ్వర్యంలో డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు తయారవుతోంది. రిపోర్టు రాగానే కేంద్ర, రాష్ట్ర నిధులతో ఏవిధంగా దానిని తీసుకురావాలో పరిశీలన చేసి తీసుకొస్తాం. మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేయవలసిందేమంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి దశాబ్దకాలంలో రాష్ట్రంలో దాదాపు 175 లిఫ్టులు మూలనపడి వున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే వాటికి రు.133 కోట్లను ఖర్చు పెట్టి వాటిని బాగుచేసి లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకురావడం జరిగింది. అదేవిధంగా దశాబ్దకాలంగా ఎన్ని లిఫ్టులు మూలనపడివున్నాయని, మళ్లీ ఆరా తీస్తే ఇంకా 389 లిఫ్టులున్నాయని తేలితే వాటికి రూ.296

కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఆ డబ్బు ఖర్చు చేసి వచ్చే ఖరీఫ్ నాటికి రెండు లక్షల మూడు ఎకరాలను సాగులోకి తీసుకురావడం జరుగుతుంది. ఈ ఖరీఫ్‌లో ఏవిధంగా లక్షా 50 వేల ఎకరాలను సాగులోకి తెచ్చామో ఏపీఎస్ఐడీసీ ద్వారా మరో రూ.296 కోట్లు ఖర్చు చేసి వచ్చే ఖరీఫ్ నాటికి మరో రెండు లక్షలపై చిలుకు ఎకరాలను సాగులోకి తీసుకొస్తామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీరాం తాతయ్య గారు చెప్పినవిధంగా ముత్యాలు దగ్గర కృష్ణానది నీటిని లిఫ్ట్ చేసి నాగార్జునసాగర్‌లోకి వదిలినట్లయితే మున్నేరు ఆయకట్టు మరియు దేవినేని వెంకటరమణ బ్రాంచ్ కెనాల్ కింద లక్ష ఎకరాలు సాగవుతుంది కాబట్టి దశలవారీగా తీసుకోవడానికి ముఖ్యమంత్రి గారు ఏవిధంగా తీసుకోవాలో పరిశీలించాలని ఆదేశాలిచ్చారు కాబట్టి క్లియరెన్సులు తీసుకొని వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నెం.2369, మినిస్టర్ ఫర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్.

**ప్రశ్న నెంబర్ 2369 (ప్రశ్న వరుస సంఖ్య 138)**

ప్రశ్న నెం.2369 (138)

సర్వశ్రీ/శ్రీమతి

రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు,

కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు,

రాజన్నదొర పీడిక,

బుడి ముత్యాల నాయుడు,

ఉప్పులేటి కల్పన,

ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) విజయనగరం, మచిలీపట్నం మునిసిపాలిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మునిసిపలు కార్పొరేషన్లుగా ప్రకటించిందన్న విషయం వాస్తవమేనా ;

బి) అయితే, సదరు మునిసిపాలిటీలలో ప్రస్తుత ఛైర్మను పదవి ఏమిటి ;

సి) ఎన్నికలు నిర్వహించనట్టి మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల సంఖ్య ఎంత ; వాటిని ఎప్పటిలోగా ఎన్నికలను నిర్వహించడమవుతుంది ?

శ్రీ పి. నారాయణ గారు (పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి)

(సమాధానం)

ఎ) 12-02-2016 తేదీగల మునిసిపలు పరిపాలన శాఖ జి.ఓ.ఎంఎస్.నెం.35, 12-02-2016 తేదీగల మునిసిపలు పరిపాలన శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.36లతో సహా 09-12-2015 తేదీగల మునిసిపలు పరిపాలన శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం. 266, 09-12-2015 తేదీగల మునిసిపలు పరిపాలన శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.268 ల ద్వారా ప్రభుత్వం విజయనగరం, మచిలీపట్నం మునిసిపాలిటీలను విస్తృత పట్టణ ప్రాంతాలుగా (మునిసిపలు కార్పొరేషన్లు) అప్‌గ్రేడ్ చేస్తూ ఉత్తరువులను జారీ చేసింది. అయితే, పరిపాలన కారణాల వల్ల సదరు జి.ఓలను గెజిటులో వేయలేదు, ప్రకటించలేదు.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) 1. మునిసిపాలిటీలు/కార్పొరేషన్లకు ఈ క్రింది విధంగా ఎన్నికలు నిర్వహించవలసివుంది.

1. మునిసిపాలిటీలు/నగర పంచాయతీలు - 4
(రాజాం, నెల్లిమర్ల, కందుకూరు & రాజంపేట)

2. కార్పొరేషన్లు - 7
( జివిఎంసి, కాకినాడ, గుంటూరు, ఒంగోలు, కర్నూలు, తిరుపతి & శ్రీకాకుళం (కొత్తగా ఏర్పాటు చేయడమయింది) )

2. కోర్టు కేసులు పరిష్కారమైన తరువాత, ఓటర్ల జాబితాను సవరించడం, ఎస్‌సి, ఎస్‌టి, బిసి & మహిళా ఓటర్లు మొదలగునటువంటి వారిని గుర్తించడం వంటి వాటికి సంబంధించిన ఇతర పరిపాలక చర్యలను తీసుకుంటూ ఎన్నికలను నిర్వహించడమవుతుంది.

శ్రీ ఆర్. వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి) : అధ్యక్షా, మంత్రి గారు తన సమాధానంలో మొదటి ప్రశ్నకు పరిపాలనా కారణాల వల్ల సదరు జీవోలను గెజిట్‌లో వేయలేదు, ప్రకటించలేదని చెప్పారు. మరి వాస్తవం కానిది ఈ సభలో ఎందుకు చెబుతున్నారో నాకు బోధపడలేదు. మచిలీపట్నానికి సంబంధించి జీవో ఎమ్ఎస్ నెం.268. ఆ జీవోను ఇప్పుడు చదివి వినిపించటానికి సమయం లేదు కాబట్టి చదవలేకపోతున్నాను. మచిలీపట్నం మునిసిపాలిటీని మునిసిపల్ కార్పోరేషన్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ ఇచ్చిన జీవో అది. ఆ జీవోలోని రెండవ పేజీలోగల నోటిఫికేషన్‌లో "In excise of the powers conferred on clause 'D' of Section 2 of the Andhra Pradesh Municipal Corporation Act, 1994, Andhra Pradesh Act No.25 of 1994 r/w Rule 2 of the Andhra Pradesh Municipal Corporations…. "Fixation of criteria for specification of larger urban areas" - the Governor of Andhra Pradesh hereby declares the areas covered under Machilipatnam Municipality, Krishna District as larger urban area with immediate effect in the name of Machilipatnam Municipal Corporation. "ఇది నోటిఫికేషనా కాదా? మరి నోటిఫికేషన్ ఇష్యూ చేయలేదని మంత్రి గారు తన సమాధానంలో ఎలా చెబుతారు? జీవోలోని భాగంగానే నోటిఫికేషన్ అని హెడ్డింగ్ పెట్టిన దానినే నేను ఇప్పుడు చదివి వినిపించింది. పరిస్థితి ఆ విధంగా ఉంటే మంత్రి గారు నోటిఫికేషన్ ఇష్యూ చేయలేదని చెబితే ఎలా అధ్యక్షా? ఈ జీవో 9.12.2015న జారీ అయ్యింది. ఆ జీవో వచ్చిన తరువాత స్థానిక శాసనసభ్యులు మరియు గౌరవ ఆబ్కారి శాఖామంత్రి గారు మరియు ఆ

కార్పోరేషన్ కౌన్సిలర్లు కార్పోరేషన్‌గా కన్వర్ట్ అయ్యింది కాబట్టి మీరే కాబోయే మేయరు అని చైర్మన్‌ను అభినందించి సంబరాలు కూడా చేసుకోవటం జరిగింది.

**10.10am (8)**

బాధ్యత గల మంత్రిగారు అబ్కారీ మంత్రిగా వ్యవహరించినప్పుడు ప్రభుత్వం జీవో మంజూరు చేసి నోటిఫికేషన్ ఇచ్చారు కాబట్టి ఆయన మేయర్ అయ్యారని వాళ్లందరిని కూడా ఆయన అభినందించారు. అలాకాకుంటే ఈ రకమైన సెలబ్రేషన్స్ బాధ్యత గల మంత్రిగారు ఎందుకు చేస్తారు? ఒక్క అదే కాకుండా ఆ తరువాత మున్సిపల్ మీటింగ్ అయ్యింది. ఆ మున్సిపల్ మీటింగ్ నోటీసులో కార్పొరేషన్ అని ఇచ్చారు. మేయర్ అని ఇచ్చారు. అక్కడ నేమ్ బోర్డు మార్చారు. అదే కాకుండా జనవరి నెలలో జన్మభూమి కార్యక్రమం జరిగిందని మనందరికి తెలుసు. ఆ జన్మభూమి కార్యక్రమంలో కూడా చాలా స్పష్టంగా ఆయన మేయర్‌గానే ఆ జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. కాబట్టి ఈరోజు నోటీసు ఇష్యూ చేయలేదనడం ఎంతవరకు వాస్తవం? అదేవిధంగా పూర్తిగా అక్కడ నేమ్ బోర్డులతో సహా స్టేషనరిలతో సహా అంతా మార్చడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ఓకే.

అధ్యక్షా, ఐదునిమిషాలు కంటే ఎక్కువ సమయం తీసుకోను. అదేవిధంగా మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ గారు డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు క్లారిటీ గురించి ఒక లేఖ రాయడం జరిగింది. దాంట్లో I submit that the Machilipatnam Municipality was upgraded as Municipal corporation, Machilipatnam vide Government orders first reference cited. Subsequently, the gazette notification was published in the Andhra Pradesh Gazette dated 10.12.2015 అంటే నోటిఫికేషన్ ఇష్యూ చేసింది ఇందాక చదివి వినిపించాను. ఇప్పుడు కమీషనర్ గారు డైరెక్టర్‌కు రాసిన లేఖలోనే చాలా స్పష్టంగా తేది 10.12.2015 గెజిట్ నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగింది. దాని ప్రకారంగా మేము ఏమి ఆర్డర్స్ తీసుకోవాలని క్లారిఫికేషన్ రాయడం జరిగింది. కాబట్టి ఇంత జరిగాక, అది పెండింగ్‌లో పెట్టాం, ఇది మున్సిపాలిటీగా కొనసాగుతుంది, వాళ్లు చైర్‌పర్సన్‌గా కొనసాగుతారని చెప్పడం కరెక్టు కాదు. Due to administrative reasons అన్నారు. అడ్మినిస్ట్రేటివ్ కారణాలు ఏమిటి? చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా అపారమైన అనుభవం ఉన్న వ్యక్తిగా అందరూ భావిస్తున్నారు. మరి దానికి తగినట్లుగా ప్రభుత్వం, మంత్రుల పనితీరు ఆ ప్రకారంగా లేనట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే, ఈరోజు ఈ చర్య వలన, ఈజీవో వలన ఏమి అవుతుంది? దీని పరిణామాలు ఏమిటి? పరిణామాలు ప్రస్తుతం మున్సిపాలిటీలు ఏవైతే elected bodies ఉన్నాయో, ఆ elected bodies తక్షణమే రద్దు అవుతాయి. వీళ్లు తీసుకున్న చర్యల వల్ల, ఈ జీవో వల్ల మరి ఆ విధంగా రద్దు చేస్తారా? ఇప్పుడు రద్దు అవుతాయా? రద్దు అయ్యి మళ్లీ ఎన్నికలు పెడతారా? ఏవైతే పెండింగ్

ఉన్నాయో మూడవ భాగానికి సంబంధించి, 'సి'కి సంబంధించి పెండింగ్ ఎలక్షన్స్ ఏవైతే చెప్పామో, ఆ ఎలక్షన్‌కు సంబంధించి ఇప్పటిదాకా ఎలక్షన్స్ జరిపించలేదు. రెండు కారణాలు చెబుతున్నారు. కోర్టు కారణం ఒకటి. రెండవది ఓటర్లు లిస్టింగ్ అని చెబుతున్నారు. కోర్టు గురించి ఎవరూ అడగరు. కోర్టు సమస్యలు లేకుండా అనేక మున్సిపల్ కార్పొరేషన్స్‌లో ఎలక్షన్స్ పెండింగ్ ఉన్నాయి. అవి ఎందుకు జరపడం లేదు? దయచేసి elected bodies లేకుండా అక్కడ అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉంది. మంత్రిగారు చెప్పవలసిన సమాధానం నోటిఫికేషన్ ఇష్యూ అయ్యింది, పబ్లిష్ అయ్యిందని కూడా అక్కడ మున్సిపల్ కమీషనరు లేఖలో తెలిపారు. కాబట్టి దీని position ఏమిటి? మీరు ఇప్పుడున్న కౌన్సిల్స్‌ను రద్దు చేయబోతున్నారా? లేదా? మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది.

(ఆ సందర్భంలో ఉప్పులేటి కల్పన మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు) : అధ్యక్షా, మా శాసనసభ్యులు శ్రీ వెంకట సుజయ్ కృష్ణ రంగారావు గారు చెప్పినట్లు మున్సిపల్ చైర్మన్లు ఎప్పుడైతే ఈ నోటిఫికేషన్ ఇచ్చి జీవో ఏదైతే ఇచ్చారో, ఆ జీవో ఇచ్చిన వెంటనే వాళ్లు నేమ్ బోర్డులు మార్చుకొని మేయర్‌గాని వాళ్లు మేయర్స్ అన్నట్టుగా ఆయన చెప్పినట్లు సెలబ్రేషన్స్ కూడా చేసుకున్నారు. అయితే వాళ్లు మేయర్లా, చైర్మన్లా అన్నది తెలియక త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. అయితే ఈ ప్రభుత్వం confusion లేకుండా వాళ్లను మేయర్లు అయితే ఎన్నికలు పెట్టాలన్న విషయం తెలిసి ఉండి కూడా ఆ జీవో ఇచ్చింది. మరి వాళ్లను అడిగితే వాళ్లు ఏమి చెబుతున్నారంటే జీవో మళ్లీ రద్దు చేశారు. మేయర్లుగా మున్సిపల్ కార్పొరేషన్లుగా ఇచ్చిన జీవోని రద్దు చేసి మున్సిపాలిటీలుగానే కంటిన్యూ అవుతున్నాయని చెప్పి జీవోలు ఇచ్చారని అన్నారు. అది వాస్తవమా? కాదా అని చెప్పి మంత్రిగారిని అడుగుతున్నాం. ఈ confusion లేకుండా చేయాలని చెప్పి కార్పొరేషన్లుగా మారిస్తే, మరి వాటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం కూడా ఉంది. దానిపైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ముస్తఫా గారూ.

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (గుంటూరు తూర్పు): అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గుంటూరు నగరానికి సంబంధించి ఎలక్షన్స్ అయితే తొమ్మిది సంవత్సరాల నుంచి జరగడం లేదు. పరిపాలనకు సంబంధించి పాలక వర్గం లేకపోవడం వలన గుంటూరు నగరంలో పనులు కానీయండీ, ఏదైనా కానీయండీ జరగడం లేదు. నిజంగా చెప్పాలంటే

మంచి నీళ్ల సమస్య చాలా ఎక్కువగా ఉంది. కాబట్టి ఎలక్షన్‌ను ఎప్పుడు చేపడతారో మంత్రిగారు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మంత్రిగారూ.

శ్రీ పి. నారాయణ (పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు) ః అధ్యక్షా, తేది 09.02.2015న జీవో నెం.266,268 ద్వారా ఈ యొక్క విజయనగరం, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్లుగా ప్రకటించాం. అయితే అక్కడ ఉన్న లోకల్ bodies వచ్చి మమ్మల్ని అప్రోచ్ కావడం జరిగింది. ఎందుకంటే, 1994 యాక్ట్ సెక్షన్ 36ప్రకారం automatic గా అవి dissolve అవుతాయి. అందువలన వాళ్లు, మా period అయ్యేదాకా చేయవద్దని వాళ్లు రిక్వెస్ట్ చేస్తే వెంటనే ఆ జీవోను గెజిట్‌లో పబ్లిష్ చేయడం ఆపివేశాం. దానిని పబ్లిష్ చేయలేదు. ఇమ్మిడియట్‌గా ఆ కన్‌ఫ్యూజన్ పోవడానికి తేది 12.02.2016న జీవో నెం.35, 36 ద్వారా చాలా క్లియర్‌గా రెండు పాయింట్లు ఇచ్చాం. ఒకటి ఏమిటంటే, ఈ యొక్క కౌన్సిల్ period expire అయిన తరువాత మున్సిపల్ కార్పొరేషన్లుగా అవుతాయని, అంతేగాకుండా ఈ జీవో నెం.35, 36 కూడా తేది.09.02.2015 న అంటే 266, 268 జీవోలు ఇచ్చిన రోజు నుంచి effect అవుతాయని చాలా క్లియర్‌గా ఇచ్చాం. అందువలన ఇప్పుడున్న bodies as it is గా కంటిన్యూ అవుతాయి. ప్రస్తుతం వాటి యొక్క స్టేటస్ మున్సిపాలిటీలు. ఈ elected bodies period అయిన తరువాత అవన్నీ మున్సిపల్ కార్పొరేషన్లుగా మారతాయి. రెండవది గుంటూరులో ఓటర్ల జాబితా లిస్ట్ ప్రాసెస్ చేయడం జరుగుతోంది. ఎలక్షన్ కమీషన్ జీవిఎంసీ, గుంటూరు, కర్నూలు, తిరుపతి, కాకినాడ, ఒంగోలు, శ్రీకాకుళం. వీటిల్లో తేది.16.02.2016 లోపల ఓటర్ల జాబితాకు సవరణలు చేసి delimitation of wards ను పూర్తి చేసి తరువాత ఎస్సీ, ఎస్టీ, బిసి, females ను గుర్తించి reservation of wards ను ఫైనలైజ్ చేయమన్నారు. ఆ ప్రాసెస్ జరుగుతోంది. ఆ ప్రాసెస్ అయిపోగానే అక్కడ ఎలక్షన్స్‌ను కండక్టు చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No. 2298 is postponed at the request of the Member. Last question 2253 Minister for Forests and Environment.

ప్రశ్ననెం. 2253 (139)

శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు, ఎం.ఎల్. ఏ.,

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గోదావరి శివారు ప్రాంతాల్లో కాలువలు ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీరు కలుషితం అవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;
ఆ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

**పర్యావరణ, అటవీశాఖ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సహకారశాఖ మంత్రి (బి. గోపాలకృష్ణారెడ్డి) :**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) [UNDI]: అధ్యక్షా, మన గోదావరి జలాలు దిగువ ప్రాంతానికి వచ్చేసరికి పూర్తిగా కలుషితం అవుతున్నాయి. అది తాగునీరు కింద ఉపయోగించుకుంటున్నప్పుడు ఇబ్బందికి గురి అవుతున్నాం. ప్రధానంగా, ఎగువన ఉన్న డ్రైనేజిలన్నీ కూడా ఈ పంట కాలువలో కలిసి పోవడం వలన, అదేవిధంగా ఎగువ ఉన్న పరిశ్రమల కలుషితమైన నీళ్లు గానీ, అదేవిధంగా మున్సిపాలిటీల్లో వాటర్ గానీ, పంచాయతీల్లో డ్రైన్ వాటర్గానీ,ఈ కాలువల్లో కలవడం వలన నీరంతా కూడా కలుషితం అవుతుంది. అదేవిధంగా కాలవ గట్ల మీద మాంసపు దుకాణాలు ఉంటున్నాయి. ఆ చెత్త అంతా కూడా దాంట్లో పడేస్తున్నారు. దానితోపాటు గ్రామాల్లో ఉన్న లెట్రిన్ కనెక్షన్ అన్ని కూడా ఈ కాలువల్లో పెడుతున్నారు. దాంతో కలుషితం అవుతుంది. దీనికి తోడు మా ప్రాంతంలో కొల్లేరు ఉంది. కొల్లేరు మనకు ఎంతో పవిత్రమైన సరస్సు. ఆ సరస్సుకు మన కృష్ణా జల్లాలు రావడం లేదు. అక్కడ పరిశీలించినట్లయితే విజయవాడ కార్పొరేషన్ డ్రైన్ వాటర్, ఏలూరు కార్పొరేషన్ డ్రైన్ వాటర్ ఆ కొల్లేరులో కలిసి, ఆ కొల్లేరు సరస్సు అంతా కూడా కలుషితం అవుతోంది. అదేవిధంగా మన గ్రామాలకు వచ్చే నీళ్లు పరిశుభ్రంగా ఉండాలంటే మన ప్రభుత్వ పరంగా వాటర్ గ్రిడ్ ద్వారా పైపులైన్లు వేసి ఆ నీరు కలుషితం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. దానితోపాటు గ్రామాల్లో కాలువ గట్ల మీద ఉన్న అదేవిధంగా పరిశ్రమల నుంచి వచ్చే నీళ్లు గానీ మున్సిపాలిటీల నుంచి వచ్చే నీళ్లు గానీ, పంచాయతీల నుంచి వచ్చే నీళ్లు గానీ డ్రైనేజ్ వాటర్ అంతా కూడా ప్యూరిఫై చేసి ఆ వాటర్ను నీటిలో వదిలి, ఈ పర్యావరణాన్ని పరిరక్షించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**ఉ.10.20 (9)**

శ్రీ పులపర్తి రామాంజనేయులు (భీమవరం) ః అధ్యక్షా, గోదావరి నీటి కాలుష్యం అనే సబ్జెక్ట్ చాలా ముఖ్యమైనది కాబట్టి రెండు నిమిషాలు సమయం ఇవ్వండి. గోదావరి బ్యారేజ్ కింద ప్రవహించే ప్రతి కాలువ కూడా కలుషితమైపోయింది. మాకు గోదావరి నుంచి వచ్చే హెడ్ స్లూయిస్ నుంచి నిడదవోలు, తణుకు, భీమవరం పట్టణాల మురుగునీరు నేరుగా పంట కాల్వలలోకి వదులుతున్నారు. అదే నీరు దిగువ గ్రామాలలో తాగునీరుగా వాడుకుంటున్నారు. దీనివలన ఏ పరిస్థితి ఉందంటే తీర ప్రాంతంలోని దిగువ గ్రామాలలో ప్రతి ఇంట్లో కష్టపడి పనిచేసే రైతులకు కూడా క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తున్నాయి. నీటి కాలుష్యాన్ని మనం అరికట్టకపోతే గోదావరి జిల్లాల్లో జనం నివసించే పరిస్థితి లేకుండా పోయే రోజులు త్వరలో వస్తాయి. చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో మేం ఉన్నాం. టాయిలెట్ లైన్లను నేరుగా పంట కాలువలలోకి కలుపుతున్నారు. ఉభయ గోదావరి జిల్లాలలోని పరిశ్రమలనుంచి విడుదలయ్యే వ్యర్థాలను శుద్ధి చేయకుండానే నేరుగా పంట కాలువలలోకి వదులుతున్నారు. శుద్ధి చేస్తున్న దాఖలాలు ఎక్కడా లేవు. గోదావరి నీటి కాలుష్యం నుంచి కాపాడకపోతే ఆ జిల్లా ప్రజలు కనుమరుగయ్యే ప్రమాదకర పరిస్థితులున్నాయి కాబట్టి ఈ విషయాలను మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆకుల సత్యనారాయణః అధ్యక్షా, ధన్యవాదాలు. నదీజలాల కాలుష్యం గురించి ప్రశ్న వేయగా సమాధానంగా మంత్రిగారు లేదని చెప్పారు. కానీ ఇవాళ పరిస్థితి చూస్తే ముఖ్యంగా గోదావరి నదితోబాటు రాష్ట్రంలోని ఇతర నదులలో కాలుష్యం చూస్తే 83 శాతం మేరకు పరిసర మునిసిపాలిటీలు, పంచాయతీల నుంచి వచ్చే వేస్ట్, సల్లేజ్ వల్లనే జరుగుతుంది. అలాగే దోబీఘాట్లను నది ఒడ్డున పెట్టడంవలన నదులలో పాస్ఫేట్ కంటెంట్ పెరుగుతుంది. మిగిలిన 16, 17 శాతం కాలుష్యం పరిశ్రమల నుంచి వస్తున్నది. పరిశ్రమలలో ఎఫ్ల్యుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు స్థాపించక, స్థాపించినా సరిగా పనిచేయక నదీజలాలలో పరిశ్రమలనుంచి విడుదలయ్యే హెవీ మెటల్స్ గానీ, ఆర్సెనిక్, మెర్క్యురీ, లెడ్ తదితర వ్యర్థాలు విడుదల కావడంతో నదులు కలుషితమవుతున్నాయి. ఇవాళ ఏ నదిలో అయినా, కాలువలో అయినా మునిసిపాలిటీలు, పంచాయతీలనుంచి మురుగునీరు శుద్ధి చేయకుండానే నదులలో, కాలువలలో కలుస్తున్నాయి. ఈ విషయంలో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ గారు ప్రతి పట్టణానికి, నగరానికి వ్యర్థజలాలను శుద్ధి చేసేందుకు అంచనా వేయమని కోరుతూ, మురుగునీటి శుద్ధి కేంద్రాలు తప్పనిసరిగా స్థాపించాల్సిన అవసరముందని చెబుతున్నారు. కానీ మన రాష్ట్రంలో ముఖ్యంగా రాజమండ్రి నగరం నుంచి చూస్తే కార్పోరేషన్‌నుంచి విడుదలయ్యే మురుగునీటిని శుద్ధి చేయకుండానే నేరుగా నదిలోకి వదులుతున్నారు. దీనివలన నగరంలో అందించే

తాగునీటిని శుద్ధి చేయడానికి కూడా వ్యయం పెరుగుతుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని శుద్ధి చేయని మురుగునీటిని నదులలోకి వదలకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి ప్రభుత్వం దీని మీద కఠిన చర్యలు తీసుకొంటుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): అధ్యక్షా, ధన్యవాదాలు. మా నియోజకవర్గం గోదావరి శివారు ప్రాంతం కావడంతో ఎగువ ప్రాంతంనుంచి మురుగునీరు కలవడంతో పూర్తిగా నీరు కలుషితమైన పరిస్థితి మా ప్రాంతంలో ఉంది. గోదావరి దిగువనున్న ప్రాంతంలో పంట కాలువలలోకి, తద్వారా బోదెలలోకి సాగునీటిలో వ్యర్థ జలాలు కలిసి వస్తున్నాయి. ఎగువ ప్రాంతాలనుంచి జంతు కళేబరాలు పెద్దఎత్తున పేరుకుపోవడంతో నీరు పూర్తిగా కలుషితమవుతున్నది. అదే విధంగా డ్రైయినేజ్ వ్యవస్థ సక్రమంగా లేక పట్టణాలు, గ్రామ పంచాయతీల నుంచి మురుగునీరు కూడా పంట కాలువలలోకి నేరుగా వదలడంతో నీరు పూర్తిగా కలుషితమవుతున్నది. అంతేకాకుండా డెల్టా ప్రాంతంలో ఆక్వా మరియు ఫిష్ కల్చర్ ఎక్కువగా ఉండడంతో వాటికి ఇన్‌టేక్, ఔట్‌లెట్ ఒకటే కావడంతో బోదెలు, కాలువల ద్వారా వచ్చే నీరు చెరువులలో నింపి తాగడానికి సరఫరా చేస్తుండంతో ఆ నీరు తాగడానికి ఏమాత్రం ఉపయోగపడడంలేదు. ఎందుకంటే మా నియోజకవర్గంలోని ఏ గ్రామాన్ని తీసుకొన్నా ఆ గ్రామంలోని మంచినీటి చెరువులలోని నీరు కేవలం బట్టలు ఉతుక్కోవడానికి, కళ్లాపి చల్లుకోవడానికి తప్ప తాగడానికి ఏమాత్రం పనికి రాదు. దయచేసి మీద్వారా మంత్రిగారిని కోరేదేమంటే ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి డైరెక్ట్‌గా డెడికేటెడ్ పైప్‌లైన్ వేసి పాలుకొల్లుకు తాగునీటిని అందించాల్సిన అవసరముంది. తాగునీరు ఆరోగ్యానికి సంబంధించినది. నూటికి 85 శాతం రోగాలు తాగునీరు కలుషితం కావడంవల్లనే వస్తున్నాయి. అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని గ్రామాలలో సక్రమంగా అభివృద్ధి చేసినట్లయితే బాగుంటుంది. కానీ ఈ పథకానికి ప్రభుత్వం నుంచి సహకారం మా జిల్లాలో చాలా తక్కువగా ఉంది. దానికి సంబంధించిన సహాయం పెద్దఎత్తున అందజేసినట్లయితే ప్రజల ఆరోగ్యం కాపాడవచ్చునని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి) : అధ్యక్షా, గోదావరి జిల్లాలో తాగునీటిని సరఫరా చేయడానికి డెడికేటెడ్ పైప్‌లైన్ వేయడానికి ప్రభుత్వం పరిశీలించాల్సి ఉంది. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని గ్రామీణ నీటిసరఫరా విభాగం చూస్తున్నది. గోదావరి నదీ కాలుష్యం గురించి చెప్పాల్సి వస్తే రాజమండ్రి మునిసిపల్ కార్పోరేషన్‌లో ప్రతి రోజూ 60ఎంఎల్‌డి సీవేజ్ వస్తుంది. దానిలో 30ఎంఎల్‌డి మాత్రమే శుద్ధి చేసి వదులుతున్నారు. మిగిలిన మురుగు నేరుగా నదిలో కలుస్తున్నది. మురుగునీరు నేరుగా కలుస్తున్నందుకు రాజమండ్రి మునిసిపల్ కార్పోరేషన్‌ను, ఇతర మునిసిపాలిటీలు, పంచాయతీలకు కూడా నోటీసులు ఇచ్చాం. గోదావరి నీటిలో ప్రమాణాలు బాగున్నాయి కాబట్టి ఆ నీరు తాగడానికి ఉపయోగించవచ్చు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, ఉభయ గోదావరి జిల్లాలకు సంబంధించి ఇది చాలా ప్రధానమైన సమస్య. ఎంత అధ్వాన్న పరిస్థితిలో ఉందో ఒకసారి తమరు కూడా చూశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో డెడికేటెడ్ ఛానల్ ద్వారా శుద్ధి చేసిన జలాలను అందించేందుకు 1985లో గోపాలరావు గారు సెక్రటరీగా ఉన్నప్పుడు అంచనాలు, ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆ ప్రణాళిక అమలుచేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పారిశ్రామిక వ్యర్థాలు, మునిసిపాలిటీల నుంచి వచ్చే మురుగునీరు శుద్ధి చేయకుండానే నేరుగా పంట కాలువలలోకి వదులుతున్నారు. అన్ని మునిసిపాలిటీలను అనుసంధానం చేసేందుకు మంచి ప్రాజెక్టు అపుడు తయారైనది. దయచేసి ఒక డెడికేటెడ్ ఛానల్ సిస్టం తీసుకురావలసిన అవసరముంది. ఇకపోతే ఇప్పటికే గోదావరి జిల్లాలలోని ప్రజలు కలుషిత నీరు తాగి తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు, భవిష్యత్తులో ఆ సమస్య ఇంకా పెరుగుతుంది. పరిశ్రమలనుంచి వ్యర్థాలను శుద్ధి చేయకుండానే నేరుగా పంట కాలువలలోకి వదులుతున్నారు. చివరకు టాయిలెట్లను కూడా నేరుగా కాలువలలోకి వదులుతున్న దౌర్భాగ్యపు పరిస్థితి ఉంది. కాబట్టి డెడికేటెడ్ ఛానల్ సిస్టం తీసుకొచ్చి సమగ్రమైన ప్రణాళికతో గోదావరి జిల్లాలో నీటికాలుష్యం నుంచి రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కాగిత వెంకటరావు (పెడన)ః అధ్యక్షా, నీటి కాలుష్యం రెండు శాఖలకు సంబంధించినది. కలుషితమైన నీరు చెరువులలోకి చేరడంవలన ఆ నీటినే మనం తాగుతున్నాం. గోదావరి నీరు ఉభయ గోదావరి జిల్లాలకు వస్తుంటే, కృష్ణా నది నీరు కృష్ణా, గుంటూరు జిల్లాలకు వస్తుంది. కృష్ణా నదిలో ప్రకాశం బ్యారేజ్‌కు పైన, అదే విధంగా గోదావరి నదిలో ధవళేశ్వరం ఎగువన సరాసరి హెడ్ స్లూయిస్, గ్రిడ్లు ఏర్పాటుచేసి పైప్‌లైన్ ద్వారా మనం తాగునీరు సరఫరా చేస్తేనే మనం దానిని నివారించగలుగుతాం. కెనాల్ గట్ల వెంట మరుగుదొడ్లు కట్టడంతో మురుగునీరు వస్తుంది, మృత జంతు కళేబరాలను కూడా కాలువలలో వేస్తున్నారు. కాబట్టి ఈ విషయంలో రెండు శాఖలు కలిసి కూర్చుంటే పరిష్కారం వస్తుంది కాబట్టి రెండు శాఖలు కలిసి సమావేశం ఏర్పాటుచేసి సమస్యలు పరిష్కరించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బండారు మాధవనాయుడుః అధ్యక్షా, ధన్యవాదాలు. గోదావరిలో నీటి కాలుష్యం గురించి చాలా మంది సభ్యులు చెప్పారు. అందరికంటె మా నియోజకవర్గంలో చాలా క్రానిక్‌గా ఉంది. వారి నియోజకవర్గాలలో అనగా పాలకొల్లు, మార్టేరు, పెనుగొండ, నిడదవోలులో చనిపోయిన పందులు, కుక్కల కళేబరాలను కాలువలలోకి వేయడంతో మా నియోజకవర్గానికి కొట్టుకొస్తున్నాయి. తద్వారా కాలువలలోని నీరు కలుషితమవుతుంది. గోదావరి నీరు లక్షలాది ఎకరాలకు సాగునీరుగా అందించడమే కాకుండా ఆ జిల్లాలలోని లక్షలాది కుటుంబాలు కూడా తాగునీటికి ఆ కాలువలమీద ఆధారపడి ఉపయోగిస్తున్నారు. పూర్వం కాల్వ గట్లు చాలా ఆహ్లాదకరరగా ఉండేవి. కాలువల్లో సరకు రవాణా కూడా

జరిగేది. రైతులు పండించిన  వరి ధాన్యం, కొబ్బరి కూడా రవాణా జరిగేది. అటువంటిది ఈ మధ్య కాలంలో మునిసిపాలిటీలు, పంచాయతీల నుంచి మురుగునీరు కాలువలలోకి చేరడంతో కాలువలలోని నీరు కలుషితమవుతుంది. భీమవరం శాసనసభ్యులు చెప్పినట్లుగా గ్రామాలలోని ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు క్యాన్సర్ బారినపడుతున్నారు. నిమ్స్ హాస్పిటల్‌కు వెళ్లినా, బసవరామతారకం ఆసుపత్రికి వెళ్లినా 50శాతం మంది రోగులు నర్సాపురం ప్రాంతానికి చెందినవారు ఉంటున్నారు.

**10.30 a.m (10)**

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డిః  అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిందంతా నోట్ చేసుకున్నాను. గత 10 సంవత్సరాలుగా దాని గురించి పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది. ఇప్పుడు కచ్చితంగా సివరేజ్ ట్రీట్‌మెంటు ప్లాంట్లు పెట్టుకుని, సపరేట్ డెడికేటెడ్ కెనాల్స్‌ను పెట్టుకుని ఏమి చేయాలో అందరం కలిసి ఆలోచించుకుని దాని మీద చర్చించి చర్య తీసుకుంటాం.

MR.SPEAKER: The question hour is over. All the papers included in the agenda are deemed to have been laid on the Table.

**PAPERS LAID:**

"A copy of 15th Annual Report of Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2014-2015 as required under Sections 617, 619 (1), 619-A (1) (a), 619-A (3)  of the Companies Act, 1956."

"A copy of 15th Annual Report of Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2014-2015 as required under Sections 617, 619 (1), 619-A (1) (a), 619-A (3) of the Companies Act, 1956.

"A copy in  each of the Annual Accounts and Reports of the Andhra Pradesh Vaidhya Vidhana Parishad for the years 2012-13 and 2013-14 as required under Section 19(5) of the Andhra Pradesh Vaidhya Vidhana Parishad Act, 1986 (Act of 29 of 1986)".

"A copy of 57th Interim Annual Report and Accounts of Andhra Pradesh State Warehousing Corporation for the year 2014-15 (upto 01.06.2014) as required under Section 31 (11) of the Warehousing Corporation Act, 1962 (Central Act No.58 of 1962)."

"A copy in each of 5th 6th and 7th Annual Reports of Overseas Manpower Company Andhra Pradesh Limited for the years 2010-11, 2011-12 and 2012-13 as required under Rule 619-A of the Companies Act, 1956 and Article No.69 of Memorandum of Articles of Association of OMCAP."

"A copy in each of Annual Reports on the implementation of Tribal Sub-plan (TSP) for the years 2013-14 and 2014-15 as required under Section 26 of the Andhra Pradesh Scheduled Caste Sub-plan and Tribal Sub-plan (Planning, Allocation and Utilization of Financial Resources) Act, 2013 (Act No.1 of 2013)".

**Demands for Grants:**

MR.SPEAKER: Now, we will move on to the Demands for Grants for 2016-17.

I now request the Minister for Labour and Employment to move the Demand Nos.2,3 and 4 on behalf of the Chief Minister.

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT) (On behalf of the Chief Minister): Sir, I beg to move:

i) "That the Government be granted a sum not exceeding Rs.12,84,21,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

ii) "That the Government be granted a sum not exceeding Rs. 767,50,71,000/- under Demand No.III (3) – Administration of Justice."

iii) "That the Government be granted a sum not exceeding Rs. 301,19,73,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

MR.SPEAKER: I request the Minister for Finance & Legislative Affairs to move Demand Nos. 1 & 9.

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS: Sir, I beg to move.:

i) "That the Government be granted a sum not exceeding Rs. 110,01,34,000/- under Demand No.I (1) – State Legislature."

ii) "That the Government be granted a sum not exceeding Rs. 21403,66,89,000/- under Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

**SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2015-16.**

MR.SPEAKER: Now, I request the Minister for Finance & Legislative Affairs to move the motion for grant of Supplementary Estimates of Expenditure for 2015-16.

SRI YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE & LEGISLATIVE AFFAIRS: Sir, I beg to move.:

"That the Government be granted a sum not exceeding Rs.21016,20,37,000/- for further expenditure in the year 2015 – 2016 as per the Heads of Demands shown in the Notice dated 28th March, 2016."

MR.SPEAKER: I request the Minister for Labour and Employment to move the Demand No.19 on behalf of the Minister for Information and Public Relations.

SRI K.ATCHANNAIDU( MINISTER FOR LABOUR AND EMPLOYMENT) (On behalf of the Minister for Information and Public Relations): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 142,27,59,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

MR.SPEAKER: Demands are moved. Cut Motions from 156 to 158 are deemed to have been moved.

**(Ref.Annexure-1)**

Now, let us take up the Zero Hour.

## ZERO HOUR

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్తు) ః అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరేది ఏమిటంటే సిఆర్‌డిఎ పరిధి చాలా విస్తీర్ణంగా ఉంది. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. దయచేసి రెండు నిమిషాలు ఇవ్వండి. అధ్యక్షా, ఈస్ట్ 56 కిలోమీటర్లు, వెస్ట్ 46 కిలోమీటర్లు, నార్త్ 54 కిలోమీటర్లు, సౌత్ 59 కిలోమీటర్లు ఉన్నది. దీంట్లో కొన్ని వందల, వేల గ్రామాలున్నాయి. సిఆర్‌డిఎ పరిధి అని చెప్పి ఆ గ్రామంలో ఉన్న గ్రామ కంఠం నుంచి గ్రామం యొక్క ఎడ్జ్ నుంచి కేవలం 500 మీటర్ల వరకు మాత్రమే ఏదైనా లేఅవుట్ కొరకు మునిసిపాలిటీ అనుమతులు ఇస్తున్నారు. 500 మీటర్లు దాటిన తరువాత మాత్రం లేఅవుట్స్ వేసుకుని అమ్ముకోవడానికి అనుమతి ఇవ్వడం లేదు. దీని మూలాన వ్యత్యాసం విపరీతంగా పెరిగిపోతోంది. అన్నదమ్ముల్లో కొట్లాటలు వచ్చే పరిస్థితి ఏర్పడుతోంది. సిఆర్‌డిఎ పరిధిలో ఉన్నందున రైతాంగం అందరూ చాలా ఇబ్బందిపడే పరిస్థితి ఉంది. అందువలన గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే గన్నవరం, కంకిపాడు ఇంకా చాలా గ్రామాలున్నాయి. హనుమాన్ జంక్షన్‌లో కూడా అనుమతి ఇవ్వడం లేదు. 500 మీటర్ల వరకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. దాని తరువాత అనుమతి ఇవ్వకుండా గ్రీన్‌బెల్టు పెట్టడం వలన, బ్యాంకు లోన్లు ఇవ్వడానికి కూడా చాలా ఇబ్బంది అవుతోంది. బ్యాంకు వారు 500 మీటర్లు దాటిన ల్యాండుకి ఆ వాల్యూ కన్సిడర్ చేయడం లేదు. 500 మీటర్ల వరకే కన్సిడర్ చేస్తున్నారు. అందువలన ప్రజల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి వచ్చింది. ఆ విషయంలో సమాధానం ఇవ్వాలని గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటాం.

శ్రీ వి.హనుమంతరాయ చౌదరి (కళ్యాణదుర్గం): అధ్యక్షా నమస్కారం. కళ్యాణదుర్గం చాలా వెనుకబడింది. పూర్తిగా కర్ణాటక బోర్డర్‌లో ఉన్నది. అక్కడ మహిళా జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ కావాలని చాలా రోజుల నుంచి అడుగుతున్నాం. అక్కడ ప్రైవేటు కాలేజీ అయినటు వంటి జ్యోతిర్మయి కాలేజీలో 70 మంది ఇంటర్మీడియట్, 500 మంది డిగ్రీ చదువుతున్నారు. వివేకానంద కాలేజీలో 150 మంది ఇంటర్మీడియట్, 100 మంది డిగ్రీ చదువుతున్నారు. ప్రభుత్వ కాలేజీలో 100 మంది ఇంటర్మీడియట్, 100 మంది డిగ్రీ కాలేజీలో చదువుతున్నారు. తప్పకుండా అక్కడ జూనియర్, డిగ్రీ కాలేజీలు మంజూరు చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

ఇటీవల బిసి సంక్షేమ శాఖా మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర గారు అక్కడకు వచ్చారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు నియోజక వర్గ హెడ్‌క్వార్టర్స్ అయినా కూడా బాలికలకు బిసి గరల్స్ హాస్టల్ లేదు. అది కూడా మంజూరు చేయాలని కోరుతున్నాను. మహిళలకు ఇంటర్, డిగ్రీ చదువుతున్న వారికి హాస్టల్ కట్టారు. అది దూరంగా కట్టారు. చుట్టూ స్మశానం ఉంది, వెనుక పక్క కొండ ఉంది, మంత్రి గారికి కూడా చూపించాను, అక్కడ కాంపౌండ్‌వాల్ శాంక్షన్ చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను. ఇంటర్, డిగ్రీ చదివే 120 మంది విద్యార్థులు కాలేజీ హాస్టల్లో ఉంటే దానికి కనీస సౌకర్యాలు లేవు. చిన్న ప్రైవేటు బిల్డింగులో ఉన్నది. ప్రభుత్వ రేటుకి ఎవరూ భవనాన్ని అద్దెకు ఇవ్వడం లేదు. అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం హాస్టల్ బిల్డింగు మంజూరు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, గౌరవ సభ్యులు హనుమంతరాయ చౌదరి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. విద్యాశాఖ మంత్రి గారి దృష్టిలో పెట్టి ఆ సమస్యకు పరిష్కారం చూపుతాం.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్నం సౌత్): ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు ఎక్స్-సర్వీస్‌మెన్ మీద రిప్రజెంట్ చేయబోతున్నాను. ఇది నాకు మంచి అవకాశం. నేను ఒక్కడినే డిఫెన్స్‌కు సంబంధించిన వ్యక్తుల గురించి రిప్రజెంట్ చేసే ఎంఎల్ఏని. అందువలన దయచేసి గౌరవ సభ్యులందరినీ ఒకసారి వినవలసిందిగా కోరుతున్నాను. నేను ఎక్స్ లెఫ్టినెంట్‌ని. ఈరోజు జిల్లా సైనిక సంక్షేమ ఆఫీసు విశాఖపట్టణంలో ఉన్నది. అది సుమారుగా 1935 సంవత్సరంలో నిర్మాణం చేయబడింది. అది బాగా పాతపడిపోయింది. ఈ భవనంలో అనేక కార్యక్రమాలు జరుగుతాయి. ఎందుకంటే ఎక్స్ సర్వీస్‌మెన్ ఆ జిల్లాలో 11,000 మంది ఉన్నారు. వితంతువులు 3,500 మంది, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి సెటిల్ అయిన సెటిలర్స్ 20,000 మంది రిజిస్టర్ అయిన వాళ్లున్నారు. రిజిస్టర్ కాని వాళ్లు చాలా మంది ఉంటారు. వీళ్లందరికీ ఆఫీసు చాలా ముఖ్యం. ఆఫీసు కొరకు ఎస్టిమేషన్

రూ.1.75 కోట్లు కాగా మన జిల్లా నుంచి కలెక్టర్ గారు కేవలం రూ.20 లక్షలు మాత్రమే ఇవ్వడం జరిగింది.

**10.40 AM (11)**

మా స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నుంచి మరో రూ.25 లక్షలు ఇవ్వడం జరిగింది. మేము కోరుకునేదేమంటే ప్రతి ఎమ్మెల్యే ప్రతి ఎంపీ కూడా కొంచెం లిబరల్‌గా ఉండాలి. ఎందుకంటే ఈ మధ్య మనం tolerance, intolerance, దేశ భక్తి మీద చాలా విషయాలను మాట్లాడుతున్నాము. దయచేసి ఎక్స్ సర్వీస్ పర్సన్స్ మీద కొంచెం ఉదారంగా ఉండి, కొంచెం అమౌంట్స్ గనుక ఇచ్చినట్లయితే ఆ ఆఫీసు నిర్మాణం కూడా జరిగి అందరికీ ఉపయోగపడుతుంది. రెండో అంశం పెన్షన్స్ అధ్యక్షా. ఈ పెన్షన్స్ విషయమేమంటే కొంత మంది compassionate grounds లోనూ health grounds లోనూ 15 సంవత్సరాల లోపు ఉండే వాళ్లందరూ కూడా, డిఫెన్స్‌ను విడిచి వచ్చే వాళ్లందరికీ సర్వీసు పెన్షన్ ఉండదు. ఆ విధంగా వాళ్లకు అక్కడ పెన్షన్ ఉండదు ఇక్కడ పెన్షన్ ఉండదు. కాబట్టి అలాంటి బీపీఎల్ కుటుంబాల వారికి ఒక వైట్ రేషన్ కార్డ్‌నిచ్చి, వారికి కూడా పెన్షన్ ఇవ్వమని కోరుతున్నాం. అలాగే 1987లో జారీ చేసిన జిఓ నెం.83 ద్వారా ఎక్స్ సర్వీసు పర్సన్స్‌కి విడోస్‌కి Municipal Tax Exemption ఉంది. Ex-Serivce Man కి అత్తగారి ఇంటి నుంచి ఒక ఇల్లు వచ్చిందనుకోండి, Ex-Serivce Man ఎట్లాగూ కట్టుకోలేడు మరి అటువంటి లేడీకి ఉండే హౌసు మీద కూడా మినహాయింపును ఇవ్వమని, ఆ జిఓను సవరించమని హోం మినిష్టర్ గారిని కోరుతున్నాము. అలాగే ఆంధ్రప్రదేశ్‌కి ఎంతో మంది ఎక్స్-ఎయిర్‌ఫోర్స్ ఆఫీసర్స్, న్యావీ ఆఫీసర్స్, ఆర్మీ ఆఫీసర్స్ ఉన్నప్పటికీ they are getting deprived. ఎందుకంటే డైరెక్టర్‌గా ఒక ఐపీఏస్ అధికారిని పెట్టారు. కాబట్టి దయచేసి డైరెక్టర్‌గా ఒక సీనియర్‌మోస్ట్ డిఫెన్స్ ఆఫీసర్‌ని నియమించమని హోం మినిష్టర్ గారిని తమరి ద్వారా కోరుతున్నాం.

MR.SPEAKER: All the issues pertain to Ex-Service men.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి) : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా పరిష్కరిస్తాము.

డా. దేశాయ్ తిప్పారెడ్డి (మదనపల్లి) : అధ్యక్షా, మదనపల్లిలో త్రాగునీటి సమస్య కొంతవరకు పరిష్కారమైనా అలాగే ఉంది. మంత్రిగారు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును జూన్ నెల వరకు ఖచ్చితంగా మేము పూర్తి చేస్తామని ఛాలెంజ్ కూడా చేశారు. కానీ ఇంతవరకు దానికి శంకుస్థాపన కూడా చేయలేదు. మాకు 23 ఎంఎల్‌డి వాటర్ కావాలి. ఇప్పుడు 7 ఎంఎల్‌డి ఇస్తున్నారు. ఇంతకు ముందు వర్షాలు పడకముందు 4 ఎంఎల్‌డినే ఇచ్చేవారు. ఇంత ధారుణమైన త్రాగునీటి సమస్య ఉంది. సాగునీటి సమస్య కూడా ఉంది. హంద్రీనీవా టన్నెల్ గురించి కూడా మొన్న మంత్రిగారు చెబుతారనే

ఉద్దేశంతో నేను ఇతనిని అడిగాను. ఆ టన్నెల్‌ల్లో కేవలం 18 శాతం పనులు మాత్రమే జరిగాయి. అది ఎప్పుడు పూర్తి చేస్తారు? సాగునీరు త్రాగునీరు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకును ఎప్పటి వరకు పూర్తి చేస్తారని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు (నూజివీడు): అధ్యక్షా మా నూజివీడులో 100 పడకల ఆసుపత్రి ఉంది. ఆ ఆసుపత్రిలో డాక్టర్లు లేరు. కేవలం ముగ్గురు మాత్రమే ఉన్నారు. కనీసం 14 మంది డాక్టర్లు ఉండాలి. అటువంటి పరిస్థితుల్లో పేషెంట్లు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తూ అక్కడ పెద్ద మొత్తాల్లో ఛార్జీలను చెల్లించాల్సి వస్తోంది. అక్కడ పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి 2015 ఆగస్టు నుంచి జీతాలు రావడం లేదు. జీతాలు లేకుండా వాళ్లు పని చేస్తున్నారు. వాళ్లకు తినడానికి భోజనం లేని పరిస్థితి అక్కడ ఏర్పడింది. అదేవిధంగా డాక్టర్లలో మంచి డాక్టర్లు ఎవ్వరూ అక్కడ అందుబాటులో లేని పరిస్థితుల్లో 100 పడకల ఆసుపత్రి అక్కడ ఉండి కూడా, రోగులందరినీ విజయవాడకు రెఫర్ చేయడం జరుగుతోంది. మరి ఎమ్మెల్యేని కూడా అక్కడి కమిటీలో నుండి తీసివేయడం జరిగింది. ఎమ్మెల్యేని మళ్లీ కమిటీలో నియమించే విధంగా చూడాల్సిందిగా కోరుతూ అక్కడ ఉన్న సమస్యలన్నింటినీ త్వరగా పరిష్కరించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పీతల సుజాత (చింతలపూడి): అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకెళతాము.

శ్రీమతి పిల్లి అనంత లక్ష్మి (కాకినాడ రూరల్) : నమస్కారం అధ్యక్షా మా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఫిషర్‌మెన్ విలేజేస్ తొమ్మిది ఉన్నాయి. అవన్నీ కూడా తుపాన్లు,వరదలు వచ్చినప్పుడు, హుదూద్ తుఫాన్ వచ్చినప్పుడు, లైలా తుఫాన్ వచ్చినప్పుడు అక్కడి రోడ్లన్నీ పూర్తిగా పాడైపోయాయి. ఆ విషయాన్ని తమరి ద్వారా సంబంధిత శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. అలాగే మాకు పి. వెంకటాపురంలో 10వ తరగతి వరకు పిల్లలకు హాస్టల్ వసతి ఉంది దానిని ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను. చదువుకునే పిల్లలు బయటకు వెళ్లకుండా ఇంటర్ ఫస్ట్ ఇయిర్ సెకండ్ ఇయిర్ వరకు వసతిని కల్పిస్తే పిల్లలు చదువుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ వసతి గృహం చుట్టూ ప్రహారీ గోడ అన్నీ కూడా ఉన్నాయి.

దానిని సంబంధింత శాఖా మంత్రి గారు వచ్చి చూడటం కూడా జరిగింది. కాబట్టి దీనిని వెంటనే అప్‌గ్రేడ్ చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పీతల సుజాత : అధ్యక్షా గౌరవసభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాము. తప్పనిసరిగా సంబంధిత శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకెళతాము.

శ్రీ జె.సి.ప్రభాకర్ రెడ్డి (తాడిపత్రి) : నమస్కారం అధ్యక్ష. రోజురోజుకి మునిసిపాలిటీల పరిస్థితులు అధ్వాన్నంగా తయారవుతున్నాయి. ఇప్పుడుండే పరిస్థితుల్లో మనకు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు నుంచి వచ్చే పరిస్థితులు లేవు. కానీ ఇంతకుముందు ఐసిఎడిఎంసి వాళ్ళు, హడ్కో వాళ్ల ఋణాలిచ్చే వాళ్ల, ఇప్పుడు అది కూడా లేకుండా పోయింది. ఎలాగైనా సరే ప్రైవేటు బ్యాంకుల ద్వారా ఋణాలను ఇప్పించాలనే ఉద్దేశంతో ఈరోజు మిమ్మల్ని రిక్వెస్ చేస్తున్నాం. మా ఊళ్లో మునిసిపాలిటీకి రూ.850 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. అట్లాగే 325 షాపులున్నాయి. ప్రతి నెల రూ.18 లక్షలు ఆదాయం వస్తుంది.

మిస్టర్ స్పీకర్ : మీకు ఏమి కావాలో చెప్పండి.

శ్రీ జె.సి.ప్రభాకర్ రెడ్డి : బ్యాంకు ఋణాలను ప్రైవేటుగా తీసుకునే దానికి మీరు అనుమతించాలి. ఎందుకంటే మేము మల్టీప్లెక్స్ కట్టాలని ఆలోచిస్తున్నాము. మాకు రూ.18 కోట్లు కావాలి. బ్యాంకర్లు ఇచ్చే దానికి రెడీగా ఉన్నారు. మునిసిపల్ శాఖా మంత్రి గారు తగు చర్యలు తీసుకొని పర్మిషన్ ఇప్పించాల్సిందిగా కోరుతున్నాము.

డా.పి.నారాయణ : అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. దానిని పరిశీలించి యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి (పలాస): అధ్యక్షా నేను ప్రస్తావించబోయే అంశం తమరు నిర్ణయం తీసుకోవాల్సిన అంశం అధక్ష. మన శాసనసభకు సంబంధించి, నియమావళికి సంబంధించి, కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళి అని తెలుగులో స్పష్టంగా ఉంది. అయితే కార్యవర్తనములు అంటే ప్రోసీడింగ్స్ మాత్రం మనకు సరైన పదములు లేకో ఏమో గానీ ఎక్కువగా ఇంగ్లీషులోనే జరుగుతున్నాయి. ఆఖరికి గౌరవ మంత్రివర్యులు కూడా తమ వార్షిక ఆదాయ వ్యయాల పట్టికలను గానీ, రసీదులు అనాలో బిల్లు అనాలో ఇంగ్లీషు పదం నాకు అర్థం కావడం లేదు. బిల్లులను ప్రవేశ పెట్టినప్పుడు కూడా వారు ఇంగ్లీషులోనే చదువుతున్నారు. ఒక్క పీతల సుజాత మంత్రి గారు

మాత్రమే తెలుగులో స్పష్టంగా చదువుతున్నారు. దయచేసి మీ హయాంలో మన నూతన ఆంధ్రప్రదేశ్‌లో, వచ్చే సెషన్ అమరావతిలో జరుగుతుందని అంటున్నారు. అక్కడకు వచ్చేసరికి పూర్తి స్థాయిలో ప్రోసీడింగ్స్, కార్యవర్తనములు తెలుగులోనే ప్రవేశ పెట్టించడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా తమరిని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత : అధ్యక్షా పెద్దలు గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ వై.సాయిప్రసాద్ రెడ్డి (ఆదోని) : అధ్యక్షా మొన్న మీరు అవకాశం ఇచ్చారు కానీ సరిగ్గా మాట్లాడలేకపోయాను.

మిస్టర్ స్పీకర్ : ఎవరు మాట్లాడొద్దన్నారు?

శ్రీ వై.సాయిప్రసాద్ రెడ్డి : ఎందుకంటే చెప్పలేకపోయిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే ఇప్పుడు చెబుతున్నాను. నా ఆదోని మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రోడ్లన్నీ, లింకు రోడ్లు అయితేనేమి అప్రోచ్డ్ రోడ్లు అయితేనేమి పూర్తిగా అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయి. దాని మీద చర్య తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. తర్వాత ప్రజలు వచ్చి వారి సమస్యలను ఎమ్మెల్యేగా మా దృష్టికి తీసుకొచ్చినప్పుడు, పని అయిపోయిందిలే అనుకుంటారు, కానీ ఇంతవరకు చేయలేదని మళ్లా అడుగుతున్నారు. కాబట్టి దాని మీద వెంటనే చర్యలు తీసుకునే విధంగా చూడాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా మా గ్రామాల్లో త్రాగునీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. వెంటనే దాని మీద చర్య తీసుకోవాలి. వాళ్లు ఏమి అడుగుతున్నారంటే మరుగుదొడ్లను కట్టుకోమంటున్నారు, త్రాగడానికి నీళ్లు లేవు మరి ఏ విధంగా మరుగుదొడ్లను కట్టుకోవాలని అడుగుతున్నారు. దాని మీద మీరు చర్య తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి : గౌరవ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామంత్రిగారికి తెలియజేస్తాను.

**ఉ. 10.50 (12)**

శ్రీ కంబాల జోగులు (రాజాం): నమస్కారం అధ్యక్షా, మా రాజాం నియోజకవర్గంలో ఒక ఏరియా ఆసుపత్రి ఉంది. ఆ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి ఏర్పాటు చేయడం జరిగింది. అయితే, ఆ ఆసుపత్రికి ఇంతవరకు వంద పడకల ఆసుపత్రికి కావల్సినటువంటి మౌలిక సదుపాయాలు గానీ, స్టాఫ్ గానీ, డాక్టర్లు గానీ నియామకం సరిపోయే విధంగా జరగలేదు. ఈ

ఆసుపత్రికి నిత్యం 400 లకు పైగా ఓ.పి. నమోదవుతోంది. అదే విధంగా రూ.48 లక్షల విలువైన పరికరాలను ఆసుపత్రికి సమకూర్చడం కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైనాయని ప్రభుత్వం చెప్పడం జరిగింది. కానీ, ఇంతవరకు ఆసుపత్రికి ఎటువంటి వైద్యపరికరాలు సమకూర్చబడలేదు. అదే విధంగా మా రాజాం నియోజకవర్గంలోని రెండు మండలాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటుకు గాను ప్రభుత్వ భవనాల నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. నిర్మాణం చేపట్టినప్పటికి కూడా ఇంతవరకు వాటిని ప్రారంభం చేయలేదు. ఆ భవనాలను సత్వరమే ప్రారంభించవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా రాజాంలోని ఏరియా ఆసుపత్రికి కావల్సిన  స్టాఫ్ గానీ, డాక్టర్లు గానీ నియామకం చేసి, వైద్య పరికరాలను సత్వరమే ఆసుపత్రికి సమకూర్చవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుంది. అదే విధంగా  సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి గౌరు చరితా రెడ్డి (పాణ్యం): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో 30 వేల జనాభా ఉండాలి. కానీ, మా పాణ్యం నియోజకవర్గంలోని కల్లూరు మండలంలో ఉన్న ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ క్రింద ఒక లక్షా యాభై వేల జనాభా ఉంది. అంటే ఐదు ప్రైమరీ హెల్త్ సెంటర్స్ పరిధిలో ఉండాల్సిన జనాభాకు కేవలం ఒకే ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటుకావడం వల్ల  వైద్య సదుపాయానికి రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేగాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఎనిమిది సబ్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ, మా నియోజకవర్గ పరిధిలో ఒక్కో ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో 25 సబ్ సెంటర్లు వస్తున్నాయి. కల్లూరు మండల పరిధిలో ఉన్నటువంటి అంత మంది జనాభాకు ఒక ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉన్నప్పటికి కూడా అందుకు తగ్గట్టుగా వైద్య సిబ్బంది కూడా నియామకం కాబడలేదు. పన్నెండు మంది మెడికల్ ఆఫీసర్స్ అక్కడ ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు మెడికల్ ఆఫీసర్స్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. అందులో కూడా ప్రస్తుతం ఒక మెడికల్ ఆఫీసర్ మాత్రమే కల్లూరు మండల ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తున్నారు. అదే విధంగా పన్నెండు మంది స్టాఫ్ నర్సులు అక్కడ అవసరముండగా ప్రస్తుతం ముగ్గురు స్టాఫ్ నర్సులకే శాంక్షన్ ఉంది. కానీ, ప్రస్తుతం అక్కడ పనిచేస్తున్నది కేవలం ఇద్దరు స్టాఫ్ నర్సులే.  ఎనిమిది మంది ఫీల్డ్ స్టాఫ్ అవసరమున్న చోట ప్రస్తుతం ముగ్గురు, నలుగురు ఫీల్డ్ స్టాఫ్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. అంతే కాకుండా ఒకే రోజు, ఒకే

సమయంలో డెలివరీ కేసులు ఆ ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు వస్తే, ఒకే లేబర్ రూమ్ ఆ ప్రభుత్వాసుపత్రి నందు ఉంది. సమస్యలు చాలా ఉన్నాయి. సరైన వసతి లేకపోవడం వల్ల రోగులు గానీ, గర్భిణీ స్త్రీలు గానీ బయట వరండాలో పడుకోవాల్సి వస్తోంది. సదరు అంశాలపై ప్రభుత్వం సత్వరమే దృష్టిసారించి సత్వరమే వాటిని పరిష్కరించవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుంది. సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)(ముమ్మడివరం): ధన్యవాదాలు అధ్యక్షా, మాది ముమ్మడివరం నియోజకవర్గం. తమరి ద్వారా గౌరవ జలవనరుల నిర్వహణ మంత్రి గారి దృష్టికి ఒక విషయాన్ని తెలియజేస్తున్నాను. మా ముమ్మడివరం నియోజకవర్గంలోని మా ముమ్మడివరం నియోజకవర్గ పరిధిలోని ఎదుర్లంక గ్రామం మాజీ లోక్‌సభ స్పీకర్ స్వర్గీయ శ్రీ జి.ఎం.సి. బాలయోగి గారి స్వగ్రామం అది. ఆ గ్రామం ఎప్పుడూ గోదావరి కోతకు గురవుతుంటుంది. ఎందుకంటే, యానాం మరియు పిల్లంకలో గ్రావెల్స్ వేయడం వల్ల ఆ వాటర్ డైరెక్షన్ ఎదుర్లంక గ్రామానికి తగిలి, ఆ గ్రామంలో ఉన్నటువంటి సుమారు 60 ఎకరాల భూమి ఈ సంవత్సరం కోతకు గురై కొట్టుకుపోవడం జరిగింది. అందు నిమిత్తం తక్షణమే మంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకుని గ్రావెల్స్ దగ్గర రిబిట్‌మెంట్ చేయించాలని మీ ద్వారా వారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, గౌరవ ముమ్మడివరం శాసన సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (రేపల్లె): థ్యాంక్యూ స్పీకర్ సార్, మా రేపల్లె నియోజకవర్గంలో I.R.E.F. (Indian Rural Eventual Fellowship) సంస్థ ఏర్పాటుకాబడింది. ఆ సంస్థ ఆధ్వర్యంలో Indian Rural Educational Services పేరుతో 17 స్కూల్స్ మరియు కళాశాలలు నడపబడుతున్నాయి. అవి మొత్తం కూడా బాలికలు మరియు మహిళలకు సంబంధించిన విద్యా సంస్థలు. అందులో పాఠశాల, హైస్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ, బి.ఇడి., నర్సింగ్, పి.జి. వంటి కోర్సులన్ని ఉన్నాయి. ఆయా విద్యాసంస్థలో గతంలో ఐదారుగురు బాలికలు మరణించారని చాలా మంది చెబుతుంటారు. ఈమధ్యే మొన్న ఫిబ్రవరి మాసం 14వ తేదీన తనూజ అనే అమ్మాయి మరణించింది. మరణించిన వారిలో ఎస్సీ, ఎస్టీ బాలికలే

ఉన్నారు. అనుమానస్పద మృతుల క్రింద కేసులు నమోదుకాబడ్డాయి. తనూజ అనే అమ్మాయి మరణానికి సంబంధించి వెంటనే శవానికి పోస్ట్‌మార్టం జరిపించి ఫొరెన్సిక్ ల్యాబ్‌కు పంపించడం జరిగింది. అలాగే, నిన్న ఉదయం మాధురి బాయి అనే లంబాడీ కులానికి చెంది, కృష్ణా జిల్లా మోపిదేవికి చెందిన 16 సంవత్సరాల వయస్సు కల్గిన అమ్మాయి మరణించడం జరిగింది. చాలా అనుమానస్పద స్థితిలో ఆ అమ్మాయి మరణిస్తే, ఈ series of incidents ఆయా విద్యాసంస్థల్లో జరుగుతుంటే, వాటిని కప్పిపుచ్చే ప్రయత్నం యాజమాన్యం చేస్తోంది. పోస్ట్‌మార్టమ్ జరిగి ఫొరెన్సిక్ ల్యాబ్‌కు ఫలితం గురించి పంపించే ఏర్పాటు ఒక వైపు చేస్తుంటే, ఆ విద్యా సంస్థల్లో చదువుతున్న బాలికలను, అమ్మాయిలను బయటకు తీసుకువచ్చి పోలీస్ సిబ్బందికి వ్యతిరేకంగా నినాదాలు చేయిస్తూ, నిన్నటి సంఘటనకు సంబంధించిన పోస్ట్ మార్టమ్‌ను ఆపే ప్రయత్నం చేయడం దురదృష్టకరం. ఆ పరిస్థితిని నిన్న నేను స్వయంగా చూడటం జరిగింది. సంఘటన నిన్న ఉదయం జరిగింది. కాబట్టి ఆ మరణాల పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పోలీస్ మరియు విద్యా శాఖల సమన్వయంతో ఒక కమిటీని ఏర్పాటుచేసి తద్వారా విచారణ జరిపించవల్సిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, ఎక్కడైతే సుమారు 2 వేల మంది మహిళా విద్యార్థినులు చదువుకుంటున్నారో అక్కడే ఆ విద్యా సంస్థలను నడిపించే కరస్పాండెంట్ నివాసం ఉండటం వల్లే ఈ మరణాలు జరుగుతున్నాయనే విధంగా అక్కడ అందరం అనుకుంటున్నాం. విచారణ జరిపి తక్షణమే బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి):అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుంది. సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీమతి డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజున గంగా ప్రక్షాళన జరుగుతున్నది. గంగా నీటి శుద్ధీకరణ చేస్తున్నారు. అలాగే, గోదావరిలో కూడా కలుషిత నీళ్లను కలుపుతున్నారనే కారణంగా దాన్ని ప్రక్షాళన చేయాలనుకుంటున్నారు. అదే కాకుండా మన రాష్ట్రంలోని ఇతర నదులన్నింటిలో కూడా ఎస్.టి.పి. ప్లాంట్ ద్వారా నీళ్లను శుద్ధీకరణ చేసిన వాటర్‌నే వదిలే ఒక కార్యక్రమాన్ని మన గౌరవ ముఖ్యమంత్రి గారు చేపడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా మా చిత్తూరు లాంటి ప్రాంతంలోని ప్రజానీకం చెరువుల పైనే ఎక్కువగా ఆధారపడటం జరుగుతోంది. మొన్నీమధ్యన మా మునిసిపాలిటీ వాటర్‌తో నిండిన చెరువులన్ని కూడా వర్షాల కారణంగానే వచ్చిన నీటితో నిండినాయనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. కానీ, అలా ఏమి జరగలేదు. మేం ఆ నీటినంతా వదిలేసి ఇప్పుడు "నీరు-మట్టి" కార్యక్రమం క్రింద ఆయా చెరువుల్లోని

నీటిని క్లీన్ చేసుకుని ఎన్.టి.ఆర్. జలాశయం నుంచి నీటిని తెచ్చుకుని చెరువులను నింపుకోవాలనే ఆలోచనలో మేం ఉన్నాం. కాబట్టి రాబోయే జూన్ మరియు జూలై మాసాలలోపు మాకు కావల్సిన నీటిని సరఫరా చేసేందుకు అనువుగా చర్యలు చేపడితే బాగుంటుందనే విషయాన్ని నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. ముఖ్యంగా ఎస్.టి.పి. ప్లాంట్ వాటర్‌ను నీవా నదిలో వదలడం వల్ల ఆ నీరు వ్యవసాయానికి, మత్స్య సంపదకు అనువుగా ఉంటుందనేదే నా ఉద్దేశం.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం):అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీమతి డి.ఎ. సత్యప్రభ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా తగు చర్యలను ప్రభుత్వం తీసుకుంటుంది. సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (పీలేరు): అధ్యక్షా, ఇది వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించినది. ముఖ్యంగా తమరికి ఒక విజ్ఞప్తి. సభలో జీరో అవర్ క్రింద గౌరవ సభ్యులు సమస్యల గురించి ప్రస్తావించేటప్పుడు, గౌరవ మంత్రులు "నోట్ చేసుకున్నాను" అనే సమాధానాన్ని చెబుతున్నారు. కానీ, ఆ తరువాత సభ్యులు ప్రస్తావించిన అంశాలపైన ఎటువంటి చర్యలను సంబంధిత శాఖ తీసుకున్నదనేటటువంటి సమాచారం ప్రభుత్వం నుంచి రావడం లేదు. జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాలపై ప్రభుత్నం నుంచి సమాచారం రావడం లేదనే భావన చాలా మంది గౌరవ సభ్యులకు ఉంది. నా వరకైతే ఇంతవరకు నేను జీరో అవర్‌లో ప్రస్తావించిన అంశాలపైన ఎటువంటి సమాచారం ప్రభుత్వం నుంచి రాలేదు.

అధ్యక్షా, ముఖ్యంగా 2013 వ సంవత్సరంలో గత ప్రభుత్వ హయాంలో చిత్తూరు జిల్లా పీలేరు శాసనసభ నియోజకవర్గంలోని పీలేరు, కలికిరి, వాయల్పాడు మూడు ప్రాంతాల పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ పరిధిలొని ప్రభుత్వాసుపత్రిని 30 పడకల స్థాయి నుంచి 100 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచుతూ ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జి.ఓ.ను జారీ చేయడం జరిగింది. కానీ, ఆ జి.వొ. జారీ అయి దాదాపు రెండున్నర, మూడు సంవత్సరాలైనప్పటికి కూడా ఇప్పటివరకు ప్రభుత్వం ఆ జి.వొ.ను ఇంప్లిమెంట్ చేయలేదు. తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, పీలేరు, వాయల్పాడు, కలికిరి ప్రాంతాలకు కలిపి ఉన్న వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచుతూ ఆనాటి ప్రభుత్వం జారీ చేసిన జి.వొ.ను సత్వరమే ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కచ్చితంగా దీనికి సంబంధించిన సంబంధిత వైద్య, ఆరోగ్య శాఖామాత్యులే సమాధానం చెబితే ప్రయోజనముంటుందని నేను ఆశిస్తున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి):అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుంది. సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రామచంద్రారెడ్డి గారు, జీరో అవర్ అజెండాను చాలా ఇంపార్టెంట్ అజెండాగా మనం తీసుకుంటున్నాం. ఎందుకంటే, ఎక్కువ మంది గౌరవ సభ్యులు ఒక్కొక్క సమస్యను సభలో జీరో అవర్ క్రింద ప్రస్తావించాడానికి ఎక్కువ అవకాశం ఉంది. కేవలం ప్రస్తావించడమే కాదు, దీన్ని రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నాం. ప్రభుత్వంలోని ప్రతి శాఖలో కూడా ఈ జీరో అవర్‌కు సంబంధించి కావచ్చు, పిటీషన్స్‌కు సంబంధించి కావచ్చు, సభ్యులు ప్రస్తావించిన అనేక అంశాలకు సంబంధించి రెగ్యులర్‌గా మానిటర్ చేయడానికి గాను ప్రత్యేక సెల్‌ను ప్రతి ప్రభుత్వ శాఖలో ఏర్పాటుచేయమని అధికారులకు చెప్పాం. కొద్దిగా ఆలస్యం కావచ్చు. కొద్ది మంది సభ్యులకు ఆ సమాచారం వచ్చి ఉండకపోవచ్చు గానీ అందరికి ప్రభుత్వ శాఖల నుంచి ప్రస్తావించిన అంశాలకు సంబంధించిన సమాచారం వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నాం.

శ్రీమతి విశ్వసరాయి కళావతి (పాలకొండ): ధన్యవాదాలు అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో గిరిజనాభివృద్ధి కోసం ఒక ఐ.టి.డి.ఎ. ఏర్పాటు కాబడి ఉంది. అందులో పర్మనెంట్ ఎంప్లాయిస్ ఎవరు కూడా విధులు నిర్వహించడం లేదు. ఒక ప్రాజెక్టు ఆఫీసర్ మాత్రమే పర్మనెంట్ ఎంప్లాయ్ క్రింద పనిచేస్తున్నారు. అక్కడ పి.వొ.గా ఐ.ఏ.ఎస్. అధికారి పనిచేయాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నప్పటికి కూడా గ్రూప్ 1 ఆఫీసర్‌ను అక్కడ పి.వొ.గా నియామకం చేసి, ఆ ఐ.టి.డి.ఎ.ను నడిపిస్తున్నారు. అలాగే ఐ.టి.డి.ఎ.లో డిప్యూటీ డైరెక్టర్ పోస్ట్ చాలా ఇంపార్టెంట్ పోస్ట్. ఆ పోస్ట్‌కు కూడా ఒక డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ.కు డిప్యూటీ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతను ప్రభుత్వం కట్టబెట్టింది. కానీ, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. స్థాయి కల్గిన డాక్టర్ ప్రభుత్వాసుపత్రిలో ఉంటూ రోగుల పట్ల నిర్వర్తించవల్సిన బాధ్యతను మానేసిన అతనికే ఐ.టి.డి.ఎ. డిప్యూటీ డైరెక్టర్ బాధ్యతను అదనంగా ప్రభుత్వం కట్టబెట్టింది. అలాగే ఐ.టి.డి.ఎ.లో డిప్యూటీ డి.ఇ.వొ. పోస్ట్‌ను మూడు పోస్టుల్లో అదనపు బాధ్యత నిర్వహించే అధికారికి ఇవ్వడం జరిగింది. అలాగే, ఒక సూపరింటెండెంట్ స్థాయి క్యాడర్ అధికారి ఒకరు గత ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న వ్యక్తికి అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా ప్రమోషన్ కల్పించి, అదే పోస్ట్‌లో కొనసాగిస్తున్నారు. అంటే, ఐ.టి.డి.ఎ.లో పరిపాలన అనేది అస్థవ్యస్థంగా ఉందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అయితో ఐ.టి.డి.ఎ.లో ఉన్న పోస్ట్‌లలో పర్మనెంట్‌గా గానీ, కాంట్రాక్ట్ పద్ధతిన గానీ, ఔట్ సోర్సింగ్ పద్ధతిన గానీ నియామకం కాబడి యేళ్ల తరబడి వేరే చోటికి బదిలీకాకుండా అక్కడే ఉంటూ పనిచేయడం జరుగుతోంది. కనీసం ప్రక్క చోటికి shuffling చేయడం

కూడా జరగడం లేదు. యేళ్ల తరబడి తిష్టవేస్తూ ఆ ఐ.టి.డి.ఎ.లో పనిచేస్తున్న అధికారుల విషయంలో ఇంతవరకు ప్రభుత్వం దృష్టి సారించలేదనే విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అందువల్ల అక్కడ జవాబుదారీతనం తక్కువైంది. ఏ అవసరమొచ్చి గిరిజనుడు ఐ.టి.డి.ఎ.కు వెళ్లినా సదరు సమస్యను గురించి ఏ అధికారికి చెప్పుకోవాలో కూడా తెలియనటువంటి పరిస్థితి ప్రస్తుతం అక్కడ ఉంది. గిరిజన ప్రజానీకం చాలా ఇబ్బంది పడుతోంది. అక్కడ అనేక అవకతవకలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఐ.టి.డి.ఎ.లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారు లేరు. వారికి కూడా సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. కానీ, ఎస్.ఇ.గా ప్రమోషన్ పొందాల్సిన ఇ.ఇ. గారు కూడా అర్హత లేని వారే. కాబట్టి, అందరి మీద చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదనపు బాధ్యతలు తీసుకుని ఐ.టి.డి.ఎ.లో విధులు నిర్వహిస్తున్న అధికారుల కారణంగా అనేక అక్రమాలు జరుగుతున్నాయి. అభివృద్ధి విషయంలో ఆ ఐ.టి.డి.ఎ. ఏ రకంగా కూడా గిరిజనులకు ఉపయోగపడటం లేదనే భావన అందరిలో ఉంది. ఆ విషయాలను తెలిపేటటువంటి నా దగ్గర ఉన్న పుస్తకాల్లోని సమాచారాన్ని మీకు ఈ సందర్భంగా సమర్పించదలిచాను. వెలుగు అని పిలవబడే గిరిజన సమాఖ్య ఒకటి ఉంది. ఏడు మండలాలకు సంబంధించిన గిరిజన సమాఖ్యలున్నాయి. ఆ ఏడు గిరిజన మండలాల్లో కూడా గిరిజన మహిళలకు సంబంధించిన గిరిజన సంఘాల్లో అనేక కోట్ల రూపాయల అక్రమాలు జరిగాయి. గిరిజనులకు సంబంధించిన అభివృద్ధి పేరిట అనేక అక్రమాలు అధికారుల వల్ల జరిగాయి. హార్టికల్చర్‌కు సంబంధించి రూ.2.28 కోట్ల మేరకు అక్రమాలు జరిగినప్పటికి కూడా సదరు అంశానికి సంబంధించి ఎటువంటి విచారణ ప్రభుత్వ పరంగా జరగలేదు. అలాగే హౌసింగ్‌కు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో కూడా రూ.4.00 కోట్ల మేరకు అవకతవకలు జరిగాయి. అలాగే గిరిజన ప్రాంతాల్లో ఐ.సి.డి.ఎస్. ద్వారా అమలు అవుతున్న పథకాల్లో భాగంగా మాత, శిశువులకు అందించే పాలు గానీ, గిరిగోరుముద్దలు వంటి పథకాలేవి కూడా సక్రమంగా అమలుకాలేదు. అలాగే స్పెషల్ మైనర్ ఇరిగేషన్ క్రింద జరిగిన పనుల్లో కూడా అనేక అవకతవకలు జరిగాయి. సంబంధిత మంత్రి గారు నేను ప్రస్తావించిన అంశాల్లో తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. సంబంధిత మంత్రి గారు సభలో ఉండింటే బాగుండేది. ఈ అవకాశం కల్పించిన మీకు మరొకసారి నేను ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి):అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేయడం జరుగుతుంది. సదరు సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంగా గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యురాలు శ్రీమతి వి.కళావతి గారు  తన వద్ద నున్న సమాచారాన్ని (పుస్తకాలను) తీసుకుని  పోడియం దగ్గరకు వెళ్లి  గౌరవ సభాపతి గారికి స్వయంగా సమర్పించారు).

**11.00 AM (13)**

మిస్టర్ స్పీకర్ ః మంత్రిగారూ..

శ్రీమతి పి.సుజాత ః అధ్యక్షా గౌరవ సభ్యురాలు  చెప్పిన విషయాన్ని నోట్‌చేసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః జగ్గిరెడ్డి గారూ...

శ్రీ చిర్ల జగ్గిరెడ్డి (కొత్తపేట) ః అధ్యక్షా కొత్తపేట నియోకవర్గంలో గతంలో వైఎస్.రాజశేఖరరెడ్డి గారి కాలంలో మోడర్‌నైజేషన్‌లో భాగంగా, తూర్పుగోదావరి జిల్లాలో సుమారు రూ.1600కోట్లుతో పనులు మంజూరు చేయగా ఆ పనులు నత్తనడకగా సాగుతున్నాయి.  ప్రస్తుత మంత్రిగారు వచ్చిన తరువాత ఎక్సపర్ట్ కమిటీని వేస్తామని చెప్పి ఒక కమిటీని వేశారు. కమీటీ కూడా ఆ ప్రాంతానికి వచ్చిచూసి  ఏవైతే సిఫార్స్ చేశారో అవి పేరవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, అలాగే ఉచ్చిలీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్. ఆ రెండు స్కీమ్స్‌ను కూడా ప్రపోజ్‌చేశారు. అదేవిధంగా గతంలో మోడరనైజేషన్‌లో భాగంగా రెండు బ్రిడ్జ్‌లను నిర్మించి ఓపెనింగ్ కూడా చేశారు. కాని ఈనాటికీ అక్కడ అప్రోచ్‌రోడ్స్ వేయకపోవడం వలన బడుగువానిలంక, చెవుడులంక అనే రెండు గ్రామాల ప్రజలు వారి పిల్లలను తీసుకెళ్లేందుకు 8-10 కి.మీ. నడిచి వెళ్లి స్కూల్ బస్ ఎక్కించాల్సిన పరిస్థితి ఉంది.

పేరవరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను చంద్రబాబు నాయుడు గారు ఇచ్చినందుకు వారికి పత్రికా ప్రకటన ద్వారా ధన్యవాదాలు కూడా తెలియజేయడం జరిగింది. కాని ఇంతవరకు ఆ పనులు మొదలు కావడం కాని, శాంక్షన్ కావడం కాని జరుగలేదు. మంత్రిగారు ఎక్సపర్ట్ కమిటి వేశారు, అది చాలా మంచి కార్యక్రమం. కమిటీ ద్వారానైనా ఆపనులు ముందుకు నడిపించాలని, పనులు పూర్తి చేయాలని కోరుతున్నాను. కేవలం కెనాల్ క్లోజర్‌లో ఉన్నప్పుడు చేస్తేనే పనులు అవుతాయి. ఈ మూడు నెలల్లో పనులు పూర్తి చేయకపోతే మళ్లీ సంవత్సరం పాటు ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ..

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం) ః గౌరవ సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాం అధ్యక్షా, తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ ః ఆంజనేయులు గారూ..

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ): కృతజ్ఞతలు అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో "ఎన్‌టిఆర్ సుజల" పథకం వచ్చింది. అది చాలా బాగుందని ప్రజలందరూ చెప్పుకుంటున్నారు. అయితే దాని మెయింటెనెన్స్‌లో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, అనేక సంవత్సరాలపాటు "ఎన్‌టిఆర్ సుజల పథకం" బ్రహ్మాండంగా జరగాలి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే, విద్యుత్ బిల్లు సమస్య అయింది. దానితోపాటు, మెయింటెనెన్స్ అవసరం కూడా ఉంటుంది. 20 లీటర్ల వాటరు రూ.2/-లకు సరఫరా చెయడాన్ని ప్రభుత్వాన్ని ప్రజలందరూ అభినందిస్తున్నారు. దానిని దీర్ఘకాలం మెయింటెనెన్స్ చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో కమిటీలు చందాలు వేసుకొని నడిపించాల్సి వస్తుంది. భవిష్యత్తులో విద్యుత్ బిల్లును ప్రభుత్వం ద్వారా ఉచితంగా "ఎన్‌టిఆర్ సుజల" పథకానికి చెల్లించ్చినట్లైతే, అన్నీ గ్రామాల్లో విజయవంతంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుంది. మంత్రిగారు దీనిని పరిశీలించాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ..

శ్రీమతి పి.సుజాత (చింతలపూడి): గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది.

MR.SPEAKER : Now, we will take up Petitions.. AppalaNaidu garu...

శ్రీ కె.అప్పలనాయుడు (గజపతినగరం): ధన్యవాదాలు అధ్యక్షా, నా నియోజకవర్గం అయిన గజపతి నగరంలో గోస్తనీ రివర్ మీద తాటిపూడి రిజర్వాయర్ ఉంది. ఆ తాటిపూడి రిజర్వాయర్ గేట్లు గత దశాబ్దాలుగా రిపేర్స్ చేయకపోవడంవలన నిరంతరంగా నీరు లీక్ వస్తూ, చాలా నీరు వృథాగా పోతుంది. అలాగే, అక్కడ అనధికారికంగా ఒక మోటారు పెట్టి శారదా అనే కంపెనీకి రాత్రి 10గంటలు నుండి తెల్లవారి 5.00గంటల వరకు నీరు ఇవ్వడం వల్ల అటు విశాఖపట్నానికి, ఇటు విజయనగరానికి కూడా త్రాగునీటి సరఫరా ఇబ్బంది వస్తున్నది. కాబట్టి అక్కడ ఉండే ప్రజలందరూ నాకు ఫిర్యాదు చేస్తే, ఆ ఫిర్యాదును తమవద్ధకు తీసుకువచ్చాను. అలాగే ఇంకొక కంప్లైంట్ కూడా ఉంది.

MR.SPEAKER: Only one complaint ..... next….. Sivaji garu...

శ్రీ జి. శ్యాంసుందర శివాజి (పలాస) : అధ్యక్షా మన శాసనసభా నియమావళి, 19వ అధ్యాయం 164వ నిబంధన ప్రకారం ఒక అర్జీని తమకు సమర్పిస్తున్నాను. నా నియోజకవర్గంలోని వజ్రపు కొత్తూరు మండలానికి సంబంధించిన ఎంపిటిసీ, జడ్‌పిటీసి, సర్పంచ్‌లు రాసి ఇచ్చిన అర్జీ అధ్యక్షా ఇది. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించింది. అనేకసార్లు ప్రస్తావనకు వచ్చిన అంశమే. మూత్రపిండాల వ్యాధికి సంబంధించిన వ్యవహారం అధ్యక్షా, ఇందులో వారు కోరుతున్నది, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందినప్పటికీ తమకు తెలుసును. స్పష్టమైన కారణాలు దీనిపై ఇంకా విశ్లేషణగా జరుపబడలేదు.

అంతర్జాతీయస్థాయి వైద్య నిపుణులను కూడా ఇందులో ఇన్వాల్వ్ చేసి వ్యాధి కారణాలను స్పష్టీకరించాలనేది ఒకటి. రెండవది తమకు తెలుసు మూత్రపిండాల వ్యాధికి మందుల ఖరీదు చాలా ఎక్కువ. తెల్ల కార్డులు కలిగిన వారికి ఉచితంగా సరఫరా చేయాలని కోరుతున్నారు. అది తమరికి సమర్పిస్తున్నాను.

MR. SPEAKER: The House is adjoured for tea break for 10minutes.

**(Then the House adjourned at 11.07 a.m. for tea break for 10 minutes)**

**11.40 am (14)**

( తేనీటి విరామానంతరం సభ ఉ. గం.11.48 నిమిషాలకు మరల ప్రారంభమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు డిమాండ్స్ పైన డిస్కస్ చేద్దాం. ఇవాళ మూవ్ చేసిన డిమాండ్స్, నిన్న మిగిలిపోయిన డిమాండ్స్, మొత్తం కలిపి డిస్కస్ చేద్దాం. అప్పుడు మొత్తం డిమాండ్స్ అప్రూవ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. తెలుగుదేశం పార్టీ నుండి జవహర్‌గారు.

(సభ మరల ప్రారంభమైనప్పటినుండి ప్రతిపక్ష సభ్యులు శ్రీ ఆర్. శివప్రసాద్‌రెడ్డి తన స్థానం వద్ద నిలబడి ఉన్నారు.)

శ్రీ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ (కొవ్వూరు) ః ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, రాష్ట్రంలో ప్రధానంగా ఉన్న ఆర్థిక సమస్యను అధిగమించడం కోసం పరిశ్రమలను స్థాపించడం అనేది చాలా ఆవశ్యకం. ఈ పరిశ్రమలు స్థాపించాలంటే వాటికి కావలసిన విద్యుత్ గాని, రోడ్లు గాని, వాటితోపాటుగా ఫైబర్, తదితర మౌలిక సదుపాయాలన్నీ కల్పించవలసిన అవసరముంది. అయితే ఒకప్పుడు ఈ రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి ఏవిధంగా ఉండేదంటే, శనక్కాయలు రోడ్డుమీద పోసినా గాని అవి ఏరుకోవడం కష్టమయ్యేది. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం 8 నెలల కాలంలోనే ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు గాని, పంచాయతీరాజ్ రోడ్లు గాని......

**11.50am (15)**

గ్రామాల్లో ఉన్నటువంటి రోడ్లు గానీ, internal roads 3600 కిలో మీటర్ల వరకూ వేసి, కనీసం శనగనూనె కింద పడ్డాగానీ దానిని ఎత్తుకునేవిధంగా రోడ్లు తయారుచేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలోనే అది సాధ్యమయింది. అధ్యక్షా, road connectivity ని ఈ

రోజు ప్రతీ పరిశ్రమకూ ఇస్తూ, దానితోబాటుగా దాదాపుగా 2000 కిలో మీటర్ల పైగా రోడ్లను అమరావతికి అనుసంధానం చేయడానికి ప్రయత్నం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈరోజు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, పారిశ్రామిక అభివృద్ధి జరగాలి. దానికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత, ప్రభుత్వాల మీద ఉంది. ఆ విధంగా ఈ రోజు ప్రాథమిక రంగ మిషన్‌నూ, పారిశ్రామిక రంగ మిషన్‌నూ ఏర్పాటు చేసుకొని రాష్ట్రంలో మౌలిక వసతులతోపాటు, రాష్ట్రానికి కావలసిన హబ్‌లను వికేంద్రీకరణ చేయడం జరిగింది.

అధ్యక్షా, గత అనుభవాల్లో హైదరాబాద్ మాత్రమే అభివృద్ధి చెందిన పరిస్థితుల్లో, ఈరోజు విభజన జరిగిందనే మాటా వాస్తవం. ఈ విభజనను గుణపాఠంగా తీసుకొని పారిశ్రామిక వికేంద్రీకరణ జరపడం కోసం పూర్తిస్థాయిలో మనం పనిచేస్తున్నాం. Pharma Hub ని Srikakulam, visakhapatnam, Guntur జిల్లాల్లో ఏర్పాటు చేశాం. అదేవిధంగా Integrated Textiles ని విశాఖపట్నం, గుంటూరు, కృష్ణా, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో, Automobile Hub ని నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు... ఇలాగ ప్రతీ జిల్లాకూ కూడా ప్రాధాన్యతనిస్తూ, ఇంధనం గానీ, లేదా అక్కడున్నటువంటి ముడిసరుకు లభ్యతను బట్టి పరిశ్రమలు ఏర్పాటు చేయడం జరిగింది.

రాష్ట్రం ఏర్పడిన తరువాత పరిశ్రమలకు అనుకూలంగా ఈ దేశంలో ఏ రాష్ట్రం ముందుందంటే, చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో పరిశ్రమలు ప్రవేశపెడితే, వాటికి ఎటువంటి ఆటంకం లేకుండా పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఉన్న రాష్ట్రంగా ఈ దేశంలో ఆంధ్రప్రదేశ్ నిలవడమనేది ఈ సంవత్సరం ఎనిమిది నెలల కాలంలో జరిగింది. ఒకపక్క మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, వసతులు కల్పిస్తూ, దానితోబాటుగా Fiber Grid, రహదారులు, పోర్టులు, airports లను అభివృద్ధి చేస్తున్నాం. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల్లో ఉన్న మౌలిక వనరుల్ని వినియోగించుకుంటూ పారిశ్రామికీకరణ చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి వస్తున్న వాళ్ళకి, stipulated time అంటూ ఇచ్చి, కొంత సమయంలోనే వారికి కావలసిన అనుమతులను మంజూరు చేయడమనే చారిత్రాత్మకమైన నిర్ణయం కూడా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలోనే సాధ్యమవుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

ఈరోజు పరిశ్రమల అభివృద్ధి కోసం, పారిశ్రామికాభివృద్ధి కోసం, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల మెరుగు కోసం పూర్తిస్థాయిలో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల్లో ఉన్న యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి పూర్తిస్థాయిలో పనిచేయడంతోబాటుగా జరుగుతున్న రహదారుల అభివృద్ధికి కూడా కొన్ని అడ్డంకులు కలుగుతున్నాయి. ప్రధానంగా చూస్తే, పరిశ్రమ అనేది ఎక్కడో చివరి ప్రాంతాల్లో ఉండడం, దానివల్ల

transportation వంటి ఇబ్బందులు కలుగుతున్న పరిస్థితులను ఈరోజు అధిగమించగలుగుతున్నాం. దానితోబాటు రైల్వే జోన్, ఎయిర్‌పోర్టుల అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగవలసి ఉంది. ఆరోజు ప్రధానంగా చూస్తే, international airports ఒక్క ప్రాంతానికే, హైదరాబాద్‌లోనే ఉండడం వల్ల, 13 జిల్లాలతో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో వాటి అవసరత ఉంది. దాన్ని గుర్తించిన గౌరవ ముఖ్యమంత్రి గారు తిరుపతి, గన్నవరం, విశాఖపట్నం వంటి ప్రాతాలకు వచ్చే విదేశీ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు transportation లో ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నందుకు మీ ద్వారా ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రాబోయే రోజులో ఆంధ్రప్రదేశ్ అనేది పెట్టుబడుల కేంద్రంగా, యువతకు ఉపాధి కల్పించే కేంద్రంగా... 'బాబు వస్తే జాబు వస్తుందని' ఏదైతే అన్నామో అది (ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం కలుగసాగింది) త్వరలోనే సాకారం కాబోతోంది. వాస్తవాల్ని అంగీకరించడానికి గానీ, వాస్తవాల్ని తెలుసుకోవడం కోసంగానీ, అభుతకల్పనలో బతుకుతున్న వాళ్ళకు కూడా త్వరలోనే కనువిప్పు కలిగేరోజు వస్తుంది. తప్పకుండా వాళ్ళ కళ్ళు తెరుచుకుంటాయి. అభివృద్ధిని చూసి వాళ్ళు కూడా తప్పకుండా సమర్థిస్తారని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఎస్వీ మోహన్ రెడ్డి గారూ...

శ్రీ ఎస్.వి. మోహన్ రెడ్డి (కర్నూలు)ః ధన్యవాదాలు అధ్యక్షా. మొన్న షార్ట్ నోటీసు క్వశ్చన్స్‌లో మిస్ అయ్యింది. Agriculture commodities మీద 5 శాతం వ్యాట్ వేస్తున్నారు. Market cess 1% వేస్తున్నారు. అధ్యక్షా, వ్యాట్‌లో 15000 కోట్లు, ఎక్సైజ్‌లో 7000 కోట్లు, పెట్రోలియంలో 6000 కోట్లు వస్తోంది. Agriculture commodities మొత్తం మీద 400 కోట్ల నుండి 500 కోట్ల వరకు మాత్రమే ట్యాక్స్ వచ్చే పరిస్థితి ఉంది. ఈరోజు రైతులు చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నందున, అగ్రికల్చర్ కమాడిటీస్ మీద ట్యాక్స్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తున్నాను. ట్యాక్స్ కట్టడం ఒక ఎత్తయితే, ఇతర రాష్ట్రాల్లో అమ్ముకోవడానికి తీసుకుపోతుంటే ఆఫీసర్ల harassment ఎక్కువైంది. పప్పు దినుసుల విషయంలో మన రాష్ట్రంలో తప్ప సౌత్ ఇండియాలో ఎక్కడా ట్యాక్స్ లేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉంది. మహారాష్ట్రలో లేదు. సౌత్ ఇండియా మూడు రాష్ట్రాల్లో లేదు. చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ వంటి చిన్న రాష్ట్రాల్లో కూడా పప్పు దినుసులమీద ట్యాక్స్ లేదు. మన తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే ఉంది. ఈ పప్పు దినుసులు కూడా మెట్ట ప్రాంతాల్లోనే పండుతాయి. అవికూడా రాయలసీమ ప్రాంతంలోనే ఎక్కువ పప్పు దినుసులు పండే అవకాశముంది. కర్నాటకు వెళ్ళి అమ్ముకోవాలంటే 5 శాతం ట్యాక్స్ కట్టాల్సివస్తోంది.

మంత్రిగారు నిన్న లిఖితపూర్వక సమాధానమిచ్చినప్పుడు రైతులకు ట్యాక్స్ వేయడం లేదు అని చెప్తున్నారు. కానీ రైతులు పక్క రాష్ట్రాల్లోకి వెళ్ళి అమ్ముకోవాలంటే, తహశీల్దారు సర్టిఫికేట్ తీసుకోవాలి. కమర్షియల్ ట్యాక్స్ వాళ్ళ పర్మిషన్ తీసుకోవాలి. ఇవన్నీ తీసుకునే సరికి రైతుకు చాలా ఇబ్బందికరమైన

పరిస్థితి ఉంటోంది. ఈ ప్యాడీ మీద ట్యాక్స్ మూడు, నాలుగు వందల కోట్లు ఉంటే, పప్పు దినుసుల మీద ట్యాక్స్ మహా అంటే వంద కోట్లు ఉంటుంది. రైతుల ప్రభుత్వమనీ, రైతులకు మేలు చేసే ప్రభుత్వమని చెప్పుకుంటున్నారు. రైతులకు వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని చెప్తున్నారు. ఇన్ని రకాలుగా చేసే వాళ్ళు రైతుల నుంచి వసూలు చేసేటువంటి కేవలం నాలుగు వందల కోట్ల రూపాయల ట్యాక్స్‌ను మాఫీ చేయలేరా అని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అధ్యక్షా, రైతులకు మాత్రమే కాకుండా వినియోగదారులకు కూడా చాలా సమస్య అవుతోంది. రకరకాల పన్నుల ద్వారా agricultural products అన్నీ ఇబ్బందిపడే పరిస్థితి ఉంది. కాబట్టి, తమరి ద్వారా ప్రభుత్వానికి నేను మనవి చేసేదేమంటే, మీరు రైతుల ప్రభుత్వమని మాటలు చెప్పేది కాదు. రైతులకు ఏ రకంగా మేలు చేస్తున్నారనేది ప్రత్యక్షంగా చూపించాలి. ఈ agricultural commodities మీద 5 శాతం ట్యాక్స్‌ను తీసేశారంటే, అటు వినియోగదారులకూ, ఇటు రైతులకూ ఇద్దరికీ కూడా మేలు జరుగుతుందని తమరి ద్వారా నేను ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఇంకొక విషయం.

మైనార్టీలకు సంబంధించిన 2 పాయింట్లు నిన్న చెప్పడం మరిచిపోయారు. దాదాపుగా 12 శాతం మైనార్టీలు రాష్ట్రంలో ఉన్నారని ప్రభుత్వ లెక్కలు. అందులో 75 శాతం below poverty line వాళ్ళున్నారనే విషయం కూడా అందరికీ తెలుసు.

**12.00 PM (16)**

దానిలో చాలామంది మెకానిక్స్ షాప్స్‌లలో, గౌండా(భవన నిర్మాణ కార్మికు)లుగా రకరకాలుగా కూలీ పనులు చేసుకొనే వారు ఉన్నారు తప్ప, ఉద్యోగులు, అధికారులుగా ఉండే వాళ్లు చాలా తక్కువ శాతం ఉన్నారు. వారి కోసం skill development కార్యక్రమాలు చేపట్టి వారు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి గానీ ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఏ మాత్రం తీసుకున్నట్లు కనపడటం లేదు. పోయిన సంవత్సరం రూ.350 కోట్లు బడ్జెట్‌లో పెడితే రూ.190 కోట్లు ఖర్చు పెట్టారు. రూ.160 కోట్లు ఖర్చుచేయలేదు. ఈ సంవత్సరం రూ.710 కోట్లు మైనారిటీ సంక్షేమానికి ఖర్చు పెట్టారు. ఇందులో ఎంత ఖర్చు చేస్తారనేది మైనారిటీలందరికీ ఉన్న అనుమానం. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉన్నట్టు మైనారిటీలకు సబ్‌ప్లాన్ పెట్టాలని తమరి ద్వారా ప్రభుత్వానికి నేను డిమాండ్ చేస్తున్నాను.

అంతేకాకుండా ఉర్దూ టీచర్ పోస్టులు ఉన్నాయి. 70% posts backlog ఉన్నాయి. ఆ పోస్టులు భర్తీచేసే పరిస్థితి లేనందువల్ల ఉర్దూ చదివే పిల్లలకు టీచర్లు లేక ఉర్దూ భాష లేకుండా పోతుంది. తెలుగుదేశం ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వంతో అలయెన్స్‌తో ఉంది కనుక మైనారిటీలకు అన్యాయం చేయాలని, ఉర్దూ భాష లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఉర్దూ టీచర్ పోస్టులు భర్తీ చేయడం లేదనే అనుమానం రాష్ట్రంలో ఉండే ముస్లిం సోదరులందరికీ ఉంది.

ముస్లింల గురించి ఆ పక్క (అధికారపక్షం నుంచి) మాట్లాడేవారు ఎవరూ లేరు. ఎందుకంటే ముస్లిం మైనారిటీ ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలో లేరు అధ్యక్షా. అందుకే ముస్లిం మైనారిటీల సంక్షేమ గురించి నేను ఒక రెండు నిమిషాలు మాట్లాడుతాను అధ్యక్షా.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

మైనారిటీల గురించి వినండి సార్.

('జలీల్‌ఖాన్ ఉన్నాడు' అని అధికారపక్ష సభ్యులు చెప్పారు)

జలీల్‌ఖాన్ గారు మా దగ్గర నుంచి వచ్చిన ఎమ్మెల్యే. మీరు ఇంకా మర్చిపోలేదేమో. నేను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అని ధైర్యంగా జలీల్‌ఖాన్ చెబుతాడేమో చెప్పమనండి చూద్దాం.

(అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

జలీల్‌ఖాన్ మా ఎమ్మెల్యే అని చెప్పుకోడానికి మీకు (అధికారపక్షంను ఉద్దేశించి) ఏ మాత్రం అధికారం ఉందో ఇంకోసారి నేను మాట్లాడతాను.... అధ్యక్షా , సబ్జెక్ట్‌లో వస్తాను.

మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఉంది. ఆనాడు మైనారిటీ పిల్లలు చదువు లేక, వారందరూ మెకానిక్‌లుగా, గౌండా(భవన నిర్మాణ కార్మికు)లుగా తయారవుతున్నారని, వారిని కూడా చదివించాలని, ఉద్యోగులుగా, అధికారులుగా చేయాలని, వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచాలనే ఉద్దేశంతో స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 4 శాతం రిజర్వేషన్ పెట్టారు. అది ఇప్పుడు సుప్రీం కోర్టులో ఉంది. 18వ తేది హియరింగ్ జరిగే పరిస్థితి ఉంది. V.V.Rao, Senior Advocate ను రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్‌గా నియమించిందని మాకున్న సమాచారం. వారు Administrative Expert Advocate, ఈ కేసులో మైనారిటీలకు న్యాయం జరగాలంటే Constitutional Experts ను అడ్వకేట్స్‌గా పెట్టాల్సిన అవసరం ఉంది. ముగ్గురు Constitutional Experts ను అడ్వకేట్స్‌గా పెట్టాలని, అందులో కూడా ఒక మైనారిటీ అడ్వకేటును పెట్టాలనేది ఈరోజు ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం.

తెలంగాణ ప్రభుత్వం కూడా ఒక అడ్వకేటును పెట్టింది. ఆనాడు ఎవరైతే నాలుగు శాతం రిజర్వేషన్‌కు వ్యతిరేకంగా కోర్టులో వాదించారో అదే అడ్వకేట్‌ను ఈరోజు సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం పెట్టింది కాబట్టి అక్కడ ఏ మాత్రం న్యాయం జరుగుతుందన్న అనుమానాలు ముస్లిం మైనారిటీలలో ఉన్నాయి. కాబట్టి కనీసం మన రాష్ట్ర ప్రభుత్వమైనా నలుగురు అడ్వకేట్స్‌ను ఎంగేజ్ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. విహార యాత్రలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు కాబట్టి దీనికి ఖర్చు పెట్టడం పెద్ద ఇబ్బంది కాదు.

ఈరోజు Prime Minister 15 Point Programme ఉంది. మైనారిటీలకు ఆర్థికంగా స్థితిగతులు బాగా లేవు. వారిని అన్ని రంగాలలో ముందుకు తీసుకొని వెళ్ళాలంటే Prime Minister 15 Point Programme మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు పెట్టారు. ఈరోజు వరకు కూడా దానికి కమిటీ వేసే పరిస్థితి లేదు.

(బెల్)

ఇద్దరు ఎంపీలు, నలుగురు ఎమ్మెల్యేలతో కమిటీ వేయాలి. ఇంతవరకు కూడా కమిటీ వేయలేదంటే మైనారిటీ ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలో లేరు కాబట్టి కమిటీ వేసే పరిస్థితి లేదు. కమిటీ వేసి Prime Minister 15 Point Programme సక్రమంగా నిర్వహించారంటే మనకు Matching Grant కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశం ఉంది. 50 శాతం Matching Grant వస్తుంది అధ్యక్షా. Prime Minister 15 Point Programme Committee ని execute చేయాలని తమరి ద్వారా నేను మనవి చేస్తున్నాను.

దుల్హన్ స్కీం కింద కూడా కొన్ని జిల్లాలకు తక్కువ నిధులు ఇస్తున్నారు, కొన్ని జిల్లాలకు ఎక్కువగా ఇస్తున్నారు. ఈరోజు జనాభా ప్రాతిపదికన దుల్హన్ స్కీంకు అమౌంట్ ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను. కోస్తా జిల్లాలలో మైనారిటీలు తక్కువగా ఉన్నారు. రాయలసీమ జిల్లాలు, నెల్లూరు ప్రాంతం, ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు కాబట్టి ఎక్కడైతే జనాభా ప్రాతిపదికన దుల్హన్ స్కీంకు అమౌంట్ ఇస్తారో అప్పుడు న్యాయం జరుగుతుందని తమరి ద్వారా నేను మనవి చేస్తున్నాను.

అలాగే ఈరోజు Pesh Imams and Mouzzans కు జీతాలు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. వారికి గౌరవ వేతనం ఇంత వరకు ఇవ్వడం లేదు. వెంటనే వారికి గౌరవ వేతనం ఇవ్వాలి. వారితోపాటు Christian Minorities ఇబ్బందులలో ఉన్నారు కాబట్టి పాస్టర్స్‌కు కూడా గౌరవ వేతనం ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను.

కమర్షియల్ ట్యాక్స్ విషయానికొస్తే రైతులకు డీజిల్‌పై Tractor Sparesపై వ్యాట్‌ను మినహాయించాలని తమరి ద్వారా నేను మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ సభ్యులు శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి గారు చాలా సేపటి నుంచి తన సీట్లో నిలబడి వుండటం గౌరవ సభాపతి దృష్టికి వచ్చింది.)

MR.SPEAKER: What is the problem Siva Prasad Reddy garu, tell me.

శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి (ప్రొద్దుటూరు): నా సమస్య ప్రాణానికి సంబంధించిన సమస్య అధ్యక్షా. రాజకీయపార్టీలకు అతీతంగా అందరు గౌరవ సభ్యులు కొంత శ్రద్ధగా వినాల్సిన అవసరముంది.

MR.SPEAKER: Don't go into the details.

శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి : ఒక్క నిమిషమే అధ్యక్ష నేను సమయం అడిగింది.

MR.SPEAKER: Kindly listen. ఒక్క నిమిషం అనేది కాదు. మీ పార్టీ వారు ఇచ్చిన పేర్లలోనే దాదాపు 50:50 గా సమయం జీరో అవర్‌లో ఇచ్చాను. మీకు సమస్య ఉండవచ్చు. సమస్యల గురించి పిటిషన్ ఇచ్చారు. ప్రతిరోజూ వస్తుంది. ప్రతిరోజూ జీరో అవర్‌లో దాదాపు 20 మంది సభ్యులు మాట్లాడుతున్నారు. సీరియస్ ఉండవచ్చు, time లో appropriate పద్ధతిలో మీరు మాట్లాడండి. ఎజెండా మొదటి నుంచి వెళుతానంటే కష్టం కదా? ఆకుల సత్యనాయణ గారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి : ఒక్క నిమిషమే అధ్యక్షా.

MR.SPEAKER: You do one thing.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఒక్క నిమిషం, అరగంట కాదు. డిమాండ్స్‌లో మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి. దయచేసి కూర్చోండి. డిమాండ్స్‌లో మాట్లాడుదురు గాని.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు తన సభ్యుడు శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డితో డిమాండ్స్‌లో మాట్లాడవచ్చునని సూచించగా శాంతించిన సభ్యుడు శివ ప్రసాద్ రెడ్డి గారు తన సీట్లో కూర్చున్నారు)

Satyanarayana garu, 8 minutes please.

డా. ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి నగరం) : ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు అధ్యక్షా. Industrial Policy, Commerce గురించి మాట్లాడదలచుకున్నాను. ఈనాడు మనందరికీ తెలుసు రెండేళ్ల క్రితం ఒక అశాస్త్రీయమైన విభజన జరిగి 13 జిల్లాలుగా ఏర్పాటైన రాష్ట్రం ఇది.

గతంలో Centralized Development, Centralized Industrialization వల్ల ఈ రాష్ట్రం, 13 జిల్లాల ప్రాంతంలో ఉన్న ప్రజానికానికి ఏవిధంగా కూడా ఆర్థిక ఇబ్బందులు గానీ, ఉపాధి దొరికే అవకాశాలు గానీ లేకపోవడం మనందరికీ తెలుసు. ఈనాడు మన ప్రభుత్వాలు ఏవిధంగా ఒక ease of doing business E-Governance, ease of industrial promotion, basically Industry అనేది రావాలి, జాబులు రావాలి, చదువుకున్న వారికి, కార్మికులకు కూడా ఉపాధికల్పన కావాలంటే ముఖ్యంగా

కావల్సింది ఇన్‌ఫ్రాస్టక్చర్. మౌలిక సదుపాయాలనగా Road, Water Source, Electricity దానికనుగుణంగానే మొట్టమొదటిగా కేంద్ర ప్రభుత్వం మూడు రాష్ట్రాల్లో power supply కోసం ఇచ్చిన 24 X 7 power projects మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండటం కూడా ఆనందకరమైన విషయం. Roads development, connecting roads, National Highways కానివ్వండి మనందరకు కూడా గుర్తు ఉండే ఉంటుంది విజయవాడలో Central Minister for Road Transport and Highways Mr.Nitin Gadkari రావడంతో పాటు వివిధ రోడ్లకు అప్పటికప్పుడు మంజూరులు ఇవ్వడం జరిగింది. సుమారు రూ.65 కోట్లు ఈ రాష్ట్రంలో infrastructure develop చేయడానికి అవసరం ఉందో ఇచ్చారు.

రాయలసీమలో గానీ, drinking water, industrialization కి కూడా నీరు కావాలి. పోలవరం ప్రాజెక్ట్ ఎంత త్వరితగతిన పూర్తి అయితేనే water supply వస్తుంది. దీనికితోడు ఈవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇండస్ట్రీస్ రావాలంటే ఒక పక్కన Administrative Reforms, రెండవ పక్కన వారికి వచ్చిన Industrial incentives, capital subsidies, tax concessions పూర్తిగా రావాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వంతో ఈవాళ మనం మాట్లాడుతున్నాం. రానున్న కాలంలో ఏవిధంగా Make in India అన్న నినాదంతో ప్రధానమంత్రి మోది గారు వచ్చారో దానికనుగుణంగానే ఇక్కడ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు కూడా 21 రోజులలో ఇండస్ట్రీస్‌కు అనుమతులు ఇవ్వడం గానీ, వీటన్నింటిని తీసుకుంటూ ముందుకు వెళుతున్నారు.

గత పదేళ్లుగా ఎంత ఇబ్బందికరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందో రోడ్ల వరకు మనం చూశాం. గత ఏడాది చూస్తే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కొన్ని రోడ్లు మనం వేయగలిగాం. పవర్‌లో మనం Surplus State గా మనం రాగలిగాం. దానికనుగుణంగానే ఈవాళ పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయిన తరువాత రాయలసీమకు త్రాగునీరు, సాగునీరుతోపాటు industrialization కి కూడా అవకాశముంటుంది.

**12.10PM (17)**

ఎందుకంటే శ్రీశైలం నుంచి, పోతిరెడ్డిపాడు నుంచి వెళితే తప్ప హంద్రీనీవాలో కానీ, గాలేరు-నగరిలో కానీ నీళ్లు వచ్చే అవకాశమే లేదు. ఈరోజు మనం ఎక్కడైతే కృష్ణానదిని , గోదావరి నదిని అనుసంధానం చేసుకుని, ఇక్కడ కొన్ని టిఎంసిల నీరు మిగుల్చుకుంటేనే, శ్రీశైలం నుంచి కింద రాయలసీమకి కొన్ని నీళ్లు ఇవ్వగలిగే అవకాశం ఉంది. ఈరోజు ఒకటి అతి ముఖ్యమైనది. తాగునీరే కానివ్వండి, సాగునీరే కానివ్వండి దానితోపాటు ఇండ స్ట్రియలైజేషన్‌కి అవసరమైన నీరు అంతా రేపొద్దున ఈ పోలవరం ప్రాజెక్టు అయితేనే నీరు వచ్చే అవకాశం ఉంది. అలాగే పోలవరం ప్రాజెక్టు అయితే సుమారు 960 మెగావాట్ల పవర్ జనరేట్ చేసే అవకాశం ఉంది. దీనితోపాటు ఈరోజు ఏదైతే స్కిల్ డెవలప్‌మెంట్

ఇండస్ట్రీస్ రావడం ఒకఎత్తు అయితే, వచ్చిన వాళ్లకి ఇండస్ట్రీస్‌లో ఉపాధి కల్పనకి వాళ్ల స్కిల్‌సెట్ అయ్యేవిధంగా కూడా ఈ ప్రభుత్వాలు ఆలోచన చెయ్యడం ఆనందకరమైన విషయం.

రెండవది గతంలో జరిగిన అవకతవకలు, నిన్న మా గౌరవశాసనసభ్యులు విష్ణుకుమార్‌రాజుగారు మాట్లాడుతూ బ్రాండిక్స్‌లో సుమారు 1000 ఎకరాలు భూమి తీసుకుని కేవలం 18వేల మందికే ఉపాధి కల్పించిన వైనం మనం చూస్తున్నాం. కాబట్టి ఏదైతే చట్టాలు ఉన్నాయో, ఆ చట్టాలన్నింటినీ కూడా పర్‌ఫెక్ట్‌గా ఇంప్లిమెంట్ చేసే విధంగా సుమారు వాళ్ల లెక్క ప్రకారం 60 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వాల్సిన అవసరముంటే  దానికి అనుగుణంగా వాళ్లు ఫాలో అవ్వట్లేదు కాబట్టి తప్పకుండా వారిమీద కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే వచ్చే వాళ్లందరికీ కూడా facilitation అంటే ఏవిధమైన అడ్డంకులు కానీ, democratic hurdles కానీ, political hurdles కానీ లేకుండా ఒక ease of governance, ease of doing business చేసే విధంగా కూడా ఈ రాష్ట్రం ఆలోచిస్తుందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః వాసుపల్లి గణేష్  కుమార్... 8 minutes please..

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ః ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు అర్బన్ డెవలప్‌మెంట్ మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినటువంటి మీకు మా ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఈ డిమాండ్‌ని బలపరుస్తూ, ఆంధ్రరాష్ట్రం విడిపోయిన తరువాత మనకి హైదరాబాద్ లేదు. ఒక క్యాపిటల్ సిటీ లేదు. ఒక తలకాయ లేదు. హైదరాబాద్ అనేది ప్రధాన నగరం. మనం చెప్పాలంటే ఆరోజుల్లో మన చంద్రబాబునాయుడుగారు ఒక forceless తో  ఈ యొక్క రాష్ట్రానికి for ever ఒక క్యాపిటల్ సిటీ which can set an example to other statesకి ఒక ఉదాహరణగా తయారు చేస్తే బాగుంటుందని చెప్పి దాంట్లో అనేకరకాలుగా ముందు చూపుతో నిర్మాణం చేసి the world best capital city నిర్మాణం చెయ్యడం జరిగింది. అటువంటి సమయంలో మనకి బిల్‌గేట్స్ కానీ, బిల్‌క్లింటన్ కానీ వీళ్లు మన ఆంధ్రరాష్ట్రానికి వచ్చేటప్పుడు మన రాష్ట్రం అంతా కూడా తిరిగి చూసి మనలో ఉండే యూత్ కెపాసిటీస్ కానీ, ఎడ్యుకేషన్ నార్మ్స్ కానీ అలాగే మనలో ఉండే ఒక discipline structure కానీ, ఒక law and order situations కానీ అలాగే క్యాపిటల్ సిటీలో ఉండే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని చూసి చాలా ఆనందపడి ఒక మాట అన్నారు “Andhra Pradesh is having in exhaustible of talent and Hyderabad is having uncongenial environment where such talents can reach ….” అని చెప్పేసి. అంటే ఆంధ్రరాష్ట్రానికి, యూత్‌కి అది ఒక ప్లాట్‌ఫాం. పెద్దపెద్ద చదువులు చదువుతాం. కానీ ఆ చదువులకి పదును పెట్టాలన్నా సరే, సరైన ఎంప్లాయిమెంట్ క్రియేట్ అవ్వాలన్నా సరే మనకంటూ ఒక మంచి క్యాపిటల్ సిటీ అవసరం అన్న మాట. ఒక మంచి అర్బన్ సిటీ అవసరం అన్నమాట. ఇది ఎప్పుడైతే deprive అయ్యిందో మనలో

ఒక భయం అనేది ఏర్పడింది. దీంట్లో భాగంగా మనం ఒకసారి పక్కన ఉన్న రాష్ట్రాలను చూసుకుంటే తమిళనాడు, కర్ణాటక, కేరళ ఇవన్నీ కూడా మంచి మంచి క్యాపిటల్ సిటీస్ ఉన్నాయి. మరి ఇటువంటి క్యాపిటల్ సిటీస్ ఉండేటప్పుడు, ఇటువంటి అర్బన్‌సిటీస్ ఉండేటప్పుడు ఎవరైనా సరే ఫస్ట్ మన రాష్ట్రానికి రావాలనుకుంటే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా లేదా అని చెప్పి చూస్తారన్నమాట. అటువంటిది లేనప్పుడు అవి పక్క రాష్ట్రానికి వెళ్లిపోతాయన్నమాట. ఏవైనా సరే ఒక ఎంప్లాయిమెంట్ క్రియేట్ చెయ్యడానికి ఇండస్ట్రీస్ రావాలన్న సరే, ఒక ఫారెన్ డెలిగేట్స్ రావాలన్నా సరే, ఒక టూరిజం అయినా సరే మరి ఇవన్నీ డ్రైవ్ అయితే మన రాష్ట్రంలో ఉండే brain drain ఎంతవుతుందో ఒకసారి ఆలోచన చేసి మన రాష్ట్రంలోని అర్బనైజేషన్‌ని బాగా డెవలప్ చెయ్యాలని ఒక మీనింగ్ ఫుల్ ఆలోచనతో ఈరోజు ఈయొక్క డిమాండ్‌ని ముందుగా ప్రవేశపెట్టడం జరిగింది. ఎందుకంటే, గత రెండు,మూడు సంవత్సరాలలోనే మనం చూస్తున్నాం అర్బనైజేషన్ 24.2శాతం ఏదైతే ఉందో అది కాస్త 29.6శాతానికి వెళ్లడం దానిని మన ప్రభుత్వం 38శాతానికి in the near future తీసుకువెళ్లాలని చెప్పేసి ఒక ప్రధానమైన ఆలోచన. ఎందుకంటే ఈరోజు అర్బనైజేషన్ అనగానే ఏమిటంటే ఒక ఎకనామికల్ డెవలప్‌మెంట్ ఉంటుంది. ఎక్కడైతే రూరల్ నుంచి కొంతమంది కొన్ని విషయాలలో చూస్తాం. రూరల్‌లోని ఉమెన్ చాలా ఇబ్బందులకు గురి అవుతారు. ఈరోజుకి కూడా సుమారు మన భారతదేశంలోని per annum 5lakhs మహిళలు డెలివరీ టైమ్‌లో చనిపోతున్నారు. 1.5కోట్ల మంది గర్భిణీలుగా ఉన్నప్పుడు డిసీజెస్ వస్తున్నాయి. అంటే మన భారతదేశంలోని రూరల్‌లోని పరిస్థితులను కూడా ఒకసారి అధ్యయనం చేసుకుంటే, దీనికి ఏమిటంటే వలసలకి ఇది ఒక ఆస్కారం. అర్బన్‌లోకి రావాలని ప్రతీఒక్కరికి కోరిక ఉంటుంది. దాంట్లో భాగంగే ఏవైతే అర్బన్ సిటీస్ ఉన్నాయో, దాంట్లో ఏమిటంటే ఈయొక్క పాపులేషన్ అమోఘంగా పెరుగుతూ వస్తుంది అన్నమాట. ఈ పాపులేషన్‌కి తగ్గ మన దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందా, లేదా amenities and facilities మనం కల్పించగల్గుతున్నామా, లేదా అనేది ఒకసారి మనం ప్రశ్నించుకుంటే అప్పుడు మనకి అర్థం అవుతుంది అన్నమాట. ఎందుకీ స్మార్ట్ సిటీస్? ఎందుకీ అర్బన్ డెవలప్‌మెంట్ ఇవన్నీ కూడాను. దాంట్లో భాగంగా ఈ సంవత్సరం ఈ బడ్జెట్‌లోని ప్రధానమైన ఒక సింహభాగాన్ని నాన్‌ప్లాన్‌కి అలాగే ప్లాన్ బడ్జెట్‌కి కూడా ప్రవేశపెట్టడం జరిగింది.

ముఖ్యంగా welfare of the peopleని the ultimate law ఎందుకంటే ప్రజలకంటే ఇంక చట్టమేమీ లేదు. ఈ అర్బన్‌లో ప్రజలకి న్యాయం జరగవలసిన బాధ్యత ఉంది. దానికోసం ఈ new municipalitiesని కూడా ప్రవేశపెట్టడం జరిగింది. రూ.26కోట్లు నిధులను దానికి కేటాయించడం, అలాగే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం కూడా వాటికి కంప్యూటరైజేషన్ కానీ, ఈ-సేవాస్‌కానీ వీటన్నింటికీ కూడా తగిన ఫండ్స్‌ని ఈ బడ్జెట్లోని ప్లానింగ్ బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగింది.

అదేవిధంగా మున్సిపాలిటీ స్కూల్స్ విషయానికొస్తే ఈరోజు చాలామంది చదువుకి నోచుకోలేకపోతున్నారు. చాలామందికి మున్సిపాలిటీ స్కూల్స్ అనగానే అక్కడ టాయిలెట్స్ ఉండవు. అక్కడ సరైన సౌకర్యాలుండవు అని చెప్పి ఏదో చిన్నచూపు. సుమారు 25 నుంచి 40శాతం వరకూ కూడా వాళ్లకి వచ్చిన సాలరీస్‌లో ప్రైవేటు ఎడ్యుకేషన్‌పై పెడుతున్నారు. దీనిపై మనం ఒకసారి ఆలోచన చెయ్యాలి. ఇది కానీ మనం సేవ్ చేసుకోగలిగితే డెఫినెట్‌గా ప్రతీ ఫ్యామిలీ కూడా ఈ 25శాతం చేసుకోగలిగితే చాలామంచిది అనే ఆలోచనతో ఈరోజు ఎడ్యుకేషన్ సిస్టంని బలపరచేందుకు ముఖ్యంగా ఈ గవర్నమెంటు స్కూల్స్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పించడానికి ముందుకు రావడం జరిగింది. అలాగే దానికి సుమారు రూ.5కోట్లు ఈ స్కూల్స్‌లో ఉండే సౌకర్యాలకు అలాగే ఫెన్సింగ్,పార్క్స్ కోసం కూడా రూ.10కోట్లు ఏర్పాటు చెయ్యడం జరిగింది. మరి స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్‌కి ఇండివిడ్యువల్ టాయిలెట్స్ కానీ, కమ్యూనిటీ టాయిలెట్స్ కానీ ఇవన్నీ కూడా ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా మరి MEPMA ముఖ్యంగా దీనికోసం మనం మాట్లాడుకోవాలి. Mission for Elimination of Poverty in Municipal Areas ఎక్కడైతే అర్బనైజేషన్ జరుగుతుందో అక్కడ మనకి ఎక్కువగా పావర్టీ పెరుగుతుంది. ఎందుకంటే rich will become more rich. Poor will become more poor వాళ్లకి అక్కడ అర్బనైజేషన్ జరిగే దగ్గర అక్కడ మనం అందుకనే కొన్ని ఏరియాలలో నోడల్ ఆఫీసర్స్‌ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నాను. ఎందుకంటే poor people అన్నీ కూడా చెప్పుకోలేరు. ఉదాహరణకు హాస్పిటల్స్ ఉంటాయి. ఈ హాస్పిటల్స్‌లో even developed countries లో కూడా ఎక్కడైతే అర్బన్ బాగా పెరుగుతుందో అక్కడ నోడల్ ఆఫీసర్స్‌ని ఏర్పాటు చేసి ఒక 10శాతం హాస్పిటల్స్‌లో ఫ్రీ ట్రీట్‌మెంట్ ఇవ్వడం కోసం అక్కడ ఉండే ఈ కంప్యూటరైజేషన్‌లో కూడా వాళ్లకి ప్రవేశం కల్పిస్తారు. (బెల్) ఇటువంటివి మన దగ్గర కూడా జరిపించాలని కోరుకుంటూ దానికి తగు చర్యలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా ఎక్కడైతే అర్బనైజేషన్ జరుగుతుందో అక్కడ మనకి ఈ hawkers చాలా ఇబ్బందికి గురవుతున్నారు.

**12.20pm (18)**

ఈరోజు మనం రోడ్లు డెవలప్‌మెంట్ అంటాం, అలాగే కొన్ని బ్రిడ్జిలు వేస్తాం. ఈ డెవలప్‌మెంట్‌ను గ్రీనరీ అంటాం. గ్రీన్ ఫీల్డ్ అంటాం. దీనిలో ప్రధానంగా ఎవరు ఇబ్బంది పడుతున్నారు? అక్కడ ఉండే చిన్నకారు వ్యాపారస్థులు. అక్కడ ఉండే Hawkers. దీనిని కూడా ప్రభుత్వం వాళ్లు డెవలప్‌మెంట్ కోసం వారిని దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే, వాళ్లు అమ్మేది పూవులు, చిన్న చిన్న బొమ్మలు. వాటితోనే వాళ్ల జీవనం నడుస్తోంది. ఈరోజు orphanages పేరు చెప్పి వాళ్ల పొట్ట కొట్టి orphanages నడపవలసిన అవసరం లేదు. ఇది గ్రహించవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. ఈరోజు స్మార్ట్ సిటీలు అంటున్నాం. గతంలో మనకు స్మార్ట్ సిటీలు అనగానే

ఇంతకు ముందు మనకు రోటి, కపడా ఔర్ మకాన్. ఈ మూడు ఉండేవి. కానీ ఇప్పుడు అది మారింది. రోటి, కపడా, మకాన్,బిజిలీ ఔర్ బ్రాండ్‌విడ్త్. ఇప్పుడు ఐదు వచ్చివున్నాయి. బిజిలీ ఉండాలి, బ్రాండ్‌విడ్త్ ఉండాలి. అందుకు దానికి తగ్గ స్మార్ట్ సిటీలను మనం నిర్మాణం చేసుకోవాలి. దీంట్లో భాగంగానే ఈమధ్య కాలంలోనే మన దగ్గర వచ్చేవే ఈ స్మార్ట్ సిటీలు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కన్‌క్లూడ్......

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ః అధ్యక్షా, అయిపోయింది. విశాఖపట్నంని, కాకినాడని,తిరుపతిని స్మార్ట్ సిటీలుగా తీసుకోవడం జరిగింది. అదేవిధంగా మన ఆంధ్రరాష్ట్రం కూడా 33సిటీలను స్మార్ట్ సిటీలుగా డెవలప్ చేయడం కోసం ప్రతిపాదన చేసింది. దాంట్లో బాగంగా సుమారు ఒక 150కోట్ల రూపాయలను ఖర్చు చే సిందని మీకు తెలియజేస్తున్నాను. అలాగే, Authen Mission for Regimentation Amruth అని ఒకటి ప్రవేశ పెట్టడం జరిగింది. దీంట్లో భాగంగా ప్రతి ఇంటికి కూడా ఒక కుళాయి ఉండాలి. ప్రతి ఇంటికి కూడా శానిటేషన్ సిస్టమ్ ఉండాలి. ప్రతి ఇంటికి కూడా గ్రీనరి డెవలప్‌మెంట్ చేయాలి. (బెల్) పొల్యూషన్‌ను రెడ్యూస్ చేయాలి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చక్కగా పనిచేస్తుందని చెప్పడానికి నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ డిమాండ్‌ని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ పోలుబోయిన అనిల్ కుమార్ (నెల్లూరు) ః అధ్యక్షా, థ్యాంక్యూ సార్. ఏదైతే ఎడ్యుకేషన్ ఉందో, స్వతంత్రం వచ్చిన చాలా సంవత్సరాలకు పెద్ద పెద్ద వాళ్లు కూడా గవర్నమెంట్ ఎడ్యుకేషన్ స్కూల్స్‌లో, కాలేజిలో చదువుకొని పెద్దవాళ్లు అయ్యారు. కానీ, గత 20 సంవత్సరాలు తీసుకుంటే, irrespective of parties లక్షల మంది గవర్నమెంట్ స్కూల్స్ నుంచి ప్రైవేటీకరణకు వెళ్లిపోతున్నారు. even though we have large infrastructure పెద్ద పెద్ద గ్రౌండ్స్ పెద్ద పెద్ద బిల్డింగులు ఉన్నా టీచర్లు లేకపోవడం కావచ్చు, దాంట్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం కావచ్చు లేకపోతే బాత్‌రూంలు కావచ్చు, ఇంకా అనేక రకాలు సదుపాయాలు లేకపోవడం వలన ఈరోజు మనకు డ్రాప్ రేటుపడిపోతున్నది. కఠినమైన పేదవాళ్లు తప్ప ఈరోజు కనీసం నార్మల్ వాళ్లు కూడా ప్రభుత్వం స్కూల్‌లో చదివించే పరిస్థితిలో లేరు. Even though we have well qualified B.ed పెద్ద పెద్ద టీచర్లు ఉన్నా కూడా ఈరోజు గవర్నమెంట్ స్కూల్స్ లో చదువుకోలేకపోతున్నామంటే మనకు ఇన్‌ఫ్రాస్టక్చర్ లేకపోవచ్చు. మరొకటి ఈరోజు అసెంబ్లీ సాక్షిగా ఒక మాట సార్. ఈరోజు 175మంది శాసనసభ్యులున్నాం. ఒక్క నియోజకవర్గంలోనైనా గుండె మీద చేయి వేసుకొని ఒక్క స్కూల్ మాది కార్పొరేట్ స్కూలుకు దీటుగా ఒక్క స్కూల్ ఉందని చెప్పుకునే పరిస్థితిలో మనం లేము సార్. (చపట్లు) సార్ I am not contradicting sir. I am not telling onఈ పార్టీ ఆ పార్టీ సార్. సిస్టమ్ అనేది చెబుతున్నాను. ఆ పరిస్థితిలో మనం పోతున్నాం. ఈరోజు

మనమంతా చెప్పుకున్నట్లు we are building a very good capital. Yes good. బిల్డింగ్ high range buildings అన్ని టికన్నా ఈరోజు మనకు కావల్సింది ముఖ్యం.ఈరాష్ట్రంలో ప్రతి ఒక్క బిడ్డ ఒక క్వాలిటేటివ్ ఎడ్యుకేషన్‌తో ఒక మంచి ఎడ్యుకేషన్‌తో నేను చదువుకోగలుగుతున్నాను అని ధైర్యంతో తల ఎత్తుకొని చెప్పిన రోజు we should be proud. ఈరోజు మనకు అది లేదు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. 40,50 సంవత్సరాల ముందు ప్రపంచంలోనే ఒక విప్లవ కారుడు చెగువేరా. తను చనిపోయేటప్పుడు ఒక స్కూల్‌లో బధిస్తారు. అతను మరణించేటప్పుడు తను చివర కొరికగా తన స్కూల్ టీచర్‌తో మాట్లాడాలని పిలిపిస్తాడు. పిలిపించినప్పుడు ఈ స్కూల్ టీచర్‌ని అడుగుతాడు ఈ స్కూల్‌లోనేనా మీరు పాఠాలు చెప్పేది అంటే అవును అని చెబుతుంది. చెగువేరా చెప్తాడు మా ఊరులో ఇలాంటి స్కూల్‌లో పందులను కూడా కట్టము మేము. ఇక్కడ పిల్లలను పెట్టి చదువు చెబుతున్నారు. ఇదీ ఈ దేశ భవిష్యత్తు అని చెబితే, ఆ టీచర్ మా దేశం చాలా పేద దేశమని చెబుతుంది. మీ ప్రెసిడెంట్ Marcides benz లో తిరుగుతాడు. Rolex watch పెట్టుకొని తిరుగుతాడు మరి మీది పేద దేశమంటారు. కానీ బిడ్డలకు మాత్రం ఇలాంటి గుడిసెలో చదువులు చెబుతున్నారని చెప్పి నవ్వుతాడు. ఈరోజు అట్లాంటి స్కూల్స్ 69సంవత్సరాల స్వతంత్రభారత దేశంలోని ఈరాష్ట్రంలో ఎన్ని స్కూల్స్ ఉన్నాయి. నాకు తెలిసి కొన్ని వేల స్కూల్స్ ఉన్నాయి.నేను చెప్పది ప్రతిఒక్కరూ ఈ పార్టీనా ఆ పార్టీనా అని కాకుండా అందరూ ఆలోచించాల్సిన అవసరముంది. ఈరోజు ఇటు పేదవాళ్లు అటు ధనవంతులు ఇద్దరినీ తీసేస్తే బాగా నలిగిపోతున్నది middle class segment. 10 వేల జీతం తీసుకునే వాళ్లు ఈ రాష్ట్రంలో చాలామంది ఉన్నారు. ఇద్దరు పిల్లలు ఉంటే దాదాపు 40 to 50,000. 40% of their salaries are going towards education. ఎందుకంటే అందరూ ప్రైవేటుకు వెళుతున్నారు. ఈరోజు మన గవర్నమెంట్ స్కూల్స్‌ను చూస్తే ఈరోజు మనకు గ్రౌండ్స్ ఉన్నాయి. క్వాలిటీ ఎడ్యుకేషన్‌కు గట్టిగా thrive తీసుకువచ్చి ఈరోజు పేదవాళ్లు, మధ్యతరగతి వాళ్లు కలిపి ఇచ్చిన రోజు ఖచ్చితంగా చెబుతున్నాను. ఈరోజు ఏదైతే స్టేట్ పట్టుకొమ్మ ఎడ్యుకేషన్ అని చెబుతున్నాము సార్. When it is ground we are lacking. ఈరోజు ఇన్ని వేల కోట్లు పెడుతున్నారని చెబుతున్నారు. It is well and good. కానీ, అది మీరు తీసుకుని వెళ్లే దానికి నెల్లూరు కార్పొరేషన్ ఒక చిన్న ఉదాహరణ. లాస్ట్ ఇయర్ దాకా 700మంది బాలికల గర్ల్స్ స్కూల్‌లో there is no single bathroom. It is still a big corporation. ఇట్లాంటివి ఎన్ని ఉన్నాయి బేసిక్ సదుపాయాలు లేకుండా?

(ఆ సందర్భంలో అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

సార్, నేను ఎవరు కారణమని చెప్పలేదు. Last 20years, why not we thrive?. ప్రతి ఒక్కరం కూడా ఆలోచించాలి. ధైర్యంగా నేను ఒక మాట అడుగుతాను. ఈరోజు మనందరం కూడా ప్రజలకోసమే కష్ట పడుతున్నాం. ప్రజలకోసమే ఇది చేస్తున్నాం అని చెబుతాం. ధైర్యంగా గవర్నమెంట్

దగ్గర నుంచి జీతం తీసుకునే ముఖ్యమంత్రి దగ్గర నుంచి సర్పంచ్, ఐఏఎస్ తదితరులకు తన బిడ్డను గవర్నమెంట్ స్కూల్‌లో వేసే ధైర్యం ఉందా అని అడుగుతున్నాను. ఎవరికీ లేదు including me.. No one has sir. ఆ పరిస్థితి తీసుకురావాలి సార్. మేము అడిగేది. Well and good. ముఖ్యమంత్రి కొడుకైనా, మంత్రి కొడుకైనా, ఐఏఎస్ బిడ్డ అయినా, ఐపిఎస్ బిడ్డ అయినా సరే గవర్నమెంట్ నుండి జీతం తీసుకున్న వాళ్ల యొక్క ఏ బిడ్డ అయినా సరే ఒక్కరూ కూడా గర్వంగా ఈ గవర్నమెంట్ స్కూల్‌లో చదివించాం, చదివిస్తున్నాం అనే రోజు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. So, that should be happened. కాబట్టి ఎడ్యుకేషన్ సిస్టమ్ అట్లా రావాలని కోరుకుంటున్నాను. ఈరోజు చెదలు పట్టిన తలుపుకు మనం ఎన్ని రిపేర్లు అయినా చేసుకుందామంటే కుదరదు. We have to change it. ఈరోజు రిపేర్ల వల్ల ఎడ్యుకేషన్ సిస్టమ్ మారే పరిస్థితి లేదు. We need reforms. A Revolutionary change should be done in education system particularly in our State. అంటే, దేశం మొత్తం అని కాదు particularly in our state should be done sir. ప్రతి ఒక్కరం దానికి అడుగు వేయాలని కోరుకుంటున్నాం. నేను ఏ పార్టీ అని చెప్పలేదు. గత 25 సంవత్సరాలుగా జరుగుతున్న పరిస్థితి ఇది అని చెబుతున్నాను. ఈరోజు స్పోర్ట్ తీసుకుంటే, ఈరోజు దేశం మొత్తం మీద చూసుకుంటే we are down sir. Today God's grace ఈరోజు చాలా లీగ్స్ అనేటువంటి కార్యక్రమాల కింద అనేక రకాల స్పోర్ట్స్. క్రికెట్, ఫుట్‌బాల్ , కబడీ which is very popular in rural areas has gone forward, ఈరోజు లీగ్స్ పెడుతున్నారు. అనేక రకాలుగా అనేక లీగ్స్ వస్తున్నాయి. Today everyone has an opportunity అందరూ స్పోర్ట్స్‌కి వెళ్లే opportunity ఉంది. కానీ ఉదాహరణకు తీసుకుంటే, స్టేడియం అయితే ఉంది కానీ, we don't have any facilities sir. ఈరోజు even for rural we keep sports ఏదో పెట్టాలని పెట్టడం కాదు సార్. ఈరోజు ఒక చిన్న ఉదాహరణ I want to tell sir. ఈ మధ్య కాలంలో one of my senior. He was natural body builder sir. Last year, he represented Chennai. చెన్నైని రిప్రజంట్ చేసినప్పుడు basically he is from Andhra. Represent చేసినప్పుడు he was the first. టోటల్ మొత్తం మీద జరిగినప్పుడు ఫస్ట్ వచ్చాడు. ఈసంవత్సరం తన కోరిక ఆంధ్రా ద్వారా రిప్రజెంట్ చేయాలంటే ఎవరిని కలవాలి, ఎక్కడ కలవాలి, సహాయం అందిస్తారా, సహకారం అందిస్తారా అన్నది పక్కనపెట్టి he went for the Private and this year also which is done lasvegas he won first. అంటే అట్లాంటి వాళ్లు ఈరాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. కానీ, ఎవరిని అప్రోచ్ కావాలి? will government support them? అనే భయం. ఈరోజు ప్రతీ దగ్గర స్టేడియం పెట్టాలని కోరుకుంటున్నాం. we should do that. రూరల్‌లో ఉన్నది తీసుకొని దీనిని భాగా స్పో ర్ట్స్ encouragement చేయడం కోసం ఇంకాఎక్కువ ఫండ్ ఇవ్వాలి. కాని 250 crores which has been given is not enough sir. ప్రతి ఒక్క దగ్గర పెట్టాలి. sports లో ఏదైతే opportunities. I am known as a player 4times carrom board State champion చిన్న గవర్నమెంట్ ఉద్యోగం వస్తుందనుకుంటే, 10సంవత్సరాలు కేరిర్

దానికోసం పెట్టి (బెల్) Sir, I am just telling you sir. లాస్ట్‌కి పది సంవత్సరాలు తరువాత నాలుగు సంవత్సరాలు ఆంధ్రరాష్ట్రంలో ఉండి చిన్న ఉద్యోగం రాలేక 10సంవత్సరాలు నేను ఎందుకు కేరిర్ నాశనం చేసుకున్నానని బాధపడి పోయిన వాళ్లు, నాకు తెలిసిన వాళ్లు కూడా చాలా మంది క్లోజ్ ఫ్రెండ్స్ ఉన్నారు. (బెల్)

**మ.12.30 (19)**

సర్, నేను చెప్పేది వినండి... పది సంవత్సరాల కెరియర్ క్యారమ్స్‌లో పెట్టి, నాలుగు సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్ర చాంపియన్‌గా వుండి ప్రభుత్వ ఉద్యోగం రాని పరిస్థితుల్లో ఎందుకు తన పదేళ్ల కెరియర్ పోగొట్టుకున్నానా అని బాధపడిన అలాంటి క్లోజ్ ఫ్రెండ్స్ చాలా మంది నాకు తెలుసు. ఆ విధంగా స్పోర్ట్స్‌లో ప్రతిభ చూపిన వాళ్లకు ప్రభుత్వోద్యోగం ఇప్పించే ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను. నేను విమర్శించటంలేదు. ఎడ్యుకేషన్ సిస్టం మరియు స్పోర్ట్స్ సిస్టంకు మంచి ప్రోత్సాహముండాలని, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా కోరుతున్నాను. అనేకరకాల లోపాలున్నా మనం ప్రైవేటీకరణ వైపు ఎందుకెళ్తున్నామో నాకు అర్థం కావటం లేదు. ప్రజలు రకరకాల కారణాల చేత ప్రైవేటీకరణ వైపు వెళ్తున్నారేమో తెలియదు. విద్యారంగంలో వస్తున్న కొత్త కొత్త కోర్సుల విషయంలో మనల్ని మనం అప్‌గ్రేడ్ చేసుకోలేని పరిస్థితులను చూస్తున్నాం. నేను గత 25 సంవత్సరాలుగా చూస్తున్న మేరకు మనం కొత్త కొత్త విధానాలను, కోర్సులను అప్‌గ్రేడ్ చేసుకోకుండా ఇంకా పాత పద్ధతుల్లోనే కొనసాగే పరిస్థితి ఉంది. కాబట్టి విద్యా విషయంలో కాని, స్పోర్ట్స్ విషయంలో కాని విద్యార్థులకు ఆసక్తి కలిగేలా తగిన ప్రోత్సాహమిచ్చి వాళ్లు క్రీడల్లో సాధించిన కృషికి గుర్తింపు వచ్చే విధంగా ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, హెల్త్ మినిస్టర్ గారి దృష్టికి ఒక విషయం తీసుకురాదలచాను. కాని ఆయన లేరు.

మిస్టర్ స్పీకర్ః సరే, మీరేం చెప్పదలచుకున్నారో చెప్పండి.

శ్రీ పాలుబోయిన అనిల్ కుమార్ః అధ్యక్షా, మన రాష్ట్రంలో ఏ మెడికల్ కాలేజీ అయినా ఎన్టీఆర్ హెల్త్ యూనిర్సిటీ పరిధి కిందికి తీసుకువస్తూ ఒక యాక్ట్ చేయటం జరిగింది నాకు తెలిసినంతవరకు ఆ యాక్ట్‌ను మార్చటం కూడా జరగలేదు. గతంలో ఉస్మానియా మెడికల్ కాలేజీ కూడా ఆ యూనివర్సిటీ పరిధిలోనే ఉండేది. But GITAM Medical College, which is a deemed University, how can it come without an NOC? Government has to clear sir, thank you sir.

శ్రీ ఆర్. శివప్రసాద రెడ్డిః ధన్యవాదాలు అధ్యక్షా, హోం పాలన గురించి నేను మాట్లాడుతున్నాను. ఇంతకు ముందు కూడా నేను తమర్ని అభ్యర్థించటానికి ప్రధాన కారణమేమంటే శాసనసభ్యులుగా మేం ఎన్నికైన తరువాత అందరం కలిసి హోం మినిస్టర్ గారిని కలవటం జరిగింది. ప్రజలకు శాంతిభద్రతలను కల్పించవలసిన ప్రభుత్వం మీద ప్రజాప్రతినిధులను కాపాడవలసిన బాధ్యత ఉందని కూడా కోరటం జరిగింది. మాకు టు ప్లస్ టు గన్‌మెన్ కేటాయించవలసివుంటే వన్ ప్లస్ వన్ గన్‌మెన్‌ను మాత్రమే కేటాయించారు. అదికూడా పక్షపాత ధోరణితో, ఒక శాసన సభ్యునికి ఒకరకంగా మరొక శాసనసభ్యునికి మరొకరకంగా, ఒక జిల్లా శాసనసభ్యునికి ఒక విధంగా, మరొక జిల్లా శాసనసభ్యునికి మరొక విధంగా, వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా కడప జిల్లాకు, కర్నూలు జిల్లాకు చెందిన శాసనసభ్యులందరికీ వన్ ప్లస్ వన్ గన్‌మెన్‌ను కేటాయించి వాళ్లకు శక్తివంతమైన కార్బన్ గన్ కేటాయించకుండా కేవలం పిస్టల్ కేటాయించారు. అదే చిత్తూరు, ప్రకాశం మిగతా జిల్లాల శాసనసభ్యులకు చెందిన గన్‌మెన్‌కు శక్తివంతమైన ఆయుధాలనందించారు. రాజకీయాలకు, ప్రాంతాలకు అతీతంగా అందరినీ సమాన దృష్టితో చూసి గౌరవ శాసనసభ్యుల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధానంగా నా విషయానికొస్తే పిస్టల్‌కలిగిన వన్ ప్లస్ వన్ గన్‌మెన్‌ను కేటాయించారు. నా మీద మూడు సార్లు హత్యాప్రయత్నం జరిగింది. ఒకసారి కదిరి పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు చేశారు. బాంబులు దొరికాయి. పిస్టళ్లు దొరికాయి. తరువాత పులివెందుల తాలుకాలో కొండూరు పోలీసు స్టేషన్లో కేసులు నమోదు చేశారు. ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషన్లో కేసులు నమోదు చేశారు. ఆ విధంగా మూడు సార్లు కేసులు నమోదు చేసినప్పుడు కిరాయి హంతకుల దగ్గర శక్తివంతమైన బాంబులు, తుపాకులు పిస్టళ్లు దొరికాయి. మూడుసార్లు నా మీద హత్యా యత్నం చేస్తే తృటిలో తప్పించుకున్న నేను శాసన సభ్యుడిని అయినతరువాత ఈ ప్రభుత్వం వన్‌ప్లస్ వన్ గన్‌మెన్‌ను కేటాయించి వాళ్లకు పిస్టల్ మాత్రం కేటాయించారు. ఇక్కడ కొసమెరుపేమిటంటే నా మీద ఎవరైతే హత్యాయత్నం చేశారో మాజీ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి గారి కుమారునికి టు ప్లస్ టు గన్‌మెన్ విత్ కార్బన్ గన్ కేటాయించారు. ఈ సందర్భంగా నేను మనవిచేసేదేమంటే ఈ సిస్టం వద్దు. అందరు శాసనసభ్యులను సమానదృష్టితో చూడండి. మా అందరికీ టు ప్లస్ టు గన్‌మెన్‌ను కేటాయించండి. ఒక వేళ వన్ ప్లస్ వన్ గన్‌మెన్‌ను కేటాయించినా శక్తివంతమైన కార్బన్ గన్‌లివ్వండి. సమాన దృష్టితో మమ్మల్ని చూడండి. మా ప్రాణాలను సంరక్షించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇదే కాకుండా ఈ రోజు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్త్రీల పట్ల అమానుష చర్యలు జరుగుతున్నాయి. వాళ్ల ధన, మాన ప్రాణాలకు ఎలాంటి రక్షణ లేదు. వారి మెడలోని బంగారు గొలుసులు అపహరిస్తున్నారు. వాళ్ల ధన మాన ప్రాణాలను కూడా అపహరిస్తున్నారు. సమాజంలో మన తోడబుట్టిన ఆడపడుచులకు రక్షణ లేని పరిస్థితి ఉంది. పోలీసు స్టేషన్లలోకూడా పౌరులకు

సంబంధించిన విషయాలలో విచ్చలవిడిగా పోలీసుల జోక్యం ఎక్కువయ్యింది. కాబట్టి స్త్రీల ధన, మాన ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవలసిన అవసరముంది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించి రాష్ట్రంలో శాంతియుతమైన వాతావరణాన్ని నెలకొల్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని నేను మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అభివృద్ధి గొప్పదా, సంక్షేమం గొప్పదా, శాంతియుత వాతావరణం గొప్పదా అని అడిగినప్పుడు ఏ విజ్ఞానవంతుడైనా శాంతియుత వాతావరణం గొప్పదని చెబుతాడు. ఎంత అభివృద్ధి సాధించినా, ఎన్ని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించినా ఈ రాష్ట్రంలో శాంతియుతవాతావరణం లేనప్పుడు అభివృద్ధి ఫలాలననుభవించటానికి ప్రజలుండరన్న సత్యాన్ని ప్రభుత్వం గ్రహించాలని తెలియజేస్తున్నాను. పోలీసు స్టేషన్లలో తప్పుడు ఫిర్యాదులిచ్చిన వెంటనే స్థానిక రాజకీయ నాయకుల సిఫారసు మేరకు వైఎస్సార్సీపీ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారు. వీటన్నిటినీ మేము వినయపూర్వకంగా మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. దయచేసి ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించండి. స్త్రీల ధన, మాన ప్రాణాలను కాపాడండి. ప్రత్యేకించి గౌరవ ప్రజాప్రతినిధులందరినీ సమదృష్టితో చూసి వారికి టు ప్లస్ టు గన్‌మెన్ ఇవ్వండి. లేని పక్షంలో వన్ ప్లస్‌వన్ గన్‌మెన్ ఇచ్చినా వాళ్లకు శక్తివంతమైన కార్బన్ గన్ ఇచ్చి వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి డి.ఎ. సత్యప్రభ (చిత్తూరు): ధన్యవాదాలు అధ్యక్షా, మన రాష్ట్రంలోని పాఠశాలల గురించి మాట్లాడబోతున్నాను. ఈ రోజు మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న చొరవ వల్ల అంగన్‌వాడీ కేంద్రాలలో ఆంగ్ల బోధన చేయటం వలన చాలా మంది పేద వారు కూడా నాణ్యమైన విద్యను పొంది అక్కడ్నుంచి వాళ్లు సర్కార్ స్కూళ్లలోని సులభంగా ఆంగ్లబోధనకు అలవాటుపడిపోతున్న పరిస్థితి ఉంది. ఈ రోజు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మంచి చదువు, ఆహారంతో పాటు నెలకొకసారి మెడికల్ చెకప్ తదితర సౌకర్యాలు కల్పించటం వల్ల చాలాలామంది పేదపిల్లలు ఆ కేంద్రాలకు వెళ్లడం వల్ల ఈ రోజున సుమారు 50 లక్షల మంది పిల్లలు ఆ కేంద్రాలలో విద్యను అభ్యసించటం జరుగుతున్నదంటే మా ముఖ్యమంత్రి గారు తీసుకున్న పటిష్టమైన చర్యలే కారణమని నేను గట్టిగా చెబుతున్నాను. అదేవిధంగా విద్యార్థులకు క్రీడా సౌకర్యాల గురించి మొన్న మనం చర్చించుకోవటం జరిగింది. విద్యార్థులకు మంచి చదువుతో పాటు గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో వారానికి ఒకటి రెండు క్లాసుల చొప్పున క్రీడలు, ఎన్‌సీసీ, సంగీతం నృత్యం, డ్రాయింగ్, టైలరింగ్ లాంటివి ఏర్పాటు చేసినట్లయితే అందులో ప్రావీణ్యం సంపాదించిన తరువాత వాళ్లకు సర్టిఫికెట్లు ఇస్తే ఆ సర్టిఫికెట్లు భవిష్యత్తులో వాళ్లు మంచి ఉద్యోగాలు సంపాదించుకోవటానికి కూడా అవకాశాలుంటాయి మరియు వాళ్లకు అలాంటి విషయాలపట్ల బేసిక్ డెవలప్‌మెంట్ కూడా ఉంటుంది. మన ముఖ్యమంత్రిగారు పిల్లల భవిష్యత్తుమీద దృష్టిపెట్టి వాళ్ల అభివృద్ధికి మరెన్నో చర్యలు తీసుకుంటారని మనం ఆశించవచ్చు. అలాగే ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థులు

ఉన్నత విద్యనభ్యసించటానికి అవసరమైన నిధులు మంజూరు చేసి విదేశాలకు పంపిస్తున్న పరిస్థితిని కూడా మనం చూస్తున్నాం. గతసంవత్సరంలో 12 మంది విద్యార్థులను ఉన్నతవిద్యకు విదేశాలకు పంపటం జరిగింది. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ మందిని పంపించే అవకాశం కూడా ఉంది. కాబట్టి ఈ సందర్భంగా నేనమ వాళ్ల తలిదండ్రులకు సభాముఖంగా మనవి చేస్తున్నదేమంటే మీపిల్లలు విదేశాల్లో చదువుకున్న తరువాత వాళ్లను ఉద్యోగాల పేరుతో అక్కడే ఉంచకుండా మన ఇండియాకు తీసుకొచ్చి ఇక్కడే ఉద్యోగాలుచేసేలా చూడాలని నేను కోరుతున్నాను.

**మ.12.40 (20)**

శ్రీ అరిమిల్లి రాధాకృష్ణ (తణుకు) : అధ్యక్షా, ఈరోజు ఐటి, ఐటి ఆధారిత రంగం గురించి చెప్పుకోవాలంటే 1995 నుంచి 2004వరకు, 2004 నుంచి 2014 వరకు, అదే విధంగా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏవిధంగా ఐటి రంగం ఉందో ఒకసారి మనమందరం అవగాహన చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో 1995 నుంచి 2004వరకు మొట్టమొదటిసారిగా ఐటి రంగాన్ని పెద్దఎత్తున పరిచయం చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి దక్కుతుంది. ఆ రోజులలో బెంగళూరు, చెన్నైలలో ఐటి, ఐటి ఆధారిత ఎగుమతులలో ప్రథమ స్థానంలో ఉన్న పరిస్థితులలో మన ఉమ్మడి రాష్ట్రంలోఐటి ద్వారా హైదరాబాదుకు ఒక గుర్తింపు తీసుకొచ్చిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారిది. కేవలం 15 నెలలో అప్పుడు హైటెక్ సిటీ నిర్మాణం పూర్తి చేసి ప్రపంచంలోనే ప్రముఖ ఐటి కంపెనీలకు హైదరాబాదుకు తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా అంతర్జాతీయ సంస్థలైన మైక్రోసాఫ్ట్, ఐబిఎం, డెల్ వంటి సంస్థలతోబాటు భారతీయ ఐటి కంపెనీలైన విప్రో, ఇన్ఫోసిస్, సత్యం కంప్యూటర్స్ మన రాష్ట్రంలో పెద్ద ఎత్తున కార్యాలయాలను ప్రారంభించాయి. తద్వారా అపుడు 13 లక్షల ఉద్యోగాలు క్రియేట్ చేసిన ఘనత అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి దక్కుతుంది. అపుడు హైటెక్ సిటీ నిర్మాణం చేసి తద్వారా ఐటి కంపెనీలను స్థాపింపజేయడంద్వారా ప్రపంచంలో హైదరాబాదుకు ఒక గుర్తింపు తీసుకొచ్చారు. అపుడు చెన్నై, బెంగళూరులను దాటి ప్రథమ స్థానంలో రాష్ట్రాన్ని నిలబెట్టడం జరిగింది. అప్పుడు రాష్ట్రంలోని ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి ఒకరిద్దరు విదేశాలలో సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడడంతో ఆ కుటుంబాలన్నీ ఆర్థికంగా ఎదగడానికి ఆరోజు ఐటి రంగం ద్వారా సాధ్యపడింది. ఐటిని అభివృద్ధి చేయడానికి అప్పుడు ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకొన్నారు. అపుడు చంద్రబాబునాయడుగారు ప్రారంభించిన సంస్కరణల వలన ఐటి రంగంలో ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యక్తి విదేశాలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసే పరిస్థితి వచ్చింది. అపుడు 13 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆ రంగంలో ఉద్యోగాలను సృష్టించడం జరిగింది.

2004 తర్వాత ఐటి రంగాన్ని అప్పటి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసినందువలన ఆ కాలంలో కేవలం 50వేల మందికే ఉద్యోగాలు కల్పించినట్లు రికార్డులు ఉన్నాయి. ఆ విధంగా ఐటి రంగం నిర్వీర్యమైన పరిస్థితులలో సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో మిగిలిన రాష్ట్రాలకన్నా మనం చాలా వెనుకపడి ఉన్నాం. ఆ తరవాత అశాస్త్రీయంగా, అసంబద్ధంగా రాష్ట్రాన్ని విడగొట్టిన తరవాత మరలా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరవాత ఈ రెండు సంవత్సరాలలో ఐటి రంగంలో మన రాష్ట్రాన్ని మరలా ప్రథమ స్థానంలో నిలబెట్టడానికి అనేక చర్యలు తీసుకున్నారు. ఈ రోజు రాష్ట్ర ప్రజలందరూ కూడా 2014లో రాష్ట్ర విభజన జరిగిన పరిస్థితులలో ఎన్నికల సమయంలో ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకొన్నారు. ప్రస్తుతం మన తరమే కాక వచ్చే తరంలో కూడా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మన రాష్ట్రం ఉండే విధంగా సమర్థమంతమైన నాయకుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమం, సేవల రంగాలలో ఈ రోజు అదే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు ఈ రాష్ట్రాన్ని అగ్రగామిగా చేయాలనే ఉద్దేశంతో రోజుకు 18 గంటలు కష్టపడుతూ ముఖ్యంగా సేవల రంగం ద్వారా రెండంకెల వృద్ధి రేటు సాధించే క్రమంలో భాగంగా ఐటి, సేవల రంగంలో దాదాపు 13శాతం వృద్ధి రేటు సాధించిందంటే ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో మనం అర్థం చేసుకోవాలి.

ముఖ్యంగా రాష్ట్ర స్థూలోత్పత్తిలో 46.6 శాతం ఉంటే ఐటి రంగంలో దాదాపు 12శాతం వృద్ధి రేటు సాధించడం జరిగింది. అలాగే ఐటి ఉద్యోగాలలో ఆంధ్రప్రదేశ్ వాటా ప్రపంచంలో గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో 40 శాతం ఉన్నటువంటి యువతకు సేవల రంగంలో, ముఖ్యంగా ఐటి రంగంలో కూడా పెద్దఎత్తున అవకాశాలు కల్పించాల్సిన అవసరం కూడా ఈ ప్రభుత్వం మీద ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో పెట్టుబడులు ఆకర్షించే విధంగా ఐటి అండ్ ఎలక్ట్రానిక్ పాలసీని ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. అదే విధంగా సైబర్ సెక్యూరిటీ నైపుణ్యంతో Government to Customer, Government to Business, Government to Government వంటి సేవలకు సురక్షితమైన సైబర్ స్పేస్ అందించడానికి ఇజ్రాయిల్ టెక్నాలజీతో తిరుపతిలో సైబర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రభుత్వం స్థాపిస్తుంది. ఐఓటి విధానాన్ని రూపొందించి దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా మన రాష్ట్రం గుర్తింపు పొందడం మన అందరికీ గర్వ కారణం. 2016-17లో దాదాపు రూ.360కోట్లు ఐటి సేవల రంగాన్ని వృద్ధి చేయడానికి ప్రభుత్వం కేటాయించింది. దానితోబాటు ఈరోజు ముఖ్యంగా ఐటి సేవలను వినియోగించుకోవడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమస్థానంలో ఉందని చెప్పుకోగలగడం మనందరికీ గర్వ కారణం. ఈ సేవలు అందుబాటులో ఉంచి ఈ-గవర్నెన్స్‌ను ఉపయోగించుకోవడంలో ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ముఖ్యంగా ఈరోజు ప్రభుత్వానికి సంబంధించి సచివాలయంలో 33 శాఖలు, 56 శాఖాధిపతుల కార్యాలయాలు, 13 జిల్లా కలెక్టర్ల కార్యాలయాలలో ఈ-ఆఫీసు ప్రారంభించిన

మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అలాగే కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో గ్రామ పంచాయతీలవరకు ఈ-ఆఫీసు విధానాన్ని తీసుకొస్తున్నారు. ఐటి సేవలను ఏవిధంగా మన రాష్ట్రంలో వినియోగించుకొంటున్నామో మనమందరం ఒకసారి గమనించాలి.

అలాగే ఈరోజు ఐటి రంగంలో ప్రభుత్వం అందిస్తున్న సేవలను గానీ, పారదర్శకతతో, వేగవంతం చేసే విధంగా ముఖ్యమంత్రి డాష్ బోర్డు ద్వారా ఈరోజు ఐటి రంగంలో ప్రభుత్వం అందిస్తున్న సేవలను మనం చూసే విధానం కూడా ప్రభుత్వం తీసుకొచ్చింది. అలాగే ఈ-గవర్నెన్స్ ద్వారా మీకోసం, జన్మభూమి పోర్టల్‌కు ప్రజల నుంచి గ్రీవెన్సెస్ వస్తున్నాయి. వాటినన్నింటికీ పరిష్కారం చూపించే విధంగా కొత్త విధానాన్ని తీసుకురావడం జరిగింది. (బెల్) ఇంకొక విషయం ఐటి సేవల ద్వారా బయోమెట్రిక్, ఐరిస్ విధానాన్ని కూడా దేశంలోనే ప్రప్రథమంగా మన రాష్ట్రం ఉపయోగించుకుంటున్నది. పెన్షన్లు అందించడంలో కూడా ఈ-ఆఫీసు విధానాన్ని ఉపయోగించుకుంటూ నూతన విధానం తీసుకొచ్చి ఈ ప్రక్రియను అమలు చేయడంతోబాటు మన రాష్ట్రంలో 4.5కోట్ల మందికి ఆధార్ సీడింగ్ చేసింది. దానితోబాటు యువతకు ఉపాధి కల్పించే విధంగా ఆంధ్రప్రదేశ్ సొసైటీ ఫర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుచేసి వివిధ కళాశాలలలోని విద్యార్థులకు రిజిస్ట్రేషన్ చేసుకొన్నచో వారికి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ః రాధాకృష్ణగారూ, తొందరగా ముగించండి.

శ్రీ అరిమిల్లి రాధాకృష్ణః అధ్యక్షా, తొందరగా ముగిస్తాను. మీసేవ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 330 సేవలను అందిస్తున్నది. ఈ విధంగా ఐటి సేవలలో కెపిఐఎస్ పెట్టుకొని నిర్దిష్ట ప్రమాణాలతో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అన్ని శాఖలలో ఐటి సేవలను ఉపయోగించుకోవడంలో గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక చర్యలు చేపట్టారు. అదే విధంగా ఫైబర్ గ్రిడ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ ఇంటర్నెట్, టెలిఫోన్ సౌకర్యం, బ్రాడ్‌బ్యాండ్ విడ్త్ కూడా కేవలం రూ.150లకే ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది. ఈ విధంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐటి రంగంలో గానీ, ఐటీ ఆధారిత రంగంలో గానీ మొదటి స్థానంలో ఉన్నది. రానున్న కాలంలో అన్ని రంగాలలో ఐటిని అభివృద్ధి చేసే విధంగా ఐటి సేవల ద్వారా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి) ః అధ్యక్షా, బాధాకరమైన అంశం ఏమిటంటే, ఆరోగ్య శాఖకు సంబంధించి డిమాండ్స్‌పై చాలా మంది శాసనసభ్యులు సభలో మాట్లాడుతుంటే సభలో ఆరోగ్య శాఖ మంత్రిగారు లేరు. ఆయా శాఖల డిమాండ్స్‌పై మాట్లాడుతూ ఆయా శాఖల్లో కష్టనష్టాల

గురించిమాట్లాడుతుంటే సంబంధిత మంత్రులు కూడా సభలో లేరు. ఐటి గురించి మాట్లాతుంటే ఐటి శాఖ మంత్రిగారు కూడా సభలో లేరు.

శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం) : అధ్యక్షా, కొంతమంది మంత్రులు శాసనపరిషత్తులో ఉన్నారు. అందుచేత మేం పాయింట్స్ నోట్ చేసుకుంటున్నాం. వాటిని తప్పనిసరిగా సంబంధిత మంత్రులకు తెలియజేస్తాం. వారు సమాధానంలో అన్ని అంశాలకు సమాధానాలు వస్తాయి.

**12.50 pm (21)**

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డిః సార్, ఇది జీరో అవర్ కాదు సార్, నోట్ చేసుకోవడానికి. మాట్లాడక మాట్లాడక ఒక శాసనసభ్యులు ఐటీ గురించి బాగా మాట్లాడుతున్నారంటే ఐటీ శాఖా మంత్రి గారు వెళ్లిపోయారు. ఆయన మాట్లాడిన తరువాత ఇప్పుడు వచ్చి కూర్చుంటున్నారు.

(ఈ సందర్భంలో ఐటీ శాఖా మంత్రి శ్రీ పల్లె రఘునాథ రెడ్డి సభలోకి ప్రవేశించి తమ స్థానంలో కూర్చున్నారు)

సార్, ఈ కష్టాలన్నీ మేము ఎవరికి చెప్పుకోవాలి? ముఖ్యంగా ఎడ్యుకేషన్ పైన అందరూ మాట్లాడుతూ అన్ని అంశాలు చెప్పారు. ముఖ్యంగా స్కూల్స్ గురించి చెప్పడం జరిగింది. ఇంకొక అంశం ఏమిటంటే డీమ్డ్ యూనివర్సిటీలని కొత్త కాన్సెప్ట్ తీసుకు వస్తున్నారు. కొత్త కాన్సెప్ట్ అని కాదు కానీ పేదలకు అన్యాయం జరిగే పరిస్థితి వస్తుంది. ఎందుకంటే సొంతంగా వాళ్లే ఎంట్రన్స్‌లు నిర్వహించుకుంటారు. వాళ్లకు వాళ్లే సీట్లు ఇచ్చుకుంటారు. దీని ద్వారా 150 సీట్లు అమ్ముకోవడానికి అవకాశం కల్పించిన వాళ్లమవుతాం. పేద ప్రజలకు ఫీజు రీయింబర్స్‌మెంటుకు కూడా అవకాశం లేకుండా చేస్తున్న పరిస్థితి వస్తున్నది. ఆల్‌రెడీ డీమ్డ్ అయిపోయింది నాకు తరువాత వస్తుంది, ఇంకా 4 డీమ్డ్ యూనివర్సిటీలు రాబోతున్నాయి అనే అంశాలు వస్తున్నాయి కాబట్టి దయచేసి డీమ్డ్ యూనివర్సిటీలని ఎక్కువగా కాకుండా పేదలకు ఉపయోగపడే సిస్టమ్‌ని డెవలప్ చేస్తే బాగుంటుంది. పేదలకు అదనంగా ఎక్కువ..... (మైకు కట్ చేయబడింది)

MR.SPEAKER : One minute please....

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి) : అధ్యక్షా, నేను డిమాండ్స్ గురించి మాట్లాడటం లేదు. మనం మొన్ననే గత సెషన్‌లో ప్రైవేట్ యూనివర్సిటీల ఏర్పాటు కోసం బిల్లు తీసుకుని వచ్చాం. ఆ బిల్లులో స్పష్టంగా ఈ ప్రపంచంలో, దేశంలో టాప్ త్రీ, ఫోర్ యూనివర్సిటీలు ఏవైతే ఉన్నాయో వాటిని తీసుకుని రావాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా తీసుకుని వచ్చాము తప్ప ఈ రాష్ట్రంలో ఒక యూనివర్సిటీ ఉంది, రెండవ యూనివర్సిటీ పెట్టుకుంటామని ఆ బిల్లులో లేదు. ఆ ఆలోచనే ప్రభుత్వానికి లేదు. అయితే మన

దేశంలో ది బెస్ట్ యూనివర్సిటీలు ఎక్కడున్నాయి, ప్రపంచంలో ఎక్కడున్నాయి, అటువంటి యూనివర్సిటీలు మూడు నాలుగు వస్తే మన రాష్ట్రం కూడా నాలెడ్జ్ హబ్‌గా తయారవుతుంది. మనకు కూడా ఉపయోగపడతుందనే ఉద్దేశంతో తీసుకు వచ్చాం తప్ప మన రాష్ట్రంలో నాలుగు యూనివర్సిటీలున్నాయి, మరో నాలుగు పెట్టుకుంటామంటే ఆ బిల్లులో అందుకు అవకాశం లేదు, అలాంటి ఆలోచన ప్రభుత్వం దృష్టిలో లేదు.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డిః సార్, అందులో కన్వీనర్ కోటా లేదు అన్న మాట మంత్రి గారు గమనించాలి. అది కాకుండా డీమ్డ్ యూనివర్సిటీలు రాబోతున్నాయనే సిగ్నల్ ఇవ్వడం వలన, దీని వలన పేదలకు అన్యాయం జరుగుతుందనేది మా వాదన. తదుపరి, మునిసిపాలిటీలల్లో ఈ మధ్య ఏమి జరుగుతున్నదంటే పాత అరియర్స్ పైన వాళ్లు ఒకవేళ రూ.2000, రూ.3000 కట్టాల్సి వుంటే, తెలియకుండా బాకీ ఉండి ఉంటే వడ్డీలు భారమవుతాయి. అంటే 10 టైమ్స్ రూ.2000 ఉంటే వడ్డీ రూ.10,000 పైన ఇచ్చే పరిస్థితి ఉంటుంది. దీనివలన అనేక మంది ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనిపైన మునిసిపల్ మంత్రి గారు ఆలోచన చేసి వడ్డీలు లేకుండా చేస్తే బాగుంటుంది. దాని వలన ప్రజలకు చాలా ఇబ్బంది వస్తుంది కాబట్టి మునిసిపల్ మంత్రి గారు సభలో లేరు. సమాధానం చెబితే మంచిది.

MR.SPEAKER: He will give reply on demands.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డిః వడ్డీలు కొంచెం తగ్గిస్తే బాగుంటుందని మా విన్నపం. ఐటి గురించి రాధాకృష్ణ గారు బాగా మాట్లాడారు. కానీ ఐటీ అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే ఐటీ అని వీళ్లు చెప్పుకుంటున్నారు. వీళ్లకు పబ్లిసిటీ ఎక్కువ. హైదరాబాద్‌లో ఆరోజున ఐటీ ఫీల్డు వచ్చిందంటే అది ఆరోజున్న టైము. ఆ టైములో చంద్రబాబు గారు కాదు సార్, బాబూ మోహన్ గారు సిఎమ్‌గా ఉన్నా వచ్చేవి. అంటే బాబూమోహన్‌ని వేరే విధంగా అనడం లేదు. కానీ ఈయన చేసిన గొప్పేమీ కాదు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఈరోజు హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ క్యాంపస్ ఇంకొకటి వస్తోంది, గూగుల్ కంపెనీ పెట్టబోతోంది. తరువాత అమేజాన్ హెడ్‌క్వార్టర్స్ ఇక్కడ పెట్టబోతున్నారు. విభజన జరిగిన తరువాత మనకు ఏమి వచ్చాయి? రెండు సంవత్సరాల నుంచి తిరగని ప్రాంతం లేదు, చెప్పుకోనటు వంటి పెట్టుబడుల సమ్మిట్‌లు లేవు. అన్ని జరుగుతున్నా ఏ కంపెనీ వచ్చిందో ఒక్కసారి చెబితే మేము కూడా సంతోషిస్తాం. ఊరికే చెప్పుకుంటూ పోయేది కాదు. ముఖ్యంగా ఐటి ఫీల్డ్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి ఎక్కువ మంది చదువుకున్న వాళ్లు ఉన్నారు కాబట్టి దానిని డెవలప్ చేయడానికి మేము కూడా సహకరిస్తాం. మిమ్మల్ని కించపరచడానికి మాట్లాడటం లేదు. కానీ అందరం కలసి కట్టుగా ఎక్కువ సాఫ్ట్‌వేర్ కంపెనీలు తేవడానికి ప్రయత్నం చేస్తాం. ఊరికే గతంలో మేము చేశాం అయిపోయిందంటే ఇప్పుడు రెండు సంవత్సరాల నుంచి ఏమి చేశారో ఆలోచన చేయాలి. వీటితోపాటు వివిధ ప్రభుత్వ

శాఖల్లో 1,42,000 పోస్టులు ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేసే బాధ్యత తీసుకుంటే నిరుద్యోగ సమస్య కూడా తగ్గుతుందని ఆలోచన చేయాలి. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి రెండు, మూడు D.A. లు కూడా బాకీ ఉన్నారు. వాళ్లు కష్టపడి పనిచేసే వాళ్లు కాబట్టి D.A.లు అందచేసే బాధ్యత తీసుకోవాలి. ప్రభుత్వం అవన్నీ చేయాలి. ఊరికే ఎంత సేపూ స్టేట్‌మెంట్లు ఇచ్చుకుంటూ అసెంబ్లీ సమావేశాల్ని దానితో గడిపేస్తే కాదు. రేపు మెయిన్ బిల్లు పాస్ చేయబోతున్నాం కాబట్టి అన్ని అంశాలకు ప్రాధాన్యత ఇచ్చుకుని మాట్లాడినవన్నీ ఇంప్లిమెంటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: Kalavathi garu, only six minutes.

శ్రీమతి వి.కళావతి (పాలకొండ) : ధన్యవాదాలు అధ్యక్ష. విద్య గురించి నేను మాట్లాడుతున్నాను. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఐటిడిఎ పరిధిలో ఉన్న 118 పాఠశాలలు మూతపడ్డాయి. జిల్లాలో గానీ, మిగతా ఐటిడిఎ పరిధిలో ఉన్న పాఠశాలలు క్లస్టర్ విధానంలో మూతవేయడం జరిగింది. సంవత్సర కాలం కావస్తోంది. ఆ పిల్లలను ఎవరూ జాయిన్ చేసుకోవడం లేదు. సీట్లు లేవంటున్నారు. ఆ పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఏమి చేయాలో ముందస్తు ప్లానింగ్ లేకుండా పాఠశాలలు మూసివేయడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను. గిరిజన ప్రాంతాల్లో గానీ, మారుమూల ప్రాంతాల్లో గానీ పిల్లలు రెండు, మూడు రోజులు పాఠశాలకు వెళ్లకపోతే మరలా నాలుగో రోజు నుంచి వాళ్లు స్కూలుకి వెళ్లడం కష్టం. అటువంటి పరిస్థితుల్లో సంవత్సర కాలంగా వాళ్లు గాల్లో ఉంటే వారి భవిష్యత్తు గురించి ఈ ప్రభుత్వం ఏమి చేస్తుందని అడుగుతున్నాను. అధికారికంగా మా నియోజక వర్గంలో 650 మంది పిల్లలు చదువుకు దూరమయ్యారు. అనధికారికంగా వెయ్యి మంది ఉంటారు. అటువంటి పరిస్థితుల్లో తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. గతంలో ఆశ్రమ పాఠశాలల్లో యు.పి.స్కూళ్ల నుండి హైస్కూళ్లకు అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అటువంటి స్కూళ్లల్లో ఇంత వరకూ సబ్జెక్టు టీచర్లను నియమించకపోగా మూడు సంవత్సరాల నుంచి ఇప్పటికీ నలుగురితో, ముగ్గురితో సరిపుచ్చుతున్నారు. అలాంటప్పుడు మా గిరిజన పిల్లలు, పేద విద్యార్థులు ఎలా చదువుతారు? కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏకలవ్య స్కూళ్లను ఏర్పాటు చేశారు. ప్రతీ నియోజక వర్గంలో ఒకటి, రెండు స్కూళ్లనిచ్చారు. రూ.12 కోట్లతో ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను తెచ్చుకోలేక పోతున్నాం. ఆ స్కూలు అందరి విద్యార్థులకు సంబంధించినది. కేవలం గిరిజనులకో, హరిజనులకో కాదు. అటువంటిది శాంక్షన్ అయినా ఇంత వరకూ ప్రారంభం కాలేదు. తద్వారా ఆ పిల్లల భవిష్యత్తు ఏమిటో తెలియడం లేదు. College of Excellence ఇచ్చారు. దానికి కూడా ఇంత వరకూ కన్‌స్ట్రక్షన్‌కు ఎలాట్‌మెంటు చేయలేదు. ఏపిఆర్‌జెసి మరియు స్కూళ్లు, గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కస్తూర్బా స్కూళ్లలో సిబ్బంది లేరు, కాంపౌండ్ వాల్స్ కూడా లేవు. మౌలిక సదుపాయాలు అనుకున్న విధంగా లేవు. మంచినీటి సౌకర్యం లేదు. బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్ల సౌకర్యం పూర్తి

స్థాయిలో మావైపు ఏర్పాటు చేయలేదు. అన్ని నియోజక వర్గాల్లోనూ అదే పరిస్థితి ఉంది. ఏపిఆర్‌జెసి మరియు స్కూళ్లల్లో గానీ, గురుకులాల్లో గానీ అమ్మాయిలకు, ప్రత్యేకంగా 3000 మంది టెన్త్ క్లాసుకు వస్తుంటే కేవలం రెండు కంటే ఎక్కువ రెసిడెన్షియల్ కాలేజీలు లేవు. అటువంటిది ఆ కాలేజీలో 40 సీట్లు మాత్రమే ఉంటున్నాయి. ఆ సీట్ల సంఖ్యను పెంచడానికి కొన్నింటిలో బైపిసీ ఉంటే, సి.ఇ.సి. లేదు. కనీసం హెచ్ఇసి, సిఇసి గ్రూపుల్లో ఉండి రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివితే వారికి బయటకు వెళ్లి చదివే స్తోమతు లేదు. నారాయణ, చైతన్య లాంటి కార్పోరేట్ స్కూళ్లలో పేదలను చేర్చుకోవడం లేదు. ఎక్కువగా పేద విద్యార్థులు నష్టపోతున్నారు. కనీసం ఈసారైనా సరే గిరిజనుల బాలికలు, బాలుర కొరకు మూడు, నాలుగు కాలేజీలు పెంచాల్సిన అవసరముంది. ముఖ్యంగా వికలాంగుల గురించి చెప్పాలి. వికలాంగుల విద్యకు సంబంధించి చాలా సమస్యలున్నాయి. అవి మీదృష్టికి తీసుకు వస్తున్నాను. 9, 10 తరగతి చదువుతున్న ప్రత్యేకావసరాలు గల పిల్లలకు బోధించడానికి ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులను కూడా కేంద్ర ప్రభుత్వం ఎలాట్ చేసింది. ఆ పథకం కింద 1476 మంది ప్రత్యేక ఉపాధ్యాయులను మంజూరు చేయడానికి ఆమోదం తెలిపింది. అయితే ఆ ఉద్యోగాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు తేది.21.12.2012 న జీఓ నెం.341 ద్వారా జారీ చేయడమైంది. మరలా 860 ప్రత్యేక ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీ.ఓ.నెం.39 ని తేది.07.04.2015 న మంజూరు చేయడమైనది.

**1.00 p.m. (22)**

ఈ ఉద్యోగాలు 2011 నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఆ ఉద్యోగాలు రాకపోవడం వలన తొమ్మిది పది తరగతులు చదువుతున్న వికలాంగ విద్యార్థులు నష్టపోతున్నారు. వీటి కొరకు ప్రత్యేకంగా కాంట్రాక్టు టీచర్స్ ఉన్నారు. వారికి సక్రమంగా జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. మరియు వాళ్లు ఇతర ఉద్యోగాలు పొందడానికి వీల్లేనివిధంగా వయసు పెరిగిపోయి వారు నష్టపోతున్నారు. కాబట్టి వారి గురించి కూడా మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అలాగే వాళ్లకు ప్రత్యేకమైన పాఠశాలలను ఏర్పాటు చేయడంతోబాటు, వారు తల్లిదండ్రులు లేకుండా వారు జాయిన్ కావడం లేదు, కాబట్టి మాకు నియోజకవర్గానికి ఒక వికలాంగుల పాఠశాలను ఏర్పాటు చేసి, వారి తల్లిదండ్రులను కూడా అటెండెంట్లుగా అందులో చేర్చుకునే విధంగా మీరు అవకాశమిస్తే వారికి ఎంతో సహాయం చేసినట్లు అవుతుంది. అలాగే మండలంలో ఒక ఫిజియోథెరపీ సెంటర్‌ను కూడా వారి కోసం ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్నం నార్తు): ధన్యవాదములు అధ్యక్ష, అచ్చెన్నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదములు. అచ్చెన్నాయుడు గారు కొంచెం శ్రద్ధగా వినాలి ఎందుకంటే వారికి

సంబంధించిన సబ్జెక్టే మాట్లాడుతున్నాను. బడుగు బలహీన వర్గాలు, కార్మికులు, వీరందరికీ రైస్ అవన్నీ డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం. కాబట్టి మెజారిటీ ఆఫ్ ది వర్కర్స్ కమ్యూనిటీకి న్యాయం చేస్తున్నాం.

ఇప్పుడు నేను చెప్పబోయేది కార్మిక శాఖకు సంబంధించిన అంశం. కార్మిక శాఖలో రూ.360 కోట్లకు సంబంధించిన కుంభకోణం ఒకటి జరిగింది. అది మంత్రివర్యుల దృష్టికి ఎందుకు రాలేదో నేను సవివరంగా వివరిస్తాను. దయచేసి వినండి. 18 వేల మంది వర్కర్లకు నిజాయితీగా రావాల్సిన, కనీస వేతనాన్ని మేనేజ్ చేసి తగ్గించి జిఓ ఇప్పించిన కుంభకోణం. అది Brandix అధ్యక్ష. ఈ డిమాండ్స్ చాలా సంతోషం, Primary functions of the Labour Department చదివితే చాలా ఆనందం అనిపించింది. మెయిటెనెన్స్ ఆఫ్ ఇండస్ట్రియల్ పీస్ అట్లాగే ensure wages, safety, welfare, working hours, weekly and other holidays, leave, bonus, gratuity for the workers, promotion of welfare and social security of workers by implementing the schemes. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు బ్రహ్మాండంగా అభివృద్ధి చేద్దామని కష్టపడుతున్నారు. అట్లాగే మా మంత్రివర్యులు అచ్చెన్నాయుడు గారు కూడా ఎంత దృష్టి సారించినప్పటికీ కొన్ని సంఘటనలు ఇంటర్నల్ విజిలెన్స్ డిపార్ట్మెంటు లేని కారణంగా ఇంటర్నల్‌గా డిపార్ట్మెంటులో మోసపూరితమైన చర్యల మూలంగా 18 వేల మంది వర్కర్లకు వాళ్ల sweat తీసుకోకుండా bloodని suck చేసిన brandix కథ చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః నిన్న మాట్లాడారు. Again you are telling the same thing.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా I am coming to the point Sir. Preliminary notification, G.O.Rt.No.326 Dated.23.02.2011 లో ప్రిలిమినరి నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రిలిమినరీ నోటిఫికేషన్‌లో సూపర్‌వైజర్-కం-కటర్-కం-మార్కర్ గ్రేడ్ -1, అలాగే టైలర్ గ్రేడ్ -1 వారికి కనీస వేతనం రూ.8050గా ఫిక్స్ చేశారు. జి.ఓ.ఆర్‌టి నెం.326 ప్రకారం ఇది ప్రిలిమినరీ నోటిఫికేషన్. అట్లాగే కటర్-కం-మార్కర్ గ్రేడ్-2 టైలర్ గ్రేడ్-2 రూ.7475గా ఫిక్స్ చేశారు. ప్రిలిమినరీ నోటిఫికేషన్ కనుక రెండు నెలల సమయం ఇచ్చారు. ఆ సమయంలో అభ్యంతరాలు ఏవైనా ఉంటే చెప్పే విధంగా సమయం ఇవ్వడం జరిగింది. తర్వాత బడాబాబులందరూ ఏమి చేశారంటే, ఇది 2011లో జరిగింది. దానికి సంబంధించిన ఆధారాలేమి నా దగ్గర లేవు. మోసపూరితంగా డబ్బులిచ్చి ఏమి చేశారంటే ఫైనల్ జి.ఓ.ఎంఎస్ నెం.62 తేది.19.11.2011 దీంట్లో రూ.8050గా ఫిక్స్ చేయాల్సిన కనీస వేతనాన్ని రూ.4366గా ఫిక్స్ చేశారు. అంటే 46 శాతం తగ్గించి ఫైనల్ జిఓని జారీ చేశారు. మరొక విషయమేమంటే, రూ.7475 ప్రిలిమినరీగా ఫిక్స్ చేస్తూ నోటిఫికేషన్ ఇస్తే ఫైనల్ జి.ఓ వచ్చేటప్పటికీ రూ.4320 గా ఫిక్స్ చేసి ఇచ్చారు. అంటే 42 శాతం కట్ చేశారు. దీని వలన ఏమి లాభం అనేది కూడా తమరి దృష్టికి తీసుకువస్తాను. 18 వేల మంది ఉద్యోగులు per month ఉన్నప్పుడు, కనీస వేతనం

రూ.8050 చెల్లించాల్సిన చోట రూ.4366 చొప్పున చెల్లించినట్లయితే దాని సేవింగ్స్‌ని లెక్కించినట్లయితే ఒక కేటగిరి రూ.3400, మరో కేటగిరీకి రూ.3200 చొప్పున 18 వేల మందికి లెక్కేసినట్లయితే ఈ కుంభకోణం ఒక నెలకు కనీసం రూ.6 కోట్లు ఉంటుంది. అదే సంవత్సరానికి అయితే రూ.72 కోట్లు అవుతుంది. ఆ విధంగా అయిదు సంవత్సరాలకు లెక్కేసినట్లయితే రూ.360 కోట్లు అవుతుంది. ఆ విధంగా పేద ప్రజల బడుగు బలహీన వర్గాల రక్తాన్ని తాగేసింది, Brandix India Limited and Brandix Apparel Park. మనం ఎవరైనా కనీస వేతనాలు చెల్లిస్తున్నారా అని అధికారులను అడిగితే ఇస్తున్నామని చెబుతారు. కారణమేమంటే వాళ్లు మోసపూరితంగా కనీస వేతనం రేటును ఫిక్స్ చేశారు. ఇటువంటి రేటు మిగిలిన ఏ ఎస్టాబ్లిష్‌మెంట్లలో లేదు. నా దగ్గర జి.ఓలన్నీ ఉన్నాయి. ఉదాహరణగా ఫ్యాక్టరీస్ యాక్ట్ ప్రకారం చూసినట్లయితే మేనేజర్‌కి రూ.10,322.

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారూ, దయచేసి వినండి. డిమాండ్స్ మీద ఈ రకంగా ఒకే పాయింట్ మీద డిటెయిల్స్ ఉండవు, డిమాండ్స్ మీద ఇష్యూస్ మాట్లాడండి. దీని మీద బ్రీఫ్‌గా టచ్ చేయండి. You ask the Minister to give the detailed information to you and ask him to take action against the irregularities.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు: వీటన్నింటి మీద సమగ్రమైన దర్యాప్తును జరపాల్సిన అవసరం ఉంది. నాకు ఏదో ఒక రూపంలో అవకాశం ఇచ్చినందుకు చాలా సంతోషం.

మిస్టర్ స్పీకర్ : జీరో అవర్‌లో మీకు అవకాశం ఇచ్చాం కదా?

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు: జీరో అవర్‌లో ఇంతసేపు అవకాశం ఇవ్వరు కదా అధ్యక్షు. ఇది కుంభకోణం, వర్కర్ల రక్తాన్ని త్రాగేసిన కుంభకోణం. మేము ప్రజాప్రతినిధులం తప్పనిసరిగా మంత్రివర్యులకు, ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. కొన్ని వేల కుటుంబాలను నాశనం చేసిన అంశం ఇది.

(At that juncture, Minister for Labour & Employment asked for an opportunity.)

MR.SPEAKER: Minister Garu let him complete and then you can reply while answering the Demands.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, కనీస వేతనాలు అనేవి ఒక్కొక్క చోట ఒకలాగా ఉండవు, అన్ని ఇండస్ట్రీస్‌లో ఒకేలా ఉంటాయి. అయితే 2011లో ఒక జి.ఓను ప్రత్యేకంగా Brandixకి ఇచ్చారని గౌరవ సభ్యులు నిన్నే నాకు చెప్పారు. ఆ జిఓను ఎందుకు ఇచ్చారు? ఏ విధంగా జరిగింది? అనేది పూర్తి స్థాయిలో మా కమీషనర్‌కి పంపించి ఎంక్వైరీ చేసిన తర్వాత, ఏ మాత్రం తప్పు జరిగినా సరే, వడ్డీతో సహా అక్కడ ఉన్న కార్మికులకు నష్టం లేకుండా, గత అయిదు సంవత్సరాల్లో ఎంతైతే వారు నష్టపోయారో,

చట్టాన్ని ఉల్లంఘించి, చట్ట ప్రకారం లేకపోతే, చట్టాన్ని ఉపయోగించి గత అయిదు సంవత్సరాల్లో జరిగిన నష్టంతోసహా పూర్తి న్యాయం చేయడానికి ఎటువంటి అభ్యంతరం మాకు లేదు. అనంతరం జరిగిన విషయాలన్నీ తప్పకుండా గౌరవ సభ్యులకు మేము తెలియజేస్తాం.

MR.SPEAKER: Minister has answered properly. Now, you please conclude it.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా 18 వేల మంది కార్మికుల తరఫున మా మంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. ఇక ఐటి గురించి చూస్తే ప్రతిపక్షంలో ఉన్న గౌరవ శాసన సభ్యులు మాట్లాడుతూ, ఐటి అంటే చంద్రబాబు నాయుడు గారు కాదు అప్పుడున్న పరిస్థితుల ప్రకారం ఐటి వచ్చిందని చెప్పడం జరిగింది. అది వాస్తవం కాదు. అంతకు ముందు కంబైన్డ్ రాష్ట్రంలో ఐటి అంటే నారా చంద్రబాబు నాయుడు గారని అందరికీ తెలుసు. అది అందరికీ తెలిసిన విషయమే, దానిని వక్రీకరించాల్సిన అవసరం లేదు. ఇప్పుడు రాష్ట్రం విడిపోయిన తర్వాత ఐటి రంగం చాలా ఇబ్బందుల్లో ఉంది. ఆ ఇబ్బందుల నుంచి ఏ విధంగా బయట పడేయాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆలోచన చేస్తూ, మొన్న తీసుకున్న ఫైబర్‌గ్రిడ్ నెట్‌వర్కు కానివ్వండీ, ఇ-ప్రగతి కానివ్వండీ, అలాగే వేరియస్ రిఫామ్స్‌తో గౌరవ మంత్రివర్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు కూడా విపరీతమైన కష్టంతో పని చేస్తున్నారు. విడిపోయిన రాష్ట్రంలో ఎన్నో కష్టాలు మిగిలాయి తప్ప ఏమీ మిగలలేదు. దానిని ఏదో విధంగా బాగు చేద్దామనే సదుద్దేశంతో తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మళ్లీ ఐటీ రంగంలో పూర్తి అభివృద్ధి చెందే విధంగా చేసిన పనులు కొన్ని మాత్రం ఈ సభలో ప్రస్తావించాల్సిన అవసరం ఉంది.

**మ.1.10 (23)**

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్టణం నార్త్): ఒకటి De-notification of Hill No. 2 in I.T. SEZ, Rishikonda. అది ఎన్నో సంవత్సరాల నుంచి నలుగుతున్న విషయం. ఈ మధ్య కాలంలోనే గౌరవ మంత్రివర్యులు ఆ I.T.Hill No. 2, Madhuravada SEZ ను డినోటిఫై చేసి చాలా మందికి విముక్తి కల్గించే విధంగా, బయటి నుంచి పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలు అక్కడకు వచ్చి కంపెనీలు ఏర్పాటు చేసుకునే విధంగా, ఆయా కంపెనీల్లో కొన్ని వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం కల్గింది. ఇంకొకటి చూస్తే, డి.టి.పి. పాలసీ (Designated Technology Park). పది వేల ఎస్.ఎఫ్.టి. దాటి కనుక ఉంటే, మనం ఎక్కడైనా సరే ప్రభుత్వానికి విన్నవించుకుని ఆ ప్లేస్‌ను డి.టి.పి. క్రింద డిక్లేర్ చేయించుకున్నట్లైతే, 50% of the rentals గవర్నమెంట్ భరిస్తుంది. 50% rent అంటే సామాన్యమైన విషయం కాదు. దేశంలో ఎక్కడయినా ఇటువంటి ఫెసిలిటీ ఉంటుందో, లేదో నాకైతే పూర్తిగా తెలియదు కానీ దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో కూడా ఇటువంటి ఫెసిలిటీ ఉండదని నేను అనుకుంటున్నాను. ఇదొక్కటే కాకుండా 25%

subsidy ఇస్తోంది. ఇది శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఐ.టి. మంత్రివర్యులు శ్రీ పల్లె రఘునాథ రెడ్డి గారు చేసిన మంచి ప్రపోజల్‌గా మనం భావించాలి. అదే విధంగా ఒక్కొక్కరికి రూ. 2 వేల చొప్పున పి.ఎఫ్. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కూడా కల్పించబడింది. తరువాత పవర్ సబ్సిడీ ఇచ్చిన మూలానే ఐ.టి. రంగం అభివృద్ధి చెందినదనడంలో ఏ మాత్రం సందేహం లేదు. తరువాత I.O.T. policy గురించి చెప్పారు. (Internet of Things) ఈ I.O.T. లో కూడా ఇదే first time of its kind in India. మొట్టమొదటి సారిగా మన భారత దేశంలో జరుగుతున్నది. ఇండియాలోనే గాకుండా South East Asia లో కూడా ఇదే మొట్టమొదటిసారి. చాలా మందికి కూడా ఈ Internet of Things అంటే ఏమిటో తెలియకపోవచ్చు. But, ఒకసారి నెట్‌లో చూసుకుంటే అందరికి బాగా అర్థమవుతుంది. అందుకనే కొంచెం అబ్జక్షన్స్ వస్తున్నాయి. Internet of Things ను మనం ఎప్పుడైతే చేశామో, It includes electronics and I.T. R & D అన్ని ఇతర దేశాల్లో ఉన్నాయి. తైవాన్, జపాన్, చైనా, హంకాంగ్, కొరియా వంటి దేశాల్లో ఉన్నాయి. దాన్నే ఇక్కడకు తీసుకువచ్చి ఇండియాలో మొట్టమొదటిసారిగా Make in India అనే పాలసీని గౌరవ ప్రధానమంత్రి గారైన శ్రీ నరేంద్రమోది గారు ఏ విధంగానైతే ఒక ప్రపోజల్ పెట్టి మొత్తం దేశాన్నే ఒక డిజిటలైజ్డ్ దేశంగా మార్చేందుకు చేసే కృషిలో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఆ విధంగా అమలుచేయడం జరుగుతోంది. Existing I.T. policies కూడా చాలా మంచివి ఉన్నాయి. వాటిని తప్పనిసరిగా వినియోగించుకునేందుకు అద్భుతమైన ఇంకో ప్లాట్‌ఫార్మ్ మనకు "ఈ ప్రగతి" కార్యక్రమం. సుమారుగా రూ. 2,400.00 కోట్లతో పి.పి.పి. మోడ్‌లో జరుగుతున్నటువంటి కార్యక్రమం. అదే కాకుండా గవర్నమెంట్ నుంచి 50% నిధులు గవర్నమెంట్‌కు "ఈ ప్రగతి" కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉంది. "ఈ ప్రగతి" కార్యక్రమం క్రింద సుమారుగా 72 ప్రొగ్రామ్ అప్లికేషన్స్ వస్తున్నాయి. సుమారుగా 14 packages. తరువాత Capacity Building standards in Engineering Colleges ప్రధానమైనది. కెపాసిటీ బిల్డింగ్, ట్రైనింగ్ వంటివి ఇచ్చినందువల్ల మన ఆంధ్ర రాష్ట్రంలో ఐ.టి. రంగం అత్యంత ప్రతిభావంతంగా బయటపడే అవకాశం ఉంది. అందుకుగానూ ప్రభుత్వం ఐ.టి. రంగానికి ఇంకా నిధులు అదనంగా కేటాయించవల్సిన అవసరముంది. గౌరవ ఆర్థిక మంత్రివర్యుల ద్వారా ఐ.టి.రంగానికి బడ్జెట్‌లో అదనపు నిధులను కేటాయింపు చేసుకునే నిమిత్తం చర్యలు చేపట్టవల్సిందిగా మీ ద్వారా గౌరవ ఐ.టి.శాఖామాత్యులను కోరుతున్నాను.

MR SPEAKER: O.K. Reply by the Ministers. Minister for Transport....

శ్రీ సిద్దా రాఘవరావు (దర్శి): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రవాణా శాఖ మోటారు వాహన చట్టం, 1988 సెక్షన్ 213 (1) ప్రకారం చేయడం జరిగింది. 1988వ సంవత్సరంలో చట్టం ఉన్నప్పటికి రూల్ 63 అనుసరించి Rules and Regulations ప్రకారం ట్యాక్సెస్‌లకు సంబంధించిన చట్టాన్ని రూపొందించుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రవాణా శాఖకు సంబంధించిన అన్ని

లావాదేవీలన్నీ కూడా కంప్యూటీకరణ చేయడంలో ముందుంది. రవాణా శాఖ ప్రజలకు సేవలనందించడంలో కంప్యూటర్‌ను 2000 సంవత్సరంలోనే సి.ఎఫ్.ఎస్.టి. ద్వారా ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రారంభించడం జరిగింది. ఆ తరువాత దశల వారీగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా డి.టి.సి. కార్యాలయాల్లో గానీ, ఆర్.టి.వో. ఆఫీసుల్లో గానీ, యూనిట్ కార్యాలయాలు, ఎం.వి.ఐ. కార్యాలయాలు, డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్స్ గానీ, చెక్‌పోస్ట్ తనిఖీ గానీ SPAN ద్వారా, కంప్యూటర్ ద్వారా సి.ఎఫ్.ఎస్.టి.కి అప్లికేషన్స్ అన్నీ కూడా ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో అన్ని మోటారు వాహనాలను డీలర్ల దగ్గరే మనం పర్మనెంట్‌గా నంబర్లు తీసుకునే ఏర్పాట్లు గానీ, ఎక్స్‌ప్లైన్ చేసే ఏర్పాట్లు గానీ సి.ఎఫ్.ఎస్.టి. ద్వారా రవాణా శాఖకు బదిలీ చేయడం జరిగింది. అట్లాగే స్లాట్ బుక్ చేసుకుని లెర్నింగ్ మరియు పర్మనెంట్ డ్రైవింగ్ లెసెన్స్ అప్లై చేసుకునే వెసులుబాటు, లైసెన్స్ రెన్యువల్, ట్రాన్స్‌ఫర్ ఆఫ్ వెహికల్ వంటి వెసులుబాటుతో పాటు సులభతరం చేయడం జరిగింది. అదే కాకుండా "మీ సేవ, ఈ సేవ" ద్వారా కూడా సి.ఎఫ్.ఎస్.టి. నెట్ వర్క్ పరిధిలోకి తీసుకువచ్చాం. వివరించిన కార్యక్రమాల అమలులో పౌరులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలనే ఉద్దేశంతో రవాణా శాఖ ముందుకు వెళ్తోంది. అదే కాకుండా రీసెంట్‌గా రవాణా శాఖలో 83 సర్వీసులను మొత్తం అప్లికేషన్‌తో పాటు ఒకే సర్వర్ క్రిందకు తీసుకురావడం జరిగింది. మార్చి 1వ తారీఖున రీసెంట్‌గా గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా విజయవాడలో దాన్ని ప్రారంభించడం, అదే సమయంలో వైజాగ్‌లో అధికారులు ప్రారంభించడం కూడా జరిగింది. దాని ద్వారా ఇప్పటికి 1600 వాహనాల యజమానులు డైరెక్టుగా లైసెన్స్‌లు తీసుకోవడం కూడా జరిగింది. ఏది ఏమైనప్పటికి అన్ని సర్వీసులు వీలైనంత త్వరలో రాబోయే రోజుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆన్‌లైన్‌లోకి తీసుకురావడం జరుగుతుంది. రెవెన్యూ పరంగా చూస్తే 2012వ సంవత్సరంలో రూ.1,473.00 కోట్లు, 2012-13 సంవత్సరానికి గాను రూ.1,602.00 కోట్లు, 2013-14సంవత్సరానికి గాను రూ.1,517.00 కోట్లు అట్లాగే 2014-15 సంవత్సరానికి రూ.1,766.00 కోట్లు, అదే విధంగా 2015-16 సంవత్సరం ఫిబ్రవరి మాసం చివరి వరకు రూ.1,954.00 కోట్లు ఆదాయం రవాణా శాఖకు వచ్చింది. అంటే గణనీయంగా రవాణా శాఖకు సంబంధించిన రెవెన్యూ కూడా పెరుగుతోంది.

అధ్యక్షా, ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గ పరిధిలోని వెంకటాచలం గ్రామం నందు ఒక Scientific Test Track Driving School ను కూడా రూ.19.00 కోట్ల వ్యయంతో ఐ.టి.ఆర్.ఫండ్స్‌తో తీసుకురావడం జరిగింది. ఆ స్కూల్‌కు సంబంధించి కూడా రీసెంట్‌గా అప్రూవల్స్ వచ్చాయి. ఆ స్కూల్‌కు కూడా సత్వరమే శంఖుస్థాపన చేసి, ఆ స్కూల్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుంది. అదే కాకుండా Automated వాహన ఫిట్‌నెస్ పరీక్షకు సంబంధించిన కేంద్రాన్ని విజయవాడ నందు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం కూడా జరిగింది. రోడ్డు సేఫ్టికి

సంబంధించిన మెజర్స్ క్రింద ఈ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్‌గా అన్ని చర్యలు తీసుకోవాలని ఆలోచించడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు రోడ్ సేఫ్టీకి సంబంధించి zero accidents క్రిందకు రవాణా శాఖను తీసుకురావాలనే ఆలోచనతో ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా రూ.10 కోట్లు రోడ్ సేఫ్టీ క్రింద బడ్జెట్‌లో ఫండ్స్‌ను కేటాయించడం జరిగింది. Road Safety Council ను ఏర్పాటు చేసి, ఆ కౌన్సిల్‌కు గౌరవ ముఖ్యమంత్రి గారు అధ్యక్షుడుగా, రాష్ట్ర రవాణా శాఖామాత్యులు వైస్ చైర్మన్‌గా ఉంటారు. ఎప్పటికప్పుడు ఆ కౌన్సిల్ ద్వారా స్పీడ్ డ్రైవింగ్ విషయంలో గానీ, డ్రంకన్ డ్రైవింగ్ విషయంలో గానీ రివ్యూ చేసి ప్రమాదాలను కంట్రోల్ చేసే పరిస్థితికి తీసుకువస్తున్నాం. చాలా వరకు రవాణా శాఖ బలోపేతానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అదే కాకుండా Safety celebrations కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా జరపడం జరుగుతోంది. దానికి సంబంధించిన సెమినార్లను గానీ, యూనివర్శిటీల్లో అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ వంటి వాటిని నిర్వహించడం జరుగుతోంది. అవే కాకుండా black spots ను కూడా ఐడెంటిఫై చేయడం జరిగింది. 1250 black spots ఈ రాష్ట్రంలో ఐడెంటిఫై చేసి సుమారు 833 black spots ను కూడా పూర్తి చేశాం. Remaining black spots ను కూడా త్వరలోనే పూర్తిచేసి ఇటు accidents ను కంట్రోల్ చేసే బాధ్యతను రవాణా శాఖ తీసుకుంటుంది. అదే విధంగా speed governance ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతోంది. వాహన స్పీడ్‌ను కంట్రోల్ చేసి రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా కూడా ప్రమాదాల నివారణకు రవాణా శాఖ తరపున చర్యలు తీసుకోబోతున్నాం. అదే విధంగా Road Safety Demo Corridor ప్రాజెక్టును కూడా ప్రభుత్వం చేపట్టడం జరిగింది. అదే విదంగా రోడ్ భద్రతకు సంబంధించిన ఆడిట్‌ను చేయడం జరిగింది. ఏది ఏమైనప్పటికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి రెవెన్యూను ఇంక్రీజ్ చేయడం, అధికారులను ట్రాన్స్‌పరెంట్‌గా పనిచేయమని ఆదేశాలివ్వడం జరుగుతోంది. ఎవరైనా తప్పుచేస్తే కఠిన చర్యలు తీసుకోవడం కూడా జరుగుతోంది.

అధ్యక్షా, రేణిగుంట నుండి కడప పట్టణం వరకు ఉన్న 138 కిలో మీటర్ల దూరంలో Road Safety Demo Corridor Project క్రింద రోడ్ వంటి పనులకు సంబంధించి గానీ, హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి గానీ World Bank సహాయంతో ఏర్పాట్లను చేసుకోవడం జరిగింది. ఆ పనులు కూడా చురుకుగా జరుగుతున్నాయి. ఏది ఏమైనప్పటికి కూడా ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌ను పటిష్టం చేసి రాబోయే రోజుల్లో ఆస్ట్రేలియా దేశంలో అక్కడి ప్రభుత్వాలు రోడ్ సేఫ్టీకి ఒక బాధ్యతగా ముందుకు వెళ్తున్నాయి. అదే ప్రకారం రవాణా శాఖాధికారులు కూడా ఆస్ట్రేలియా దేశానికి వెళ్లి అక్కడి పరిస్థితిని చూసిరావడం జరిగింది.

**1.20PM (24)**

ఏదేమైనప్పటికీ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్‌ను పటిష్టంచేసి, రాబోయే  రోజుల్లో ఆస్ట్రేలియాలో రోడ్డు సేఫ్టీ తరహాలో ఒక బాధ్యతగా ముందుకు వెళుతున్నాం. ఆవిధానాన్ని మన అధికారులు కూడా ఆస్ట్రేలియాకు వెళ్లి చూసిరావడం జరిగింది.  మన రాష్ట్రంలో  రాబోయే రోజుల్లో   అన్ని రోడ్లను జీరో యాక్సిడెంట్స్‌తో, (రహదారి ప్రమాదాల రహితంగా) నిర్మించడానికి వీలుగా  అందుకు సంబంధించిన నియమ నిబంధనల ప్రకారం ముందుకు వెళుతామని తెలియపరుస్తున్నాను. ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్‌ను  రాష్ట్రంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతుందని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ పి.రవీంద్రనాథ్ రెడ్డి తమ స్థానం నుండి లేచారు. క్లారిఫికేషన్ అధ్యక్షా అన్నారు. )

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్......

శ్రీ పి.నారాయణ (పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు) ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మొత్తం 110 మున్సిపాలిటీస్ ఉన్నాయి, అందులో 13 మున్సిపల్ కార్పొరేషన్స్, 78 మున్సిపాలిటీస్, 25 నగర పంచాయితీలు ఉన్నాయి. అయితే మున్సిపాలిటీస్‌కు ఉన్న విధులు 18. అందులో అతి ముఖ్యమైనవి సాలిడ్‌వేస్ట్, లిక్విడ్ వేస్ట్, స్ట్రామ్ వాటర్, రోడ్లు, లైట్స్. ఈ ప్రభుత్వం రాక ముందు చాలా మున్సిపాలిటీస్‌లో చెత్త మొత్తం రోడ్డు ప్రక్కనే వేసేవారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఇతర దేశాల్లో ఉండే వివిధ పద్ధతుల్ని సేకరించిన తరువాత వేస్ట్ ఎనర్జీప్లాంట్స్ ఏర్పాటుకు 10 జిల్లాల్లో టెండర్స్ పిలువడం జరిగింది. ఈప్లాంట్స్ అన్ని రాబోయే  రెండు సంవత్సరాల నుండి మూడు సంవత్సరాలలోపు ఎస్టాబ్లిష్ చేస్తారు. ఈరోజు 6440 టన్నుల వేస్ట్ జనరేట్ అవుతుంది. అందులో 68 శాతం ప్లాంట్స్‌కు వెళ్లి అక్కడ నుండి ఎనర్జీ జనరేట్ అవుతుంది. డంప్‌యార్డ్స్ సమస్య పోతుంది. ఈ రకంగా దీర్ఘకాలిక ప్రణాళికతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌కు ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు భారతదేశంలో ఎక్కడా జరగలేదు. ఢిల్లీలో జిందాల్ ప్రాజెక్టు ఒక్కటే విజయవంతంగా చేస్తుంది.

ఈవిధంగా ప్రపంచం మొత్తం గమనిస్తే చైనాలో 120 ప్లాంట్స్ ఉన్నాయి. జర్మనీ మొత్తం ఉన్నాయి. టోక్యో తీసుకుంటే 24 వార్డులున్న టోక్యోలో  90 లక్షల పాపులేషన్ ఉన్నప్పటికీ  23 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్స్ ఉన్నాయి. ఎల్ఈడీ లైట్స్ తీసుకుంటే, భారతదేశంలోనే అన్నిటికంటే ఎక్కువగా  ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 5,50,000 లైట్స్‌కు గాను 3,50,000 లైట్స్ పంపిణి  జూన్16 నాటికి పూర్తిచేస్తాం. దీనివల్ల 40శాతం సేవింగ్ వస్తుంది. తద్వారా మున్సిపాలిటీస్‌కు సేవింగ్ వస్తుంది. రాబోయే 7 సంవత్సరాలకు వీటి మెయింటెనెన్స్‌పై కూడా మనకు బాధ్యత లేదు. ఈ విధంగా సేవింగ్ చేస్తూ ప్రభుత్వం ముందుకు పోతుంది. అదేవిధంగా మున్సిపాలిటీస్‌లో అన్నింటికన్నా ఇబ్బంది అయిన సమస్య టౌన్ ప్లానింగ్

అప్రూవల్, బిల్డింగ్ అప్రూవల్స్. ఇందుకు ఆన్‌లైన్ సిస్టం ఒకటి తీసుకువచ్చాం. అది విశాఖపట్నం, గుంటూరు, విజయవాడల్లో అమలు చేశాం.

ప్లాన్ అప్రూవల్స్ ఆన్‌లైన్‌లో ఏవ్యక్తికి సంబంధం లేకుండా (without human interference) CADD software ఉంటే అప్లై చేస్తే వెనువెంటనే పేమెంట్ చెల్లించాల్సిందిగా సూచిస్తుంది. ఆన్ లైన్ పేమెంట్‌చేస్తే, వెనువెంటనే అప్రూవల్ వస్తుంది. ఇప్పటికే 750 మంది విజయవంతంగా తీసుకున్నారు. రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీలకు జూన్ నెల నాటికి విస్తృత పరుస్తున్నాం. జూన్ నుండి ఎవరికైనా రాష్ట్రంలో బిల్డింగ్ అప్రూవల్స్ కావాలని కోరినవారు ఎవరూ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. వాళ్ల ఇంట్లో CADD ఉంటే, CADD ద్వారా అప్లై చేసుకుంటే, వెనువెంటనే కేవలం రెండు నిమిషాల్లోనే అప్రూవల్ వస్తుంది. ఈ విధానం భారతదేశంలో ఎక్కడా లేదు. కొన్ని రాష్ట్రాల్లో ఆన్‌లైన్ అమలు చేశారు. అది కేవలం పాక్షికం మాత్రమే. ఆన్‌లైన్‌లో అప్లై చేస్తే, మళ్లీ మానవ జోక్యం ఉంటుంది. అలా కాకుండా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రిగారి యొక్క సూచనల ప్రకారం చేయడం జరిగింది. ఈరోజు మున్సిపల్ స్కూల్స్ 1580 ఉన్నాయి. అవి చాల అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయి. ఇంతకు మునుపు గౌరవ సభ్యులు చెప్పారు. దానిపై గత ఎనిమిది నెలలుగా ప్రత్యేక డ్రైవ్ చేశాం, గత 10సంవత్సరాల డాటా కూడా తీసుకున్నాం. ఏ విద్యార్థి కూడా మెడికల్ కాళాశాలల్లో కాని, డెంటల్ కళాశాలల్లో కాని, ఐఐటీస్‌లో ఎక్కడా ఓపన్ క్యాటగిరిలో సెలెక్ట్ కాలేదు. రిజర్వేషన్‌లో సెలక్ట్ అయిన కేవలం అయిదు పది మంది మాత్రమే ఉన్నారు.

అందుకు ప్రత్యేకించి సమ్మర్‌లో కోర్సు పెట్టాం, మళ్లా కార్పోరేట్ స్కూల్స్/ కళాశాలల తరహాలో డైలీ 2గంటలపాటు పౌండేషన్ కోర్సు పెట్టాం. 10వేల మందికి 8,9,10వ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నాం. ఈరోజు 2,50000మంది విద్యార్థులున్నారు. 2018 నాటికి ఈ స్కూల్స్‌లో అన్నింటిలో విద్యార్థులు భర్తీ అయితే, 5,00,000 మంది విద్యార్థులు ఉంటారు. ఈవిధంగా ముందుకు తీసుకువెళుతున్నాం. రాష్ట్రంలో అందరూ ఈ విధానాన్ని అభినందిస్తున్నారు.

టాయ్‌లెట్స్ తీసుకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 110 మున్సిపాలిటీస్‌లో 2.25లక్షలు కావాలని దరఖాస్తు చేశారు. అందుకు గాను ఇప్పటికే 80శాతం పూర్తిచేశాం. అక్టోబర్ 2వ తేదీ నాటికి వ్యక్తిగత మరుగుదొడ్లు కాని, కమ్యూనిటీ మరుగుదొడ్లు కాని, పబ్లిక్ మరుగుదొడ్లును పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నాం. పూర్తి చేయడం జరుగుతుంది. పెనాల్టీస్‌పై గౌరవ సభ్యులు అడిగారు, ఈ ప్రభుత్వం రాక ముందు ట్యాక్సస్ కలెక్షన్స్ 80శాతం మాత్రమే వస్తుండేవి. 20శాతం ఇంకా రావల్సి ఉండేది. గత సంవత్సరం ఆలస్యంగా చెల్లించే వారికి పెనాలిటీస్‌లు అని చెప్పిన తరువాత 96శాతం ట్యాక్స్ వసూలు చేశాం. ఈ సంవత్సరం కూడా అదేవిధానం అనుసరిస్తున్నాం. గత సంవత్సరం కన్నా ఎక్కువగా ట్యాక్సెస్

వసూలు చేస్తుంటే, వెనువెంటనే సూచనలు చేయడం ద్వారా పెనాలిటీస్ వసూలు చేయకుండానే ట్యాక్స్ వసూలు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

గ్రీన్ కార్పోరేషన్ పెట్టాం, గ్రీన్ కార్పోరేషన్ ద్వారా మున్సిపాలిటీస్‌లో ఉండే పార్కులు కాని, రోడ్డుమీద ఉన్న డివైడర్స్ కాని, గ్రీనరీ చేయడం జరుగుతుంది. విజయవాడ, విశాఖపట్నంలను మెట్రోప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. క్యాపిటల్ సిటీ నిర్మాణం అందరికి తెలిసిందే, ఆ పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఈ సంవత్సరం ప్లాన్ బడ్జెట్‌లో 3141.13కోట్లు నాన్ ప్లాన్‌లో1587.79 కోట్లు మొత్తం రూ.4728.29 కోట్లు ప్రతిపాదించి ముందుకు వెళ్లడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ ఫర్ పంచాయితీరాజ్..

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు ః రాష్ట్రంలో పంచాయితీరాజ్ శాఖలో 13జిల్లా పరిషత్తులు, 660 మండల పరిషత్తులు 12920 గ్రామ పంచాయితీలు ఉన్న సంగతి తమ ద్వారా సభకు తెలియజేసుకుంటున్నాను. గ్రామ పంచాయితీలకు నిధులు కేటాయించి బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 14వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయితీలకు నేరుగా నిధుల విడుదల చేస్తున్న విషయాన్ని తమద్వారా తెలియజేసుకుంటున్నాను. 2015-16వ ఆర్థిక సంవత్సరంలో రూ.934కోట్లు గ్రామ పంచాయితీలకు నేరుగా విడుదల చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరం 2016-17లో రూ.కో1463.45నేరుగా గ్రామ పంచాయితీలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తమద్వారా సభకు మనవి చేసుకుంటున్నాను. ఉత్తమ గ్రామ పంచాయితీలను ఎంపిక చేసి అవార్డులు ఇచ్చిప్రోత్సహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ ప్రకారంగా 2016-17 బడ్జెట్‌లో రూ.కో12.45కేటాయించడం జరిగిందని తమద్వారా మవి చేస్తున్నాను. గ్రామ పంచాయితీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ప్రజలకు నేరుగా అన్నిరకాల సేవలు అందించేట్లు చూడటం నూరుశాతం మరుగుదొడ్లు నిర్మించుకున్న గ్రామాలను ఉత్తమ గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరుగుతుందని తమద్వారా మనవి చేస్తున్నాను. రాష్ట్ర ఆర్థిక సంఘం గ్రాంట్స్ ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. 2016-17వ ఆర్థిక సంవత్సరానికి రూ.175కోట్లు కేటాయించడం జరిగిందని తమద్వారా మనవి చేసస్తున్నాను. రూ.10కోట్లుతో 2016-17సంవత్సరంలో విద్యుత్ వినియోగ ఛార్జీలకోసం కేటాయింపుచేశాం. గత రెండు సంవత్సరాల్లో రూ.20కోట్లు కేటాయించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డ పంచాయితీలకు సహాయం చేస్తామని అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కాని వాళ్లు గెలిచిన తరువాత వీరు వెళ్లిపోయారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన 1835 గ్రామ పంచాయితీలకు రూ.128కోట్లు విడుదల చేయడం జరిగింది.

**1.30 pm (25)**

అదేవిధంగా 2016-17 సంవత్సరంలో 28 గ్రామ పంచాయతీలకు రూ.196 లక్షలు కేటాయించడం జరిగింది. అలాగే ఇంజనీరింగ్ శాఖలో గ్రామీణ రోడ్ల కోసం అనేక గ్రాంట్లు ఉన్నాయి. మొట్టమొదటిది CRR Grant. ఈ గ్రాంటు కింద గత రెండు సంవత్సరాలలో రూ.71.90 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ 2016-17 ఆర్థిక సంవత్సరంలో 550 కిలోమీటర్ల రోడ్లు వేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి రూ.220 కోట్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా NABARD Roads ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం, వ్యవసాయ మార్కెట్లకు సరకులు సరఫరా చేయడంకోసం మరియు ఆసుపత్రులకు, విద్యా కేంద్రాలకు త్వరగా చేరుకునేందుకు రోడ్లు నిర్మించాలనేది ఈ పథకం తాలూకు ముఖ్య ఉద్దేశం. ఇందులో 2015-16వ సంవత్సరంలో 176 రోడ్లు మరియు 3 వంతెనలు నిర్మిచండం జరిగింది. దీనికి గాను రూ.234 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

అదేవిధంగా ఈ 2016-17 సంవత్సరంలో 94 కిలోమీటర్ల రోడ్డు వేయడానికి రూ.47 కోట్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా మన రాష్ట్రంలో మండల పరిషత్ భవనాలున్నాయి, చాలా శిథిలావస్థలో ఉన్నాయి. అటువంటి మండలాలకు ఈ సంవత్సరం 27 మండల పరిషత్ భవన నిర్మాణాల కోసం 2016-17 సంవత్సరంలో రూ.15 కోట్లు కేటాయించడం జరిగింది. అంతేగాకుండా గత రెండు సంవత్సరాల్లో రూ.542 కోట్ల ఖర్చుతో 1396 కిలోమీటర్ల రోడ్డు PMGSY కింద వేయడం జరిగింది. మరి ఈ ఆర్థిక సంవత్సరం 2016-17లో PMGSY ద్వారా 868 కిలోమీటర్ల రోడ్డు వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి రూ.229.97 కోట్లు కేటాయించడం జరిగింది.

అదేవిధంగా గ్రామీణ రోడ్ల నిర్వహణ అంటే MRR grant కింద గడిచిన రెండు సంవత్సరాలలో రూ.148.77 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో MRR Grant కింద 2016-17 సంవత్సరంలో 325 కిలోమీటర్ల రోడ్డు వేయాలని నిర్ణయం తీసుకున్నాం. దీనికి రూ.42 కోట్లు కేటాయించడం జరిగింది.

అలాగే Rural Development Fund (RDF) గత రెండు సంవత్సరాల్లో ఈ పథకం కింద రూ.145.66 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2016-17 సంవత్సరంలో రూ.73 కోట్లు కేటాయించడం జరిగింది. ఇవాళ మీరు చూస్తే గ్రామీణ నీటి సరఫరా విభాగం చాలా ముఖ్యమైనది. ఇవాళ రాష్ట్రంలో వేసవికాలం వచ్చింది. చాలా గ్రామాల్లో తాగడానికి మంచినీళ్లు కూడా లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. చాలా మండలాలను కరవు మండలాలుగా కూడా డిక్లేర్ చేయడం జరిగింది. ఈ కరవు రోజుల్లో తాగడానికి మంచినీళ్లు ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకుని ఈమధ్యనే గౌరవ

ముఖ్యమంత్రిగారు రూ.160 కోట్లు మంచినీటి సరఫరాకు గాని, బోర్లు రిపేర్లకు గాని మంజూరుచేయడం జరిగింది. అదేవిధంగా ఈ 2016-17 సంవత్సరానికి రూ.50 కోట్లు సాంక్షన్ చేయడం జరిగింది.

ఇవి కాకుండా మనకు ఉపాధి హామీ పథకం ఉంది. ఈ సంవత్సరం ఉపాధి హామీ పథకంలో కార్యక్రమాలు చేయడం కోసం బడ్జెట్‌లో సుమారు రూ.6,000 కోట్లు వరకు చేయవచ్చుననే అంచనాతో మేము బడ్జెట్‌లో పద్దులు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ఉపాధి హామీ పథకం ద్వారా గత ప్రభుత్వంలో కేవలం మట్టి తీయడం కోసం, కూలీలకు డబ్బులు ఇవ్వడం కోసమే ఉపయోగించేవారు. కానీ మనం వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంలో convergency తీసుకొచ్చి, ఉపాధి హామీ పథకం ద్వారా స్థిరమైన ఆస్తులు క్రియేట్ చేయడం కోసం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇవాళ మీరు చూస్తే ఉపాధి హామీ పథకం ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నాము. 'పంట సంజీవని' పేరుతో Farm Ponds, సుమారు 10 లక్షలు నిర్మించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీని ద్వారా భూగర్భ జలాలు పెంచడం ప్రధాన లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా చెక్ డ్యామ్స్ నిర్మాణం, చెక్ డ్యామ్స్ రిపేర్లు చేస్తున్నాము, చెరువులు తవ్వుతున్నాము, స్మశానాలను కూడా బాగుచేయాలనే కార్యక్రమం తీసుకున్నాము. అంతేకాకుండా ఈ ఉపాధి హామీ పథకం ద్వారా ఏదైతే Material Component ఉందో దాని ద్వారా పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణం చేయాలని కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అంతేకాకుండా నేను సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. ఇవాళ కొత్తగా ' వాడవాడలా చంద్రన్న బాట' అని ఒక కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం చాలా ముఖ్యమైనది. కేవలం ఉపాధి హామీ పథకం కింద చెరువులు తవ్వడానికో, మట్టి తీయడానికో కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో internal roads, CC Roads వేయడం కోసం మేము ఉపయోగిస్తున్నాము. ఇప్పటికే 3,600 కిలోమీటర్లు ఈ సంవత్సరం గ్రామాల్లో CC Roads వేయడం జరిగింది. ఇది ఒక్క సంవత్సరం స్కీమ్ కాదు అధ్యక్షా. రాబోయే 3 సంవత్సరాలకు తీసుకోవడం జరిగింది. ప్రతీ సంవత్సరం 4,000 కిలోమీటర్లు చొప్పున తీసుకుంటే రాబోయే 3 సంవత్సరాల్లో 12,000 కిలోమీటర్లు CC Roads వేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనికి నిధుల కోసం ఇవాళ 14వ ఆర్థిక సంఘం ఉంది. ఈ 14వ ఆర్థిక సంఘం నుంచి నేరుగా పంచాయతీలకు డబ్బులు వస్తున్నాయి. ఆ పంచాయతీ సర్పంచ్‌లు గాని, అక్కడున్న వారు గాని, కమిటీ గాని వారు 50 శాతం నిధులు ఇస్తే, మిగిలిన 50 శాతం కూడా NAREGA నుంచి Labour Component కాకుండా Material Component నుండి 50 శాతం తీసుకొని CC Roads వేయడం చేస్తున్నాము. ఇది ఒక మంచి కార్యక్రమం. దీనిని అందరూ కూడా ఆమోదించి

మీ గ్రామాల్లో CC Roads వేసుకుంటే గ్రామాలన్నీ కూడా శుభ్రంగా ఉంటాయి. అందుచేత ఈ కార్యక్రమాన్ని అందరూ కూడా ప్రోత్సహించాల్సిన అవసరం కూడా ఉంది.

అదేవిధంగా ఇవాళ NAREGA ద్వారా చెరువులు తవ్వుతున్నాము. ఇవాళ అందర్నీ కోరేదేమంటే, ఇవాళ కరవు ఉంది. ఈ కరవు టైంలో మీరందరూ కూడా చెరువులు తవ్వే కార్యక్రమంలో పాల్గొని భూగర్భ జలాలు పెంచుకుంటే రాబోయే రోజుల్లో కరవు లేని రాష్ట్రంగా మనమందరం కూడా చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి దీనిని అందరూ కూడా ఉపయోగించుకోవలసిన అవసరముందని చెప్పి మనవి చేస్తూ, రాబోయే వేసవి కాలంలో ప్రజలకు మంచినీటికి ఇబ్బంది లేకుండా చేయడం కోసం సరైన కార్యక్రమాలు తీసుకొని, ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు తాగునీరుకి ఇబ్బంది లేకుండా చేయడం కోసం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పి తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా, ఇవాళ ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ బడ్జెట్‌ను తయారుచేయడం జరిగింది. కావున అధ్యక్షుల వారు, సభ్యులు పంచాయతీరాజ్ డిమాండ్ నెం.31 కింద రూ.5,753 కోట్లు, 89 లక్షల 56 వేలను ఆమోదించవలసిందిగా తమరిద్వారా గౌరవ సభ్యులందర్నీ కోరుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్: అదేగాకుండా, మినిస్టరుగారూ, ఈ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో టాయిలెట్స్ నిర్మాణానికి విస్తృతంగా ఉపయోగపడుతుంది, అలాగే స్మశాన వాటికల renovation కి కూడా ఉపయోగపడుతుంది.

Now, I request the Minister for Home….

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒక సూచన చెబుతానని, మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప (పెద్దాపురం): అధ్యక్షా, పోలీసు శాఖ, పౌరుల యొక్క ప్రాణ, ఆస్తుల రక్షణ ప్రథమ కర్తవ్యం. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఏ దేశం గాని, రాష్ట్రం గాని శాంతిభద్రతలు లేకుండా అభివృద్ధి చెందటం అసాధ్యం. అందుకే తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టింది. ఈ బడ్జెట్‌లో కేవలం పోలీసు ఉద్యోగాలు, జీత భత్యాలే కాకుండా పనిచేసే ఆఫీసులు, పోలీసు స్టేషన్లు, నివాస గృహాలు, వాహనాలు, ఆయుధ సామగ్రి ఇవన్నీ అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ కూడా పెంచడం జరిగింది. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు, మానవులు సృష్టించే విపత్తులకు స్పందించి, వాటిని నివారించేందుకు వీలుగా పౌర రక్షణ వ్యవస్థ, అగ్నిమాపక విపత్తు నిర్వహణ శాఖను

పటిష్టపరచేందుకు నిధులు కేటాయించడం జరుగుతుంది. అగ్నిమాపక కొత్త వాహనాలు, యంత్ర సామగ్రి, భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించడం జరుగుతుంది. రాష్ట్రంలో నిఘా శాఖ, అలాగే గ్రేహౌండ్స్ పటిష్టపడుతుంది. తీవ్రవాదుల నుండి శాంతిభద్రతలకు భంగం కలుగకుండా అన్ని చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుంది. ఆక్టోపస్‌ను పటిష్టపరిచి తీవ్రవాదుల నుంచి ఈ రాష్ట్రాన్ని పూర్తిగా సురక్షితంగా ఉంచే విధంగా అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుంది. అలాగే ప్రత్యేక రక్షణ కోసం ప్రభుత్వం ముఖ్యమైన సంస్థలకు రక్షణ కల్పిస్తూ ఉంది. అలాగే జైళ్ల శాఖను సంస్కరించి అనేక మార్పులు తీసుకొచ్చి, ఖైదీలను సత్ప్రవర్తనలోకి తీసుకురావడానికి అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సైనిక వెల్ఫేర్ శాఖకు తగిన నిధులిచ్చి ఈసారి జిల్లా సైనిక సంక్షేమ భవన నిర్మాణం కోసం కృషి చేస్తోంది. ఈ బడ్జెట్‌లో రూ.4,785 కోట్లు 40 లక్షల 87,000 లు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆర్థిక శాఖామంత్రిగారికి అభినందనలు తెలియజేసుకుంటూ, స్త్రీలకు రక్షణ కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. అందుకు గాను టెక్నాలజీని కూడా ఉపయోగించుకోవడం జరుగుతుందని మీకు తెలియజేస్తున్నాను. అలాగే భూకబ్జాలను కంట్రోల్ చేయడంలో గాని, ఎర్రచందనం దొంగరవాణాను కంట్రోల్ చేయడంలో గాని, ఫ్యాక్షన్‌ను కంట్రోల్ చేయడంలో గాని, యాక్సిడెంట్లను కంట్రోల్ చేయడంలో గాని అన్ని విషయాలలో కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రాన్ని శాంతియుత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు కూడా తీసుకుంటున్నారని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః శ్రీధర్‌రెడ్డి గారు.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్)ః అధ్యక్షా, ధన్యవాదాలు. చాలా సంతోషం. అటక్ నుంచి కటక్ వరకు, కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు విస్తరించిన ఈ సువిశాల భారత పవిత్ర పుణ్య భూమిలో మనమందరం కూడా స్వేచ్ఛగా, సంతోషంగా మన కుటుంబాలతో జీవనం సాగిస్తున్నామంటే దానికి ఇద్దరే కారణం.

**1.40pm (26)**

మనమందరం కూడా స్వేచ్ఛగా, సంతోషంగా మన కుటుంబాలతో జీవనం సాగిస్తున్నామంటే, ఇద్దరు కారణం అధ్యక్షా. ఒకరు దేశ సరిహద్దుల్లో విదేశీ శక్తుల బారి నుండి కాపాడే సైనికులు. రెండవది, ఈ దేశంలో అంతర్గతంగా సంఘ విద్రోహశక్తుల బారి నుండి నిరంతరం మనల్ని కాపాడుతూ, దినం దినం, క్షణం క్షణం, నా కణం కణం ఈ దేశమాతకే, ఈ ప్రజలకే అర్పణమంటూ పోరాటం చేస్తున్నటువంటి పోలీసులు. ఆ పోరాటంలో అమరులైనటువంటి పోలీసు అమర వీరులకి జోహార్లు పలుకుతూ, ఐదే ఐదు నిమిషాలు, తొమ్మిదే తొమ్మిది సూచనలు...(మైకు కట్ చేయబడింది)

MR. SPEAKER: No, no, no speeches. Only clarification.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి : క్లారిఫికేషన్ ఇస్తాను అధ్యక్షా. పోలీసు శాఖ చాలా ఒత్తిడిలో ఉంటుంది. వారానికొకసారి పోలీసులకు సెలవివ్వాలని Research & Development, Bureau of Police సిఫారసు చేసింది. దయచేసి దానిని అమలు చేయమని కోరుతున్నాను. అదేవిధంగా రెండవది... Traveling Allowance చాలా తక్కువగా ఉంది. మీరు ఇచ్చిన బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవు. కాబట్టి, Traveling Allowance బడ్జెట్‌ను పెంచమనీ, మూడవది... పోలీస్ స్టేషన్‌లో RTI Act వచ్చిన తరువాత, గ్రామాల్లో ఉండే పోలీసు స్టేషన్లకు రూ.4000లు ఇస్తున్నాం. నగరాల్లో ఉండే పోలీసు స్టేషన్లకు రూ.6000లు ఇస్తున్నాం. ఇది సరిపోవడంలేదు. కాబట్టి దయచేసి పెంచండి. స్టేషన్ ఇంచార్జ్‌లకు అలవెన్సులు పెంచండి. అదేవిధంగా జిరాక్స్ మిషన్స్‌ను తీసివ్వండి. నాలుగవది... Conveyance Allowance. పోలీసులకి సైకిల్ అలవెన్స్ రూ.300లు ఇస్తున్నాం. దయచేసి, మోటర్ వెహికల్ అలవెన్స్ ఇవ్వాలని కోరుకుంటూన్నాను. అధ్యక్షా, ఇంకా రెండే రెండు విషయాలు... ట్రాఫిక్ పోలీసులకి తెలంగాణ వాళ్ళు ఇచ్చినట్లు Pollution Allowance ఇవ్వాలనీ కోరుతున్నాను. చివరికి హోమ్‌గార్డుల విషయానికొస్తే హోమ్ శాఖ.... 6 వ కాలమ్‌లో అరపేజీ కేటాయించాం. హోమ్‌గార్డులు చాలా సేవలు చేస్తున్నారు. కానీ ఆ హోమ్ గార్డులకి జీవో నెం.6 ప్రకారం రోజుకు రూ.300లు ఇస్తున్నాం. దయచేసి ముఖ్యమంత్రి గారినీ, గౌరవ మంత్రిగారినీ నేను కోరుకునేదేమంటే, అంత పెద్ద డ్యూటీ చేస్తున్న హోమ్‌గార్డులకి రోజుకు రూ.500లు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలనీ...

మిస్టర్ స్పీకర్ : ఓ.కే.

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి : అదేవిధంగా, ఆఖరి మాట... హైదరాబాద్‌లో 3000 మంది హోమ్‌గార్డులు సీమాంధ్ర వాసులున్నారు. రాష్ట్రం రెండుగా అయ్యింది కాబట్టి, ఆ 3000 మంది హోమ్‌గార్డుల్ని ఆయా ప్రాంతాలకి పంపించాలని మీ ద్వారా కోరుకుంటూ, ఈ Traffic Allowance, Pollution Allowance, Conveyance Allowance, Stationery Allowance విషయంలో సానుకూలంగా చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ హోమ్ శాఖ మంత్రి గారిని వినయపూర్వకముగా కోరుతున్నాను.

MR. SPEAKER : Yes, Minister for Minority Welfare, Information and Public Relations.

(ఆ సందర్భంలో తమకు మైకు కావాలని శ్రీ రాచమల్లు శివప్రసాద రెడ్డి, వైఎస్సార్‌సీపీ సభ్యుడు గౌరవ సభాపతిని కోరగా, మైనార్టీ వెల్ఫేర్ మినిస్టర్ గారికి మైకు ఇవ్వగా 'సార్, నాకు మైకు ఇవ్వకపోయినా ఫరవాలేదు, నాకు సమాధానం చెప్పమనండి' అంటూ మైకు లేకుండా తమ స్థానం నుండే గౌరవ సభాపతితో మాట్లాడసాగారు)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఈ ప్రభుత్వం, ఈ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి పట్ల, సంక్షేమం పట్ల ఎంతో చిత్తశుద్ధితో, అంకితభావంతో వ్యవహరిస్తుంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, రూ.701,40,00,000 లు ప్లాన్‌లో పెట్టాము. రు.9,16,24000 నాన్‌ప్లాన్‌లో పెట్టాము. అంటే, మొట్టమొదటి సారిగా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం 710 కోట్ల 56 లక్షల 84 వేల రూపాయల బడ్జెట్ కేటాయించిందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. అధ్యక్షా, ఒకసారి గమనిస్తే, తెలంగాణలో 14.4 % ముస్లిం పాపులేషన్ ఉంటే, అక్కడ రూ.1204 కోట్లు పెట్టారు. ప్రక్కనున్న కర్నాటకలో 15.69 % ముస్లిం పాపులేషన్ ఉంటే, అక్కడ రూ.1000 కోట్లు మాత్రమే కేటాయించారు. తమిళనాడులో 12.15 % ముస్లిం పాపులేషన్ ఉంటే, అక్కడ రూ.115 కోట్ల 8 లక్షలు మాత్రమే పెట్టారు. కేరళలో 46.98% ముస్లిం పాపులేషన్ ఉంటే, అక్కడ రూ. 102 కోట్ల 1 లక్ష మాత్రమే పెట్టారు. అంటే చుట్టు ప్రక్కల ఉండే రాష్ట్రాలన్నింటికింటే కూడా అత్యధికంగా గత సంవత్సరం కంటే కూడా 85 శాతం అధికంగా, 710 కోట్ల 56 లక్షల 84 వేల రూపాయల బడ్జెట్ కేటాయించిందంటే, ఈ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల పట్ల ఈ ప్రభుత్వానికి ఎంత అభిమానముందో, ఎంత గౌరవముందో ఒక్కసారి ఆలోచన చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉండే మైనార్టీ ప్రాపర్టీలను పరిరక్షించాలి అని ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క కోరిక.

ఈ రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ వక్ఫ్ సంస్థలు, మసీదులు, ఈద్గాలు, గ్రేవ్‌యార్డ్స్...అదే విధంగా అన్ని సంస్థలూ కలిపితే 3500 notified institutions ఉన్నాయి. మేము గౌరవ ముఖ్యమంత్రిగారి సూచన మేరకు సెకండ్ సర్వే జరిపాము. ఆ సెకండ్ సర్వేలో non-notified సంస్థలు 10,769 ఉన్నాయి. వీటన్నింటిలో కూడా వక్ఫ్ ప్రాపర్టీలు 67,570 ఎకరాలున్నాయి. గత ప్రభుత్వాల నిర్వాకం వల్లన, వాళ్లు సరిగ్గా పట్టించుకోకపోవడం వల్ల ఈ భూములన్నీ అన్యాక్రాంతమైపోయాయి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, ఈ ముస్లిం మైనార్టీ ప్రాపర్టీస్ అన్నీ కూడా వ్యవస్థకు సంబంధించిన ప్రాపర్టీలు తప్ప వ్యక్తులవి కాదు, అల్లాకు సంబంధించినవి కాబట్టి, వీటన్నింటినీ పరిరక్షించాలని ఒక ముఖ్యమైన ఆలోచనతో 13.10.2014 లో జీవో నెం.18 ఇచ్చాము. దీని ప్రకారం కలెక్టరుగారిని అధ్యక్షునిగా చేస్తూ, ఎస్పీ గారిని మెంబర్‌గా పెడుతూ, కన్వీనర్‌గా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసరుని పెడుతూ, ఈ రాష్ట్రంలో ఉండే ఒక్క ఎకరా కూడా అన్యాయంగా ఆక్రమితం కాకూడదు, ఇది వ్యవస్థకు సంబంధించినది అని చెప్పి, ప్రతీ నెలా ఒక రిపోర్టును పంపివ్వమని చెప్పాము. ఆ భూములను వెనక్కి తీసుకొని ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం వాడాలి. అక్కడ shopping complex పెట్టడం గానీ, అక్కడ డెవలప్ చేయడం గానీ, అదే విధంగా shopping mallsగానీ, రెంటల్ లీజుల ద్వారా గానీ వచ్చే

ఆదాయన్ని ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం వాడాలని ఒక బృహత్తరమైన పథకాన్ని ఆలోచన చేశాం. సభ్యులందరూ కూడా దానికి సహకరించాలి.

అంతేకాకుండా, ఈ ముస్లిం మైనార్టీలలో పేదలు ఎక్కువగా ఉన్నారు కాబట్టి వాళ్ళ చదువుకి ఎక్కువ అవకాశం కలిగించాలన్న ఉద్దేశంతో, ఈ రాష్ట్రంలో ప్రీ మెట్రిక్ గానీ, పోస్ట్ మెట్రిక్ గానీ అదేవిధంగా R.T.F. గానీ, M.T.F. గానీ, High School విద్యార్థులకుగానీ, కళాశాల విద్యార్థులకు గానీ... ఎవ్వరికీ కూడా ఇబ్బంది కలుగకుండా, saturation point లో scholarships ఇస్తున్నాం. 2014-15 సంవత్సరానికి complete చేశాము. 2015-16 సంవత్సరానికి కూడా complete చేయబోతున్నాము. అంతేగాకుండా, హాస్టల్స్ గానీ, రెసిడెన్షియల్ స్కూల్స్ గానీ, ఉర్దూ పాఠశాలలు గానీ... డెవలప్ చేయాలనే ఆలోచనతో ఎప్పుడూ లేని విధంగా 24 కోట్ల రూపాయలు ఆ బిల్డింగ్స్ కోసం కేటాయించాం. గత ప్రభుత్వాలు ఈ ముస్లిం మైనార్టీల సంక్షేమం గురించి పట్టించుకోలేదు. గతంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే, 'రోషిణి, తత్కాల్, దుకాణ్-మకాన్' వంటి పథకాలు ఉండేవి. తరువాత వాళ్లు రద్దు చేశారు. కనీసం సున్నం కొట్టుకునేందుకు ఒక పైసా గానీ, బొట్టు గానీ, తూటు బొట్టు కూడా ఇచ్చిన పాపాన పోలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 'దుకాణ్ -మకాన్, రోషిణి, తత్కాల్, ఆదరణ, Bank Loan Schemes, Law Graduates, Training employment, దుల్హన్, మక్కా, జెరూసలేం పోయేందుకు దాదాపు గత సంవత్సరం రికార్డు స్థాయిలో 34098 మందికి 106 కోట్ల 7 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాం. ఈ కార్యక్రమాలన్నీ ముందు ముందు కొనసాగుతాయి.

అధ్యక్షా, అదేవిధంగా M.S.D.P. కింద 64 కోట్ల 14 లక్షల 54 వేలు వచ్చింది. దీనిలో మొదటి దశలో 33 కోట్ల 76 లక్షల రూపాయలు రిలీజ్ చేశాం. ఆయా ప్రాంతాల్లో హాస్టల్స్, బిల్డింగ్స్, ఫర్నిచర్, జూనియర్ కాలేజీలు, ఐటిఐలు, పిఎస్‌యులు, స్కిల్ డెవలప్‌మెంట్, పిల్లలకు బైసైకిల్స్... అటువంటి కార్యక్రమాలు చేపట్టి, కనీవినీ ఎరుగని రీతిలో చేశాం. అన్నింటికంటే, అతి ముఖ్యమైనది 4% reservation అనేది సుప్రీమ్ కోర్టులో ఉంది. గతంలో వీళ్ళు చేసిన పొరపాటు వల్ల, సరిగ్గా సర్వే చేసి పంపించకపోవడం వల్ల అది కోర్టు వరకూ వచ్చింది. ఎటువంటి పరిస్థితుల్లో, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి సూచన మేరకు అత్యంత నిపుణులైన న్యాయశాస్త్ర కోవిదులను పెట్టాము. ప్యానెల్ పెట్టాము. ముస్లిం పర్సనల్ లా బోర్డు నుండి కూడా ముఖ్యమైన వాళ్ళను తీసుకున్నాము. పి.పి.రావు గారు ఒక మంచి అధ్యక్షుడినే కాకుండా, జస్టిస్ సాంబయ్య గారి కొడుకును కూడా ప్యానెల్‌లోకి తీసుకొని ఎటువంటి పరిస్థితుల్లో కూడా 4% reservation ను కాపాడాలి అని ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తోంది.

అంతేకాకుండా, ఉర్దూ యూనివర్శిటీ... ఇది చాలా మంచి achievement. కర్నూలు లో 150 ఎకరాల స్థలంలో, న్యూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమమైన ఉర్దూ యూనివర్శిటీ. హజ్ హౌస్. ముఖ్యంగా ముస్లిం మైనార్టీలు హజ్ యాత్రకు పోవాలి, మక్కా దర్శించుకోవాలి అన్న ఆలోచనతో గత సంవత్సరమూ, ఈ సంవత్సరమూ పంపిస్తూ ఉన్నాము. ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో 2059 మందిని విడిపోయిన న్యూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి పంపిస్తున్నాము. ఈ హజ్ హౌస్‌ను రాయలసీమ ప్రాంత ప్రజలకు ఉపయోగపడాలని కడపలోనూ, మేజర్‌గా విజయవాడలో కూడా హజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా ముస్లిం మైనార్టీలపైన అభిమానంతో రంజాన్ పండుగనూ, క్రిస్టియన్ మైనార్టీ సోదరులపైన అభిమానంతో క్రిస్ట్‌మస్ పండుగనూ రాష్ట్ర పండుగలుగా నిర్వహిస్తున్నాం. మసీదలు మరియు చర్చిల రిపేర్లకి, transportation, water, మరియు మసీదులకు సున్నం కొట్టుకునేందుకు ప్రతీ సంవత్సరం 2.5 కోట్ల రూపాయలు ఇస్తున్నాం.

**1.50 PM (27)**

అన్నింటికంటే గుర్తుపెట్టుకోవాల్సింది ముస్లిం మైనారిటీల్లో పేదవారుంటారు. పండగ రోజు ఇబ్బంది పడతారు. బంధువులు వచ్చి ఉంటారు. పండగ రోజు కడుపు నిండా తినాలనే ఆలోచన చేత 'చంద్రన్న రంజాన్ తోఫా' అనే పథకం ద్వారా రాష్ట్రంలో ఉండే 11 లక్షల మంది ముస్లిం కుటుంబాలకు రూ.31 కోట్లు కేటాయించిన ఘనత యావత్ భారతదేశంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. అంతేకాకుండా 'చంద్రన్న సంక్రాంతి' ని కూడా వారికి applicable చేస్తున్నాం. అంటే ఈ రాష్ట్రంలో ఉండే మైనారిటీ కుటుంబాలు రెండుసార్లు పండగ జరుపుకుంటారు. రెండుసార్లు కూడా తోఫా ఇస్తున్నామని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను.

అంతేకాకుండా క్రిస్టియన్ భవన్‌కు గుంటూరులో రూ.10 కోట్లు కేటాయించాం. దానికి కూడా foundation stone వేశాం. అన్నింటికంటే అతి ముఖ్యమైంది Imams and Mouzzans ఉన్నారు. వారు పేదవారు. వారి జీవనం చాలా కష్టంగా ఉంది. అటువంటి పరిస్థితులలో ఈ రాష్ట్రంలో ఉండే ఇమామ్‌లకు రూ.5,000 మౌజన్స్‌కు రూ.3,000 లు చొప్పున మొత్తం రూ.4 కోట్లు మంజూరు చేశాం. ఈ వారంలోపల ఇవ్వబోతున్నాం. ఈ రాష్ట్రంలో చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో ఎక్కడా ఇన్ని కార్యక్రమాలు చేయలేదు. ముస్లీం మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వం ఎల్లప్పుడు చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. రాష్ట్రంలో ఉన్న ముస్లి మైనారిటీ సోదరులకు ఈ బడ్జెట్ పెట్టిన తరువాత చాలామంది ఫోన్లు చేశారు. చాలా మంచి పని చేస్తున్నారు. 'చంద్రన్న రంజాన్ తోఫా', Eid Roshni, MNG program చాలా మంచి పథకాలు పెట్టారంటున్నారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

చివరగా ఈ రాష్ట ప్రభుత్వం అన్ని వేళల ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పోరాడుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

అదేవిధంగా Information Technology గురించి చెప్పదలచుకున్నాను. ఏ వ్యవస్థ అయినా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, పారిశ్రామికంగా అన్ని రంగాలలో అనుకున్నంత అభివృద్ధి సాధించాలంటే Information Technology అవసరం. మనందరికి తెలుసు గతంలో Information Technology మీద గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేసిన కృషి ఈ ప్రపంచంలో ప్రతి ఒక్కరికీ తెలుసు. మరీ ముఖ్యంగా సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఎవరిని అడిగినా కూడా ప్రపంచ చరిత్ర పటంలో హైదరాబాదుకు ప్రత్యేకమైన స్థానం కల్పించింది ఎవరూ అంటే ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు గారి పేరు చెబుతారు.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

Information Technology అభివృద్ధి చెందడానికి కారణం చంద్రబాబు నాయుడు గారు అధ్యక్షా. ఈ రాష్ట్రంలో Information Technology అభివృద్ధి చేయాలనే ఆలోచనతో అనేక రకాల కార్యక్రమాలు చేపట్టాం. వాటిలో అతి ముఖ్యమైనది, మన ముఖ్యమంత్రి గారి ఆలోచన ఒకటి ఉంది. 2020 సంవత్సరానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో మూడు రాష్ట్రాలలో ఒకటిగా ఉండాలని 2029 వ సంవత్సరానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలో మొదటిస్థానంలో ఉండాలని 2050 వ సంవత్సరానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచంలో మొదటిస్థానంలో ఉండాలని ఆలోచించి ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది. అందులో భాగంగానే మూడు పాలసీలు ప్రవేశపెట్టాం. IT Policy, Electronic Policy and Start-up Policy పెట్టాం. ఇందులో ముఖ్యంగా మా ఆలోచన ఒకటి ఉంది. ఈ రాష్ట్రంలో ప్రతి ఒక్కరినీ E-Literate గా తయారుచేయాలని, ప్రతి ఒక్కరి ఇంట్లో ఒక Entrepreneur తయారుచేయాలని, Electronic and IT రంగాలలో ఐదు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

ఈ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా Fiber Grid అనే కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ రాష్ట్రంలోని ప్రతి ఒక్క గ్రామానికి ఇంటింటికి 20 MBPS (megabytes per second) కనెక్షన్ ఇవ్వాలని, సాంకేతిక విప్లవాన్ని తీసుకొని రావాలని, అన్ని దేశాలకంటే మన దేశం ముందుకు వెళ్ళాలని ఎన్నడూ లేనివిధంగా రూ.333 కోట్లు వెచ్చించి దాదాపు 22500 KM తీసుకొస్తున్నాం. ఇది గొప్ప ప్రయోగం. ఇలాంటిది దేశవిదేశాలలో కూడా లేదు.

అలాగే ఈ–ప్రగతి అనేది ఒక గొప్ప ప్రాజెక్ట్. It is a first of its kind in the country. దీనిని ప్రపంచంలో 186 దేశాలలో 10 దేశాలు మాత్రమే అమలుచేస్తున్నాయి. మన రాష్ట్రంలో అమలు చేయబోతున్నాం. దక్షిణ ఆసియా దేశాలలో నెంబర్ వన్ అవుతున్నాం. ఇలాంటి ప్రాజెక్ట్స్ వేరే రాష్ట్రాలలో లేవు. మొన్న Satya Nadella CEO-Microsoft, John Thomas Chambers, Executive Chairman, Cisco ముఖ్యమంత్రి గారిని ప్రశంసించడం జరిగింది.

గౌరవ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి గారు ఏ కంపెనీలు వచ్చాయని అడిగారు. వారు సరిగా గమనిస్తున్నారో లేదో, విభజనకు ముందు 132 కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. రూ.1,629 కోట్ల టర్నోవర్ ఉంది, ఎంప్లాయ్‌మెంట్ 20,594 ఉంది. తరువాత post bifurcation లో 210 కంపెనీలు ఉన్నాయి, అదనంగా 78 కంపెనీలు వచ్చాయి. రూ.2,450 కోట్ల టర్నోవర్ చేశాం. ఎంప్లాయ్‌మెంట్ 27,800 ఇచ్చాం. ఇవన్నీ రికార్డ్స్ ఉన్నాయి, డేటా కూడా పంపిస్తాం.

అత్యంత ప్రతిష్టాత్మకంగా CII Partnership Summit జరిగింది. ఇందులో 112 ప్రపోజల్స్ వచ్చాయి. వాటిలో మరీ ముఖ్యంగా మనం గుర్తు పెట్టుకోవల్సింది 63 ఎంఓయూలు వచ్చాయి. రూ.3,129 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 49,205 మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.

మేము అమెరికాకు వెళ్ళినపుడు 34 ఎల్.ఓ.ఐ. లు వచ్చాయి. రూ.1,105 కోట్లు పెట్టుబడులు వచ్చాయి, 7,850 మందికి ఉద్యోగాలు వస్తాయి. అంటే రూ.4,434 కోట్ల పెట్టుబడులు మరియు 57,055 మందికి ఉద్యోగాలు post bifurcation లో వచ్చాయి. పెద్ద కంపెనీలు రాలేదని సభ్యులు చెప్పారు. Tech Mahendra Rs.500 crores, Vipro Rs.350 crores π (Pi) Data Centers Rs. 625 crores, Sameer Rs.85 crores, Nielit Rs.45 crores పెట్టుబడులు పెడుతున్నారు.

అంతేకాకుండా Electronic manufacturing లో Pendurthy, Erpedu, Ragamayuri, Sri City & in Tirupati SVEMC. ఇందులో Ragamayuri, Sri City got final approvals. అంతేకాకుండా ఎలక్ట్రానిక్ రంగంలో కూడా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతోంది. Celkon, Lava, Carbon, Micromax, Foxconn Rs.4,500 crores పెట్టుబడులు పెట్టి 6,000 వరకు ఉద్యోగాలు ఇస్తామన్నారు.

అంతేకాకుండా Incubation Centers Visakhapatnam, Kakinada, Tirupati start-ups 140, అంతర్జాతీయ సంస్థలు IC - University of Texas Austin, Incubation Center ఒకటి, అలాగే Fab Lab, Vizag ఒకటి, అలాగే Z.Tee (ZTE) Chinese Company, women incubation center first in the Country in Padmavati University లో పెడుతున్నాం. Centre for Excellence in Cyber Security in Tirupati, Centre for Excellence with Oracle Intel, Microsoft, Cisco & HP, Vizag లో

పెడుతున్నాం. ఇక్కడ Talent pool బ్రహ్మాండంగా ఉంది, facilities కూడా బ్రహ్మాండంగా ఇస్తున్నాం. We are number one in E-Transactions in India. ఈ-ప్రగతి పెట్టడం వల్ల ఆంధ్రప్రదేశ్ కొంత కాలంలో అగ్రరాజ్యంగా నెంబర్ వన్ కాబోతుంది. ఎలక్ట్రానిక్ రంగంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషిని ఏకగ్రీవంగా భారతదేశం మొత్తం అభినందిస్తోంది, except ఈ ప్రతిపక్ష నాయకులు తప్ప. థాంక్యూ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులందరికీ, మీడియా మిత్రులకు Working Lunch ఏర్పాటుచేయడమైనది. దయచేసి భోజనం చేయాల్సిందిగా కోరుతున్నాను. Now, Jaganmohan Reddy garu.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, క్లారిఫికేషన్లలో భాగంగా మంత్రి గారికి వారు తెలుసుకోవల్సిన విషయాలు చెబుతున్నాను. IT Exports లో చంద్రబాబు నాయుడు గారి హయాంలో 2003-04లో ఆంధ్రప్రదేశ్ 5వ స్థానంలో ఉండేది. అదే వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో 2009-10లో ఆంధ్రప్రదేశ్ 3వ స్థానానికి చేరింది.అదేరకంగా Andhra Pradesh share in India చంద్రబాబు నాయుడు గారి హయాంలో 2003-04లో 8.66 శాతం అయితే అదే వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాం 2009-10 ఎండ్ అయ్యే నాటికి 14.93 శాతం ఉంది. అలాగే IT Companies చంద్రబాబు నాయుడు గారి హయాం 2003-04లో ఎండ్ అయ్యేసరికి 909 కంపెనీలు అయితే అదే వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాం 2009-10 ఎండ్ అయ్యే నాటికి 1584 కంపెనీలు. Number of IT employees చంద్రబాబు నాయుడు గారి హయాం 2003-04లో ఎండ్ అయ్యేసరికి 85,945 మంది అయితే అదే వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాం 2009-10 ఎండ్ అయ్యేసరికి 2,64,375 మంది ఉద్యోగులు ఉన్నారు.

అదేరకంగా ఐటీ రంగంలో ఇన్వెస్ట్‌మెంట్ ఎంత అని చూస్తే, చంద్రబాబునాయుడు గారి హయాం 2003-04లో ఎండ్ అయ్యేసరికి రూ.3,533 కోట్లు అయితే అదే వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాం 2009-10 ఎండ్ అయ్యేసరికి రూ.13,250 కోట్లు ఉంది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి IT exports చంద్రబాబు నాయుడు గారి హయాం 2003-04లో ఎండ్ అయ్యేసరికి రూ.5,025 కోట్లు అయితే అదే వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాం 2009-10 ఎండ్ అయ్యే నాటికి రూ.33,482 కోట్లు ఉంది.

ఇంత దారుణంగా ఫిగర్స్ ఉంటే, ఈయనేమో (సభా నాయకుడిని ఉద్దేశించి) ఐటీనంతా నేనే కనిపెట్టానని, సెల్‌ఫోన్స్ నేనే తెచ్చానని రకరకాలుగా చెబుతుంటారు.

**02.00PM. (28)**

అదేరకంగా మంత్రిగారు మైనారిటీస్‌కి సంబంధించి బడ్జెట్ ప్రవేశపెడుతూ చెప్పారు. ఇక్కడ మైనారిటీలకు సంబంధించి గత సంవత్సరమే 2015-16కి సంబంధించి బడ్జెట్లో మైనారిటీల కోసం రూ.370కోట్లు కేటాయింపులు చేశారు. 2015-16 ఎంత ఖర్చుపెట్టారు అని రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో సభకు ఇచ్చింది రూ.209.93కోట్లు అంటే బడ్జెట్లో కేటాయింపులు చేసింది రూ.370కోట్లు. మీరు ఖర్చు చేసింది కేవలం రూ.209కోట్లు అంటే రూ.160కోట్లు మీరు బడ్జెట్లో కేటాయింపులు చేసిన దానికన్నా 2015-16లో తక్కువ ఖర్చు చేశారు.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అటువంటప్పుడు ఏరకంగా 2016-17కి సంబంధించి మేము రూ.701కోట్లు కేటాయింపులు చేశామని చెప్పుకోవడంలో అర్థం ఏమి ఉంది? మీరు కేటాయింపులు చేసేది ఒకటి. చివరికి ఖర్చు చేసేది వేరే విధంగా ఉన్నప్పుడు ఎంత కేటాయింపులు చేస్తే ఏమి లాభం?

మిస్టర్ స్పీకర్ః ఓ.కె. యెస్ మినిస్టర్ గారూ..

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః సార్ , ఒకటి గమనించాలి. ఆరోజు వీళ్ల నాయనగారు కంప్యూటర్లు కూడు పెడతాయా అని అపహాస్యం చేశారు. ఎగతాళి చేశారు. మీకు తెలుసు హైదరాబాదులో సైబరాబాదు కానీ, హైటెక్ సిటీ కానీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి కాని ఈ ఆంధ్రప్రదేశ్‌లో నాంది పలికింది, శ్రీకారం చుట్టింది ఎవరన్నది జగన్మోహన్‌రెడ్డి కుటుంబంలో ఎవరిని అడిగినా చెబుతారు. ఎవరిని అడిగినా కూడా దానిని కాదనలేరు. ఆటైమ్‌లో డెవలప్‌మెంట్. వీళ్లకి ఏదన్నా ఫ్యాక్షన్ గురించి, కొడవళ్ల గురించి, గొడ్డళ్ల గురించి, బాంబులు గురించి తెలుసు కానీ కంప్యూటర్లు, ట్యాబ్స్ లేకపోతే మొబైల్స్ గురించి ఏమి తెలుస్తాయి?

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

ఒక ఉదాహరణ చూడండి. ఇంత గొప్పగా చెబుతున్నాడు. 2004-05 సంవత్సరంలో వీళ్ల నాయన ఐ.టి.డిపార్ట్‌మెంట్‌కు కేటాయించింది రూ.82.5కోట్లు. 2005-06లో 82.30కోట్లు, 2006-07లో 82.73కోట్లు, 2007-08లో రూ.83కోట్లు. వీళ్ల బడ్జెట్ కేటాయింపులు ఇలా ఉన్నాయి. ఆరోజే మైక్రోసాఫ్ట్ వచ్చింది. Oracle వచ్చింది. చాలా పెద్ద పెద్ద కంపెనీలు వచ్చాయి. Due course లు పెరిగాయి తప్ప ఏరోజు వీళ్ల కృషి వల్ల పెరిగిన పాపన పోలేదు. ఇప్పుడు 112 కంపెనీలు వచ్చాయి. ఈ న్యూ ఆంధ్రప్రదేశ్‌లో ఏమీ లేదు. రాజధాని లేదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ఇబ్బందులున్నాయి. ఒకపక్క ముఖ్యమంత్రిగారు ప్రపంచమంతా రాత్రింబవళ్లు తిరిగి రావడం వలన ఐ.టి.వి 112 కంపెనీలు వచ్చాయి. ఖర్చు రూ.6010కోట్లు, ఎంప్లాయిమెంట్ 60,030. ఈ పరిస్థితిలో, ఇంత కష్టకాలంలో

కూడా కష్టపడి చేస్తుంటే ముఖ్యమంత్రిగారిని అభినందించేది పోయి ఆయనని విమర్శిస్తున్నారంటే మాత్రం అది కరెక్టు కాదు. మంచి పద్ధతి కాదు. వీళ్లకి ఎప్పుడూ కూడా ఐ.టి.మీద, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపైన సదభిప్రాయం లేదు. అప్పుడు ఏదో ఆ సమయంలో జరిగింది కాబట్టి claim చేస్తున్నారు తప్ప వీళ్ల లెక్కలు కరెక్టు కాదు. కావలిస్తే డిబేట్‌కి సరే, ఆయన ఎక్కడికి వచ్చినా మేము మాట్లాడతాం.

మిస్టర్ స్పీకర్ః ఓ.కె.

శ్రీపల్లె రఘునాథరెడ్డిః ఐ.టి రంగంలో చంద్రబాబునాయుడు గారి మీద..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

మేము గొప్పగా చెప్పడం లేదు. ఇటువంటి నాయకుడు ఉండడం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న అదృష్టం. జపాన్ వెళ్లినా, చైనా, సింగపూర్, మలేషియా ఎక్కడికి వెళ్లినా గౌరవముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారికి ఉన్న విలువ గౌరవం ఆయనకి ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ప్రపంచంలో ఏ నాయకుడికి లేదు.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గురించి మాట్లాడుతుంటే చాలా ఆశ్చర్యకరంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ః రైట్.. ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గారూ..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

ప్లీజ్.. యెస్..

శ్రీ పల్లెరఘునాథరెడ్డిః ఆయన ఒకటి అడిగారు. ఒకసారి కొద్దిగా చూడండి అప్పుడు ఫిబ్రవరినెలది పెట్టారు. ఇప్పుడు మార్చినెలది. గత సంవత్సరం రూ.376 కోట్ల పైచిలుకు. జగన్మోహన్‌రెడ్డిగారు కొద్దిగా నోట్ చేసుకోండి. నోట్ చేసుకుని మళ్లీ అడగండి. రూ.376కోట్ల 51లక్షల 42వేలు పెట్టాం. దాంట్లో ఖర్చు చేసింది ఆయన లెక్క ప్రకారం ఫిబ్రవరిలో రూ.209 కోట్లు ఖర్చు చేసింది అడిషనల్ కాకుండా రూ.273కోట్ల 19లక్షలు..

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

MR.SPEAKER: Let him complete. Please complete.

శ్రీ పల్లెరఘునాథరెడ్డిః  రాసుకోండి మీరు మళ్లీ వెరిఫై చేసుకోండి. మీ రికార్డ్సు చూడండి. మేము నిజాలు చెబుతున్నాం. అబద్ధాలు చెప్పవలసిన అవసరం మాకు లేదు.

MR.SPEAKER: Minister garu please address the Chair. No need to talk to him. Please address the Chair.

శ్రీ పల్లెరఘునాథరెడ్డిః ఒకవేళ అబద్ధాలు చెప్పివుంటే  ఒక క్షణం కూడా మీలాగా ఉండం. నోట్ చేసుకోండి. ఆర్.టి.ఎఫ్ రూ.63కోట్లు. జీవో ఇచ్చాం. ఆ జీవో కాపీ కూడా నేను పంపిస్తాను. ఉర్దూ అకాడమీకి రూ.3కోట్లు, ఉర్దూ యూనివర్శిటీకి రూ.20 కోట్లు, హజ్ హౌస్‌కి రూ.12 కోట్లు, క్రిష్టియన్ భవన్ రూ.10 కోట్లు, విజయవాడ షాదీఖానా రూ.6 కోట్లు మౌజిమ్స్, ఇమామ్స్ సాలరీస్ రిలీజ్ రూ.4 కోట్లు, రంజాన్ చంద్రన్న  తోఫా రూ.30 కోట్లు, రంజాన్ పండుగకు రూ.2.5 కోట్లు, క్రిస్మస్ దాదాపు రూ.12 కోట్లు అంటే రూ.215 కోట్లు ఆయన లెక్కల ప్రకారం రూ.187.3 కోట్లకు రూ.123 కోట్లు కలిపితే రూ.368 కోట్ల 73 లక్షలు పక్కన ఉన్న తెలంగాణా రాష్ట్రం రూ.1100 కేటాయిస్తే, రూ.430 కోట్లు ఖర్చుపెట్టింది. ఇక్కడ రూ.376 కోట్లు కేటాయిస్తే రూ.368 కోట్లు ఖర్చుపెట్టింది  అంటే 90 శాతం ఏ డిపార్ట్‌మెంట్లో ఎక్కడా కూడా ఖర్చుపెట్టలేదు.  ఇది మాకు ముస్లిం మైనారిటీల పట్ల ఉండే కమిట్‌మెంట్.

(ముస్లిం మైనారిటీల గురించి మాట్లాడే హక్కు ఈ ప్రభుత్వానికి లేదు అని  ఎస్.బి.అంజద్‌భాషా పదే పదే అనసాగారు)

ఆయన మాట్లాడితే ఇవన్నీ అకౌంట్స్ ఉన్నాయి. కావల్సిన  డేటా ఇస్తాను. లేనిపోని విషయాలతో  సభను తప్పుదారి పట్టించవద్దు. ముస్లిం మైనారిటీల పట్ల మీకు ప్రేమ లేదు.

(ముస్లిం మైనారిటీల గురించి మాట్లాడే హక్కు ఈ ప్రభుత్వానికి లేదు అని  ఎస్.బి.అంజద్‌భాషా పదే పదే అనసాగారు)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్..

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః మేము ఇచ్చాం. మీరెప్పుడన్నా రంజాన్ తోఫా ఇచ్చారా, లేకపోతే మైనారిటీల ప్రోపర్టీస్ కాపాడారా, ఇష్టానుసారం ఆక్రమించారు. వీళ్లు, వీళ్ల అనుచరులు..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్..

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః వీళ్లు, వీళ్ల అనుచరులకు వేలాది ఎకరాలు, లక్షలాది కోట్లు ముస్లిం మైనారిటీల ఉసురు తగులుతుంది. ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం కమిట్‌మెంట్‌తో రాత్రింబవళ్లు కష్టపడి పనిచేస్తున్నాం.

(ముస్లిం మైనారిటీల గురించి మాట్లాడే హక్కు ఈ ప్రభుత్వానికి లేదు అని ఎస్.బి.అంజద్‌భాషా పదే పదే అనసాగారు)

ఇవన్నీ facts and figures. ఏఒక్కటి కూడా అబద్ధం చెప్పవలసిన అవసరం లేదు. అసత్యం అంతకంటే లేదు.

(ముస్లిం మైనారిటీల గురించి మాట్లాడే హక్కు ఈ ప్రభుత్వానికి లేదు అని ఎస్.బి.అంజద్‌భాషా పదే పదే అనసాగారు)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ దయచేసి కూర్చోండి..

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః ఇంకా అదనంగా ఉండే దానికంటె కూడా ఎక్కువగా ముఖ్యమంత్రిగారి దయతో ముస్లిం మైనారిటీల పట్ల ఈసారి..

(ముస్లిం మైనారిటీల గురించి మాట్లాడే హక్కు ఈ ప్రభుత్వానికి లేదు అని ఎస్.బి.అంజద్‌భాషా పదే పదే అనసాగారు)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి దయచేసి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః 85 శాతం ప్రతీ ఒక్క డిపార్ట్‌మెంట్ 10 శాతం, 20 శాతం పెంచితే మిగతా రాష్ట్రాల కంటె కేరళ, కర్నాటక, తమిళనాడు, తెలంగాణా కంటె కూడా రేషియో ప్రకారం ఈ జనాభాకు ఇంత బడ్జెట్ కేటాయిస్తే కూడా వాళ్ల కళ్లు కుడుతున్నాయి. ఈర్ష్య కలుగుతోంది. జలసీ కలుగుతోంది. దయచేసి ముస్లిం మైనారిటీ పట్ల ప్రేమ చూపించండి. 11లక్షల కుటుంబాలు బాగుపడతాయి. అంత బడ్జెట్ పెట్టాం. సంతోషపడండి. మంచిది సమర్థించరు.

(ఇంత దారుణమైన ప్రభుత్వం ఎప్పుడు చూడలేదు అని ఎస్.బి.అంజద్‌భాషా పదే పదే అనసాగారు)

మంచిది చెప్పలేరు. వాళ్ల ego అట్లా ఉంది.

మిస్టర్ స్పీకర్ః నరేంద్రకుమార్ గారూ..

(శ్రీవై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడడానికి అవకాశం ఇవ్వాల్సిందిగా కోరారు)

MR.SPEAKER: Please let him complete.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకులేకుండా)ః అధ్యక్షా, అసెంబ్లీలో ఈ రకంగా తప్పుడు లెక్కలు చూపడం దారుణం.

మిస్టర్ స్పీకర్ః నరేంద్రగారూ..

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు) ః అధ్యక్షా,

(ప్రతిపక్షసభ్యులు పోడియం మరియు వెల్‌ని చుట్టిముట్టి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడుదురు గానీ, you will get your chance. No please… be seated.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః అధ్యక్షా, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ గురించి చెప్పారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(మైకులేకుండా)ః నేను నిజాలు అసెంబ్లీకి చెబుతున్నాను సార్..

మిస్టర్ స్పీకర్ః మీరు మళ్లీ మాట్లాడుదురుగానీ. You will get your opportunity, please be seated.

(ప్రతిపక్షసభ్యులు పోడియం మరియు వెల్‌ని చుట్టిముట్టి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకి పునాదులు వేసింది ఎవరు అధ్యక్షా?

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః ఆనాటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటిసారి ఐ.టి రంగం ద్వారా వేల కుటుంబాలకి ఉపాధి కల్పించే అవకాశం ఉంది అని చెప్పి ముఖ్యమంత్రిగారు చొరవ చూపి హైదరాబాద్‌ని ఈరోజు ఐ.టి. రంగానికి...

(పోడియం మరియు వెల్ నందు ఉన్న ప్రతిపక్షసభ్యులు స్పీకర్ సార్ అని గట్టిగా అరవసాగారు)

MR.SPEAKER: I will give him chance. కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః వేదికగా మారింది అంటే ...

(పోడియం మరియు వెల్ నందు ఉన్న ప్రతిపక్షసభ్యులు స్పీకర్ సార్ అని గట్టిగా అరవసాగారు)

మిస్టర్ స్పీకర్ః మీరు వెంటనే అవకాశం అడిగితే రాదండి. దయచేసి కూర్చోండి. Otherwise you will miss the opportunity. Please be seated. మీ ఇష్టం.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః దానికి ఒక కూడిక చంద్రబాబునాయుడుగారు హయంలో జరిగిందని గుర్తుపెట్టుకోవాలని జగన్మోహన్ రెడ్డిగారికి తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Please go back and be seated.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు...

(ప్రతిపక్షసభ్యులచే పోడియం మరియు వెల్‌నందు అభ్యంతరాలు కొనసాగింపు)

MR.SPEAKER: No.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః హైటెక్ సిటీ నిర్మాణం జరుగుతుంటే...

(ప్రతిపక్షసభ్యులచే పోడియం మరియు వెల్‌నందు అభ్యంతరాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః ఆరోజు ప్రతిపక్షనాయకులుగా ఉన్న పి.జనార్థన్‌రెడ్డిగారు ఎన్నో సందర్భాల్లో ఆ అంశాన్ని సభలోకి తీసుకువచ్చి...

(ప్రతిపక్షసభ్యులచే పోడియం మరియు వెల్‌నందు అభ్యంతరాలు కొనసాగింపు)

MR.SPEAKER: Please go back to your seats.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః ప్రభుత్వాన్ని విమర్శించిన విషయాన్ని గుర్తుంచుకోవలసిన అవసరం ఉంది.

(ప్రతిపక్షసభ్యులచే పోడియం మరియు వెల్‌నందు అభ్యంతరాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ః మీరు ఇలా అల్లరి చేస్తే మీకు అవకాశం కూడా రాదు. దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః ఏ హైటెక్ సిటీ అయితే నిర్మాణం జరిగిందో దాని ద్వారా దానిచుట్టూ ఈరోజు ఎన్నో కంపెనీలు వచ్చాయి. ఈరోజు విప్రో కావచ్చు, మైక్రోసాఫ్ట్ కావచ్చు రకరకాల కంపెనీలు ఆ ప్రాంతంలో వచ్చి...

(ప్రతిపక్షసభ్యులచే పోడియం మరియు వెల్‌నందు అభ్యంతరాలు కొనసాగింపు)

MR.SPEAKER: Otherwise you will get a chance to project your figures.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ః వేలాదిమందికి ఉపాధి రావడానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వం, చంద్రబాబునాయుడుగారని జగన్మోహన్‌రెడ్డిగారు గుర్తించుకోవలసిన అవసరం ఉంది. ఆయన చెబుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కంటె రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆదాయం ఎక్కువ వచ్చిందని చెబుతున్నారు. ఆ ఆదాయం రావడానికి కారణం ఎవరు? ఆ ఆదాయం రావడానికి కారణం చంద్రబాబునాయుడు గారు. మేము విత్తనాలు వేసి చెట్టు పెంచితే దానియొక్క ఫలాలను అనుభవించింది రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం అని గుర్తుంచుకోవాలి.

(అబద్ధాలు చెబుతున్న మంత్రులు డౌన్ డౌన్ అని ప్రతిపక్షసభ్యులు నినాదాలు చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః ఈరోజు ఆ ప్రాంతంలో ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నిర్మాణం కానీ అలాగే ప్రత్యేకించి సైబరాబాద్ నిర్మాణం కానీ చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు హైదరాబాదుకి ఐ.టి.రంగంగా, అంతర్జాతీయంగా ప్రాముఖ్యం వచ్చిందంటే దానికి కారణం తెలుగుదేశం ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు.

(నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: Go back to your seats.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ః అధ్యక్షా, నేను వారిని కోరుతున్నా. చాలా చరిత్ర చెబుతున్నారు. వారికి ఒక విషయం నేను సూటిగా అడుగుతున్నా. ఏ రహేజా ప్రాజెక్టునైతే ఆనాడు చంద్రబాబునాయుడుగారు తీసుకువచ్చారో ఆరోజున ఏ.పి.ఐ.ఐ.సి వాటా 26శాతం ప్రభుత్వానికి ఉండాలని నిర్ణయిస్తే ముఖ్యమంత్రి అయిన తరువాత రహేజాలో ఉన్న వాటాను అమ్మేసింది ఎవరని నేను ప్రశ్నిస్తున్నా.

2.10pm (29)

(వెల్ మరియు పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

ప్రభుత్వ వాటాను తగ్గించి 26శాతం నుంచి నామినల్‌గా 10శాతానికి తీసుకువచ్చింది రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాదా అని నేను అడుగుతున్నాను. అదేవిధంగా రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు fabcity తెస్తున్నాం, ఈరాష్ట్రంలో fabcity ద్వారా వేల మందికి ఉపాధి

కలుగుతుందని చెప్పారు. ఆరోజున వినోద్ అగర్వాల్ బ్రహ్మాండమైన పారిశ్రామికవేత్త ఆయనను మేము తీసుకువచ్చాం. ఆయన Fabcity ని ఏర్పాటు చేయబోతున్నారని ఇదే సభలో చెప్పినప్పుడు వినోద్ అగర్వాల్ అనే వ్యక్తికి fabcity పెట్టే సామర్థ్యం లేదు. అతనికి ఎకనామిక్ బ్యాక్‌గ్రౌండ్ లేదు. అతడు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టి ఈ కంపెనీని స్థాపించారు. మీరు అటువంటి వాడికి ఇవ్వడం మంచిది కాదని ఈసభలోనే ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు గారు చెబితే, కాదు మేము అద్భుతాలు చేస్తాం. Fabcityని నిర్మిస్తామని చెబితే, ఏమైంది ఆ fabcity అని అడుగుతున్నాను. ఇవాళ ప్రతిపక్షనాయకుడిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారికి చెప్పేదేమంటే వారి తండ్రిగారు చెప్పిన అద్భుతమైన fabcity అన్నది అసలు ఆదిలోనే అంతమైపోయి మీ స్వార్థానికి అది బలైపోయిందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలియజేస్తున్నాను.

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్ సీపీ సభ్యులు “అసత్యాలు చెబుతున్న మంత్రులు” డౌన్ డౌన్ అని నినాదాలు చేయసాగారు)

సైన్స్ సిటీ అనే ఒక అద్భుతాన్ని చూపించారు. నాకు గుర్తు ఉన్నంతవరకు ఆస్ట్రేలియా కంపెనీ జూరాంగ్ అనే కంపెనీని తీసుకువచ్చి అనంతపురం లాంటి ఎడారిలో మేము అద్భుతాలు చేస్తామని చెప్పి అరచేతిలో వైకుంఠం చూపించిన మీరు, ఆ జూరాంగ్ కంపెనీ ఎక్కడకు పోయిందని అడుగుతున్నాను. దాని స్థానంలో ఎవరు వచ్చారు, వాళ్లకు ఇచ్చిన భూములు ఎవరికి ఇచ్చారో వారి వారసుడిగా చెప్పాల్సిన బాధ్యత ఉందని నేను తెలియజేస్తున్నాను. అదే కాకుండా..

(వెల్ మరియు పోడియం వద్ద నున్న వైఎస్సార్ సీపీ సభ్యులందరూ “అసత్యాలు చెబుతున్న మంత్రులు” అని నినాదాలు చేయసాగారు)

ఇవాళ స్టార్ గేజ్ అనే కంపెనీకి, అలాగే బ్రహ్మిణి అనే కంపెనీకి ఐటి కంపెనీలు ఏవైతే ఉన్నాయో హైదరాబాదు దగ్గరలో ఒక్కొక్క కంపెనీకి 250 ఎకరాల చొప్పున రెండు కంపెనీలకు 500 ఎకరాలు ఇస్తే, దానిలో ఉన్న కంపెనీలను తప్పించి మీరు ఏదైతే బెంగుళూరులో ఉన్న మంత్రి డెవలపర్స్ కంపెనీని తీసుకువచ్చి ఆ మంత్రి కంపెనీతో లావాదేవీలు జరిపిన మాట వాస్తవమా కాదా అని చెప్పవలసిన బాధ్యత జగ న్మోహన్‌రెడ్డిగారి మీద ఉందని తెలియజేస్తున్నాను.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు చెప్పాలి చెప్పాలి నిజాలు చెప్పాలి అని నినాదాలు చేయసాగారు.)

ఈనాడు సభలో మనందరం కూడా గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో ఉన్న ప్రభుత్వం హైదరాబాదులో ఐటిరంగాన్ని అంతర్జాతీయంగా అభివృద్ధి చేయడం వలన ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో ఐటి

రంగాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంపైనే మనం దృష్టి పెడితేనే వాస్తవంగా అభివృద్ధి చెందే దిశగా పయనించే ఆస్కారం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొని ఇవాళ చంద్రబాబు నాయుడు గారు ఎక్కడెక్కడి కంపెనీలను కూడా మన రాష్ట్రానికి ఆహ్వానించడం జరుగుతున్నది. వైజాగ్ ప్రాంతంలో ఐటి రంగాన్ని ప్రోత్సహించాలని ఈరాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన ఐటి పాలసీని తీసుకువచ్చారు.

(వెల్ మరియు పోడియం వద్దనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు " అసత్యాలు చెబుతున్న మంత్రులు" అని నినాదాలు చేయసాగారు.)

చంద్రబాబు నాయుడు గారు ఆంధ్ర ప్రదేశ్‌లో సాఫ్ట్‌వేర్ పాలసీని తీసుకువచ్చిన విషయాన్ని ఒకసారి గుర్తు చేస్తున్నాను. మీరు విమర్శలు చేసే ముందు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకొమ్మని నేను కోరుతున్నాను. మీరు ఏదో చంద్రబాబు నాయుడుగారి కంటే రాజశేఖర్ రెడ్డిగారు గొప్పగా చేశారని చెప్పే ప్రయత్నం కాదు. మీరు అంతకుముందు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి కాకముందు ఈరాష్ట్రంలో నున్న ఐటి రంగం నుంచి వచ్చే ఆదాయం ఎంత అని అడుగుతున్నాను. సేవల రంగం నుంచి వచ్చే ఆదాయం ఎంత అని అడుగుతున్నాను. ఈరాష్ట్రంలో ఐటి రంగం నుంచి వచ్చే ఆదాయం ఆనాడు మేము వేసిన పునాదుల మీద ఆదాయం పెరిగిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని జగన్మోహన్‌రెడ్డిగారిని నేను కోరుతున్నాను. కాబట్టి మీరు ఏదైతే చెబుతున్నారో ఒక fabcity కావచ్చు. ఒక సైన్స్ సిటీ కావచ్చు. ఒక రహేజా కంపెనీల వాటికి ఒక స్టార్ గేజ్ కావచ్చు. ఒక బ్రిహిణీ కావచ్చు. ఇటువంటి వాటిని నీ స్వార్థం కోసం రాష్ట్ర సంపదను అడ్డగోలుగా దోచిపెట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలని నేను కోరుతున్నాను. దయచేసి మీరు ప్రభుత్వ పరంగా ప్రభుత్వ విధానాలలో లోపాలు చెప్పండి. ప్రభుత్వ విధానాల్లో ఏవైనా వైఫల్యాలు ఉంటే చెప్పండి. గానీ మీరు ప్రభుత్వానికి సంబంధించిన డిమాండ్స్ మీద కూడా అనవసరమైన విమర్శలకు వేదికగా చేసుకోవద్దని దయచేసి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

(వెల్‌లో మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యులు "మైనారిటీలకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం నశించాలి, అసత్యాలు చెబుతున్న మంత్రులు డౌన్ డౌన్, అబద్ధాలు చెబుతున్న ప్రభుత్వం డౌన్ డౌన్, మైనారిటీలను మోసం చేసిన ప్రభుత్వం డౌన్ డౌన్ " అంటూ నినాదాలు చేయసాగారు)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, జగన్మోహన్‌రెడ్డిగారికి హఠాత్తుగా ముస్లీం మైనారిటీల పట్ల ఎందుకు ప్రేమ వచ్చిందో నాకైతే తెలియదు గానీ, వాళ్ల నాయన హయాంలో ఎంత కేటాయించారో ఒకసారి చూడండి. 2004-05వ సంవత్సరంలో 36.2కోట్ల రూపాయలు కేటాయించాడు. సిగ్గుచేటు.

36.2కోట్ల రూపాయలు సమగ్ర ఆంధ్రప్రదేశ్‌లో 23జిల్లాలకు కేటాయించాడు ఆ మహానుభావుడు. 2005-06 వ సంవత్సరంలో 46.2 కోట్ల రూపాయలు కేటాయించారు. 2006-07 సంవత్సరాల్లో 66.2 కోట్ల రూపాయలు, 2007-08 సంవత్సరంలో 120 కోట్లరూపాయలు కేటాయించారు. 2008-09వ సంవత్సరంలో 186 కోట్ల రూపాయలు అంటే దాదాపు రూ.36 కోట్లు ఒకసారి, రూ.46 కోట్లు ఒకసారి, రూ.66 కోట్లు ఒకసారి, రూ.120 కోట్లు ఒకసారి ఆయన కేటాయించారు అంటే ఈరోజున మేం 710 కోట్ల రూపాయలు కేటాయించినా ఆయనకు మనసు సహకరించడం లేదు, అభినందించే ఆలోచన ఆయనకు కలగడం లేదు. అంతేగాకుండా రికార్డుల్లో చెప్పాను. I stand by the records. ఒక పైసా కూడా అబద్దం చెప్పం. ఆయన రికార్డుల్లో కూడా 210 కోట్లరూపాయలు ఉంది. అడిషనల్ బడ్జెట్ ఉందని చెప్పాం. రికార్డులు ఉన్నాయి పంపిస్తాను. ఈరాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో దాదాపు 3 వందల 68 కోట్ల 85 లక్షల 73 వేలు కేటాయించిన బడ్జెట్ కంటే అడిషనల్ బడ్జెట్ ఇచ్చి కాపాడడం జరిగింది. వచ్చే సంవత్సరం కూడా 716 కోట్లు అవసరమైతే ఇంకా ఎక్కువ ముఖ్యమంత్రిగారు కేటాయిస్తున్నారు. ముస్లిం మైనారిటీల పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. మాకు కమిట్‌మెంట్‌ఉండడమనేది ముఖ్యమైన కారణం.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇంకోసారి జగన్మోహన్‌రెడ్డిగారు విన్నారో లేదో 2004-05వ సంవత్సరం 36.2 కోట్లు మాత్రమే. 2005-06వ సంవత్సరం రూ.46.2 కోట్లు వాళ్ల father కేటాయించినది., 2006-07 సంవత్సరాల్లో 66.2 కోట్ల రూపాయలు, 2007-08 సంవత్సరంలో 120 కోట్ల రూపాయలు అంటే ఆయన అంతా తిప్పి తిప్పి కొట్టినా 200 కోట్ల రూపాయలు ఐదు సంవత్సరాలకు కేటాయించలేదు. ఈరోజు అభినందించాల్సింది పోయి దానిని విమర్శిస్తుంటే అది కరెక్టు అయిన పద్దతి కాదు.

( ఆ సందర్భంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు (మైకులేకుండా) లేచి నుంచొని మైకు ఎప్పుడు ఇస్తారు సార్ అని అన్నారు)

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు వారి వారి స్థానాల్లో నుంచొని " సార్ సార్" ముస్లిం మైనారిటీలను ఈ రకంగా మోసం చేస్తున్నారు స్పీకర్ సార్ ఇది అన్యాయం సార్ అన్నారు)

MR.SPEAKER: Now, the Question is:

"That the Government be granted a sum not exceeding Rs.710,56,84,000/- under Demand No.XXIV (24) – Minority Welfare."

(ఆ సందర్భంలో వెల్ మరియు పోడియంలోనున్న వైఎస్సార్ సీపీ సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు)

"That the Government be granted a sum not exceeding Rs.17502,64,97,000/- under Demand No.XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.2267,11,23,000/- under Demand No.XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.753,92,05,000/- under Demand No.XIV (14) – Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs.511,42,49,000/- under Demand No.XV (15) – Sports and Youth Services."

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ సభ్యులు వెల్ మరియు పోడియం నుంచి వెళ్లి వారి వారి సీట్లలోకి వెళ్లి కూర్చొన్నారు)

"That the Government be granted a sum not exceeding Rs.6103,75,62,000/- under Demand No.XVI (16) – Medical and Health."

"That the Government be granted a sum not exceeding Rs.4728,94,74,000/- under Demand No.XVII (17) – Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs.5753,89,56,000/- under Demand No.XXXI (31) – Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs. 2292,49,68,000/- under Demand No.V (5) – Revenue, Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs. 378,30,03,000/- under Demand No.VI (6) – Excise Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 383,92,65,000/- under Demand No.VII (7) – Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 150,77,64,000/- under Demand No.VIII (8) – Transport Administration."

"That the Government be granted a sum not exceeding Rs.4785,40,87,000/- under Demand No.X (10) – Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs.975,77,20,000/- under Demand No.XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs.227,73,55,000/- under Demand No.XXXVII (37) – Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.1,43,01,000/- under Demand No.XL(40) – Public Enterprises."

"That the Government be granted a sum not exceeding Rs.398,00,57,000/- under Demand No.XX (20) – Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs.130,13,33,000/- under Demand No.XXVI (26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs.360,21,61,000/- under Demand No.XXXIX (39) – Information Technology and Communications."

"That the Government be granted a sum not exceeding Rs.12,84,21,000/- under Demand No. II (2) – Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs. 767,50,71,000/- under Demand No.III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 301,19,73,000/- under Demand No.IV (4) – General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs. 110,01,34,000/- under Demand No.I (1) – State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs. 21403,66,89,000/- under Demand No.IX (9) – Fiscal Administration, Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs. 142,27,59,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

(Pause)

The Motion was adopted and the Demands for grants were Granted.

Now, the question is:

"That the cut motions from 87-158 are before the House."

(Pause)

The Motion was negatived and cut motions from 87-158 were lost .

**(Ref.Annexure-2)**

Discussion and voting on the Supplementary Estimates of Expenditure for 2015-16.

I request the Minister for Finance to move the motion.

Sri YANAMALA RAMAKRISHNUDU, MINISTER FOR FINANCE: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.21016,20,37,000/- for further expenditure in the year 2015-16 as per the Heads of Demands shown in the Notice dated 28th March, 2016."

MR.SPEAKER: Motion moved. The Question is:

"That the Government be granted a sum not exceeding Rs.21016,20,37,000/- for further expenditure in the year 2015-16 as per the Heads of Demands shown in the Notice dated 28th March, 2016."

(Pause)

The Motion wad adopted and Supplementary Estimates of Expenditure for 2015-16 were granted.

మ. 2.20 (30)

**ANNOUNCEMENT**

"I am to announce to the House that a book containing the speeches of Late Dr.N.T. Ramarao as Chief Minister in the Legislative Assembly will be released by the Hon'ble Chief Minister after the adjournment of the House today in the Committee Hall No.1 of Assembly Buildings.

All the Members are requested to attend."

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి గారు పట్టిసీమ ఎత్తిపోతల పథకంపై స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(మైకు లేకుండా) ః సార్, మేమిచ్చిన 344 మీద డిస్కషన్ ఉందా లేదా? ఉంటే ఎప్పుడు టేకప్ చేస్తారు?

మిస్టర్ స్పీకర్ః ఎస్ ఇట్‌విల్ కమ్... 344 మీద డిస్కషన్ జరుగుతుంది. అజెండా ప్రకారం జరుగుతుందని ఇంతకుముందే నేను మీకు చెప్పాను. మళ్లీ ఎందుకు అడుగుతున్నారు? మీరు వెయిట్ చెయ్యండి. ఎస్.... ముఖ్యమంత్రి గారూ....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ఈ రోజు రాష్ట్ర చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టం జరిగింది. కరువునెదుర్కోవడం కోసం మనం అనేక కార్యక్రమాలు చేపట్టాం. ఇటీవల యుఎన్ఓ తరఫున నీటి ప్రాముఖ్యత గురించి ఇదే హౌస్‌లో ప్రజలందరికీ అపీల్ చేస్తూ ఒక తీర్మానం కూడా చేశాం. అదే మాదిరిగా ఈ రోజు మొట్టమొదటిసారిగా చరిత్రలో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని భారతదేశంలోనే

మొట్టమొదటిసారిగా ఒక్క సంవత్సరంలోనే పూర్తిచేసుకోగలిగాం. (అధికార పక్ష సభ్యులచే హర్షధ్వానాలు)

భారతదేశంలోని అన్ని చరిత్రలు చూస్తే ఎక్కడా జరగనివిధంగా ఒక్క సంవత్సరంలోనే పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని నేను మీ ద్వారా ఈ సభకు, ప్రజలకు తెలియజేస్తున్నాను. అదేమాదిరిగా నదుల అనుసంధానం గురించి మనం ఎన్నోసార్లు మాట్లాడుకున్నాం. భారతదేశంలో చాలా మంది ఆకాంక్షించారు. ప్రయత్నాలు చేశారు. గోదావరి, కృష్ణా రెండు నదులను అనుసంధానం చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. అయితే గోదావరి నదిపైన పోలవరం ప్రాజెక్టును నేషనల్ ప్రాజెక్టుగా చేపట్టడం జరిగింది. పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆ పనులు పూర్తి కావడానికి మూడు సంవత్సరాలు పడుతుందని ఆ రోజే అనుకున్నాం. ఆ మూడు సంవత్సరాలూ రాష్ట్రాన్ని కరువు నుండి కాపాడుకోవాలనే లక్ష్యంతో మనకున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకుని పట్టిసీమకు శ్రీకారం చుట్టాం. మళ్లీ ఈ హౌస్‌కు నేను ఇన్‌ఫామ్ చేస్తున్నాను. 2018 ఆఖరుకు లేదా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన రోజు అనగా మార్చి 29 నాటికి పూర్తి చేస్తాం. పోయిన సంవత్సరం మార్చి 29న పట్టిసీమకు ఫౌండేషన్ వేశాం. నిన్న నేను అక్కడికెళ్లి ఇనాగరేట్ చేసి ఇక్కడికి వచ్చాను. సంవత్సరం కంటే ఒకరోజు ముందే హండ్రెడ్ పర్సెంట్ పట్టిసీమను పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే. మళ్లీ ఈ హౌస్‌లో హామీ ఇస్తున్నాను. పోలవరం ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ 2019 మార్చి 29కి ముందే పూర్తి చేసి గ్రావిటీతో నీళ్లిచ్చే బాధ్యత అటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ ప్రాజెక్టుగా దీనిని పూర్తి చేసుకోవలసిన అవసరముంది. పట్టిసీమ ఎందుకొచ్చిందని ఆలోచించినప్పుడు పోలవరం ప్రాజెక్టు పూర్తికావడానికి మూడు సంవత్సరాలవుతుంది, కరువుతో బాధ పడుతున్నాం, అనేక ఇబ్బందులున్నాయి, కరువును సమర్థవంతంగా ఎదుర్కోకపోతే పంటలు పోతున్నాయి, తాగడానికి నీళ్లు లేక అనేక విధాలుగా ఇబ్బందులుపడుతున్నామన్న ఉద్దేశంతో గోదావరిగట్టుపై పట్టిసీమ వద్ద ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌కు ప్రారంభోత్సవం చేశాం. 8500 క్యూసెక్కులు తీసుకురావడానికి పోలవరం కుడికాలువ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకొని ప్రకాశం బ్యారేజ్‌కి నీళ్లు తీసుకురావడానికి దీన్ని మనం ప్రారంభం చేశాం. అదేవిధంగా ఈ రోజు కుడికాలువకు సంబంధించి 70 శాతం పనులయ్యాయి. ఇంకా 30 శాతం పనులు పూర్తి కాలేదు. ఒకవైపు ఆ పనులు పూర్తి చేయాలి. ఇంకోపక్కన పట్టిసీమ ద్వారా నీళ్లుతీసుకురావాలని ఆ పనులు కూడా ప్రారంభించాం. ఈ సంవత్సరం మన కృష్ణానదిలోకి వచ్చిన నీళ్లు చూస్తే అటు తెలంగాణాకు, ఆంధ్రాకు శ్రీశైలం డ్యాంలో 66 టిఎమ్‌సీలు మాత్రమే వచ్చాయి. త్రాగడానికి నీళ్లు లేని పరిస్థితి ఉంది. త్రాగడానికే నీళ్లు లేని పరిస్థితులో ఈ రోజున పంటలు కూడా వేసుకోలేదు. త్రాగడానికి కూడా నీళ్లు లేక చాలా ఇబ్బందుల్లో వున్నాం. ఈ రోజు ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాల్లో త్రాగడానికి నీళ్లు లేక బాధపడే పరిస్థితి వచ్చింది. గోదావరి నీళ్లు రాజమండ్రి అవతల మన

కళ్లెదురుగానే  సముద్రంలోకి వెళ్లి కలుస్తున్నాయి. జిడబ్ల్యుడిటి లోని క్లాజ్ సెవన్-ఎ కింద ఆ నీళ్లు మనముపయోగించుకునే అవకాశముంది. అందుకనే పట్టిసీమకు శ్రీకారం చుట్టి 24 పంపులు, మోటార్లతో 3.925 కిలోమీటర్ల పరిధిలో మొత్తం కలిసి 12 వరసల్లో ఇవన్నీ మనం తీసుకొచ్చాం. నిన్నటివరకు ఇది ఒక ప్రపోజల్ మాత్రమే. ఇది పూర్తవుతుందా అని చాలామంది ఇంజనీర్లు నిపుణులు, మేధావులు, ఇక్కడుండే రాజకీయనాయకులు ఎన్ని అడ్డంకులు పెట్టారో....? ఒక యజ్ఞం చేస్తే రాక్షసులు ఎన్ని విఘాతాలు సృష్టించాలనుకుంటారో దానికంటే ఎక్కువగానే దీనికి అడ్డం పడ్డారు. అయితే దృఢ సంకల్పంతో, ఉక్కు సంకల్పంతో ముందుకుపోయాం. మీరు చెప్పిన మాట మేం వినివుంటే ఈ రోజు రాయలసీమకు నీళ్లు వచ్చివుండేవి కాదు. రాయలసీమకే కాదు కరువు ప్రాంతాలకు నీళ్లిచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుందని మీకు నేను తెలియజేస్తున్నాను.  నేను ధైర్యంగా చెప్పగలుగుతాను.

ఇంతకుముందు చూస్తే మీరు శ్రీశైలం ప్రాజెక్టు కింద పోతిరెడ్డిపాడు దగ్గర నీటిమట్టాలు పెంచాలని ఉద్యమాలు చేశారు. ఈ రోజు దీనివల్ల అనేక లాభాలున్నాయి. ఒకపక్కన గోదావరిలో జూన్‌లో వరదలొచ్చే పరిస్థితుల్లో  ఆ నీళ్లన్నీ కృష్ణానదికొస్తాయి. మామూలుగా కృష్ణానది ఆయకట్టుకింద మనం పంటలు వేసేది సెప్టెంబర్/అక్టోబర్ నెలల్లో అయితే ఈ సంవత్సరం మనం పంట కూడా వేయలేకపోయాం. చాలా ప్రాబ్లమ్స్ వచ్చాయి. సైక్లోన్స్ రావడం  వల్ల పంట పూర్తిగా నష్టపోయే పరిస్థితి వచ్చింది.  ఈ సంవత్సరం జూన్‌లోనే నారుమళ్లు వేసుకునే పరిస్థితి వస్తుంది. కృష్ణా జిల్లాలో తుపాను కంటే ముందుగానే మనం పంట వేసుకునే పరిస్థితి వస్తుంది. కృష్ణానే కాదు గుంటూరు, ప్రకాశం మొత్తం కృష్ణా డెల్టా ప్రాంతంలో వేసుకునే అవకాశమొస్తుంది.

**మ.2.30 (31)**

కృష్ణా డెల్టాకు పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా తరలించిన నీటిని అందిస్తున్నాం కాబట్టి ఆ నీటిని శ్రీశైలంలో నిల్వ ఉంచుకొని పోతిరెడ్డిపాడు నుంచి అటు హంద్రీ–నీవా ద్వారా గానీ, మరొకపక్క గాలేరు–నగరి ద్వారా గానీ, తెలుగుగంగ ద్వారా గానీ ఆ నీటిని ఎక్కడకు కావాలంటే అక్కడకు అనగా రాయలసీమలోని నాలుగు జిల్లాలకు తీసుకెళ్లే అవకాశముంది. మేం చెప్పినట్లుగా పట్టిసీమ పూర్తి కావడంతో రాష్ట్ర ప్రజలందరికీ కూడా నమ్మకం కలిగింది, ఆశ కలిగింది. అనంతపురం జిల్లా ఎడారిగా మారిపోతుందని ఈ సభలో చాలా మంది మాట్లాడారు. ఎడారిగా మారిపోతుందని పేద అరుపులు అరవడం తప్ప ఎడారిగా మారకుండా చేయడానికి ఏమి చేయాలో ఆ చర్యలు మాత్రం చేయరు. అనంతపురం జిల్లాతోబాటు రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా తయారుచేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. అది సాధ్యం అవుతుంది. మేం మానవ ప్రయత్నంతో ముందుకు వెళుతున్నాం. చాలా

మంది మమ్మల్ని ఈ విషయంలో విమర్శించారు కాబట్టి ఇపుడు ఆత్మవిమర్శ చేసుకోమని వారిని మీద్వారా కోరుతున్నాను. ఈ ప్రాజెక్టును  మేం సకాలంలో పూర్తి చేస్తే సభకు రామని ప్రతిపక్ష నాయకులు చెప్పారు. రికార్డులు ఉన్నాయి కాబట్టి మరలా చూసుకోండి. (అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అన్నారు) అపుడు అసాధ్యమని మాట్లాడారు. మేం చెప్పిన ప్రకారం ఉక్కు సంకల్పంతో ముందుకెళతామని, ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పాం, ఇపుడు నిరూపించుకోగలిగాం. ఈ విషయంలో ఎవరికైనా సందేహం ఉంటే రేపు లేదా ఎల్లుండి అక్కడకు వెళ్లండి. ప్రాజెక్టు పూర్తయిందో, లేదో చూడండి.

గోదావరిలో జూన్‌నెలలోనే నీరు వస్తుంది. ఒకవేళ మీరు బాధపడాలనుకొంటే, అసూయతో మేం చేయలేకపోయామే అని బాధపడే పరిస్థితి వస్తుంది. అదే మాదిరిగా ఈ ప్రాజెక్టులో 24 పంపులు, మోటార్లు బిగించుకొని 8,500 క్యూసెక్కుల నీటిని తీసుకెళతాం. పది సంవత్సరాలుగా పోలవరం రైట్ కెనాల్  పనులు పూర్తి కాకుండా కేవలం మట్టి పనులు మాత్రమే చేసి అక్కడ నుంచి కాంట్రాక్టర్లు పనులు చేయకుండా వదలిపెడితే కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకొంటే అక్కడ ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి పట్టించుకొన్న పాపాన పోలేదు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే  కాలువ పనులకు అడ్డంకిగా మారిన భూసేకరణకోసం రైతులను ఒప్పించాం. అందుకు మా శాసనసభ్యులను అభినందిస్తున్నాను. దెందులూరు శాసనసభ్యులు ప్రభాకర్ గారు, గన్నవరం శాసనసభ్యులు వంశీమోహన్‌గారు అక్కడి రైతులను ఒప్పించి, మెప్పించి 1770 ఎకరాలను ఒక నెలలోపే సేకరించి వారికి పరిహారం చెల్లించడంతో రైతులు కోర్టులలో వేసిన కేసులు వారే ఉపసంహరించుకొని ప్రభుత్వానికి సహకరించారు. కనుక ఆ రైతులను నేను అభినందిస్తున్నాను. దానివలన ఈరోజు భూసేకరణకు రూ.700కోట్లు చెల్లించాం. ఇంకొకపక్కన సుమారు రూ.900 కోట్లు కాలువల తవ్వకానికి ఖర్చుపెట్టాం. రాత్రింబవళ్లు పనిచేయించి పూర్తి చేశాం. 1.1.2015న ఈ ప్రాజెక్టుకు పరిపాలనా అనుమతిని ఇచ్చాం. 7.1.2015న టెండర్లు పిలిచి 30.3.2015న పనులు అప్పగించాం. నేను 29.03.2015న శంకుస్థాపన చేశాను. ఆ తర వాత కరెక్టుగా అయిదున్నర నెలల కాలంలో 18.9.2015న మొదటి పంపును ఆపరేట్ చేసిన ఘనత, కుడి కాలువకు నీరిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. రెండో పంపు 4.11.2015న, మూడవ పంపును 16.11.2015న, నాల్గవ పంపును 2.12.2015న, ఐదవ పంపును 3.12.2015న బిగించాం. దీనివలన 4.2టీఎంసీల నీరు తెచ్చాం.

ఇక్కడ ఉండే శాసనసభ్యులకు కూడా నేనొకటి చెప్పాను. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలవారికి అన్యాయం జరగదనే విషయం గుర్తు పెట్టుకోవాలి. మీకు నీరివ్వగా మిగిలిన, సముద్రంలోకి వృథాగా పోయే నీటిని కృష్ణా నదికి తీసుకొస్తాం. కృష్ణా డెల్టాను కాపాడుకొంటాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీటిని తరలించడంద్వారా మిగిలే నీటిని శ్రీశైలం నుంచి తీసుకొని కరవు ప్రాంతాలైన  రాయలసీమ,

అదే మాదిరిగా ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లాలకు తీసుకెళతాం. దీనివలన ఎవరికీ ఇబ్బంది లేదంటే మా శాసనసభ్యులు ఒక్క మాట మీద ఉన్నారు. అదే వారి పార్టీవారు ఆ జిల్లాలకు వెళ్లి రెచ్చగొడతారు. ఆ పార్టీ నాయకులు గోదావరి జిల్లా ప్రజలను రెచ్చగొడతారు. వారికి అన్యాయం జరిగిందని అంటారు. వారు ఎన్ని విధాలుగా ప్రయత్నం చేయాలో అన్ని విధాలుగా ప్రయత్నం చేశారు. అక్కడ ఉంటే రైతులు ముగ్గురు ఈ ప్రాజెక్టుకు భూమి ఇవ్వడానికి ముందుకు వచ్చారు. కానీ వారిని అడ్డం పెట్టుకొని వీరి నాయకులు, జిల్లా నాయకులు వెళ్లి అక్కడ కాంట్రాక్టర్లను బయటికి పంపించే పరిస్థితికి వచ్చారు. ఎన్నో అరాచకాలు చేశారు. ఎన్ని విధాలుగా అడ్డం పడాలో అన్ని విధాలుగా అడ్డం పడ్డారు. నాకు ఒక్కోసారి బాధ కలుగుతుంది. పట్టిసీమ ద్వారా నాలుగున్నర టీఎంసీలు, తాటిపూడి ద్వారా 4.6టీఎంసీలు మొత్తం కలిపి 8.8టీఎంసీలు తీసుకొచ్చి రూ.2,500కోట్ల విలువచేసే పంటను కృష్ణా డెల్టాలో కాపాడాం. కృష్ణా డెల్టాలో సరిపడినంత నీరు లేకపోతే గోదావరి నుంచి తరలించిన 8.8టీఎంసీలు ఆ పంటను కాపాడింది. తద్వారా రూ.2500కోట్ల విలువైన పంటన కాపాడడంతో రైతులకు ఆదాయం వచ్చింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమిని అప్పగించడంలో చాలా మంది రైతులు ముందుకు వచ్చినందుకు వారిని మనస్ఫూర్తిగా ఈ సభ ద్వారా చేతులెత్తి వారికి పాదాభివందనం చేస్తున్నాను. అధికారులు, శాసనసభ్యులు రైతులు కూడా అంతా బాగా పనిచేశారు. నాయకులు రెచ్చగొట్టినా వారు రెచ్చిపోలేదు. మాకు నష్టం లేదు, మాకు పరిహారం వస్తుందని, మాకు బాధ లేదని అన్నారు.

ఈ సంవత్సరం వర్షం సరిగా లేక గోదావరిలో కూడా సరిపడా నీరు రాలేదు. నీరు రాకపోతే దానిని కూడా రాజకీయం చేశారు. గోదావరి జిల్లాలకు వెళ్లి పట్టిసీమ ప్రాజెక్టు ద్వారానే మీకు నీరు రాలేదని వారిని రెచ్చగొట్టారు. నేను ఆరోజు కూడా మా శాసనసభ్యులకు చెప్పాను. సీలేరులో కొంత నీరు ఉంది కాబట్టి ఆ నీటిని వదులుతామని, జాగ్రత్తగా ఆలోచించమని చెప్పాను. ఆ నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలంటే శాసనసభ్యులు పొలాల దగ్గర పడుకున్నారు. డ్రెయిన్లలోని నీటిని ఎత్తిపోశారు. ఈ సంవత్సరం గోదావరి జిల్లాలో ఎకరానికి 50 నుంచి 60 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. తక్కువ నీటిని ఉపయోగించారు, ఎక్కువ దిగుబడి వచ్చింది. ఆదాయం పెరిగింది, ఉత్పాదకత పెరిగింది. ప్రాజెక్టులు ప్రారంభించగానే పూర్తి కావు. ఆ విషయం మీకు కూడా తెలుసు. ఆరోజు మా నాయకుడు ఎన్టీ రామారావుగారు ప్రారంభించిన ప్రాజెక్టులను మరలా నేనే పూర్తి చేయబోతున్నాను. నేను ప్రారంభించిన ప్రాజెక్టులను కూడా మరలా నేనే పూర్తి చేస్తున్నాను. తాటిపూడి, పుష్కర, తాటిపూడి ఎత్తిపోతల పథకాలను గత ప్రభుత్వాలు దిష్టిబొమ్మలుగా నిలబెట్టారు. నేను పునాది వేసిన పుష్కర, తాటిపూడి ప్రాజెక్టులను 18 నెలల్లో పూర్తి చేస్తామని చెబితే వారు వారి పాలనా కాలంలో ఆ చిన్న ప్రాజెక్టులను పది సంవత్సరాలు పూర్తయినా కానీ పూర్తి చేయలేదు.

పట్టిసీమ లాంటి పెద్ద ప్రాజెక్టును భారతదేశంలో ఎక్కడా చేయనివిధంగా సంవత్సరం లోపు పూర్తిచేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కింది. నేను ఆ ప్రాజెక్టు ప్రాంతానికి తొమ్మిది సార్లు వెళ్లాను. 29 మార్చి 2015న పునాదిరాయి వేశాను. మే 15న, జూన్ 18న, జూలై 2న, జూలై 23న, ఆగస్టు 15న, సెప్టెంబర్ 16న, డిసెంబర్ 8న వెళ్లాను. నిన్న అనగా మార్చి 28, 2016న ఆ ప్రాజెక్టును ప్రారంభించాను. అంటే మేం శ్రద్ధ పెట్టాం. ఎప్పటికప్పుడు పనులు చేయించాం. జూన్ మూడవ వారంలో చాలా పెద్దఎత్తున వరద రావడంతో పనులకు ఆటంకం కలిగింది. అయినప్పటికీ కూడా వెయ్యి మంది పని చేశారు. 400 మంది సాంకేతిక నిపుణులు, 500 మంది ఇతరులు పనిచేశారు. 24x7 నిరంతరం పనిచేశారు. ఎక్కడా సెలవులు తీసుకోలేదు. డిజైన్లు, డ్రాయింగులు, హైడ్రాలిక్ డిజైన్లు, పరీక్షలు ఎక్కడికక్కడ చేశారు. ఒక పద్ధతి ప్రకారం చేయడంతో నిన్న ప్రాజెక్టును ప్రారంభించి మొత్తం 24 పంపులు పూర్తిగా ఆపరేట్ చేసి పట్టిసీమ ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి దక్కింది.

**2.40 pm (32)**

ఒక రికార్డు టైములో పూర్తి చేసి రికార్డు సృష్టించాం. ఇంతకు ముందు కూడా ఇదే మాదిరిగా మాధవరెడ్డి కెనాల్, లెఫ్ట్ కెనాల్, ఎస్ఎల్బిసి పూర్తి చేశాం. ఏఎమ్ఆర్ ప్రాజెక్టుకు నేను ముఖ్యమంత్రిగా ఉండగా ఆరోజు లిఫ్టు ఇరిగేషన్ పూర్తి చేసి, ఆ స్ఫూర్తితో దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించాం. గోదావరి పైన పుష్కర, తాటిపూడి ప్రారంభించాం. ఆ స్ఫూర్తితో కల్వకుర్తి ఆరోజు ప్రారంభించాం. ఆరోజు నేను ప్రారంభిస్తే తరువాత వచ్చిన పాలకులు ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. అన్ని ప్రాజెక్టులూ వదిలి పెట్టారు. ఇప్పుడు  అవి ఉపయోగం లేదని, తెలంగాణలో ఆ ప్రాజెక్టులను మార్చేసి వేరే ప్రాజెక్టులను కట్టుకుంటున్నారు. అందుకే నేను చాలాసార్లు చెప్పాను. ఒక ప్రాజెక్టు ప్రారంభిస్తే ఒక నిర్దిష్ట సమయంలో పూర్తి చేయండి. దీని వలన లాభం వస్తుంది, ఫలితాలు వస్తాయంటే పెడచెవిన పెట్టారు.

అధ్యక్షా, ఈరోజు మీరు చూస్తే భారతదేశంలో రెండు నదులు అనుసంధానం చేసింది, ఇది first of its kind. మొట్ట మొదటి సారిగా అది ఆంధ్రప్రదేశ్‌లో జరిగింది. దానికి నేను గర్వ పడుతున్నాను. 354 క్యూసెక్కుల సామర్థ్యం ఉండే వర్టికల్ టర్బైన్ పంపులను ఏర్పాటు చేయడం కూడా ఇదే మొదటిసారి. పంపు హౌస్ నిర్మాణంలో మామూలుగా అయితే వేరే టెక్నాలజీని ఉపయోగించాలి  కానీ డయాఫ్రం వాల్స్ ద్వారా వాడకం చేయడం కూడా ఇదే మొదటిసారి. ఈ స్కీముల వలన 80 నుంచి 100 టిఎంసీల నీళ్లు వస్తాయి. 8500 క్యూసెక్కుల నీళ్లు వస్తాయి. మధ్యలో కొన్ని... ఎర్ర కాలువ గానీ, రామిలేరు, తమ్మిలేరు, బుడమేరు, గుండేరు ఇలాంటివన్నీ ఉన్నాయి. ఆ నీళ్లు కూడా ఈ కాలువకు రప్పిస్తున్నాం. పశ్చిమ గోదావరి జిల్లాకు ఎన్ని నీళ్లు కావాలో అన్ని నీళ్లిస్తాం. కొల్లేరుకు ఎన్ని నీళ్లు కావాలో అన్ని నీళ్లిస్తాం. సముద్రంలోకి పోయే నీళ్లు కృష్ణా డెల్టాకు తీసుకు వస్తాం. కృష్ణా డెల్టాలో  నీళ్లు

పులిచింతలకు ఇస్తాం. కొంత మంది మాట్లాడారు. సబ్జెక్టు తెలియకపోతే నేర్చుకుంటే బాధ లేదు. ఈ సభలో ఎన్ని మాట్లాడారు. అక్కడ నుంచి జూన్‌లో వరదలు వస్తాయి, కృష్ణాలో జూన్‌లో వరదలు వస్తాయి, రెండూ నీళ్ల కలిసి సముద్రంలోకి వెళతాయి, ఎక్కడ పెడతారని మాట్లాడారు. జూన్ నెలలో పంటలు వేసుకుంటాం, పంటలు వేసుకుంటే మనం తీసుకు వచ్చేది 8500 క్యూసెక్కులు కాగా ఒక్కొక్క రోజుకి 16, 17 క్యూసెక్కులు కృష్ణా డెల్టాకు అవసరం. ఒకవేళ నీళ్ల ఎక్కువ వస్తే శ్రీశైలం ఆపుకుంటాం. నాగార్జునసాగర్‌లో ఆపుకుంటాం. పులిచింతలలో పెట్టుకుంటాం. శ్రీశైలం నుంచి నేరుగా హంద్రీనీవా ద్వారా, గాలేరు నగరి ద్వారా గండికోట రిజర్వాయరు గానీ ఎక్కడైతే మధ్యలో చాలా రిజర్వాయర్లున్నాయో వాటి ద్వారా కడపలో 60, 70 టిఎంసీలు నీరు నిలువ చేసుకోవచ్చు. అనంతపూర్‌లో 30, 40 టిఎంసీల నీళ్లు, కర్నూలులో 30, 40 టిఎంసీల నీళ్ల తరలించుకునే అవకాశం ఉంది. ఇక్కడ మిగిలితే నేరుగా సోమశిల, కండలేరులో 150 టిఎంసీలు పెట్టుకునే అవకాశం ఉంది. ఈ నాలుగు జిల్లాల్లో మనకుండే రిజర్వాయరులో నీళ్ల పెట్టుకోగలిగితే రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలు కరవు వచ్చినా సమర్ధవంతంగా ఎదుర్కునే అవకాశం ఉంది. అది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చూపించే విజన్. మీకు విజన్ లేదు. ఆలోచన లేదు. ఏదో ఒక విధంగా అడ్డం పడాలి కాబట్టి సబ్జెక్టు తెలియకపోయినా అడ్డం పడే పరిస్థితికి వచ్చారు. ఆరోజు మీరు మాట్లాడారు. నీళ్ల వస్తాయి కానీ మీరు ఎక్కడ పూర్తి చేశారన్నారు. హంద్రీనీవా పూర్తి చేస్తాం. చిత్తూరుకు తీసుకు వెళతాం. కుప్పంకు తీసుకు వెళతాం. అదే మాదిరిగా మడకశిరకు కూడా ఈ సంవత్సరం హంద్రీనీవా నీళ్ల తీసుకుపోయే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు)

గాలేరు నగరి పూర్తి చేస్తాం. పులివెందులకు నీళ్లిస్తాం. కడపలో నీళ్లిస్తాం. అనంతపూర్, కర్నూలు అన్ని జిల్లాలకు నీళ్లిచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి చేసుకుంటే కర్నూలు, అనంతపూర్, కడప, చిత్తూరుకు నీళ్ల వస్తాయి. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే ప్రకాశం జిల్లాకు కూడా నీళ్ల వస్తాయి. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే ఫౌండేషన్ వేశాను. మరలా హామీ ఇస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. నేను బాధ్యత తీసుకుని పూర్తి చేస్తామని నేను మీకు తెలియచేస్తున్నాను. దీనివలన మెట్ట ప్రాంతాలైన నెల్లూరు, కడప, ప్రకాశం జిల్లాలు పూర్తిగా బాగుపడే పరిస్థితి వస్తుంది. పట్టిసీమ ద్వారా ఈ అనుసంధానం ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో పోలవరం పూర్తి చేస్తాం. నేను ముందే చెప్పాను. 2019 మార్చి నెలలోపల పోలవరం పూర్తవుతుంది. ఆ నీళ్ల గ్రావిటీతో వస్తాయి. గ్రావిటీతో వస్తే అవసరమైతే ఇంకొక లిఫ్టు పెట్టి ఒక కాలువను తీసుకుని గోదావరి, కృష్ణా అనుసంధానం చేశాం. కృష్ణా –పెన్నా అనుసంధానం చేస్తాం. పెన్నాను అనుసంధానం చేస్తే, అవసరమైతే ఒకటి, రెండు లిఫ్టులు పెట్టుకుంటే మరలా అక్కడ గాలేరు

నగరి కాలువకు వెళుతుంది. హంద్రీనీవా కాలువకు కూడా తీసుకు వెళ్లి మనం ఈ నీళ్లు కూడా ఉపయోగించుకునే పరిస్థితి వస్తుంది.

ఈరోజు ఈ సభలో అందర్నీ ఒకటే కోరుతున్నాను. మంచి కార్యక్రమాలను అడ్డుకోవద్దండి. ఎవరు అడ్డుకున్నారంటే రికార్డులున్నాయి. నిన్న కూడా అన్ని పేపర్లలో గోదావరి కదిలిందని మంచి ఆర్టికల్స్ వచ్చాయి. మరొకవైపు కృష్ణాలో దక్షిణ గంగ పరుగులని బ్రహ్మాండమైన ఆర్టికల్స్, రెవ్యూస్ రాశారు. పవిత్ర సంగమానికి శ్రీకారం చుట్టారని బ్రహ్మాండమైన ఆర్టికల్స్ వచ్చాయి. మీరు పట్టిసీమను రద్దు చేయండి అని మాట్లాడారు. (ప్రతిపక్ష సభ్యుల నుద్దేశించి) ఇదేంటి అధ్యక్షా? మీ మాటను నేను వినుంటే ఈరోజు ఏమయ్యేది? అంటే మీరేదో చెబితే భయపడి రద్దు చేయాలనుకుంటున్నారు. పట్టిసీమ నిరర్ధక ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టు ఏమీ లాభం లేదు అని పట్టిసీమను వైఎస్ఆర్ సీపీ నాయకులు అడ్డుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో రైతులను రెచ్చగొట్టి వారిని అడ్డు పెట్టుకుని ఇష్ట ప్రకారం మాట్లాడారు. పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ పట్టిసీమ ఇంకుడు గుంతే అన్నారు. వీళ్లకి, వాళ్లకి పర్ఫెక్టు కోఆర్డినేషన్. నెగటివ్ కోఆర్డినేషన్. మీ వేవ్ లెంగ్త్ అంతా రెండూ సిమిలర్. ఒకే తానులో గుడ్డ. వైఎస్ఆర్ కాంగ్రెస్, కాంగ్రెస్ చరిత్ర ఒకటే, కల్చర్ ఒకటే. పట్టిసీమ ఎత్తిపోతలకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామని అంటారు. అందుకే మీకు పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఎంఎల్ఏలు రాలేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రజలు చాలా తెలివైన వాళ్లు. వీళ్లకు అధికారం ఇస్తే అభివృద్ధిని అడ్డుకుంటారని చిత్తు చిత్తుగా ఓడించి ఆ జిల్లా నుంచి ఒక్క ఎంఎల్ఏను కూడా వాళ్ల పార్టీ నుంచి గెలిపించలేదు. ప్రజలు చాలా ముందు జాగ్రత్తగా చేశారు.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షం వ్యక్తం చేశారు.)

అక్కడకు మీరు పోయి పట్టిసీమకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తామంటారు. దందాల కోసమే ఈ పట్టిసీమ అని మాట్లాడతారు. ఇదంతా ఏమిటో నాకర్థం కాలేదు. ఇంకొకాయన రాయలసీమ నుంచి పోలవరం ఉనికికే ఇది ప్రమాదమంటారు. మీ ఎంఎల్ఏలు, మీరు మాట్లాడిన మాటలు చూస్తే.... ఇవన్నీ మీ ఉద్దేశం పట్టిసీమ రాకూడదు, రాయలసీమ బాగుపడకూడదు, కడాన మీ ఊరికి నీళ్లు వచ్చినా మీరు భరించలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఎక్కడకు పోతున్నారని నేను అడుగుతున్నాను. ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఆలోచిస్తున్నది. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఈ రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తయారు చేసే వరకూ ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది. నదుల అనుసంధానం ఒక భాగం. భూగర్భ జలాలను పెంచడం, వర్షపు నీటిని ఉపయోగించుకోవడం రెండవ మార్గం. నేను ఈరోజు మన ఎంఎల్ఏలకు, ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. మేము ఒక భగీరథ ప్రయత్నం చేశాం. సంవత్సరంలో పూర్తి చేశాం. పోలవరం ఒక కల. ఎన్నో సంవత్సరాలుగా, తరతరాలుగా మన పెద్దలందరూ

ఆలోచించారు. కలలు కన్నారు. ఈ ప్రాజెక్టు కావాలని కోరుకున్నారు. ఉద్యమాలు చేశారు. కానీ అది ఎప్పుడూ నెరవేరలేదు. ఈరోజు నేషనల్ ప్రాజెక్టుగా పెట్టినప్పుడు ఇంకా కేంద్ర ప్రభుత్వం డబ్బులు కూడా ఇవ్వాలి. మాట్లాడుతున్నాం. కానీ ప్రాజెక్టు మాత్రం ఆగడానికి వీలు లేదు. స్పీడప్ చేశాం. నిన్న కూడా వెళ్లాను. బ్రావర్ కంపెనీ, జర్మన్ కంపెనీ మొత్తం డయాఫ్రంకు కావలసిన టెక్నాలజీ తీసుకు వచ్చారు. దేశంలో ఉండే అతి పెద్ద కంపెనీల నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వచ్చింది. అన్నీ సెట్ చేశాం.

**2.50 pm (33)**

కాంక్రీట్ కూడా సెట్ చేసుకుంటే పనులు ముమ్మరంగా జరుగుతాయి. అనుకున్న సమయంలో పూర్తి చేసే అవకాశం వస్తుంది. అందుకే నిన్న చెప్పాను, అవసరమైతే నెలకొక్కసారి రెండు నెలలకొకసారి పోలవరం ప్రాజెక్టు దగ్గరకు వెళతాను. సమస్యలను క్లియర్ చేస్తాను. ఎట్టి పరిస్థితుల్లో అనుకున్న సమయంలో పూర్తి చేసే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎవరికైనా అనుమానం ఉంటే, ఒకవేళ కేంద్రం చేయాలనుకుంటే, నేషనల్ ప్రాజెక్ట్ అనుకుంటే నాకు ఏ బాధా లేదు. 2018 నాటికి కేంద్రం చేస్తామంటే ఇప్పుడు కూడా వాళ్లకు అప్పజెప్పడానికి నాకు ఎలాంటి అబ్జెక్షన్ లేదని నేను మీకు తెలియజేసుకొంటున్నాను. ఇదొక జఠిలమైన ప్రాజెక్టు, సున్నితమైన ప్రాజెక్టు, కొన్ని వేల గిరిజన కుటుంబాలు ఉన్నాయి. వాళ్లకు రీహ్యాబిలిటేషన్ ఇవ్వాలి. వాళ్లు కోల్పోయిన భూములకు భూములను కొని ఇవ్వాలి. ఇవన్నీ చేసుకుంటూ వాళ్లకు న్యాయం చేయాలి. ఇంకో ప్రక్క ప్రాజెక్టును పూర్తి చేయాలి. రెండూ సమన్వయం చేసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. అదేమాదిరిగా రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరిని కోరేదేమంటే మేము ఫిజియో మీటర్లను పెట్టాం, రెయిన్ గేజ్‌లు పెట్టాం, ఏ గ్రామంలో ఎంత వరకు రెయిన్ వాటర్, భూగర్భ జలాలు ఉన్నాయో రియల్ టైమ్‌లో మీరు చూసే పరిస్థితి వస్తుంది. ప్రధాన మంత్రి గారు మొన్న ఒక ప్రకటన చేశారు. అయిదు లక్షల ఫామ్ పాండ్స్‌ని త్రవ్వడానికి ఈ బడ్జెట్లో శ్రీకారం చుట్టామని చెప్పారు. నేను ఈ హౌసులో మీ అందరికీ అనౌన్స్ చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో మినిమమ్ 10 లక్షలు అనుకున్నాం, కనీసం 5 లక్షల పంట కుంటలు, ఫామ్ పాండ్స్‌ని త్రవ్వే దానికి మీరు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది. దీనికి అందరినీ నేను ఒక్కటే కోరుతున్నాను. పంచాయితీకి 100, రేపు ఊర్లకు వెళ్లుతున్నారు, ప్రతి ఒక్క ఎమ్మెల్యేని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. మీ గ్రామంలో పంచాయితీకి 100 పంట కుంటల్ని ఫామ్ పాండ్స్‌ని త్రవ్వించండి. దానికి డబ్బులు ఎంతవుతుందో ప్రభుత్వం ఇస్తుంది. మీరేమి బాధ పడాల్సిన అవసరం లేదు. నరేగాలో శాంక్షన్ చేస్తాం. శాంక్షన్ చేసిన పనులను మీరు పూర్తి చేయించండి. దాని వల్ల ఉపాధి వస్తుంది, రెండోది భూగర్భ జలాలు పెరుగుతాయి. అదే ఫామ్ పాండ్‌ని మల్టీ పర్పస్‌గా ఉపయోగించుకోవాలని ఒక కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఆ కార్యక్రమాన్ని మీరు చూస్తే భూగర్భ జలాలను పెంచడానికి దీనిని పర్కులేషన్ ట్యాంకులుగా ఉపయోగిస్తాం. ఎప్పుడైనా గానీ వర్షాభావం వచ్చి డ్రై స్పెల్ వస్తే ఇక్కడ నుంచి దగ్గరుండే

ఒక పైపు ద్వారా నీళ్లు తీసుకొచ్చి, ఈ నీళ్లు ఇంకిపోతాయంటే ఒక ప్లాస్టిక్ మల్చింగ్ ఒకటి పెట్టి అందులో నీళ్లు పెట్టి రెయిన్ గన్ ద్వారా, ఒకటి గానీ రెండు గానీ మూడు గాని వెట్టింగులు ఇస్తాం, ఒక్క ఎకరం కూడా మెట్ట పైర్లు ఎండిపోకుండా కాపాడాలనేది ఈ ప్రభుత్వం యొక్క అభిమతం. దీనికి మీరు శ్రీకారం చుడితే ఏ రైతుకు కూడా ఇబ్బంది లేకుండా చేసే బాధ్యతను తీసుకుంటాం. అవసరమైతే లక్ష ఎకరాలకు కావాల్సిన రెయిన్ గన్స్‌ని తయారు చేస్తున్నాం. దీని వల్ల మినిమమ్ అయిదు లక్షలు చేయగలిగితే, పది లక్షలకు శ్రీకారం చుడుతున్నాం. దీని వల్ల వర్షాకాలం కంటే ముందు ఈ రాష్ట్రంలో మైనస్ 8 మీటర్లలో నీళ్లు ఉండాలి. వర్షా కాలం తర్వాత మైనస్ మూడు మీటర్లలో  నీళ్లు ఉండాలి. ఈరోజు గ్రౌండ్ వాటర్ లెవల్‌ని మీరు చూస్తే, 23వ తారీకున చూస్తే  ఇక్కడ చూసినప్పుడు మైనస్ 3గా ఉండేది. మూడు నుంచి ఎనిమిది చూస్తే కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. మిగిలిన ప్రాంతాలన్నీ ఎనిమిది మీటర్ల కంటే పైకి పోయే పరిస్థితి వచ్చింది. ఈరోజు భూగర్భ జలాలను చూస్తే అన్నిటికంటే 19 మీటర్లు వెస్ట్ గోదావరి జిల్లా వచ్చే పరిస్థితి వచ్చింది. 17 మీటర్లు అనంతపురం ఉండే పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు 33 మీటర్లు ఉండే చిత్తూరు జిల్లా ఈరోజు 12 మీటర్లకు వచ్చే  పరిస్థితికి వచ్చింది.  అంటే ఇటీవల కురిసిన వర్షాల వల్ల కొంత వరకు ఉపయోగం వచ్చింది. ఈరోజు ఎక్కడికక్కడ చెరువుల్ని అనుసంధానం చేస్తున్నాం. Cascading of tanks చేస్తున్నాం, నీరు చెట్టు క్రింద పూడిక తీసే బాధ్యతను తీసుకున్నాం.  చెక్‌డ్యామ్‌లు కడుతున్నాం, ఎక్కడ వాగులున్నా వంకలున్నా, నదులున్నా, అన్నింటిలో చెక్‌డ్యామ్‌లు పెద్దఎత్తున చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఒక saturation point కి వెళ్లవలసిన అవసరం ఉంది. దీనిని ఒక ఉద్యమంగా తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మెషిన్స్ ఉన్నాయి.  నీరు చెట్టు క్రింద మెషిన్స్‌ని ఉపయోగించుకుంటాం. నరేగా క్రింద మాత్రం పేదవారికి కూలి పనులు రావాలి. ఒకప్పుడు తక్కువ కూలి ఉంటే కూలి రేట్లను కూడా పెంచాం. ఈరోజు ఏప్రిల్ మేకి ఎండా కాలం కాబట్టి దానికి రేటు కూడా అదనంగా ఇస్తున్నాం. ఇంకోపక్క భూమి బాగా ఎండిపోయి ఉంటే తవ్వడానికి కష్టంగా ఉంటే ట్రాక్టర్లలో నీళ్లు తీసుకొచ్చి ఆ నీళ్లు పెట్టడానికి కూడా లేబర్‌ని ఉపయోగించి దానికి కావాల్సిన డబ్బులిస్తున్నాం. అన్ని పనులు చేస్తున్నాం.  మధ్యాహ్నం, నిన్న కూడా కోర్టులో మనం చూస్తే comment చేశారు. మధ్యాహ్నం పని చేయలేకపోతే సాయంత్రపూట లేక రాత్రిపూట పని చేసుకునే అవకాశం ఉంది. ఎన్ని యూనిట్లు చేస్తారో అన్ని యూనిట్లకు డబ్బులిచ్చే వెసులుబాటు ఇచ్చాం. పగలంతా ఎండలున్నాయి కాబట్టి సాయంత్రపూట పోయి ఒక అయిదారు గంటలు పని చేసుకుంటే ఆ కుటుంబానికి కూలి వస్తుంది. మళ్లా రేట్లను కూడా పెంచాలనుకొంటున్నాం. టైమ్ అండ్ మోషన్ సర్వే కూడా చేయాలి. అది కూడా చేసి ఇప్పుడిచ్చే రూ.160 నుంచి రూ.180, రూ.190 వరకు ఇచ్చే అవకాశం ఉంది. ఏమేమి చేయాలో ఈ ప్రభుత్వం ఎప్పటికప్పుడు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. దయచేసి గౌరవ సభ్యులందర్నీ కోరుతున్నాను. మీరు కూడా దృష్టి పెట్టండి. దీని పైన దృష్టి పెడితే మంచి ఫలితాలు వస్తాయి. ఈ ప్రాజెక్టులో చాలా బాగా చేసి రైతులు ఉదారంగా ల్యాండ్

మొత్తం ఇచ్చారు. ఈరోజు ఇక్కడ చూస్తే మొత్తం చూసినప్పుడు, ఇప్పటికే ప్రభుత్వం ఖర్చు పెట్టిన డబ్బులు రూ.12800 కోట్లు ఖర్చు పెట్టాం. ఏదైతే ప్రాధాన్యతా క్రమంలో చేసే ప్రాజెక్టులకి రూ.12800 కోట్లు ఖర్చు పెట్టాం. అదే మాదిరిగా నరేగా క్రింద రూ.2500 కోట్లు ఖర్చు పెట్టాం. ఈ సంవత్సరం మళ్లా బడ్జెట్లో నిధులను కేటాయించాం. అవసరమైతే అదనంగా కూడా కేటాయించి పూర్తిగా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటున్నాం. దీంట్లో అవసరమైతే ఏ విధంగా బారో చేయాలో చేస్తున్నాం. పోయిన సంవత్సరం మేము బడ్జెట్లో కేటాయించిన దాని కంటే ఎక్కువ ఖర్చు పెట్టాము. ఈరోజు ఇవన్నీ లెక్కలు చూసినప్పుడు, ఎప్పటికప్పుడు ఈ లెక్కలన్నీ మీరు చూస్తున్నారు, ఏది కూడా ఏ బడ్జెట్లోనైనా కొన్ని ఇబ్బందులు ఉంటే చూస్తున్నాం తప్ప, ఇరిగేషన్‌కి మాత్రం అధిక ప్రాధాన్యతనిస్తున్నాం. ఇవన్నీ పూర్తి చేయడానికి ముందుకు పోతున్నాం. ఇక్కడ ఈ ప్రాజెక్టుకు వచ్చినప్పుడు భూములిచ్చిన రైతులకు, ఇంత పెద్ద ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసిన సంబంధిత జిల్లా యంత్రాగానికి, వాటర్ రిసోర్స్ మినిస్ట్రీ, జలవనరుల శాఖలో ఉండే ఇంజనీర్లను, ఇ ఎన్‌సి మొదలుకొని లాస్ట్ వరకు పని చేసిన వ్యక్తులను చివరకు అక్కడ పని చేసిన కాంట్రాక్టర్ గానీ సిబ్బందికి గానీ అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఇది అయిదు సంవత్సరాల పాటు కాంట్రాక్టర్ మెయిటెంగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఈరోజు ప్రాజెక్టుని పూర్తి చేయడమే కాదు. మనం ఒక్క పైసా కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు. కేవలం కరెంటు చార్జీలను మాత్రమే మనం బేర్ చేస్తే అయిదు సంవత్సరాల పాటు రిపేర్లన్నీ వాళ్లే చేస్తారు. అది కూడా వాళ్లకే అప్పజెప్పాం. ఈ ప్రాజెక్టు ఒక శుభారంభం. రాష్ట్ర భవిష్యత్తుకి ఒక నాంది. మొత్తం ప్రాజెక్టు డీటెయిల్స్‌ని మీరు చూస్తే ముఖ్యాంశాలు ఇవి. మొత్తం నీటి విడుదల 240 క్యూసెక్కు అంటే 8500 క్యూసెక్కులు. కనీస నీటిమట్టం ప్లస్ 14 తీసుకుంటున్నాం. ఎవ్వరికీ అనుమానం అవసరం లేదు. ప్లస్ 14 పైన వస్తే సముద్రంలోకి పోతాయి. 14 మీటర్ల కంటే క్రింద ఉంటే ఈస్ట్ గోదావరి వెస్ట్ గోదావరి కాలవలకు వెళతాయి. అందుకనే చాలా జాగ్రత్తగా ప్రణాళికలను రూపొందించాం. దుర్మార్గులు ఉంటారు కాబట్టి మనం మంచి ఉద్దేశంతో పని చేసినా రెచ్చగొట్టి, పాపం వాళ్లు రాజకీయ లబ్ది పొందాలనుకుంటారు. కాబట్టి ఆ అవకాశం కూడా ఇవ్వకూడదని ప్లస్ 14 పెట్టామని నేను మీకు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా నీటి విడుదల మట్టం ప్లస్ 42.50 మీటర్లు పెట్టాం. పంపుల రకాలు వర్టికల్ టర్బైన్ పంపులు, పంపుల సంఖ్య 24, ఒక పంపు నీళ్లను విడుదల చేసే సామర్థ్యం 10 క్యూసెక్కు, అంటే 354 క్యూసెక్కులు. పైపు లైన్లు 12 వరుసలు 3.2 మీటర్ల వ్యాసం. 18 మిల్లీ మీటర్ల మందం.

**మ. 3.00 (34)**

పైప్‌లైన్ల పొడవు ప్రతి ఒక వరుసకు 3.925 కిలోమీటర్లు. ప్రతి పంపు సామర్థ్యం 5,300 హెచ్.పి. 3.95 మెగావాట్లు. ప్రతి మోటారు సామర్థ్యం 6,300 హెచ్.పి. 4.70 మెగావాట్లు. మొత్తం కావల్సిన విద్యుత్ 113 మెగావాట్లు. అవన్ని కూడా మనం పూర్తిచేసుకున్నాం. ఇది ఒక విజయం. ఈ విజయం తరువాత

భవిష్యత్తులో పోలవరం ఒక విజయం. అంతకు మునుపే హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులు ఆనాడు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు శంఖుస్థాపన చేసిన ప్రాజెక్టులను మళ్లీ మేమే నిర్మాణాలను పూర్తిచేసి ఆ ప్రాజెక్టులను ప్రారంభించుకుంటాం. అవేకాకుండా సంగం బ్యారేజీ. నెల్లూరు బ్యారేజీకి సంబంధించిన ఆనకట్ట నిర్మాణాన్ని పూర్తిచేస్తున్నాం. అలాగే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేస్తాం. ఇప్పటికే తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తిచేశాం. అలాగే, వంశధార ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా పూర్తిచేస్తాం. అక్కడ భూసేకరణకు సంబంధించిన సమస్యలుంటే, అక్కడి మంత్రి గారిని సంబంధిత ఎమ్మెల్యేలను నేను కోరాను. ఆ సమస్యను పరిష్కారం చేయమని కోరాను. సమస్య పరిష్కారం అయితే, భూములు కోల్పోయే నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుంది. డబ్బులకు సమస్య లేదు. ఆ సమస్యలను కూడా పరిష్కరిస్తాం. అవసరమైతే వంశధార, నాగావళి నదుల అనుసంధానం చేస్తాం. ఒక ప్రక్క నదుల అనుసంధానం ఇంకో ప్రక్క కాలువ పనులను పూర్తిచేయడమే కాకుండా ఇంకోవైపున వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చి ప్రతి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వాలనేదే ఈ ప్రభుత్వం యొక్క అభిమతం. దీనివల్ల రైతాంగానికి చాలా వరకు ఇబ్బందులు తగ్గుతాయి. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించవల్సిందిగా మరొకసారి కోరుకుంటూ, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని సకాలంలో పూర్తిచేసినందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. కొంత మంది అడ్డం పడినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, కుతంత్రాలు చేసినా ప్రభుత్వం తీసుకున్న చొరవవల్ల పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేయగలిగాం. అందుకు రైతాంగం పూర్తిగా సహకరించింది. ఆ పథకం నిర్మాణంలో పనిచేసిన ప్రతి ఒక్కరూ సహకరించారు. వారందరికి మనస్ఫూర్తిగా ఈ హౌస్ ద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఆ సందర్భంగా ట్రెజరీ బెంచ్ వైపు సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డి గారు............

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన నిర్మాణాన్ని పూర్తిచేశామని చంద్రబాబు నాయుడు గారు చాలా గొప్పగా చెప్పుకున్నాడు. నిజంగానే ఆశ్చర్యం వేస్తోంది. ఎందుకంటే పట్టిసీమ ప్రాజెక్టులో నీటి స్టోరేజ్ కెపాసిటీ లేదు. ఇది అందరికి కూడా తెలిసిన విషయమే. పట్టిసీమ ప్రాజెక్టులో స్టోరేజ్ కెపాసిటీ లేదు, నీళ్లు స్టోర్ చేసే కెపాసిటీ లేదనే విషయం అందరికి తెలిసినా కూడా ఇదే పోలవరం ప్రాజెక్టు కట్టడం కోసమని చెప్పి, రూ. 1,600.00 కోట్లు నీళ్లపాల్జేశారు. పోలవరం వరం ఎందుకు అయ్యిందంటే, దానికి కారణం పోలవరంలో 190 టి.ఎం.సి.ల live storage capacity ఉంది కాబట్టే........

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా.......

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం జగన్మోహన్ రెడ్డి గారు, దయచేసి కూర్చోండి. Yes, Chief Minister garu....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఈ హౌస్‌లో first time M.L.A. ఇరిగేషన్ చాలా difficult subject. Real గా చెబుతున్నాను. ఇక్కడ చాలా మంది ఐదారు పర్యాయాలు ఎమ్మెల్యేలయ్యారు. అన్నింటిని అధ్యయనం చేశారు. ఇక్కడ మాకు Ex. Minister కూడా ఉన్నారు. అదే మాదిరిగా మీరు కూడా Ex. Minister. మీకు తెలుసు. ఇరిగేషన్ అంటే ఎంత complicated, ఎంత difficult అనే విషయం మీకు తెలుసు. ఒక ఇష్యూ చెబుతాను. "రామాయణం అంతా విని, రాముడు సీతకు ఏం కావాలన్నట్టుగా" ఉంది ఇప్పుడు వీళ్లు చెప్పింది చూస్తే. నేను ఏమి చెప్పాను. గోదావరి నదికి వరదలు ఎప్పుడు వస్తాయి? జూన్ మాసంలో గోదావరి నదికి వరదలు వస్తాయి. ఒకప్పుడు కృష్ణా నదికి కూడా జూన్ మరియు జూలై మాసంలో వరదలు వచ్చే పరిస్థితి ఉండేది. కర్ణాటక రాష్ట్రంలో ఆల్మట్టి డ్యామ్‌ను నిర్మించడమే గాకుండా ఎత్తును పెంచారు. అలాగే నారాయణాపూర్ డ్యామ్‌ను ఆ రాష్ట్రమే నిర్మించింది. జూరాల ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. మహారాష్ట్రలో కూడా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు వచ్చాయి. ఎక్కడ ఏమేమి జరిగాయనే విషయాలు మీకు కూడా బాగా తెలుసు. అక్కడ నుంచి మనకు ఇక్కడ శ్రీశైలం ప్రాజెక్టు ఉంది. అట్లాగే నాగార్జున సాగర్ మరియు పులిచింతల ప్రాజెక్టులు ఉన్నాయి. దీని వల్ల నీళ్లు రెండింటికీ ఒకేసారి రావు. ఒకటి వరద వచ్చే పరిస్థితే లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఉంది. వీళ్లకు చాలామందికి అవన్నీ కూడా తెలియకపోవచ్చు. ఎందుకంటే, ఈజీగా ఒక సంవత్సరంలో మేం అధికారంలోకి వస్తాం, అన్నీ తెలుసు అనుకుంటే భ్రమే అవుతుంది. ఏదంటే అది మాట్లాడితే అపహాస్యం పాలవుతాం. నేను ఎన్నిసార్లు చెప్పినా ఈ మాటే చెప్పాను. ఏం చెప్పాను నేను? అక్కడ ఉండే వాళ్లలో చాలా మంది first time ఎమ్మెల్యేలుగా వచ్చారు. ఇక్కడ కూడా చాలా మంది మొదటి సారి ఎమ్మెల్యేలుగా వచ్చారనుకోండి అది వేరే విషయం. అయితే ఇక్కడ జరిగిందేమిటంటే, గోదావరి నదిలో లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టాం. 8,500 క్యూసెక్కుల నీటిని తీసుకువస్తున్నాం. జూన్ మాసంలో కృష్ణా డెల్టాలో పంటలు వేసే కాలం ప్రారంభమవుతుంది. రిజర్వాయర్ కట్టనవసరం లేదు. ఈ నీళ్లు సముద్రంలోకి పోవు. సముద్రంలోకి పోవాలని మీరు ఊహించుకుంటున్నారు. కానీ, ఆ నీళ్లు సముద్రంలోకి పోవు. కృష్ణా డెల్టాలోని పంట కాలువలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు పోతాయి. కృష్ణా డెల్టాకు నీళ్లు పోతాయి. కృష్ణా డెల్టాలో 90-100 రోజుల లోపు పంట చేతికి వస్తుంది. అందుకు గాను కృష్ణా డెల్టాకు పట్టిసీమ ప్రాజెక్టు నుండి 150 టి.ఎం.సి.ల నీరు కావాలి. 170 టి.ఎం.సి.ల నీరు వాడాం. 170 టి.ఎం.సి. నీటిలో మనం తీసుకువచ్చేది 80 టి.ఎం.సి. నీరు. మధ్యలో ఉండే రివర్స్ ద్వారా మరో 20-30 టి.ఎం.సి. నీరు వస్తే, మొత్తం 100 టి.ఎం.సి. నీరు అవుతుంది. ఆ నీటిని శ్రీశైలం ప్రాజెక్టులో నిల్వ చేసుకుంటాం. నేను ఇంతకు మునుపే చెప్పాను. శ్రీశైలం నీటిని కర్నూలులో, కడపలో, అనంతపురంలో, చిత్తూరులో, నెల్లూరులో కొన్ని వందల

టి.ఎం.సి. నీటిని నిల్వ చేసుకోవచ్చు. అక్కడ నీళ్లు నిల్వ చేసుకుంటే, శ్రీశైలం ప్రాజెక్టులో, నాగార్జునసాగర్ ప్రాజెక్టులో, క్రిందనున్న పులిచింతల ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసుకోవచ్చు. ఆ విధంగా నీటిని నిల్వ చేసుకున్నట్లైతే రాష్ట్రంలో కరవే రాదు. నేను ఆ విషయాలను గురించి చెబుతుంటే ఏదో మాట్లాడుతున్నారు. సముద్రంలోకి వృథాగా పోయే నీళ్లను పట్టిసీమ ద్వారా కృష్ణానదికి తీసుకువచ్చి కృష్ణా డెల్టా రైతాంగానికి సాగునీటిని అందిస్తాం. పైన వాడే నీటిని నిలబెడతాం. ఆ నీళ్లను తీసుకుపోయి సాగునీరు అందిస్తామని చెబుతుంటే, ఏదో తెలియక మాట్లాడుతున్నారు. రిజర్వాయర్ కట్టలేదు, కాబట్టి వేస్ట్, గంగలో పోసేశారని మాట్లాడుతున్నారు. First of all సబ్జక్ట్ అర్థం చేసుకోండి. సబ్జక్ట్ తెలియకపోతే, నేర్చుకుని మళ్లీ రండి. కానీ, అడ్డదిడ్డంగా మాట్లాడి ఏదో ఒకటి మాట్లాడటమంటే, నాకైతే నవ్వొస్తుంది. నాకైతే జగన్మోహన్ రెడ్డిని చూస్తుంటే ఆశ్చర్యమేస్తోంది. ఎప్పుడూ నవ్వుతుంటాడు. మీరందరూ ఆలోచించాలి. ఎప్పుడైనా ఒక వ్యక్తి ఎప్పుడు నవ్వుతాడంటే, అలవాటైపోయి నవ్వుతాడు. లేకపోతే వెకిలి నవ్వులు నవ్వుతాడు. లేకపోతే ఏమి తెలియనప్పుడు నవ్వుతాడు.  నాకు అదే అర్థం కావడం లేదు.  నేను ఒక సీరియస్ సబ్జక్ట్ పైన మాట్లాడుతున్నాను.  నేను వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను అడుగుతున్నాను. నేను చెప్పింది మీకు అర్థమైందా?

(ఆ సందర్భంగా ప్రతిపక్షసభ్యులు "అర్థం కాలేదు" అంటూ వారి స్థానాల నుంచి చేతులు తిప్పారు)

అర్థం కాకుంటే, మళ్లీ చెబుతాను వినండి. అందుకేనయ్యా, మళ్లీ చెబుతాను వినండి. మీ అందరికి పాఠాలు చెబుతాను. మీకందరికి పాఠాలు అర్థం కావాలి. అందుకనే చెబుతున్నాను. గోదావరికి పైన పోలవరం ఉంది. గోదావరి ఎక్కడుందో మీలో సగం మందికి తెలియదు. మీలో చాలా మంది గోదావరిని చూడలేదు. పోయి చూడాలి. రాయలసీమలో ఉండే వాళ్లు గోదావరిని చూసి ఉండరు. గోదావరికి వెళ్లాలి. మొన్న పుష్కరాలకు వెళ్లి ఉంటే కాస్త పుణ్యమైనా వచ్చేదేమో గానీ, అక్కడకు కూడా మీరు పోయినట్టుగా నాకు కనబడటం లేదు. గోదావరి పైన పోలవరం వస్తోంది. ఆ విషయం మీకు తెలుసో, తెలియదో నాకైతే తెలియదు. కృష్ణా నది పైన నీళ్లు రావడం లేదు. ఈ సంవత్సరం 66 టి.ఎం.సి.ల నీళ్లు వచ్చాయి. పంటలకు కాదు తాగడానికే నీళ్లు రాలేదు. నిన్న మళ్లీ కర్ణాటక గవర్నమెంట్ ఆల్మట్టి డ్యామ్ ఎత్తును మళ్లీ 524 మీటర్ల వరకు కట్టుతామని అంటోంది. వాళ్లు 524 మీటర్ల ఎత్తుకు ఆల్మట్టి డ్యామ్‌ను నిర్మిస్తే మనకు వచ్చే నీళ్లు కూడా రావు. మనం పోరాడుతున్నాం. కోర్టుల్లో ఉన్నాయి. ఒకప్రక్క ఇంతకు ముందు రెండు రాష్ట్రాలు మన పైన ఉండేవి. అందులో ఒకటి కర్ణాటక రాష్ట్రం కాగా రెండవది మహారాష్ట్ర,  ఇప్పుడు మూడవ రాష్ట్రం తెలంగాణ కూడా వచ్చింది. ఇప్పుడు ఈ ప్రాజెక్టులను మీరు చూస్తే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్స్ ఏర్పాటు చేయాలనుకుంటోంది. తద్వారా  మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది. అయితే, రెండు కూడా కృష్ణా డెల్టా పైన ఒక

ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారు. రెండు కంబైండ్ రాష్ట్రాలు కాబట్టి ట్రిబ్యునల్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గోదావరి పైన ఇంకో ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేశారు. ఈరోజున మీరు చాలా ఆషామాషీగా తీసుకుంటున్నారు. కానీ, అది చాలా సీరియస్ ఇష్యూ. భావితరాల భవిష్యత్తుకు సంబంధించిన సీరియస్ ఇష్యూ ఇది. ఈరోజు ఈ రెండు రాష్ట్రాల మధ్య కొన్ని సమస్యలున్నాయి. మన పైన ఉన్న వాళ్లు ప్రాజెక్టులను నిర్మించుకున్నారు. పైన ప్రాజెక్టులను నిర్మిస్తే క్రిందకు నీళ్లు రావు. నీళ్లు రానప్పుడు మనం ఇబ్బందులు పడతాం. ఎప్పుడో వరద వస్తేనే మనకు నీళ్లు వచ్చే అవకాశం వస్తుంది. అట్లా అని కృష్ణా నదికి నీళ్లు పైనుంచి వస్తాయని మనం ఆలోచించుకుంటూ, ఎదురుచూసుకుంటూ కూర్చుంటే చివరకు తాగడానికి కూడా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. కోర్టుకు వెళ్లాం. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు చెప్పాం. బచావత్ అవార్డ్ ప్రకారం ట్రిబ్యునల్‌లో మనకు వచ్చింది. అది కూడా మీరు ఎన్నైతే మాట్లాడుతున్నారో పది సంవత్సరాల్లో మీరు చేసిన తప్పుడు విధానాల వలన బ్రిజేష్ కుమార్ మిశ్రా మొత్తం నీళ్లను ఇష్టప్రకారంగా ఇచ్చారు. పనికిరాని అడ్వకేట్లను పెట్టినందువల్ల మొత్తం అది కూడా దెబ్బతినే పరిస్థితికి మనం వచ్చాం. అక్కడి ఇష్యూను మళ్లీ మనం కోర్టులో వేశాం. అది తేలాల్సిన అవసరముంది. అది తేలినప్పుడు మనకు ఇబ్బందులు వస్తున్నాయి. ఇబ్బందులను అధిగమించడానికి మనం ఈ పని చేశాం. ఈరోజున నేను చెప్పిందేమిటంటే, గోదావరి నదిలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా దినానికి 8,500 క్యూసెక్కుల నీటిని తీసుకువస్తామని చెప్పాను.

**3.10PM (35)**

ఇబ్బందుల్ని అధిగమించేందుకే ఈ పనిచేశాం. ఈరోజు నేను చెప్పింది పట్టిసీమ ద్వారా రోజుకు 8500 క్యూసెక్కులు నీరు తీసుకు వస్తాం అని చెప్పాం. అక్కడ గోదావరి నీళ్లు సముద్రంలోకి పోతాయి. ఇక్కడ కృష్ణా డెల్టా కింద పంటపొలాలకు వెళతాయి. బ్యారేజ్‌లో మూడు టీఎంసీల నీరు మాత్రమే స్టోరేజ్ కెపాసిటీ ఉంది. ఇంకొక టిఎంసీ పూడిక తీస్తే వస్తుంది. నాలుగు టిఎంసీల నీటిని ఇక్కడ పెట్టుకో గలుగుతాం. ఎప్పటికప్పుడు నీళ్లు కాలువల ద్వారా పొలాలకు వెళతాయి. పొలాలకు 170 టిఎంసీ నీరు ఒక పంటకు వాడుతున్నాం. మనం 85టిఎంసీల నీరు తెస్తున్నాం. 80 టిఎంసీ నీళ్లు ఎప్పటికప్పుడు ఉపయోగించుకుంటాం. ఎన్నిరోజులు వరదలు వస్తాయో ఎన్నిరోజులు సముద్రంలోకి నీళ్లు పోతాయో ఆనీటితో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒక్క ఎకరాకు నష్టం లేకుండా చేస్తూ, మిగిలిన నీళ్లు తీసుకువస్తాం. ఆ నీళ్లను ఉపయోగించుకుంటే, ఇక్కడ వాడేనీరు పైన ఉపయోగపెట్టుకోవచ్చు అంటే మళ్లా అంటున్నారు ఎక్కడ ఉపయోగపెడతారు, ఎక్కడ రిజర్వాయర్ ఉంది అంటున్నారు. మీకేమన్నా విషయం అర్థం కాకపోతే చెప్పండి భేషజం లేదు, ఇంకా ఒకసారి చెబుతాను, రెండుసార్లు చెబుతాను, మూడుసార్లు చెబుతాను అవసరం అయితే బయట ఒక క్లాసు పెట్టుకుందాం. ఎక్సపర్ట్సను పిలిపిస్తాను

మీ అందరుకూ అర్థమయ్యేట్లు చెప్పిస్తా వినండి, నేర్చుకోండి. విన్న తరువాత ఏదైనా మెరుగైన విధానం ఉంటే మీరు చెప్పండి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం. సభ్యులు శ్రీ బి.ప్రసాద్ తమ సీట్లో కూర్చొని మాట్లాడుతూ, మీరు ప్రతిపక్షాలు చెప్పింది వినండి అన్నారు. )

దానికి కూడా నేను ఒప్పుకుంటాను. ఈ అసెంబ్లీలో పుచ్చలపల్లి సుందరయ్య వంటి పెద్దపెద్ద మేధావులు ఇక్కడ పనిచేసిన అసెంబ్లీ ఇది. ఈరోజు నాకు భేషజం ఏమి లేదు. నాకు తెలియకపోతే విషయాన్ని నేర్చుకుంటాను, మీరు చెప్పినా నేర్చుకుంటాను. మీరు అలా కావాలనుకోవడం లేదు. మీరు వితండవాదం చేస్తున్నారు. మేము పట్టిన కుందేటికి మూడే కాళ్లని మీరు చెప్పిందే చెప్పుకుంటూ కూర్చుంటున్నారు. అది మంచిది కాదని చెప్పి మీకు తెలియజేస్తున్నాను.

(చెప్పిందే చెబుతున్నారు, బోర్ కొడుతుంది అంటూ ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం )

ఇంతకు మునుపు గత అసెంబ్లీలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తేది.17-03-2015లో మాట్లాడారు. ఈ విషయంపై ఎక్కువ సమయం తీసుకొని ఎక్కువ నిందారోపణలు చేయడం కోసం నేను మాట్లాడటం లేదు. ఇంత వరకు నేను సబ్జెక్ట్‌పై మాత్రమే మాట్లాడాను. ఈ సబ్జెక్ట్‌లో ఏం చేశారు, ఏంచేస్తున్నారు, ఏం జరుగుతుందని అధికారపక్షం వారిని అడుగుతున్నాను. దయచేసి పట్టిసీమ ప్రాజెక్టును రద్దు చేయండి. పోలవరంపై ధ్యాస పెట్టి పూర్తి చేయండి. నిధులు ఎక్కువగా ఉంటే ఆ నిధులు గాలేరు-నగరి, హంద్రీ-నీవా, వెలిగొండ ప్రాజెక్టులకు ఖర్చుపెడితే, ప్రాజెక్టులు పూర్తవుతాయి. పోలవరంపై ఎక్కువ శ్రద్ధపెడితే ప్రాజెక్టులు పూర్తవుతాయా అని ఆరోజు కూడా ఇదే మాట మాట్లాడారు. నేను ఆరోజు చెప్పాను, ఈరోజు చెబుతున్నాను. మూడు సంవత్సరాలు పడుతాయి, ఎంత డబ్బులు కావాలో అంత డబ్బులు పెట్టాం. నేను కొత్తగా ప్రాజెక్టులు ఇవ్వలేదు. ఆరోజు మీరు ఇచ్చిన ప్రాజెక్టులే మీరు జలయజ్ఞం అని చెప్పి, ధనయజ్ఞం చేసిన ప్రాజెక్టులను ప్రక్షాళన చేసి పూర్తిచేసే బాధ్యతను తీసుకున్నాను. అదే హంద్రీ-నీవా. ప్రాజెక్టుల వద్ద నిద్రపోయాను. నగరీ-గాలేరు ప్రాజెక్టుల వద్ద నిద్రపోయాను. ఇప్పుడు ధైర్యంగా చెబుతున్నాను. ఈ సీజన్‌లో తప్పకుండా ప్రాజెక్టులను పూర్తి చేస్తానని చెప్పాను. నేను ఒకటే కోరేది అవసరమైతే తదుపరి సమావేశంలో అన్ని చర్చిద్దాం. చదువుకొనిరండి, ఎక్సపర్ట్‌ను పెట్టుకొండి, సబ్జెక్ట్‌ను స్టడీ చేయండి, మంచి ఉంటే చెప్పండి మీనియోజకవర్గానికి కూడా నీళ్లిచ్చే బాధ్యతను కూడా నేను తీసుకుంటాను. అపోజిషన్ పార్టీ అని వదలిపెట్టే సమస్యే లేదు. మళ్లీ ఆ నియోజకవర్గాల్లో కూడా తెలుగుదేశం పార్టీ గెలవాలి కాబట్టి అక్కడా పనులు చేస్తాం. రాబోయే రోజుల్లో175 నియోజక వర్గాల్లో గెలవాలి కాబట్టి అన్ని నియోజక వర్గాల్లో యూనిఫాంగా పనులుంటాయి.

బ్రహ్మాండంగా చేసి రాష్ట్రాన్ని ఒక కరవు రహిత రాష్ట్రంగా చేస్తాం. మీకు విషయం తెలియకపోతే మాత్రం కన్‌ఫ్యూజ్ చేయొద్దండి.

(ఈ సందర్భంలో వైఎస్ఆర్‌సీపి సభ్యులు శ్రీ బి.ప్రసాద్ మీరు కన్‌ఫ్యూజ్ కావద్దు అన్నారు. )

దయచేసి కన్‌ఫ్యూజ్ చేసి ప్రజల్ని మభ్యపెట్టడానికి ప్రయత్నం చేయద్దండి, అది మీకు మంచిది కాదు, రాష్ట్రానికి మంచిది కాదు, ఇది గుర్తుంచుకోవాల్సిందిగా మరొక్కసారి కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, తెలియని వ్యక్తికి అయితే చెప్పొచ్చు. తెలిసిన వ్యక్తితో అయితే మాట్లాడొచ్చు. కాని అన్నీ తెలుసు అనే అజ్ఞానితో మాట్లాడటం మాత్రం ఎవరిచేత కాదు. చంద్రబాబు నాయుడు గారి పరిస్థితి అది.

(ఈ సందర్భంలో జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు తమ స్థానం నుండి లేచారు. )

అధ్యక్షా, ఇక్కడ పోలవరం ప్రాజెక్టుకు స్టోరేజ్ అన్నది లేదు. పోలవరం ప్రాజెక్టు చంద్రబాబు నాయుడు గారికి అనుకూలంగా ఉంటే, దానిని పోలవరం ప్రాజెక్టులో నీళ్ల ముందే చెరిపేస్తారు. పోలవరం ప్రాజెక్టు లో మామూలుగా జూలై 15తరువాత నీళ్లు అక్కడకు ఎక్కువగా వస్తాయి. ఏ టైంలో అయితే పోలవరం ప్రాజెక్టులో నీళ్లు పొంగుతాయో అంటే జులై 15 నుండి సుమారు నవంబర్ వరకు నీళ్లు ఎక్కువగా ఉంటాయి. అదే విధంగా సెప్టెంబర్ అక్టోబర్ ప్రాంతాల్లో కృష్ణానదిలో వరద నీరు అదే విధంగా వస్తాయి. ఇది అందరికీ తెలిసిన విషయం. అందుకనే స్టోరేజ్ కెపాసిటి అన్నది పెడితేనే దీనిని మనం ప్రాపర్‌గా యుటిలైజ్ చేసుకోగలుగుతామని దశాబ్దాల ముందు దీనిపై ప్లానింగ్ జరిగి పోలవరం ప్రాజెక్టు అన్నది కట్టడం చేశారు.

ఈ దిశగానే ఈరోజు చంద్రబాబు నాయుడు గారు పట్టిసీమ, పట్టిసీమ అంటున్నారు. చంద్రబాబు నాయుడుగారు నీటిని కిందికి డైవర్ట్ చేయగలుగుతున్నారు అంటే నీరు కిందికి పోతున్నాయి అంటే అందుకు కారణం పోలవరం కుడికాలువ. ఆ పోలవరం కుడి కాలువకు 70శాతం పనులు చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది ఆ దివంగతనేత ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డి గారే. It is an undisputable fact. రాజశేఖరరెడ్డి గారు ఆపని చేశారు కాబట్టే ఈరోజు చంద్రబాబు నాయుడు గారు ఇలా పోలవరంలో లిఫ్ట్ పెట్టి నీళ్లు అలా కాలువలో వేస్తే, నీళ్లు కిందికి ఇలా వస్తున్నాయని చెప్పగలుతున్నారు. ఇక్కడ ఇంకొకటి కూడా చెప్పాలి. ఇక్కడ అదే 1600కోట్ల రూపాయలు పోలవరం ప్రాజక్టుకు కేటాయిస్తే, పోలవరం ప్రాజెక్టు ఒక కొలిక్కి వచ్చేది. అదే రూ.1600కోట్లు గాలేరు-నగరి మీద ఖర్చుపెట్టి ఉంటే ప్రాజెక్టులు పూర్తయ్యేది. అదే రూ.1600కోట్లు హంద్రీ-నీవా మీద ఖర్చుపెట్టి

ఉంటే బహుశా హంద్రీ-నీవా కూడా ఒక కొలిక్కి వచ్చేది. రూ.1600కోట్లు రూపాయలు పట్టిసీమ మీద పెట్టి నీళ్లపాలు చేశారు చంద్రబాబు నాయుడు గారు.

పట్టిసీమవల్ల కృష్ణా డెల్టాను కాపాడాను అంటున్నారు. నాకు ఆశ్చర్యం అధ్యక్షా. 180 టిఎంసీల కృష్ణా డెల్టాను చంద్రబాబు నాయుడు గారు 4 టిఎంసీల నీరు పట్టిసీమ నుండి ఇచ్చి కాపాడారట. ఇది ఆయన చెబుతా ఉన్నాడు చెవ్వుల్లో పువ్వులు పెట్టుకొని మేము వింటున్నాం. నిజంగా ఇంతకన్నా దారుణం ఏదీ ఉండదు. నాలుగు టిఎంసీల నీళ్లు పట్టిసీమ నుండి ఇచ్చేది, 180టిఎంసీలుండే కృష్ణా డెల్టాను ఏరకంగా కాపాడుతారు అధ్యక్షా? ఇదే చంద్రబాబు నాయుడు గారు చెబుతూ పోతుంటాడు మేము వింటూనే ఉంటాం.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది. ఈ దశలో జలవనరుల శాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరారు. )

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నిజంగా ఇప్పుడు క్లాస్ తీసుకోవాలి.ఇంక లాభం లేదు అధ్యక్షా. ఎందుకంటే, నేను ఎం చెప్పాను అధ్యక్షా? వదలిపెట్టం. ఇదేవిధంగా నేను మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పడు జనార్ధనరెడ్డి గారు ఉండేవారు. ఏది మాట్లాడినా ఇలాగే మాట్లాడేవారు. నేను ఆరోజు వారికి ఒక మాట చెప్పాను. జనార్ధనరెడ్డి గారూ, మీకు ఏది అర్థం కాదు, నేను చెప్పినా నీవు వినవు. రాబోయే ఎన్నికల్లో నువ్వు గెలవవు అని చెప్పాను. తదుపరి ఎన్నికల్లో ఓడిపోయాడధ్యక్షా.

(అధికరపక్ష సభ్యులచే చప్పట్లు. )

పంజాగుట్ట కాలనీలో రోడ్డు వెడల్పు చేస్తున్నాను. ఆయన అసెంబ్లీలో రోడ్డు వెడల్పు చేయడానికి వీలు లేదు అంటారు. నీవు ఎవరయ్యా చెప్పడానికి అంటే, నేను చెబుతున్నాను నీవు ఆరోడ్డు వెడల్పు చేయడానికి వీలు లేదు అన్నారు. ప్రజా ప్రయోజనాలకోసం రోడ్లు విస్తృతం చేస్తాం అందుకు అక్కడ అందరూ ఒప్పుకున్నారు. ఓనర్స్ ఒప్పుకున్నారు. నీకు అభ్యంతరం ఏమిటయ్యా అని అడిగాను, వాళ్లు ఒప్పుకున్నా నేను ఒప్పకోను అన్నారు.

( ప్రతిపక్ష నాయకుడు 'సంబంధం లేని విషయం చెబుతున్నారు అధ్యక్షా' అన్నారు. )

అదేవిధంగా హైటెక్ సిటీ నేను కడతాను అంటే, వీళ్ల తండ్రిగారు కూడా మాట్లాడారు హైదరాబాదు అభివృద్ధి అంటే ఎయిర్‌పోర్టు నుండి హైటెక్ సిటీకి రోడ్డు ఉంటేనే సరిపోదు అని మాట్లాడిన పెద్దమనుష్యులు అధ్యక్షా వీరు. అదే హైటెక్ సిటీ, ఈరోజు సైబరాబాద్ నగరం అయింది. దాని ద్వారా తెలంగాణాకు ఆదాయం వచ్చింది.

ఆరోజు ఆ ఎంఎల్ఏ రోడ్లు వెడల్పు చేయకూడదని చెప్పారు, ఆ అపోజిషన్ లీడరు అలా చెప్పారు అని అనుకొని ఉంటే, నేను హైదరాబాదును అభివృద్ధి చేసేవాడిని కాదు. నేను వారితో ఒకటే చెప్పాను నీకు ఇష్టం ఉన్నా లేకపోయినా వెడల్పు చేస్తాం, వెళదాం పదా పంజాగుట్ట కాలనీకి అక్కడ ఒక్కరు అభ్యంతరం వ్యక్తం చేసినా ఒప్పుకుంటాను. చెప్పకపోతే, నీవు సభలోకి వచ్చి నీవు కూడా సపోర్టు చేయమంటే, వాళ్లు చెప్పినా సరే నేను మాత్రం ఒప్పుకోను అన్నారు. ఇప్పుడీయన పరిస్థితి ఎలా ఉందంటే, నీవు ఎన్ని అయినా చెప్పు పట్టిసీమ రావడానికి వీలు లేదు. రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి వీలు లేదు ఇది జరగడానికి వీలు లేదు అని అడ్డంపడే పరిస్థితికి వచ్చారు.

**3.20 pm (36)**

మూడు, నాలుగు సంవత్సరాలు పడుతుంది. నేను ఆ మాటే చెప్పాను. రాత్రిబవళ్లు అక్కడ పనిచేసిన ట్రైబల్స్ ఉన్నారు. డబ్బులు సమస్య కాదు. ఎంతైనా అప్పు చేస్తాం. కేంద్రప్రభుత్వం ఇవ్వకపోతే, ఇంకా ఆ ప్రాసెస్ లేటు అయితే, రాష్ట్ర ప్రభుత్వం రూ.1600 కోట్లు ఇచ్చింది. ఇక్కడ నేను ఆమాటే చెప్పాను. ఇంకా అవసరమైతే రూ.400 కోట్లు ఇస్తాము. రెండు, మూడు గిరిజన గ్రామాలు వెకేట్ చేయాలి. మళ్లీ మీ మాజీ ఎమ్మెల్యే శ్రీ బాలరాజుని పంపించి, అక్కడ చేయడానికి వీళ్లేదని అడ్డం పడితే, ఆ ఎమ్మెల్యే పైన పోలీసు కేసు పెట్టాము. ఆయన అడ్డం పడ్డాడు. అంటే వీళ్లే అక్కడ అడ్డం పడుతున్నారు. నేను అడిగేదేమంటే ఎందుకు అడ్డుపడుతున్నారని. వాస్తవ పరిస్థితులు అందరికీ చెప్పాను. ఇప్పటికైనా సరే తెలుసుకోండి. సాధారణంగా నా జీవితంలో నేను ఎప్పుడూ ఊహించలేదు గానీ, ఇంత మంచి ప్రాజెక్టు వస్తే సపోర్ట్ అయినా చేస్తారు, సపోర్ట్ చేసే మనస్తత్వం లేకపోతే, వాళ్లకు మనసు ఒప్పుకోకపోతే గమ్మునైనా కూర్చుంటారు. అలాకాకుండా ఇప్పుడు కూడా అడ్డం పడుతున్నారు. పని జరిగిపోయింది. మీతో ఆగదు. నీళ్లు వస్తాయి, మీవల్ల ఆగదు. శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు దాకా నీళ్లు వస్తాయి. హంద్రీనీవాకు, గాలేరు నగరికి నీళ్లు వస్తాయి. పలమనేరు ఎమ్మెల్యే ఉన్నాడు, పలమనేరుకు నీళ్లు వస్తాయి, పుంగనూరుకు వస్తాయి, మదనపల్లె ఎమ్మెల్యే ఉన్నాడు, మదనపల్లెకు నీళ్లు వస్తాయి, (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారినుద్దేశించి) మీ లీడర్ అపోజ్ చేసినా మీకు నీళ్లొచ్చి తీరతాయి. అదే విషయం అక్కడ పబ్లిక్‌కి నేను చెప్తాను. వీళ్ల లీడర్ ఒప్పుకోలేదు, వీళ్ల ఎమ్మెల్యేలు ఒప్పుకోలేదు. నీళ్లు మాత్రం తెచ్చాను, తెస్తాను అని చెప్పి మళ్లీ ఒకసారి చెప్తాను, వందసార్లు చెప్తాను. రేపు అదే జరుగుతుంది. వాయలపాడు ఎమ్మెల్యే ఉన్నాడు, మీ ఊళ్లో కూడా నీళ్లు వస్తాయి. తీసుకొస్తాను. ఆగే పరిస్థితి లేదు. మీ లీడర్ అడ్డం పడినా ఆగదు. మీ లీడర్ అడ్డం పడి పులివెందులకు కూడా నీళ్లు తీసుకెళ్తాను. అడ్డంగా పడుకున్నా నీళ్లు ఇస్తాను. వదిలిపెట్టే సమస్య ఉండదు. (అధికార పక్షం చప్పట్లు) మీరు ఈ విషయాలు గుర్తు పెట్టుకోకుండా ఏదో అడ్డదిడ్డంగా మాట్లాడితే ఎలా? ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కూడా ఉన్నాడు. అయ్యా రాయచోటికి కూడా నీళ్లు

తీసుకొస్తాను. (ఈ సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రి నవ్వుతూ) నువ్వు అడ్డం పడ్డావని చెప్తాను. జగన్మోహన్‌రెడ్డిగారికి పక్కన కూర్చొని ఎక్కించావు అని చెప్తాను. అయినా కూడా చేశానని చెప్తాను. అది గుర్తుపెట్టుకోండి మీరు. ప్రజా జీవితాన్ని అంత ఈజీగా తీసుకోవద్దండీ. మొదటి టెర్మ్ ఎమ్మెల్యేలు. మళ్లీ ఎమ్మెల్యేగా రావాలంటే బాధ్యత ఉండాలి. బాధ్యత లేకుండా నోరు ఉందని అంటే నేను ఆ మాత్రం అమాయకుణ్ణా అండి, ఏడు పర్యాయాలు గెలిచిన ఎమ్మెల్యేని. ఈ రాష్ట్రంలో ఎవరూ కానంత ఎక్కువ సమయం ముఖ్యమంత్రిగా ఉన్నానంటే ప్రజల అభిప్రాయాలు నాకు తెలియవా? అంటే ఇష్టానుసారంగా, ఏది బడితే అది మాట్లాడటం, చెవిలో పూలు పెట్టుకున్నారని. ఏం చెబుతారండి? చెవిలో పూలు పెట్టుకునే రోజు వస్తుంది. (ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) నువ్వు పెట్టుకోకపోయినా ప్రజలు నీకు చెవిలో పువ్వు పెట్టే రోజు వస్తాది. (గౌరవ ముఖ్యమంత్రిగారు నవ్వుతూ) ఆ విషయం నువ్వు గుర్తు పెట్టుకోవాలి. నీకు తప్పదు. (అధికార పక్షం చప్పట్లు) నేను ఏం చెప్పాను. 8.5 టిఎంసీల నీళ్లు తీసుకొచ్చాము. క్రూషియల్‌లో ఒకటి, రెండు తడులు ఇచ్చాము. ఒకటి, రెండు తడులు అంటే నీకు అర్థం కాలేదు. తడి అంటే నీకు అర్థం కాలేదు. నువ్వు వ్యవసాయం చేయలేదు. వేరే వ్యాపారం చేశావు. వ్యవసాయ లెక్కలు ఎప్పుడూ మీరు రాసినట్టు లేదు. వ్యవసాయ లెక్కలు రాస్తే మీకు తెలుస్తుంది. మూడు నెలలు వర్షం పడి, ఒక వర్షపాతం గాని పడకపోతే పంట ఎండిపోతుంది. ఒకే వర్షం. ఆ వర్షం గాని పడితే పూర్తిగా పంట వస్తుంది. ఒక క్రూషియల్ టైంలో 8.8 టిఎంసీల నీళ్లు ఇచ్చి పంట కాపాడాను. మంచినీళ్లు అధ్యక్షా, ఒక ఒక మనిషి ఆ సమయంలో గ్లాసుడు నీరు తాగకపోతే ఏమౌతారో మీరు చూడండి. ఆ గ్లాసు బదులు సగం గ్లాసు నీరిచ్చినా ప్రాణం నిలబడుతుంది. గ్లాసు అంతా ఇవ్వక్కర్లేదు, సగం గ్లాసుతో నీళ్లు ఇస్తే ప్రాణం కాపాడతాం. నేను ఆ మారుగా అంటే, నేను నిన్న కూడా చెప్పాను. రెయిన్ గన్ అని మాట్లాడాను. What is Rain Gun? మనుషులను చంపే తుపాకులు కాదు, పంటలను కాపాడే గన్స్. అది కూడా అంటారు. (గౌరవ ముఖ్యమంత్రిగారు నవ్వుతూ) నీళ్లు నేను రియల్ గన్ పెట్టి పంటలను కూడా చంపుతానని అంటారు. అర్థంగాకపోతే నేర్చుకోండయ్యా. నేర్చుకోమని కోరుతున్నాను. (గౌరవ ముఖ్యమంత్రిగారు నవ్వుతూ) దణ్ణం పెట్టి చెబుతున్నాను. జగన్మోహన్‌రెడ్డీ నువ్వు అర్థం చేసుకో. (అధికార పక్షం చప్పట్లు) నువ్వు ఒక వితండవాదివి అని నీకు ఒక అపవాది కూడా ఉంది. ఎవరు చెప్పినా వినవు అని కూడా నీకు ఒక అపవాది ఉంది. కాబట్టి అవన్నీ మానేయ్. ఇంకా నువ్వు youngster వి. ఎప్పుడైనా ఏ ఫీల్డ్‌లో అయినా రాణించాలంటే కొన్ని క్వాలిటీస్ ఉండాల్సిన అవసరముంది. నాకైతే ఈరోజు మతి పోయింది. ఎప్పుడూ కూడా నేను ఊహించుకోలేదు. (గౌరవ ముఖ్యమంత్రిగారు నవ్వుతూ) పట్టిసీమను వ్యతిరేకిస్తానంటే, నాకు అర్థం కాడంలేదు. ఇప్పటికీ digest చేసుకోలేకపోతున్నాను. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) ఏమయ్యా మీకు అర్థమయ్యిందా? ఏమి అర్థం అయ్యింది చెప్పండి. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ ముత్యాలనాయుడుతో సహా కొంతమంది ప్రతిపక్ష సభ్యులు వెన్నుపోటు పొడవడం అర్థమయ్యిందని

అన్నారు) పట్టిసీమ ఎక్కడుందో అర్థమయ్యిందా? పట్టిసీమ వల్ల లాభం అర్థం అయ్యిందా, పోలవరం అర్థం అయిందా? కృష్ణా డెల్టాలో ప్రాజెక్టులు అర్థం అయ్యాయా? తప్పకుండా మీ అందరికీ పాఠాలు పెట్టాల్సిందే ఇక. రాష్ట్ర ప్రయోజనాల కోసం మీ అందరికీ సిలబస్ పెట్టాల్సిందే. బలవంతంగా కూడా మళ్లీ ఇరిగేషన్ బడికి పంపించాల్సి వస్తుంది. మీరు గుర్తుపెట్టుకొని దయచేసి అర్థం చేసుకోండి. ఆషామాషీ కాదు. ఒక సీరియస్ సబ్జెక్ట్. సీరియస్ సబ్జెక్ట్‌ని dilute చేయొద్దండీ. ఆరోపణలు చేసి, చులకన చేసి dilute చేసి, సబ్జెక్ట్‌ను డైవర్ట్ చేస్తే దానివల్ల లాభం లేదు. అది గుర్తుపెట్టుకోవాలని మరొక్కసారి కోరుతున్నాను. మీరేమైనా సూచనలు ఇవ్వండి. ఇది కాదూ, ఈ విధంగా చేయండీ, ఈవిధంగా చేస్తే లాభం వస్తుందీ, I will be very happy to listen. అంతేగానీ మీరు dilute చేయడం కోసం, మేము చేసిన పనిని తప్పు పట్టడం కోసం మీరు ప్రయత్నం చేస్తే మీరు చులకన అవుతారు. ఇప్పటికైనా ఈ డిస్కషన్‌లో ఒకవేళ ఏ పాయింట్ లేకపోయినట్లయితే నెక్స్ట్ ముఖ్యమైన అజెండా ఒకటి ఉంది. ఈరోజు అంబేడ్కర్‌గారి 125వ జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున జరుపుకోవలసిన అవసరం ఉంది. ఇందులో క్లారిటీ ఏమైనా కావాలంటే చెప్పండి. క్లారిటీ లేకపోతే వదిలేసి ఇంకో సబ్జెక్ట్‌కి వెళదాం. అది కూడా ముఖ్యమైన సబ్జెక్ట్ కాబట్టి, దానికి సహకరించవలసిందిగా మరొక్కసారి కోరుతున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిః అధ్యక్షా, నిజంగానే నేను 5 నిమిషాలు కూడా మాట్లాడలేదు. 5 నిమిషాలు కూడా నేను మాట్లాడకముందే, మొత్తం నాది టైం అంతా లెక్కేసుకున్నా కూడా 5 నిమిషాలు కూడా ఉండదు. చంద్రబాబునాయుడుగారు ఇప్పటికి గంటన్నరో రెండు గంటలసేపు అనర్గలంగా ఆయన మాట్లాడిన మాటల్లో ఒక మాటైతే వినిపించింది. చంద్రబాబునాయుడుగారు నేను అవుట్‌డేటెడ్ అయిపోయానూ అని చెప్పి చెప్పకనే బాగా చెప్పారు. నిజంగానే ఆయన అవుట్‌డేటెడ్ ఏ లెవెల్లో అయిపోయారంటే, పట్టిసీమ ప్రాజెక్టుకు రూ.1600 కోట్లు నీటిపాళ్లు చేశారు, స్టోరేజ్ కెపాసిటీ లేకుండా పట్టిసీమ ప్రాజెక్టును కట్టినందువల్ల చంద్రబాబునాయుడుగారికి అర్థం కావలసిన విషయం ఏమంటే, 2015-16వ సంవత్సరంలో దాదాపు 2,000 టిఎంసీల గోదావరి నీళ్లు సముద్రంపాలు అయ్యాయన్నది ఒకవైపున రికార్డులు చెబుతున్నాయి. 2015-16 లో 2000 టిఎంసీల గోదావరి నీళ్లు సముద్రం పాలు అవుతూ ఉంటే స్టోరేజ్ కెపాసిటీ ఎక్కడ ఉంది సర్? మీరు తీసుకొచ్చింది 4 టిఎంసీల నీళ్లు. అధ్యక్షా, అన్నింటికంటే most dangerous part ఏంటంటే ఇవాల Goadavari Water Dispute Tribunal లో clause 7e, 7f ప్రకారం చంద్రబాబునాయుడుగారు ఈ ప్రాజెక్టు కట్టినందువల్ల ఈ రెండు క్లాజుల ప్రకారం రేపు పొద్దున్న Goadavari Water Dispute Tribunal లో తెలంగాణ ప్రభుత్వం కావొచ్చు, మహారాష్ట్ర ప్రభుత్వం కావొచ్చు, కర్నాటక ప్రభుత్వం కావొచ్చు. ఈ మూడు ప్రభుత్వాలు కూడా దీనిని exploit చేసే కార్యక్రమం చేసి, కృష్ణా నుంచి మనకు రావలసిన నీళ్లు కూడా రాని పరిస్థితి తెస్తున్నారు. ఇవాళ ఇదే చంద్రబాబునాయుడుగారిని నేను అడుగుతున్నాను. ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం కృష్ణా

నుంచి మనకు రావలసిన నీళ్లను పాలమూరు నుంచి రంగారెడ్డి దాకా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్ల పంపు చేయడానికి టెండర్లు పిలిస్తే, చంద్రబాబునాయుడుగారు దానిని ఎందుకు అరికట్టడం లేదూ అని నేను అడుగుతున్నాను. కారణం చంద్రబాబునాయుడుగారు ఇవాళ పట్టిసీమ ప్రాజెక్టును కట్టారు కాబట్టి, clause 7e, 7f ప్రకారం మనకు అడగడానికి ఇబ్బందులున్నాయి కాబట్టి, చంద్రబాబునాయుడుగారు అడగలేకపోతున్నారు. ఇదే చంద్రబాబునాయుడుగారిని అడుగుతున్నాను. గోదావరి ప్రాజెక్టులకు సంబంధించి మహారాష్ట్ర మంత్రులతోనూ, మహారాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, కె.సి.ఆర్.గారు మంతనాలు నడుపుతారు. మరి ఆ మంతనాలు నడుపుతూ ఉన్నప్పుడు చంద్రబాబునాయుడుగారిని ఎందుకు మంతనాలకు పిలవటం లేదూ అని ఇవాళ ఇదే సభలో అడుగుతున్నాను. కారణం చంద్రబాబునాయుడుగారు కె.సి.ఆర్.గారిని ఫేస్ చేసే ధైర్యం లేదు. కె.సి.ఆర్.గారిని ఎందుకు ఫేస్ చేసే ధైర్యం లేదూ అంటే, దానికి కారణం 'ఓటు కోసం కోట్లు కేసు' ను బయటకి తీస్తారేమోనని భయం. ఇవాళ ఇదే కె.సి.ఆర్.గారు మహారాష్ట్ర ముఖ్యమంత్రితో... (మైకు నిలిపివేయబడింది)

**3.30pm (37)**

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇప్పుడు నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఇది దుర్మార్గమైన చర్య. ఎందుకంటే, వీళ్ళకు సబ్జెక్ట్ బొత్తిగా తెలియదు. తెలియకుండా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతీసే పరిస్థితికి వస్తున్నారు. గోదావరి ట్రిబ్యునల్ ఉంది. గోదావరి ట్రిబ్యునల్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకుంటే వాళ్ళకు హక్కు ఉంటుందనేది లేదు. పోలవరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు, 80 టి.ఎం.సి.ల నీళ్ళలో, ఆ రోజు తెలంగాణ లేదు కాబట్టి మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు 35 టి.ఎం.సి.లు, 15 టి.ఎం.సి.లు పోతాయని, మిగిలింది మనకు వస్తాయని, సర్‌ప్లస్ వాటర్ మనం వాడుకోవచ్చని అదేమాదిరిగా, ఎప్పుడైనా కృష్ణాలో నీళ్ళు రాకపోతే, ఆ నీళ్ళకు balancing గా గోదావరి నీళ్ళు మనం వాడుకునేందుకు అవకాశముందని చాలా స్పష్టంగా ట్రిబ్యునల్ వాళ్లు చెప్పారు. వీళ్ళకు బొత్తిగా సబ్జెక్ట్ తెలియదు.

అధ్యక్షా, తెలియకుండా మాట్లాడుతున్నారు. నేను ఇంతకు మునుపే చెప్పాను, గోదావరికి పైన ఇంతకుముందు రెండు రాష్ట్రాలపైన మహారాష్ట్ర ఉంది. ఇప్పుడు తెలంగాణ కూడా వచ్చింది. ఇంకోపక్కన, కృష్ణపైన కర్నాటక, మహారాష్ట్ర ఉన్నాయి. మొన్ననే కర్నాటకలో ఒక నిర్ణయం చేశారు. 524 అడుగుల ఎత్తుకి ప్రాజెక్టు కడతామని ఒక నిర్ణయం చేశారు. Lower Riparian last లో మనమున్నాం. మనపైన తెలంగాణ ఉంది. దానిపైన కర్నాటక ఉంది. దానిపైన మహారాష్ట్ర ఉంది. ఇది కోర్టు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిసైడ్ చేయాలి.

ఇక్కడ ప్రాజెక్టు వీళ్ళు కడుతున్నారు. దానిక్కూడా నేను చెప్పాను. ఈ రోజు ఎప్పుడైతే మనం డివైడ్ అయ్యామో, ఆ డివైడ్ అయ్యిన తరువాత గోదావరి ట్రిబ్యునల్‌ను వేశారు. గోదావరి ట్రిబ్యునల్ ఒకటి వేశారు. అదేమాదిరిగా కృష్ణా ట్రిబ్యునల్ ఒకటి వేశారు. అపెక్స్ బాడీలో సీఎమ్‌లు, సెంట్రల్ మినిస్టర్లుంటారు. ఆపరేషన్ బాడీలో మిగిలిన ఆఫీసర్‌లను పెట్టి ఆపరేట్ చేస్తారు. ఏ ప్రాజెక్టు గురించైనా కూడా అక్కడే డిస్కస్ చేయాలని వుంది. అన్ని విషయాలూ మాట్లాడుతున్నాం. నేను ఈ విషయాలు మాట్లాడుతుంటే, ఏదంటే అది మాట్లాడే పరిస్థితికి  వాళ్లు వచ్చారు.  కేసీ.ఆర్.ని చూసి నీకు భయమెందుకని అడిగే పరిస్థితికొచ్చారు. ఇక్కడ  దొంగాస్తులు నువ్వు పెట్టుకున్నావు కాబట్టి, నీకు భయం గానీ, నాకేం భయమండీ. (ట్రెజరీ బెంచెస్ నుండి షేమ్ అంటూ వినబడింది) ఎందుకు ఊరికే అనవసరగా మాట్లాడతావు?  నేనొక ముఖ్యమంత్రిగా ఉన్నా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హక్కులు కాపాడాలని నేనున్నా. 35 సంవత్సరాల నుంచి నేను వ్యవహరించిన తీరు, నా విశ్వసనీయత అందరికీ తెలుసు. మీరే చెప్పుకున్నారు, Every Friday court కు పోయివస్తానని. (ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాలచే సభకు స్వల్ప అంతరాయం కలుగసాగింది) మీరు గుర్తుపెట్టుకోవాలయ్యా, మీ లీడరు ప్రతీ ఒక్క Friday కోర్టుకు పోతానని ఆయనే చెప్పుకున్నాడు. దేనికి కోర్టుకు పోతున్నాడు? దేనికి పోతున్నాడూ అంటున్నా. (లక్ష కోట్ల దోపిడీ అంటూ కొందరు అధికారపక్ష సభ్యులు అన్నారు) నేను ఆ విషయాలు ఇక్కడ మాట్లాడం లేదు. నా విషయంలో మీరు ఒక్కటే గుర్తుపెట్టుకోవాలి. మీలాంటి మొదటిసారిగా వచ్చిన ఎమ్మెల్యేలకు నా చరిత్ర తెలియదు గానీ, నేను 45 సంవత్సరాలుగా నేను చేసిన పనులు  నా జీవితం చూస్తే, ఇప్పటివి కాదు, మీ రాజశేఖర రెడ్డి... మీ లీడరే నా మీద  25 కేసులు పెట్టి ఏమీ చేయలేకపోయాడయ్యా.  ఆ విషయం గుర్తుపెట్టుకోండి మీరు. ఏం మాట్లాడుతున్నారు మీరు? కాబట్టి, అవన్నీ ఇక్కడ అప్రస్తుతం.

ఇక్కడ నేను చెప్పిందేమటే... 7 E & F  లో 80 టీ.ఎం.సీ.ల్లో 45 టి.ఎం.సీ.లు ఆంధ్రాకు ఉంటాయి. మిగిలిన 35 టీ.ఎం.సీ.ల్లో 21 టీ.ఎం.సీ.లు మహారాష్ట్రకు వస్తుంది, 14 టీ.ఎం.సీ.లు కర్నాటకకు పోతుందని చాలా స్పష్టంగా చెప్పారు. అయితే ఇక్కడ, ఆరోజు చదివిన దాని ప్రకారం... పోలవరం ప్రాజెక్టు శాంక్షన్ చేసిన రోజునే ఈ ప్రకారం వాళ్ళు నీళ్ళు వాడుకోవచ్చని ఉంది. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మీ తండ్రిగారు ప్రారంభించినప్పుడు ఇదే హౌస్‌లో నేను ఇదే ప్రశ్న అడిగాను. ఆరోజు నరేంద్ర ఉన్నాడు. నేను ఇదే అడిగితే కాదు, కాదు అని చెప్పారు. కానీ, ఆరోజు మీ తండ్రి ప్రారంభించలేదు ఈ ప్రాజెక్టుని. అంతకు మునుపు అంజయ్య పీరియడ్ నుంచి ప్రారంభించారు ఈ ప్రాజెక్టుని. ఇప్పుడు కాదు. అంజయ్య ప్రారంభించారు. Foundation  వేసింది అంజయ్య గారు. 1941లో ఈ ప్రాజెక్టుకు ఫౌండేషన్ వేస్తే, ఆ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత, భగవంతుడు నాకిచ్చాడు. అదీ ఈ రోజు జరిగేది. ఆ విషయాన్ని మీరు గుర్తుపెట్టుకోవాలి.

ఏదో ఒక దానికి అడ్డుపడుతున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పెడితే, నీళ్ళు వెళ్ళిపోతాయని మాట్లాడడం... అంటే మీకొక దురుద్దేశముంది. లేనిపోని విధంగా మరలా ఒక సమస్య సృష్టించాలని చూస్తున్నారు. మనమందరం కూడా గుర్తుపెట్టుకోవాలి. రాజకీయాలుంటే మనం మాట్లాడుకుందాం. వ్యక్తిగతంగా ఉంటే మనం పోరాడుకుందాం. రాష్ట్ర ప్రయోజనాలకు దెబ్బతీసే విధంగా మీరే చనువిచ్చి, ఈ పాయింట్ల మీద మీరు రండి, మేము కూడా మీకు సపోర్టు చేస్తామనే విధంగా మీరు మాట్లాడితే దుర్మార్గం అవుతుంది. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. లేనిపోని ఆలోచనను మీరే ఇస్తున్నారు. నేనడుగుతున్నా. అధ్యక్షా, మొన్న రాష్ట్రానికి Higher Education Council వచ్చింది. కౌన్సిల్ వస్తే మేము సుప్రీమ్ కోర్టు దాకా వెళ్ళాం. సుప్రీమ్ కోర్టు ఒక నిర్ణయం చేశారు. ఆ నిర్ణయం ప్రకారం, విభజన జరిగిన తరువాత, ఏదైనా గాని పంపకాలు పద్ధతి ప్రకారం జరగాలి, 58:42 నిష్పత్తి ప్రకారం జరగాలి, మీరు (తెలంగాణ) అకౌంట్స్ సీజ్ చేశారు. ఇది కరెక్టు కాదు. జనాభా దామాషా ప్రకారంగా చేసుకోవాలని, చాలా స్పష్టంగా జడ్జిమెంట్ ఇచ్చారు. సుప్రీమ్ కోర్టులో జడ్జిమెంట్ వస్తే, దాన్ని ఏమి చేయాలో మేము చర్చిస్తున్నాం.

ఇలాంటి సమయాల్లో అందరం సంయమనం పాటించాలి. రాష్ట్రం ఇప్పటికే కష్టాల్లో ఉంటే వాటినెదుర్కొనే మార్గాలు ఆలోచించాలి. మీరు కష్టాల్లో ఉండే రాష్ట్రాన్ని చులకన చేసే విధంగా 'మీ యొక్క దీని' కోసం మీరు మాట్లాడడం, చాలా.... (చేతిలోని పేపర్స్‌లో ఉన్న matter ను చూస్తూ) దీనిలో ఉండేది చూస్తే...the other states... గుర్తుపెట్టుకోండి. చదువుకోండి మరలా ఒకసారి. అందుకే నేను పాఠాలు చెప్పాలనేది. ఒకటికి పదిసార్లు చెప్పాలనేది. The other states can use 35 TMC of Krishna Water from the date of sanction of Polavaram Project. పోలవరం ప్రాజెక్టును ఎప్పుడు స్టార్ట్ చేశారండీ? ఆ రోజు నుండి 35 టి.ఎం.సీ.లు వాడుకోవచ్చునని ఉంది. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకుంటే బాగుంటుంది. తెలియకుండా ఏదంటే అది మాట్లాడి, లేనిపోని ఆలోచనలు అవతలి వాళ్ళకిస్తే, రాష్ట్ర ప్రయోజనాలకి విఘాతం కలుగుతుంది. దయచేసి తెలుసుకోండి. ఇప్పటికీ కూడా తెలియక పోతే సబ్జెక్ట్ నేర్చుకుని రండి. కూర్చుందాం. అవసరమైతే next Session లో కూర్చుందాం. మళ్ళీ ఆలోచిద్దాం.

ఒక్కోసారి బాధ కలుగుతుంది. ఒక ప్రతిపక్ష నాయకుడు సబ్జెక్ట్ తెలియకుండా, ఏదంటే అది మాట్లాడుతున్నాడని. ఒక్కొక్కసారి ఎందుకు బాధ కలుగుతుందంటే కనీసం ప్రతిపక్ష నాయకుడు ప్రజల తరపున మాట్లాడుతూ గవర్నమెంట్ వాయిస్‌కి ఏవైనా సలహాలిస్తూ తన వంతు మద్దతిచ్చేలా ఉంటూ వాస్తవాలను ప్రజలకు చెప్పే పరిస్థితిలో మీరుండాలి. మేము ఎక్కడైనా ఒక తప్పు చేసినా, లేదంటే ఒక విషయంలో మేము violate చేస్తూ ఉన్నా, లేకుంటే మేము మర్చిపోయినా, మాకు గుర్తుకు తెచ్చే పరిస్థితి మీకుండాలి. అలాంటిది ప్రతిపక్ష నాయకుడికి బొత్తిగా knowledge లేకపోయినా,

వక్రీకరించి మాట్లాడినా, సబ్జెక్ట్‌ని ఈమాదిరి తప్పుదారి పట్టించినా ఏమీ చేయలేని పరిస్థితి. ఇప్పుడు ఆయన పోలవరం లిఫ్ట్ ఇరిగేషన్ పెడితే నీళ్ళన్నీ వాళ్ళకు పోతాయని మాట్లాడుతున్నారు. అంటే మనకు అధికారం లేదని మాట్లాడుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. సముద్రంలోకి పోయే నీళ్ళు మనం వాడుకోవడానికి అవకాశముందని నేను ముందే చెప్పాను. అక్కడ కాలవ ఉంది. కాలవ పూర్తి కాలేదు. రూ.1600 కోట్లు ఖర్చుపెట్టాం. దీనికోసం రూ.1300 కోట్లు/రూ.1400 కోట్లు ఖర్చుపెట్టాం. Readymade గా ఈ రెండు మూడింటిని ఉపయోగించుకుంటే, మూడు సంవత్సరాలు నీళ్ళు వస్తాయి. రాయలసీమలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటే, రాబోయే జూన్, జులై నుంచి నీళ్ళు ఇవ్వొచ్చని నేను చాలా స్పష్టంగా చెప్పాను. దాన్ని మళ్ళీ, మళ్ళీ వక్రీకరిస్తున్నారు.

ఎందుకంటే అధ్యక్షా, నేను వాళ్ళను మళ్ళీ మళ్ళీ కోరుతున్నాను. ఈ సభలో బాధ్యతగా ప్రవర్తించండి. Violate చేయొద్దండీ. తెలియని విషయాలు మాట్లాడొద్దండి. తెలుసుకుని రండి. ఒకవేళ అవసరమైతే మా గవర్నమెంటులో ఉండే సమాచారం మొత్తం ఇస్తాం. అనేక సార్లు కోర్టులకు వెళ్ళాం. జడ్జ్‌మెంట్లు వచ్చాయి. Awards ఉన్నాయి. అవన్నీ మీ దగ్గర లేకపోతే,ఆ సమాచారం కూడా ఇస్తాం. ఆ సమాచారాన్ని కూడా మీరు study చేసుకొని రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడానికి మీరు ప్రయత్నం చేయండి. విబేధాలు వేరే. రాష్ట్ర ప్రయోజనాలు వేరే. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే విధంగా ఏ వ్యక్తి ప్రవర్తించినా అది రాష్ట్రానికే ద్రోహం చేసినట్లవుతుంది. రాష్ట్రానికి నష్టం జరుగుతుంది. దయచేసి సీరియస్‌గా ఆలోచించమని వాళ్ళని కోరుతూ, నేను మిమ్మల్ని కూడా కోరుతున్నాను అధ్యక్షా, ఇలాంటి చర్చ జరిగినప్పుడు, మీరు కూడా ఎక్కడికక్కడ సభ్యులందర్నీ గైడ్ చేయాలి. మీకు సబ్జెక్ట్ అంతా కూడా తెలుసు. మీరు మేజర్ ఇరిగేషన్ మంత్రిగా పనిచేశారు. మీరు combined State లో ఉన్నారు. ఇప్పుడు కూడా మీకు idea ఉంది కాబట్టి, దయచేసి ఆ విధంగా చర్చకు దోహదం చేయాల్సిందిగా మరొక్కసారి మిమ్మల్ని కూడా కోరుతున్నాను.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తమకు మైకివ్వాల్సిందిగా కోరారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి, ఒక విజ్ఞప్తి ...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి: (మైకు లేకుండా, తన స్థానంలో నిలబడి) ఏమి అధ్యక్షా ఇది? 5 నిమిషాలకే అయిపోయిందా?

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్... సభకి ఒక విజ్ఞప్తి. బహుశా, పట్టిసీమ ప్రాజెక్టు పూర్తయ్యి, గోదావరి నీళ్ళు కృష్ణాకి వచ్చినందుకు ఇచ్చిన స్టేట్‌మెంట్ అని నేననుకుంటున్నాను. Already project is completed. Water has come to Krishna. దాని ఫలితాలు కూడా రైతులకు అందాయి. పోలవరం ప్రాజెక్టు అంటే...

అది రెండు సంవత్సరాలు పడుతుందో, మూడు సంవత్సరాలు పడుతుందో... కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహకారాన్ని బట్టి ఉంటుంది.

3.40 PM (38)

కానీ అప్పటి దాకా ఉండకుండా దాని ఫలితాలు పట్టిసీమ ద్వారా ఒక సంవత్సరంలో వచ్చాయి కాబట్టి పోలవరం ఎప్పుడైనా పూర్తి అయితే పట్టిసీమ అందులో అంతర్భాగమవుతుంది. పట్టిసీమకు వాడిన లిఫ్ట్స్ వేరే వాటికి వాడుకునే అవకాశముంటుంది. ఎక్కడా వేస్ట్ కాదు. అయిపోయిన సందర్భంగా ఇచ్చిన స్టేట్‌మెంట్ మీద వివాదాలు మంచిది కాదు. We will conclude the discussion here and we will go to the next one.

(INTERRUPTIONS FROM YSRCP)

Now, the Leader of the House will make a statement on 125th birth anniversary of Dr.B.R.Ambedkar.

(INTERRUPTIONS CONTINUED)

మీకందరికి నా విజ్ఞప్తి ఏమంటే let us not go into the controversies, please.

(ఈ సందర్భంగా బీజేపి సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు తాను మాట్లాడడానికి మైక్ ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరసాగారు)

('మాట్లాడడానికి మాకు అవకాశం ఇవ్వండి సార్' అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

(ఈ దశలో కొంతమంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్, పోడియంలోకి వచ్చారు)

శ్రీకాంత్ రెడ్డి గారూ, మీకు తెలుసు, స్టేట్‌మెంట్‌పై ఎప్పుడు కూడా చర్చ ఉండదు.

(వెల్‌లో పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

స్టేట్‌మెంట్ మీద డిస్కషన్ ఉండదు.

('మా నాయకుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి' అని వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అన్నారు)

No discussions on Statement.

(వెల్‌లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అమ్జత్ బాషా షేక్ బేపారి 'వాళ్లు ఛైర్‌ను డిక్టేట్ చేస్తున్నారు సార్' అని అన్నారు)

ఏవైనా క్లారిఫికేషన్లు అడిగితే బాగుంటుంది.

('ప్రతిపక్షం మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి' అని వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే అన్నారు)

You are going into the other subjects. దీనిపై బేస్ అయ్యి, వేరే సబ్జెక్ట్స్‌లోకి వెళ్లి you are creating confusion, controversy.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

Yes, Raju garu, what is your comment?

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, పట్టిసీమ ఎత్తిపోతల పథకం విజయవంతంగా పూర్తి చేసినందుకు మనస్ఫూర్తిగా అభినందించవలసి ఉంది.

('ఇది భజన సార్, భజన' అని వెల్‌లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అమ్జత్ బాషా షేక్ బేపారి అన్నారు)

ఇది అభినందన సభ అనుకున్నాను గానీ ఇటువంటి వ్యతిరేకతతో కావాలని కుట్రపూరితం చేయడం కరెక్ట్ కాదు అధ్యక్షా.

('Leader of the House మాట్లాడిన తరువాత Leader of the Opposition మాట్లాడడానికి అవకాశమిస్తామన్నారు అధ్యక్షా' అని వెల్‌లో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అమ్జత్ బాషా షేక్ బేపారి అన్నారు)

ఏదేమైనా ప్రాజెక్ట్ పూర్తి అయిపోయింది కనుక మీ ద్వారా సభలో ఉన్న వారందరికీ కూడా ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రులకు, ఇందులో భాగమైన ఇంజనీర్స్‌కు, రైతులకు ప్రతి ఒక్కరికి కూడా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు మీ ద్వారా నేను తెలియజేసుకుంటున్నాను.

MR.SPEAKER: OK. Now, statement by the Leader of the House.

(వెల్‌లో పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే అభ్యంతరాలు)

డా.బి.ఆర్.అంబేడ్కర్ 125వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు. దయచేసి కూర్చోండి.

(అంతరాయం కొనసాగింపు)

దయచేసి మీరు అర్థం చేసుకోండి. స్టేట్‌మెంట్‌పై చర్చ ఉండదని మీకు తెలియదా? You are diluting the issue by going into the other aspects. Now, the Leader of the House will make a statement.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

చర్చ ఉండదండీ. దయచేసి కూర్చోండి. You have taken enough time.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (వైఎస్సార్ సభ్యులను ఉద్దేశించి). : అధ్యక్షా. కనీసం అంబేడ్కర్ ద్కర్ గారిపైన గౌరవం ఉంటే కూర్చోండి

(అంతరాయం కొనసాగింపు)

ఎవరికైనా అంబేడ్కర్ గారిపైన గౌరవం ఉంటే కూర్చోండని అంటున్నాను. మీకు (వైఎస్సార్ సభ్యులను ఉద్దేశించి) గౌరవం లేదా? అంబేద్కర్ గారిపైన కూడా గౌరవం లేదు. మీకు ఇంక ఎవరిపై గౌరవం ఉంటుంది.

('ప్రతిపక్షం మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి అధ్యక్షా' అని వెల్‌లో, పోడియంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పదే పదే అన్నారు)

రాష్ట్ర అభివృద్ధిపై గౌరవం లేదు. అంబేద్కర్ గారిపైన గౌరవం లేదు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాల్లో వెళ్లి కూర్చున్నారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ ఎక్కలదేవి ఐజయ్య పోడియంలో నుంచి తన సీట్లోకి వెళుతూ 'ఇప్పుడు వీళ్లు అంబేడ్కర్‌ను అడ్డం పెట్టుకుంటున్నారు' అని అన్నారు)

అధ్యక్షా, డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా మాట్లాడుతున్నాను. భారతదేశం అంతా కూడా పెద్దఎత్తున ఈ కార్యక్రమాన్ని మనం చేసుకుంటున్నాం. ఇది చరిత్రలో చిరస్థాయిగా ఉంటుంది. మొన్న ప్రధానమంత్రి గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ కూడా వేసి కార్యక్రమాలు ఏవిధంగా చేయాలో చేపడుతున్నారు. మనందరం కూడా ఇలాంటి సమయంలో పెద్దఎత్తున అంబేడ్కర్ గారి స్ఫూర్తిని ప్రజలలోకి తీసుకొపోవాల్సిన అవసరం ఉంది.

ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలను పైకి తెచ్చేందుకు, అణగారిన బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండడం కోసం ఆనాడు అంబేద్కర్ గారు చేసిన కృషి చరిత్ర ఎప్పుడూ మరచిపోదు. అలాంటి చరిత్రను ప్రజలలోకి తీసుకొనిపోవడానికి ఇదొక సదవకాశంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉంది.

అదే సమయంలో మన రాష్ట్రం చాలా సవాళ్లను ఎదుర్కొంటుంది. అశాస్త్రీయంగా జరిగిన విభజన, ఆర్థిక లోటు, ఇంకా కొన్ని సమస్యలున్నాయి. అయితే ఇన్ని సమస్యల మధ్య కూడా సంక్షేమాన్ని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, స్ఫూర్తితో మనం ముందుకు వెళుతున్నాం.

పెద్దఎత్తున 43 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడంతో పాటు మనం చేసే కార్యక్రమాలకు ముందు అంబేడ్కర్ గారి జీవిత చరిత్ర కూడా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆయన మహారాష్ట్రలో రత్నగిరి జిల్లా అంబవడి (Ambavade) గ్రామంలో పుట్టారు. His father is Ramji Maloji, Mother is Bhimabai. రాంజీ మాలోజి మహరాజ్ సైన్యంలో హవల్‌దార్‌గా పనిచేసేవాడు. వీరు మెహర్ జాతి (Hindu Mahar Caste) కి చెందినవారు. ఇది షెడ్యూల్డ్ కులాలలో ఒక జాతి. ఈ జాతి నీతికి నిజాయితీకి, వీరత్వానికి, పరాక్రమానికి పెట్టింది పేరు. ఈయనను సైన్యంలో సుబేదార్ అంటారు. రాంజి కొంత కాలం ప్రధానోపాధ్యాయుడిగా పనిచేశాడు. మహారాష్ట్ర సైన్యం కొంతకాలం Madhya Pradesh Mhow Province లో ఉండేది. ఆ కుటుంబానికి రాంజి, భీమాబాయ్ భార్యభర్తలకు 1891లో, ఏప్రెల్ 14న పద్నాల్గవ సంతానంగా అంబేడ్కర్ గారు పుట్టారు. కొడుకును బాగా చదివించాలని తండ్రికి పట్టుదల ఉండేది. ఆరు సంవత్సరాల వయస్సులోనే తల్లి మరణించింది. అన్నలు, అక్కల అభిమానాలతో ఆయన పైకి వచ్చారు. 1900 నవంబర్ 7 న మొదటి తరగతి ఇంగ్లీషు మీడియంలో చేరాడు. పాఠశాలలో అనేక అవమానాల్ని భరించాడు. 1904లో నాల్గవ తరగతి పాస్ అయ్యాడు.

చిన్న వయస్సులోనే వివాహాలు జరిగే సమయం అది. ఆ ఆచారాల ప్రకారం 1905వ సంవత్సరంలో అంబేద్కర్‌కు రమబాయ్‌తో వివాహం చేశారు. అప్పుడు ఆయన వయస్సు 14 సంవత్సరాలు. 14 సంవత్సరాల వయస్సులో పెళ్లిచేసుకోవడం జరిగింది. ఆయన ఐదు సంవత్సరాల వయస్సులోనే తల్లి చనిపోవడం, 1908వ సంవత్సరంలో మెట్రిక్యులేషన్ పాస్ అయ్యారు. 1912వ సంవత్సరంలో బి.ఏ. పాస్ అయ్యారు. బరోడా సంస్థానంలో Lieutenant ఉద్యోగానికి నియమించబడ్డారు. 1913 ఫిబ్రవరి రెండవ తేదీన తండ్రి మరణించారు. అప్పుడు ఆయన వయస్సు 22 సంవత్సరాలు. ఐదు సంవత్సరాల వయస్సులో తల్లి చనిపోయింది, 22 సంవత్సరాల వయస్సులో తండ్రి చనిపోయాడు. అడుగడుగున అవమానాలు భరించాడు. కానీ పట్టుదలను వదలిపెట్టకుండా ముందుకు వెళ్లాడు. 1913 జూలై నాల్గవ తేదీన బరోడా మహారాజు సహాయంతో అమెరికా లోని కొలంబియా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులకు వెళ్లాడు. రోజుకు 18 గంటలు చదివారు. విశ్వవిద్యాలయంలో చరిత్ర, సాంఘిక శాస్త్రం, మానవ శాస్త్రం, మనోవైజ్ఞానిక శాస్త్రం, అర్థ శాస్త్రం, తత్వ శాస్త్రం అన్నీ చదివారు.

1917 జూన్ 8న కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. పట్టాను పొందారు. అదేవిధంగా లండన్‌లో న్యాయ శాస్త్రం, అర్థ శాస్త్రం చదివారు. అక్కడ నుంచి వచ్చి బరోడా రాజుకు సైనిక కార్యదర్శిగా చేరారు. ఈయనను తోటి ఉద్యోగులు కూడా అవమానించే పరిస్థితికి వచ్చారు.

**03.50PM. (39)**

ఇవన్నీ భరిస్తూ మళ్లీ చదువుకోడానికి 1920లో లండన్‌కి వెళ్లారు. అక్కడ లైబ్రరీని పూర్తిగా అధ్యయనం చేసిన వ్యక్తి ఈయన. తరవాత జర్మన్ వెళ్లి BORN విశ్వవిద్యాలయంలో చదివాడు. ఫైనల్‌గా అంబేడ్కర్‌గారు న్యాయవాదిగా బోంబేలో స్థిరపడి, అక్కడ నుంచి నిరంతరం నిమ్న జాతుల కోసం పోరాడాడు. ఆయన ఆరోజు ఎక్కడ రాజీ పడున్నా చరిత్రలో మిగిలేవాడు కాదు. ఆయన ఆరోజు కష్టాలు వచ్చాయని ఆలోచించినా ఆయన ఏపని చేసేవాడు కాదు. ఆరోజు కష్టాలు వచ్చినా, అవమానాలు వచ్చినా తల్లీ, తండ్రీ చనిపోయినా చదివించడానికి వేరే వాళ్లు లేకపోయినా అనునిత్యం ఒకే ధ్యాసమీద ముందుకి వెళ్లాడు. కష్టపడి పనిచేయాలనుకున్నాడు. అంచలంచెలుగా ఎదిగాడు. ఈరోజు మీరు చూస్తే భారత రాజ్యాంగం ప్రపంచం మొత్తం మెచ్చుకునే విధంగా ఆయన ఆరోజు రాజ్యాంగం రాసినా ఈరోజు, రేపటికి, భవిష్యత్తుకి ఎప్పటికీ ఆదర్శంగా అణగారిన వర్గాలకి ఉంటుంది. బడుగు, బలహీన వర్గాలకి ఉంటుంది. అలాంటి మహనీయుడిని ఈ సమయంలో మనందరం గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. అందుకని ఈరోజు ఈ ప్రభుత్వం ఆలోచించేది ఈ సంవత్సరం మొత్తం ఆయన ఆశయాలని ప్రజలలోకి తీసుకువెళ్లాలి. ఏ ఆశయాల కోసం ఆ మహానుభావుడు కృషి చేశాడో, ఏ ఆశయాల కోసం ఒక స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రాశాడో ఆ రాజ్యాంగం స్ఫూర్తితో ఆ మహనీయుడు ఏవిధంగా అయితే ఆలోచించాడో దానిని ప్రజలలోకి తీసుకుపోవలసిన అవసరం ఉంది.

అందుకే ఎన్టీరామారావుగారు ఎప్పుడూ చెప్పేవారు. ఎవరు మీకు ఆదర్శం అంటే నాకు అంబేడ్కర్ ఆదర్శం. అంబేడ్కర్ ఆదర్శాలను నేను తీసుకుంటాను అని అనేక సందర్భాలలో చెప్పడమే కాకుండా, అంబేడ్కర్‌గారు ఎలాంటి సమాజం కోసం ఆశించారో అలాంటి సమాజం కోసం ఫౌండేషన్ వేసిన వ్యక్తి భారతదేశంలో ఎన్టీరామారావుగారు అనే విషయం ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అదే స్ఫూర్తితో ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్లు కానీ, అదేవిధంగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్లో కోటి నలభై లక్షల కుటుంబాలకి... ఈరోజు మీరు చూసినప్పుడు మొత్తం నాలుగుకోట్ల మెంబర్లకి పి.డి.ఎస్ కింద 5కేజీల బియ్యం ఇస్తున్నాం. ఎస్సీ సబ్‌ప్లాన్, ఎస్టీ సబ్‌ప్లాన్ తీసుకువచ్చాం. ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకుని ఒకపక్క సంక్షేమ కార్యక్రమాలు, ఇంకొకపక్క దీర్ఘకాలంలో inclusive growth rate ఎవరైతే బడుగు, బలహీన వర్గాలని empower చెయ్యడం కోసం ఏమేమి చెయ్యాలో అవన్నీ చేసుకుంటూ

ముందుకు పోతున్నాం. అదేవిధంగా 14.4.2016 వతేదీనాడు మనం పెద్ద ఎత్తున అంబేడ్కర్ గారి యొక్క 125వ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నాం. ఇది ప్రతీ వాడ వాడలో జరగాలి. ప్రతీ టౌన్లో జరగాలి. అందరూ కూడా పాల్గొనవలసిన అవసరం ఉంది. అందుకనే 6లక్షల మంది పేదవాళ్లకు బెనిఫిట్ అయ్యే విధంగా బలహీన వర్గాల గృహ నిర్మాణానికి ఆరోజు ఈ ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈరోజు పెండింగ్ ఉండే 1 లక్ష 90వేల ఇండ్లు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాలలో 2లక్షలు ఇళ్లు సాంక్షన్ చేశాం. అర్బన్ ప్రాంతానికి 1లక్ష 93 వేలు, 2లక్షలు వస్తాయి. మొత్తం కలిసి 6లక్షల ఇండ్లకి ఆరోజు ఫౌండేషన్ వేస్తున్నాం. ప్రతీ ఒక్క నియోజకవర్గంలో ప్రతీ ఒక్క ప్రజాప్రతినిధి కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావలసిన అవసరం ఉంది. ఈరోజు ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకుపోవడం కోసం నూతన రాజధాని అమరావతిలో 125సంవత్సరాల జయంతి కాబట్టి 125 అడుగుల విగ్రహాన్ని పెట్టాలని ఈ ప్రభుత్వం తరఫున నిర్ణయించాం అని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అదేవిధంగా అమరావతిలో 15ఎకరాల భూమి ఇచ్చి అందులో డా.బి.ఆర్.అంబేడ్కర్ స్మృతి వనానికి నాంది పలుకుతాం. అదేవిధంగా ఒక మెమోరియల్ కట్టి అక్కడ ఒక పార్క్ కానీ, కన్వెన్షన్ సెంటర్ కానీ, బుద్ధిస్ట్ జ్ఞాన కేంద్రం కానీ, ఒక లైబ్రెరీ కానీ, మ్యూజియం కానీ ఇవన్నీ పెట్టి ఆయన జీవితం మొత్తం కూడా ఏవిధంగా ఆదర్శంగా తీసుకోవాలో ఎవరన్నా పోతే ఏవిధంగా చైతన్యం రావాలో అవన్నీ ఏర్పాటు చేస్తాం అని చెప్పి కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా ఈ ఒక్క సంవత్సరం పెద్ద ఎత్తున అంబేడ్కర్ గౌరవార్థం ఈ సంవత్సరం అంతా కూడా జయంతి ఉత్సవాలు నిర్వహించాలనుకుంటున్నాం. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఉంటుంది. జిల్లా లెవిల్‌లో జిల్లా ఇంఛార్జ్ మంత్రి ఆధ్వర్యంలో అక్కడ ఒక కమిటీ పెడతాం. అదేవిధంగా ఈ సంవత్సరం అంతా కూడా అంబేడ్కర్ ఐడియాలజీ రన్ అని, అంబేడ్కర్ స్పోర్ట్స్ మీట్ అని డా.అంబేడ్కర్ అన్ని విషయాలలో రచనలు రాయడం, టీవీ ఛానల్లో స్కిట్లు కానీ, డాక్యుమెంటరీలు ప్రచారం చెయ్యడం ఇంటర్నేషనల్ బుద్ధిస్ట్ కాన్క్లేవ్ పెట్టడం, రాష్ట్ర వ్యాప్తంగా ఏవైనా ఎస్సీలపైన అట్రాసిటీలు ఉంటే వాటికివ్యతిరేకంగా మరియు వివక్ష వ్యతిరేక వారాలు నిర్వహించడం, అన్ని పాఠశాలల్లో పోటీలు కూడా పెట్టడం essay writing కానీ, పాటలు పెట్టడం కానీ, ఉపన్యాసాలు కానీ ఇవన్నీ పోటీలు పెట్టే పరిస్థితికి తీసుకువస్తాం.

అయితే గడిచిన ప్రభుత్వాలను కూడా ఒక్కసారి సమీక్ష చేసుకుంటే గడిచిన ప్రభుత్వాలలో అనుకున్నంత చెయ్యలేదు. గడిచిన 10సంవత్సరాలుగా ఎస్సీ వెల్ఫేర్ పూర్తిగా దెబ్బతింది. కంబైన్డ్ స్టేట్లో మీరు ఒక్కసారి చూసినప్పుడు కంబైన్డ్ స్టేట్లో ఎంతైతే పెట్టారో దానికంటె భిన్నంగా మనం పెట్టే పరిస్థితికి

వచ్చాం. ఆరోజు పె ట్టినా కూడా డబ్బులు పూర్తిగా ఖర్చు పెట్టి కార్యక్రమాలు అమలు చెయ్యలేదు. అరకొర పెట్టి అదికూడా పూర్తిగా నిర్వీర్యం చేశారు. దానివల్ల కూడా చాలా ఇబ్బందులు వచ్చే పరిస్థితి వచ్చింది. వీళ్లందరినీ ఓటు బ్యాంకు కింద చూసుకున్నారు తప్ప ఎప్పుడు కూడా వీళ్లని empower చెయ్యాలనే ఆలోచన లేకపోవడం చాలా దురదృష్టం అని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఆరోజు మీరు చూస్తే చాలావరకూ వీళ్లు ఖర్చుపెట్టిన డబ్బులు చూస్తే పూర్తిగా ఏవైతే పెట్టారో బడ్జెట్లో చూపించడం, 50శాతం కూడా ఖర్చుపెట్టకుండా అవన్నీ ముగ్గిపోయే పరిస్థితికి వచ్చాయి. చాలా విషయాలు ఉన్నాయి. ఎవరైతే గిరిజనులు ఉన్నారో ఐ.టి.డి.ఏ ప్రాజెక్టులు చూస్తే చాలావరకు నిర్వీర్యం అయిపోయాయి. సరైన అధికారులను కూడా పోస్ట్ చెయ్యలేదు. ఫోకస్ కూడా తీసుకోలేదు. అక్కడ ఉండే గిరిజనుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించే పరిస్థితికి వచ్చారు.

అదేవిధంగా మీరు ఒక్కసారి చూస్తే ఈ డబ్బులన్నీ మనం చూసినప్పుడు సబ్ప్లాన్ కింద పెట్టిన డబ్బులు ఖర్చుపెట్టకపోవడం గురించి ఒక ఉదాహరణ ఇస్తాను 2004-05 నుండి 2013-14వరకు ఎస్సీ కార్పొరేషన్లు ఖర్చుపెట్టింది సంవత్సరానికి రూ.68కోట్లు. అదే తెలుగుదేశం ప్రభుత్వం రెండు సంవత్సరాలలో ఖర్చు పెట్టింది రూ.460కోట్లు. రెండు సంవత్సరాల్లో మేము రూ.460కోట్లు ఖర్చు పెడితే 10సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఖర్చు పెట్టింది చాలా తక్కువ. ఏపాలన అయిన అది రాజశేఖర్రెడ్డి చేసినా,రోశయ్యగారు చేసినా, కిరణ్కుమార్రెడ్డి చేసినా ముగ్గురి పాలన కాంగ్రెస్ పాలన తప్ప ఇంకొకటి కాదు. వీళ్ల హైకమాండ్ సోనియాగాంధీ తప్ప ఇంకొకటి కాదు. వీళ్లు చేసింది చూస్తే పూర్తిగా నిర్వీర్యం చేశారు. బి.సి.ఫైనాన్స్ కార్పొరేషన్ని నిర్వీర్యం చెయ్యడమే కాకుండా జాతీయ స్థాయిలో మనం డబ్బులు కూడా తెచ్చుకోలేకపోయాం. దానికి గ్యారెంటీ కూడా ఇవ్వకుండా చేశారు. ఈరోజు రూ.460కోట్లు మనం ఖర్చుపెట్టడం కాకుండా ఎన్.ఎఫ్.ఎఫ్.డి.సి నుంచి, ఎన్.ఎస్.కె.ఎఫ్.డి.సి. నుంచి బ్యాంకుల నుంచి రూ.1000కోట్ల వరకు ఈ యొక్క ఎస్సీలకు రుణాలు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకున్నాం అని చెప్పి కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. మొన్నే మళ్లీ ఒకసారి సమీక్ష చేసుకుంటున్నాం. ప్రతీ ఒక్కసారి ఒక సమీక్ష చేసుకోవడం. ఎస్సీలకు న్యాయం జరుగుతోందా? ఏమి జరుగుతోంది? ఎస్టీలకు ఏమి జరుగుతోంది, బి.సిలకు ఏవిధంగా ఉంది? అదేవిధంగా ఈ మధ్య కొత్తగా కాపులకు కానీ, బ్రాహ్మణులకు కానీ, వెనుకబడిన వర్గాలకి ఏమి చెయ్యాలి అని ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ ముందుకుపోతూ మొన్నే సమీక్ష చేశాం. ఇందులో మీరు చూస్తే open category తో మనం పోల్చి చూసుకుంటే ఎస్సీలలో అక్షరాస్యతలో 3శాతం తేడా ఉంది. అదే ఎస్టీలలో 19శాతం తేడా ఉంది. ఈరోజు ఒకపక్క పిల్లలందరి పైన శ్రద్ధ పెడుతూనే, నాణ్యమైన చదువుకోసం దోహదం చేస్తూనే ఎవరైతే పెద్దవాళ్లు ఉన్నారో వాళ్లకి కూడా adult literacy కింద మనం ముందుకుపోవలసిన అవసరం ఉంది. వయోజన విద్య కింద నాణ్యమైన విద్యని ఇప్పించడం, జీవన నైపుణ్యాలని పెంచి వాళ్లయొక్క

ఆదాయాన్ని పెంచే మార్గం అదేవిధంగా ఈయొక్క లిటరసీ వ్యత్యాసాలను తగ్గించడం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నాం.

ఈ సందర్భంగా గిరిజన హాస్టల్స్ ఉన్నాయి. సోషల్‌వెల్‌ఫేర్ హాస్టల్స్ ఉన్నాయి. చాలావరకు మనం చూస్తున్నాం. ఇదే అసెంబ్లీలో మనం చర్చించినపుడు ఈ గిరిజన హాస్టల్స్ సరిగ్గా లేవు. ఎస్సీ హాస్టల్స్ సరిగ్గా లేవు. మనం కూడా అక్కడికిపోయి పడుకుందాం అనే పరిస్థితికి వస్తే, మనం ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి మాత్రం మెరుగుపడలేదు.

**4pm(40)**

ఈరోజు ఈ దేశంలో గిరిజన పిల్లలు, షెడ్యూల్డ్ కులాల పిల్లలు చదువుకోవాల్సింది మాములు స్కూల్స్‌లో కాదు పిల్లలందరూ కూడా మంచి రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుకోవాలి. కార్పొరేట్ స్టైల్‌ల్లో చదువుకోవాలని మొట్ట మొదటి సారిగా ఈ దేశంలో రెసిడెన్షియల్ స్కూల్ concept తీసుకువచ్చింది ఎన్టీరామరావుగారు, తెలుగుదేశం పార్టీ. అందుకే ఒకటి ఆలోచించాం. రాబోయే ఒక సంవత్సరంలో గిరిజన హాస్టల్స్ అన్ని కూడా గురుకుల విద్యాసంస్థలుగా అప్‌గ్రేడ్ చేస్తాం. రాబోయే మూడు సంవత్సరాలల్లో సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ అన్ని కూడా రెసిడెన్షియల్ స్కూల్స్‌గా convert చేస్తాం. కొంత మంది కావాలని ప్రచారం కూడా మొదలు పెడుతున్నారు. మంచిది కాదు. పేదవాళ్లు చదువుకోవాలి. నాణ్యమైన చదువు కావాలి. వాళ్ల ఆరోగ్యం బాగుండాలి. పిల్లలను బాగా చదివించాలి. ఇవాళ డబ్బులు ఉండే పిల్లలు కార్పొరేట్ స్కూల్స్‌కి వెళుతున్నారు. వాళ్లకు డబ్బులు ఉన్నాయి. ఇంతకుముందు గడచిన ప్రభుత్వాల్లో కూడా స్లోగన్ కింద మాట్లాడారు. ఏదో ఒక వంద మందిని కార్పొరేట్ స్కూల్స్‌లో పంపిస్తే సమస్య పరిష్కారం అవుతుందని అది కరెక్టు కాదు. అందుకనీ, ఈ ప్రభుత్వం ఆలోచించింది. ఒక సంవత్సరంలో అన్ని వెల్ఫేర్ హాస్టల్స్ నుంచి వాళ్లందరిని ఒక పద్ధతి ప్రకారం రెసిడెన్షియల్ స్కూల్స్‌కు తీసుకువెళతాం. అదేమారిగా, ఎస్సీ పిల్లలందరినీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ నుంచి మూడు సంవత్సరాల్లో అన్నింటిని పూర్తిగా రెసిడెన్షియల్ స్కూల్స్‌గా కన్‌వర్ట్ చేసి ధనిక వర్గాలు ఏచదువు అయితే చదువుతున్నారో(చప్పట్లు ) అలాంటి నాణ్యమైన చదువు ఈ ఎస్సీ పిల్లలకు, ఎస్టీ పిల్లలకు ఇప్పిస్తాం. ఒకసారి చదువుకుంటే వాళ్ల జీవితాల్లో ఎంతో మార్పులు వచ్చే పరిస్థితి వస్తుంది. అదేమారిగా, ఈ రోజు గిరిజన విద్యా సంస్థలు అన్నింటిని కూడా ఒకే సింగల్ మెనేజ్‌మెంట్‌కు తీసుకువస్తాం. ఇంకొక పక్కన గిరిజన ప్రాంతంవైపు చూస్తే నాణ్యమైన ఆహారం లేకుండా అవస్థ పడుతున్నారు. కొన్ని ప్రయోగాలు కూడా చేశారు. అలాంటివన్నీ కూడా ఆలోచించినప్పుడు అవసరమైతే మంచి సంస్థలకు ఇచ్చి కామన్ కిచెన్ పెట్టి నాణ్యమైన ఆహరం గానీ, పరిశ్రుభమైన ఆహారం ఇవ్వడానికి ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంది. దీనికి కూడా సెంట్రలైజ్డ్ కిచెన్ ప్రవేశపెడతామని తెలియజేస్తున్నాను. ఇంకొక పక్క నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ కింద పెద్ద ఎత్తున పౌష్టికాహారం కోసం ఎక్కడికక్కడ వాళ్ల ఆరోగ్యం పరీక్ష చేయిస్తాం.

దానికి కావలసిన పౌష్ఠికాహారం menu కూడా ఇప్పిస్తాం. ఇటీవల కాలంలో సోషల్ వెల్ఫేర్ ఆసుపత్రిలో బయో మెట్రిక్స్ పెట్టాం. వేలి ముద్ర గానీ, కనురెప్పలు గానీ పెట్టి వాళ్ల అటెండెన్సు తీసుకుంటున్నాం. 30శాతం సేవింగ్ వచ్చింది. దీనివలన buffet పెట్టే అవకాశం వచ్చింది. నాణ్యమైన క్వాలిటీ ఫుడ్ ఇచ్చే అవకాశం వచ్చింది. ఇలాంటివన్నీ కూడా ఎక్కడా దుర్వినియోగం కాకుండా చేయాలని ముందుకు పోతున్నాం. ఇంకొక పక్కన వీళ్లందరికీ సరిగ్గా పరిశుభ్రత లేదు. బాత్‌రూమ్‌లన్నీ కూడా సరిగ్గా లేవు. అలాంటివి చేయడం కోసం అవసరమైతే వీళ్లను professional agency కింద ట్రైనింగ్ ఇచ్చి ఏమేమి చేయాలో అవన్నీ కూడా చేస్తాం. రెగ్యూలర్‌గా హెల్త్ పరిక్షలు చేయిస్తాం. దానిని బేస్ చేసుకొని వీళ్ల ఫుడ్‌లో మార్పు తేవడం, ఇంకా ఏమేమి చేయాలన్నా అవన్నీ కూడా చేస్తామని మీకు తెలియజేస్తున్నాం.

అన్ని స్కూల్స్‌లో కాలేజ్‌లో బయోమెట్రిక్స్ పెడతాం. బయోమెట్రిక్స్ అటెండెన్సూ పెడతాం. అన్ని విద్యాసంస్థలకు గ్రేడింగ్ ఇస్తాం. ప్రతిభ ఆధారంగా ఉపాధ్యాయులకు ట్రాన్స్‌ఫర్స్ గానీ, ప్రమోషన్ గానీ పెట్టి వాళ్లను కూడా మోటివేట్ చేస్తాం. అన్ని రెసిడెన్షియల్ స్కూల్స్‌లో WIFI పెడతాం. ప్రతి ఒక్క రెసిడెన్షియల్ స్కూల్‌లో ఇంక్యూబేషన్ సెంటర్ గానీ, స్టార్టప్ కార్యక్రమాలు పెడతాం. పేదపిల్లలకు తెలివి లేదనుకోవడం కరెక్టు కాదు. వాళ్లకు అవకాశాలు ఇస్తే డబ్బులు ఉండే పిల్లల కంటే బ్రహ్మాండంగా ముందుకు పోతారు. ఈరోజు అమెరికన్ కంపెనీలు ఉన్నాయి. సుందర్ పిచాయ్ తమిళనాడు నుంచి గూగుల్ ఇండియన్ హెడ్ చేస్తాడు. ఈరోజు మైక్రోసాఫ్ట్‌లో మన రాష్ట్రం నుంచి వచ్చిన నాదెళ్ల సత్య ఇండియానే లీడ్ చేస్తాడు. కాబట్టి పేద పిల్లలకు అవకాశాలు ఇస్తే ప్రపంచాన్ని జయించే శక్తి ఈ పేద పిల్లలకు ఉంది. అందుకే ఈ కార్యక్రమం తీసుకుంటాం. డిడిటల్ క్లాస్ రూమ్‌లు పెడతాం. అదేమాదిరిగా కామన్ ఎగ్జామ్స్ పెడతాం. అదేమాదిరిగా గిరిజన ఎస్సీ పిల్లలకు పెద్ద ఎత్తున ఒక స్పోర్ట్స్ స్కూల్ పెట్టి ఆ స్పోర్ట్స్ స్కూల్‌లో కాంపిటీషన్ పెట్టి బ్రహ్మాండమైన ప్లేయర్స్‌ని తయారు చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.అదేమారిగా ఇంకొక పక్క extra curricular activities కూడా కూచిపూడి, యోగ, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఇలాంటి సంస్థలు కూడా పెట్టి స్వచ్ఛంద సేవా కార్యక్రమాల కింద వాలంటరీ సర్వీసుల కింద ముందుకు తీసుకుపోతాం. ఎవరైనా మంచిగా చదువుకునే పిల్లలు ఉంటే ఓవర్సీస్ చదువు కోసం సహాయం చేస్తున్నాం. డబ్బులు ఉండే పిల్లలు మాత్రమే పెద్ద పెద్ద కాలేజీలకు/యూనివర్సిటీలకు విదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితుల్లో పేదవాళ్లు కూడా పోయేట్టుగా, merit ఉంటే వాళ్లందరినీ సంవత్సరానికి ఇంతమందని వాళ్ల మార్కులు చూసుకొని, ట్రాన్సపరెంట్‌గా ఓవర్‌సీస్ చదువులకు పంపిస్తాం. అదేమాదిరిగా మన కంటే బాగా చదువు చెప్పే కాలేజీలు ఉంటే దానికి పంపిస్తామని తెలియజేస్తున్నాం. ఇంకొక పక్కన ఈరోజు గిరిజనుల్లో cut off మార్కులు పెట్టి ఇంతమార్కులే పెట్టి అంతవరకే confine చేస్తున్నారు. అట్లా కాకుండా భవిష్యత్తులో ఎంతమందికి సీట్లు ఇస్తే, ఎంతపోటీ ఉంటే, పైనున్న వాళ్లందరకూ ఇచ్చే విధంగా cutoff విధానం తీసేసి ఈకార్యక్రమం

తీసుకువస్తాం. ఏజెన్సి ఏరియాలో ఉండే referral hospital strengthen చేస్తాం. PH స్థాయిలో ఉండే అన్ని ఆసుపత్రిల్లో ఇంకా బాగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ strengthen చేస్తాం. Health ATM లు పెడతాం. అంబులెన్సులు పెంచుతాం. ఇవన్నీ చేసి ఒక పక్క విద్య, ఇంకొక పక్క ఆరోగ్యం ఈరెండింటిపైన concentration పెడతాం. గిరిజన ప్రాంతంలో మీరు ఒకసారి చూస్తే మలేరియా కామన్‌గా వస్తుంది. పౌష్ఠికాహారం తక్కువ ఉంది. నీళ్ల ఇబ్బంది కూడా ఉంది. దానికి కూడా ఒక పద్ధతి ప్రకారం కార్యక్రమాలు చేపడుతున్నాం.

అభివృద్ధి కార్యక్రమాలు మీరు చూస్తే ఈ ప్రభుత్వం ఆలోచించేది ప్రతి ఒక్క కుటుంబానికి పదివేల రూపాయల ఆదాయం రావాలని ఆలోచిస్తున్నాం. ఇప్పటికే మీరు చూస్తే, 43లక్షల కుటుంబాలకు నెలకు వెయ్యిరూపాయల చొప్పున పింఛన్లు ఇస్తున్నాం. ఐదు కేజీల బియ్యం ఇస్తున్నాం. ఇంకొక పక్కన మీరు ఒకసారి చూస్తే ఎవరైతే పనిచేసుకోగలిగితే Narega కింద 150,160రూపాయలు సుమారుగా వస్తుంది. దాని రేటు కూడా పెంచుతున్నాం. దాని వలన ఆదాయం కూడా వస్తుంది.ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 50యూనిట్లు చొప్పున వాళ్లు వాడే కరంటు ఉచితంగా ఇవ్వడానికి ప్రభుత్వమే ఆ ఖర్చు భరించడానికి ఆ కార్యక్రమం కూడా చేస్తున్నాం. (చప్పట్లు) ఇది కాకుండా నెలకు ఈ కుటుంబాలకు పది వేల రూపాయలు ఆదాయం రావడానికి ఏమి చేయాలో వాళ్ల ఆదాయాన్ని పెంచే కార్యక్రమం చేస్తున్నాం. పాడేరు గిరిజన ప్రాంతంలో ఆర్గానిక్ కాఫీ బ్రహ్మాండంగా వస్తుంది. నేను ఎక్కడకు పోయినా ఆర్గానిక్ కాఫీని ప్రమోట్ చేస్తున్నాను. దావోస్‌లో చూపించాం. అదేమాదిరిగా ప్రధానమంత్రి గారు వస్తే కాఫీ ఇప్పించాం.కాఫీ రుచి చాలా బాగుందన్నారు. ఆర్గానిక్ కాఫీ బ్రహ్మాండంగా ప్రమోట్ అవుతూ ఉంది. నేను మరచిపోయాను. మీ ఆధ్వర్యంలో అరకు కాఫీ పెట్టి ఉంటే బాగుండేది. అరకు కాఫీ నీళ్లు తాగితే మీ ఆరోగ్యం కూడా బాగుంటుంది. దానివలన గిరిజనుల ఆరోగ్యం కూడా బాగుంటుంది. వాళ్లకు ఆదాయం పెరిగే పరిస్థితి వస్తుంది. కాబట్టి దీనిని పెద్ద ఎత్తున ప్రమోట్ చేయాలి. అరకు కాఫీ ప్రొడక్షన్‌లో పొల్యూషన్ కంట్రోల్ అవుతుంది. రెండవది కాఫీ రుచి కూడా బాగా వస్తుంది, నాణ్యమైన కాఫీ వచ్చే అవకాశం ఉంది. మూడవది పసుపు ఉంది. నాణ్యమైన పసుపు వస్తుంది మంచి విలువలు ఉన్నాయి. బంగాళదుంపలు అయితే బ్రహ్మాండంగా వచ్చే అవకాశం ఉంది. పెప్సికో ఒక ఆదర్శంగా పెట్టారు. దానిని కూడా తీసుకొని ఇంకా ఏవిధంగా ముందుకు పోవాలో ముందుకు పోవడం కోసం ఒక ఇంటెన్సివ్‌గా చేయడం కోసం ముందుకుపోతున్నాం. ఆర్గానిక్ జీడిపప్పు అయితే ఏజెన్సీ ఏరియాలో బాగా వస్తుంది. ఈరోజు కొన్ని కంపెనీలు ఉన్నాయి. అలాంటి ఓలా కంపెనీలు ఉన్నాయి. వాళ్లందరితో ఒప్పందాలు పెట్టుకున్నాం. ఎవరైతే మల్టీ నేషన్స్ ఉన్నారో, అలాంటి కంపెనీలతో పెట్టుకొని బ్యాక్‌వర్డ్, ఫార్‌వర్డ్ ఇంటిగ్రేషన్ గానీ,బ్రాండ్ ప్రమోషన్ గానీ ప్రపంచంలో మార్కెటింగ్ గానీ వాళ్లకు అప్పజెప్పుతున్నాం. ఇంకొక పక్క మంచి కూరగాయలు వస్తాయి. మార్కెట్ వసతులు కల్పిస్తాం. ఇప్పటికే

మీరు చూస్తే 13రకాల ఉత్పత్తులు ఆర్గానిక్ సర్టిఫికేషన్ తీసుకువచ్చాం. మామూలుగా ఆర్గానిక్ సర్టిఫికేషన్ తీసుకువచ్చి, ఈ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రకారం మార్కెటింగ్ ఛానల్స్ ఎస్టాబ్లిష్ చేస్తే 30,40 శాతం అదనంగా రేటు వస్తుంది. బాగా చేయగలిగితే 50 శాతం రేటు పెరిగే పరిస్థితికి వస్తుంది. అదేమాదిరిగా బహుళ జాతి మల్టీ నేషనల్ కంపెనీలతో professional business consultancy ను నిర్మించి మార్కెటింగ్‌గానీ, బ్రాండింగ్ గానీ ఇవన్నీ కూడా చేస్తున్నాం.

**సా.4.10 (41)**

ప్రతి ఒక్క ఎస్సీ/ఎస్టీ కుటుంబం నుంచి ఒకరిని డ్వాక్రాలో మెంబర్‌గా చేర్పించి నైపుణ్యాలను నేర్పిస్తాం. వాటి ఆధారంగా ఇన్‌క్లూజివ్ గ్రోత్ రేట్ కోసం ఏయే కార్యక్రమాలు చేయాలో అవన్నీ చేస్తాం. వాళ్లకు ఉపాధిని కల్పిస్తాం. ఆదాయాన్ని పెంచుతాం. ఇంకోపక్క ఎస్సీ, ఎస్టీ యూత్‌కు స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసి ఉపాధి అవకాశాల్ని కల్పించడం కోసం అలాంటి వారందరికీ సంవత్సరానికి 30 వేల మంది ఎస్టీలకు 75 వేల మంది ఎస్సీలకు స్కిల్ డెవలప్‌మెంట్ చేయడమే కాకుండా ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటున్నాం. అవసరమైతే ఈ సంఖ్యను ఇంకా పెంచుతాం. డబ్బులు సమస్య కాదు. మంచి ఏజెన్సీలు దొరికితే ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ముందుకుపోతాం. అదేవిధంగా ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక ప్రోగ్రామ్ తీసుకున్నాం. దీని కింద వాళ్లకు మార్జిన్ మనీ ఇవ్వడం, ట్రెయినింగ్ ఇవ్వడం, నెట్‌వర్కింగ్ ఇవ్వడం, మార్కెటింగ్ నెట్‌వర్క్ ఇవన్నీ చేస్తాం. ప్రతి ఒకటీ ఆధార్‌కు అనుసంధానం చేస్తాం. హార్టికల్చర్, ఎన్టీఆర్ జలసిరి, వెల్ఫేర్ అన్నీ చేస్తాం. ఎన్టీఆర్ జలసిరి కింద ఐదు ఎకరాల నిబంధన వుంది. అది కూడా తీసేస్తున్నాం. గిరిజనులు ఐదెకరాలు కాదు పదెకరాలున్నా పేదవాళ్లే. అలాంటప్పుడు అన్ని ఎకరాలు, ఇన్ని ఎకరాలన్న నిబంధన లేకుండా గిరిజనులు ఆర్థికంగా పూర్తిగా పైకి రావడం కోసం ఎంత కావాలో అంత చేయడం కోసం మేం ముందుకుపోతున్నాం. ఇంకోపక్కన వీళ్ల ఆస్తులు ఏవైతే అభివృద్ధి అవుతున్నాయో వాటికి జియోట్యాగింగ్ చేస్తున్నాం. దీనివల్ల చాలా ఉపయోగాలుంటాయి. ఎక్కడా మోసం చేయడానికి అవకాశముండదు. ఎందుకంటే పని చేయకపోయినా పని చేసినట్లు చూపిస్తున్నారు. దొంగ లెక్కలు చూపిస్తున్నారు కాని అక్కడ పని జరగడం లేదు. దానివల్ల పేదవాడు పేదవాడుగానే శాశ్వతంగా ఉండిపోయే పరిస్థితి వస్తోంది.

అదేవిధంగా 2018 నాటికి అన్ని గ్రామాల్లోని ఎస్సీ, ఎస్టీ నివాస ప్రాంతాల్లో , కాలనీల్లో సిమెంటు రోడ్లు వేసే బాధ్యతను మా ప్రభుత్వం తరపున ఉద్యమస్ఫూర్తితో తీసుకుంటున్నాం. ఎన్ఆర్ఈజిఎస్ నిధులను పూలప్ చేసుకొని తాండాలకున్న అప్రోచ్ రోడ్లను మెరుగుపరుస్తాం. గిరిజన ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉంది కాబట్టి వాళ్లు కొండల్లో కోనల్లో వాగుల్లో వంకల్లో చెలమల్లో ఎక్కడపడితే అక్కడ దొరికే నీళ్లు తాగే పరిస్థితి వస్తోంది. అందుకే నేను స్పష్టమైన ఆదేశాలిచ్చాను.

సంవత్సరం లోపల ఎన్టీఆర్ సుజల పథకం కింద మినరల్ వాటర్‌ను ప్రతి ఇంటికీ ఇచ్చే బాధ్యతను తీసుకుంటాం. ఒక సంవత్సరంలో అన్ని గ్రామాలకూ నీళ్లిస్తామని తెలియజేస్తున్నాను.అదేమాదిరిగా ట్రైబల్ మ్యూజియను విశాఖపట్నంలో పెడతాం. జూన్/జూలై లోపల ప్రతి ఎస్సీ ఎస్టీ ఇంటికి కరెంట్ లేదనే పరిస్థితి లేకుండాఅందరికీ కరెంటు ఇస్తాం. 50 యూనిట్ల వరకు వాళ్ల కరెంటు బిల్లులను ప్రభుత్వమే ఉచితంగా చెల్లిస్తుంది. అదేమాదిరిగా ప్రతి ఎస్సీఎస్టీ కుటుంబానికి ఇప్పుడిచ్చిన రెండు బల్బులేకాకుండా మరో రెండు ఎల్ఈడీ బల్బులిస్తాం. ఎల్ఈడీ బల్బుల వాడకం వల్ల కరెంటు వాడకం తగ్గుతుంది. ఇంకోపక్కన వాళ్లకు 50 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇవ్వడం వల్ల వాళ్లకు చాలావరకు ఆర్థిక వెసులుబాటు వచ్చే పరిస్థితి వస్తుంది. అదేమాదిరిగా ఔట్‌సోర్సింగ్ ఏజన్సీలు ఎస్సీఎస్టీ యువతకు ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశం కల్పిస్తే వాళ్లకు గ్రాంటులిస్తాం. పాఠశాలలు తదితర విద్యాసంస్థల్లో మౌలికవసతులన్నీ కల్పిస్తాం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొత్తం డెవలప్ చేస్తాం. నేను ఒకటే కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీల్లో నాణ్యమైన విద్య రావాలి. ఆదాయం పెరగాలి. స్వయం ఉపాధితో ముందుకుపోవాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌డెవలప్‌మెంట్ జరగాలి. అప్పుడే అంబేడ్కర్ గారు ఏయే కలలైతే కన్నారో అవన్నీ సఫలీకృతమయ్యే పరిస్థితి వస్తుంది. అదేవిధంగా అంబేడ్కర్ గారు ఒక మాట చెప్పారు. "Cultivation of mind should be the ultimate aim of human existence." మేధోమథనమే మానవ మనుగడ అంతిమ లక్ష్యం. తమ మేధస్సును పూర్తి సామర్థ్యంతో వినియోగించుకునేలా సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యం. అది చెయ్యగలిగితే ఎస్సీ, ఎస్టీ పిల్లలు కూడా డబ్బున్నవారి పిల్లలకంటే తక్కువ కాదు. సమాన అవకాశాలు లేక వాళ్లు వెనుకబడిపోతున్నారు. సమాన అవకాశాలు కల్పిస్తే వాళ్లకంటే మిన్నగా పైకొచ్చే అవకాశాలున్నాయి. దానికి ఈ ప్రభుత్వం కట్టుబడివుంది. ఈ సంవత్సరం నేను చాలాసార్లు చెప్పాను. ఈ ప్రభుత్వానికి రెండే రెండు కులాలున్నాయి. ఒకటి డబ్బులున్న వారి కులం. రెండవది డబ్బులు లేనివారి కులం. తెలుగుదేశం పార్టీ పేదవాళ్ల పక్షాన ఉంటుంది. డబ్బులు లేనివాళ్లతో ఉంటుంది. పేదల్ని పూర్తిగా ఆదుకుంటుంది. ఇన్‌క్లూజివ్ గ్రోత్ రేట్ తెలుగుదేశం పార్టీ నినాదమని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఎస్సీ ఎస్టీలు, వెనుకబడిన వారున్నారు. అంబేడ్కర్ ఆరోజునే చెప్పారు. పేదవారున్నారు కాబట్టి రిజర్వేషన్లు పెట్టారు. ఈ రోజున కాపుల్లో కూడా పేదవారున్నారు కాబట్టి వాళ్లను ఆదుకోవాలన్న ఉద్దేశంతో కమీషన్ వేసి వెయ్యి కోట్ల రూపాయలు వాళ్లకోసం ప్రత్యేకంగా పెట్టాం. ఈ రోజు మైనారిటీ సోదరులైన ముస్లింలు, క్రిస్టియన్లు ఉన్నారు. వాళ్లకు కూడా ఇబ్బందులున్నాయి. అందుకే పోయిన సంవత్సరం కంటే ఈ సంవత్సరంలో 85 శాతం బడ్జెట్ పెంచిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిదని తెలియజేస్తున్నాను. ఇప్పుడిచ్చిన డబ్బులే కాదు. ఇంకా శక్తి /కెపాసిటీ పెరిగితే ఇంకా ఎక్కువిస్తాం. ప్రతిఒక పేదకు అండగా ఉంటాం. బ్రాహ్మణులలో కూడా పేదవారున్నారని ఈ ప్రభుత్వం వాళ్లను కూడా ఆదుకోవడానికి ముందుకొచ్చింది. మొన్న విష్ణుకుమార్ రాజు గారు వాళ్ల కులంలో కూడా పేదవారున్నారని, వాళ్లకు కూడా న్యాయం చేయమని

అన్నారు. తప్పకుండా అగ్రవర్ణాల్లో పేదలుంటే వాళ్లకు కూడా న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుని అంబేడ్కర్ గారి స్ఫూర్తితో ముందుకుపోతామని తెలియజేస్తున్నాను. అందుకని ఈసంవత్సరం ప్రతిఒకరూ మనసావాచా ఆలోచించాల్సిన అవసరముంది. సమాజంలో ఆర్థిక అసమానతలతో పేదరికంతో అనేకమంది సతమతమవుతుంటే కొంతమంది మాత్రమే డబ్బులతో ఆనందిస్తుంటే అది నిజమైన స్వాతంత్ర్యం కాదు. అది నిజమైన రాజ్యాంగస్ఫూర్తి కాదు. దానిని మనం గుర్తుపెట్టుకొని సంవత్సరమంతా అంబేడ్కర్ గారి స్ఫూర్తిని, ఆశయాన్ని, ఆయన రచించిన రాజ్యాంగాన్ని, రాజ్యాంగస్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకుపోవాలి. అది జరగాలంటే చర్చలు జరగాలి. మీటింగులు పెట్టాలి. తద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారంచేయాలి. అప్పుడే ఇది సాధ్యమవుతుంది. దానికి ఇప్పుడే శ్రీకారం చుట్టాల్సిన బాధ్యత మనందరి మీదా ఉంది. దానిని రేపు ఏప్రిల్ 14వ తేదీన రాబోయే అంబేడ్కర్‌గారి జయంతి రోజున ప్రారంభిద్దాం. ఒక సంవత్సరమంతా అమలు చేద్దాం. మళ్లీ 2017లో ఆయన జయంతి రోజున ఒక సమీక్ష చేసుకుని ఏ విధంగా ముందుకుపోవాలో ఆవిధంగా ముందుకుపోదాం. దీనికి అందరూ సహకరించాలని మరోసారి ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః స్టేట్‌మెంట్ సమగ్రంగా ఉంది కాబట్టి సభ్యులందరూ ఏదో ఒకటిరెండు పాయింట్లతో క్లుప్తంగా ముగించండి.

శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నాకు నిజంగా అర్థం కానిదేమంటే ఆయనగారేమో గంట సేపు అంబేడ్కర్ గారి గురించి మాట్లాడవచ్చు. సభ్యులు మాత్రం ఐదు నిమిషాలు క్లుప్తంగా మాట్లాడి ముగించాలని చెప్పడమే నాకు ఆశ్చర్యంగా ఉంది. అంబేడ్కర్ గారి గురించి గౌరవం లేదని చెప్పేయండి వదిలేద్దాం. ఆయన మాట్లాడాడు కాబట్టి మీరు మాట్లాడాల్సిన అవసరం లేదని చెప్పండి మేం కూర్చుంటాం.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, ప్లీజ్..... దయచేసి వినండి...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అది కాదు అధ్యక్షా, అయన గంట సేపు మాట్లాడాడు. మేం మాట్లాడడానికి లేస్తున్న వెంటనే ఐదే ఐదు నిమిషాల్లో ముగించాలని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః నేను మీకే చెప్పడం లేదండీ. అందరికీ చెబుతున్నాను. ప్రతి సబ్జెక్టుకూ ఒక పరిధి ఉంటుంది. మీకే కాదు అందరికీ అది వర్తిస్తుంది. ప్రభుత్వపరంగా వారు ఒక ప్రకటన ఇచ్చారు. దానిపై మీరు సూచనలివ్వండి. లెటిట్ బి బ్రీఫ్..... అందరికీ వర్తిస్తుంది అది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఆయన రెండు గంటలు సుదీర్ఘంగా మాట్లాడాడు. ఆ తరువాత అంబేడ్కర్ గురించి మాట్లాడాడు. దాని తరువాత మేము మాట్లాడడానికి లేచిన వెంటనే ఐదే

ఐదు నిమిషాల్లో ముగించాలని చెప్పిన మీ ధోరణి అన్యాయం. ఆ విషయాన్ని ఆన్ రికార్డు పెడుతూనే ముందుకుపోతున్నాను.

మిస్టర్ స్పీకర్ః నో నో నో.... మీరు అర్థం చేసుకోగలిగితే ఇటీజ్ ట్రూత్. అందరికీ వర్తిస్తుందది.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః  అధ్యక్షా, అంబేడ్కర్‌గారి 125వ జయంతిని పురస్కరించుకొని ఇవ్వాళ ఈ సభలో మనం ఈ  ప్రసంగాన్ని చేస్తున్నాం.

**సా.4.20 (42)**

నిజంగా అంబేడ్కర్‌గారి గొప్పతనం ఏమిటంటే ఆయన చాలా పేద కుటుంబంలో వారి తల్లిదండ్రులకు 14వ సంతానంగా పుట్టారు. 20వ శతాబ్దంలోనే అంత పేదరికంలో పుట్టినా తాను ఉన్నత విద్యకు కొలంబియా విశ్వవిద్యాలయానికి, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్సెస్‌కు, న్యాయశాస్త్రం అధ్యయనం కోసం లండన్‌కు వెళ్లారు.  ప్రపంచంలోని ప్రఖ్యాత విద్యాసంస్థలలో విద్యాభ్యాసానికి నిజంగా దళితులలో ఆ స్థాయికి వెళ్లిన వ్యక్తి చాలా గొప్పవారని చెప్పాలి. ఆ తరవాత అక్కడే సెటిల్ కాలేదు. అటువంటి విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలలో విద్యాభ్యాసం పూర్తి కాగానే అక్కడే సెటిల్ కాకుండా భారతదేశానికి తిరిగివచ్చిన అంబేడ్కర్ గారు పేదవారికోసం దళితులకోసం నిలబడిన వ్యక్తి. అందుకని అంబేడ్కర్‌గారు తపన, పోరాటం చూసి వారిని భారత రాజ్యాంగ సభలో రాజ్యాంగ రచనా సంఘంలో డ్రాఫ్టింగ్ కమిటీకి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ విధంగా రాజ్యాంగ రచనా సంఘం చైర్మన్‌గా ఎన్నికైన తరవాత దేశ చరిత్రలో తాను పేదవారి జీవితాలను మార్చడంకోసం ఉపయోగపడింది. అంబేడ్కర్‌గారు తనకోసం పాటుపడకుండా దళితులు, గిరిజనులకోసం చాలా తపన పడినందున వారు చనిపోయిన 125 సంవత్సరాల తర్వాత కూడా వారి గురించి మనం ఆలోచించుకుంటున్నాం. ఇక్కడ మనకు ఇటువంటి సందర్భంలో మనం ఇవాళ న్యాయం చేస్తున్నామా అని ఒకసారి ఆలోచించాలి. ఎందుకు చెబుతున్నానంటే ఇవాళ దళిత క్రిస్టియన్లకు ఎస్సీ కులం సర్టిఫికెట్ ఇవ్వడంలేదు. వారి ఎస్సీ బ్యాక్‌గ్రౌండ్  మారలేదు, దళిత క్రిస్టియన్లు అన్న ఒకే ఒక్క కారణంతో ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన 60 సంవత్సరాల తర్వాత కూడా మనం ఇంకా కులాల పరంగా చూసి సర్టిపికెట్లు ఎస్సీలకు ఇవ్వని పరిస్థితి. ఏ కులం అయితేనేమి మనం సర్టిపికెట్ ఇవ్వడానికి అని నాకు ఆశ్చర్యంగా ఉంది. కేవలం దళిత క్రిస్టియన్లుగా ఉండడమనే ఒకే ఒక్క కారణంతో ఇవాళ దళిత క్రిస్టియన్లకు కులధ్రువీకరణ పత్రం ఇవ్వడంలేదు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నా కూడా మన కళ్ల ముందు జరుగుతున్న ఈ అన్యాయాన్ని మనం రూపుమాపలేని పరిస్థితిలో మనం ఉన్నందుకు మనం తల దించుకోవాలి.

నిజంగా ఇంకొక అడుగు ముందుకువేసి మనం ఎస్సీ సబ్‌ప్లాన్ గురించి చెబుతున్నాను. సబ్‌ప్లాన్ రాజ్యాంగపరంగా దళితులకు, గిరిజనులకు కల్పించిన హక్కు. సబ్‌ప్లాన్‌లో జనాభాకు అనుగుణంగా వారికెంత నిధులు కేటాయించాలన్నది వారికున్న హక్కు. ఇక్కడ కాన్‌స్టిట్యూషనల్ రైట్‌గా ఉన్నా కూడా మనం వారికి వారి జనాభాకు తగినంతగా ఇస్తున్నామా, లేదా అని ఆలోచించాలి. కారణమేమంటే, స్టేట్‌మెంట్ వాల్యూం-6 2016-17కు సంబంధించి చూస్తే మన ప్లాన్ బడ్జెట్‌లో సవరించిన అంచనాల ప్రకారం 2015-16కు సంబంధించి రూ.38,671 కోట్లు. ఆ సవరించిన అంచనాల మీద ఎస్సీ జనాభా 17.2 శాతం ప్రకారం లెక్కవేస్తే వారికి రూ.6,574 కోట్లు ఖర్చు చేయాలి. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు ఎంత మొత్తం ఖర్చు చేసిందంటే కేవలం రూ.4,054 కోట్లు. అంటే దాదాపు రూ.2500 కోట్లు మనం ఇచ్చిన సవరించిన అంచనాల ప్రకారం మనం ఖర్చుచేయలేని పరిస్థితి మన కళ్లముందే కనిపిస్తుంది. అదే విధంగా ఎస్టీలకు సవరించిన అంచనాల ప్రకారం 2015-16లో ఎస్టీ జనాభా రాష్ట్ర జనాభాలో 5.5శాతం ఉన్నారు కాబట్టి వారికి సుమారు రూ.2000 కోట్లు అవుతుంది. రాజ్యాంగపరంగా వారికి కేటాయిస్తున్నామా, లేదా అని ఒక్కసారి ఆలోచించాలి. ఫిబ్రవరి చివరి వరకు నా వద్దనున్న సమాచం మేరకు అందులో గిరిజనులకు ఖర్చు పెట్టినది కేవలం రూ.1273 కోట్ల రూపాయలు మాత్రమే. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా మనం చట్టబద్ధంగా వారికి మనం ఖర్చు చేయలేని పరిస్థితుల్లో మనం వారికి హక్కులు కాపాడుతున్నామా, లేదా అని ఆలోచించాలి.

ఇంకొక విషయం ఉపాధి హామీ పథకం. ఆ పథకం పేదవాడికి కడుపు నింపే పథకం. ఈ పథకం అమలును మనం ఒక్కసారి గమనిస్తే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రూ.4700కోట్లు కేటాయించింది. ముఖ్యంగా పేదవాడికి కడుపు నింపే కార్యక్రమం అంటే పేదవారికి పని కల్పించి వారు పనిచేసినందుకు గాను కూలీగా సంవత్సరంలో వంద రోజులు పని కల్పించే కార్యక్రమం. కానీ ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.4700కోట్లలో మనం సిమెంట్ రోడ్లు వేయడానికి వెయ్యి కోట్లు ఇస్తున్నాం, నీరు-చెట్టు పథకం కింద రూ.2500కోట్లు మళ్లిస్తున్నాం. ఆ మొత్తం పోను కేవలం రూ.1200కోట్లు మాత్రమే పేదవారికి కడుపు నింపుతుందా అని ఒకసారి ఆలోచించాలి. సిమెంట్ రోడ్లు వేయవద్దని, నీరు చెట్టు పథకానికి ఇవ్వవద్దని అనడంలేదు. ఉపాధి హామీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఈ విధంగా మళ్లించడం ధర్మమా అని ఆలోచించాలి. అదే రకంగా బాధ్యత కలిగిన స్థానంలో ఉండి... (మైక్ కట్ చేయబడింది) (మైకు లేకుండా) అధ్యక్షా, ఏమిటిది?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, రికార్డులు సరిచేయడానికి ప్రయత్నిస్తున్నాను. జాతీయ ఉపాధి హామీ పథకం అంటే ఉపాధి కల్పించడం. ఏ పని చేస్తే ఉపాధి దొరకుతుందో ఆ పని చేయడంకోసం పెట్టిన పథకం. ఒకప్పుడు వారు కూలీగా ఇచ్చింది వందరూపాయలు, నూట ఇరవై రూపాయలు మాత్రమే. అందులో ఏమి పెట్టారంటే ఉపాధి హామీ పథకం డబ్బులతో ఆస్తులు సృ

ష్టించాలని, ఆ ఆస్తులు శాశ్వతంగా ఉపయోగపడతాయనే ఉద్దేశంతో మేం ఆస్తులు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాం. 40శాతం మెటీరియల్ కాంపోనెంట్, 60 శాతం లేబర్ కాంపోనెంట్ ఉంది. గత ప్రభుత్వాల నిర్వాకం వల్ల, తప్పుడు విధానాల వల్ల మెటీరియల్ కాంపోనెంట్ కింద వచ్చే డబ్బులు కూడా సరెండర్ అయ్యాయి. అవి కూడా పూర్తిగా ఉపయోగించుకోలేదు. ఎక్కడ పనులు చేశారో తెలియదు. అసలు పనులు చేయకుండా మధ్యవరులు, దళారులు కలసి కూర్చుని నిధులు మొత్తం తినేశారు. కానీ అర్హులైన పేదలకు అందలేదు. మేం అధికారంలోకి వచ్చిన తరవాత గ్రామాలలోని రైతుల పొలాలలో ఫామ్ పాండ్స్ తవ్వితే నష్టమేమిటి? నీరు–చెట్టు కార్యక్రమం కింద చెరువులలో పూడికమట్టి తీసినచో నష్టం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. చెరువులో మట్టి తేస్తే ఆ చెరువులో నీరు నిలుస్తుంది. నీరు నిలిస్తే ఊరికి ఉపయోగం ఉంటుంది. ఫామ్ పాండ్స్ తవ్వడంవలన పొలంలో నీరు అందుబాటులో ఉంటే అవసరమైన పంటలకు నీరు అందించి కాపాడుకోవచ్చు. కానీ ఆ మాత్రం కూడా ఆలోచించకుండా మాట్లాడడం చాలా బాధ కలుగుతుంది. మరొకపక్క చూస్తే మేం అధికారంలోకి వచ్చిన తర్వాత కూలీ రేట్లు పెంచాం. రాబోయే సంవత్సరంలో కనీస వేతనం రూ.180 నుంచి 190కు పెంచడంకోసం మేం సిద్ధంగా ఉన్నాం. ఆధార్ అకౌంట్‌తో ఎవరి ప్రమేయం లేకుండా నేరుగా వారి ఖాతాలలోకి వేతనం పంపించే పరిస్థితి తీసుకొచ్చాం.

**4.30 pm (43)**

మధ్యవర్తులు లేరు, దళారులు లేరు. సిస్టమ్స్ అన్నీ పకడ్బందీగా చేశాం. మనం ఎప్పటి నుంచో చెప్పాం. వ్యవసాయ పనులు కూడా అనుసంధానం చేయమని నరేగా చెబితే, మొట్ట మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పనులను కూడా నరేగాకి అనుసంధానం చేశారు. వీళ్ల ప్రవర్తన చూస్తుంటే వ్యవసాయ పనులకు అనుసంధానం వద్దు, పనులు చేయవద్దు, మేము దోచుకుంటాం, మా ఇష్టప్రకారం తింటామనే పరిస్థితికి వస్తున్నారు. ప్రాధాన్యతా క్రమంలో ఫార్మ్ పాండ్స్ పెడుతున్నాం. ఏ ఊరికి వెళ్లక్కరలేదు, వాళ్ల ఊరిలోనే వాళ్ల పొలంలోనే తవ్వుకోమనండి. దాని వలన భూగర్భ జలాలు పెరుగుతాయి. నీరు–చెట్టుకు అనుసంధానం చేశాం. ప్రభుత్వంలో 60, 70 శాఖలుంటే ఆ శాఖలన్నింటికీ అనుసంధానం చేశాం. కడాన మరుగుదొడ్డి కట్టుకోవడం, ఇల్లు కట్టుకోవడం, సిమెంటు రోడ్లు వేసుకోవడం, నీరు–చెట్టు కింద పనులు చేసుకోవడం లేకపోతే ఆ ఊరిలో స్కూలు బిల్డింగు కట్టుకోవాలనుకుంటే కట్టుకోవడం చేసుకోవచ్చు. 40 శాతం మెటీరియల్ కాంపోనెంటు ఉంటుంది. మిగిలిన డబ్బులు మేము ఇస్తాం, లేబర్ కాంపోనెంట్ తీసుకుని వస్తాం. ఉపాధి కల్పిస్తాం. అధ్యక్షా, మన convergence చూసిన తరువాత కేంద్ర ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తున్నారని అప్రిషియేట్ చేస్తోంది. 5 లక్షల ఫార్మ్ పాండ్స్‌ని నరేగాలో చేపట్టమని ప్రధాన మంత్రి గారు నిన్న పిలిపించి చెప్పారంటే అదీ దేశానికి తెలుగుదేశం పార్టీ చూపించిన త్రోవ.

అధ్యక్షా, మీకు అర్ధమైందో లేదో నాకు తెలియడం లేదు, నాకు అర్ధం కావడం లేదు (ప్రతిపక్ష సభ్యుల నుద్దేశించి). మీ లీడర్ మాట్లాడేది నాకు అర్ధం కావడం లేదు. ఆయన ఎందుకు మాట్లాడుతున్నారో నాకు అర్ధం కావడం లేదు. పేదవాళ్లకు పని కల్పించడం ద్వారా, డబ్బులు ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకుంటూ అభివృద్ధికి దోహదం చేస్తున్నాము. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, NREGA ప్రోగ్రామ్ అంటే పేదవాడికి అన్నం పెట్టే ప్రోగ్రామ్. నిజంగా ఈ ప్రోగ్రామ్‌లో పేదవాడికి మంచి జరగాలంటే దీంట్లో మెటీరియల్ కాంపోనెంట్ లేకుండా చేస్తేనే చాలా మంచిది. కనీసం అప్పుడు ఎక్కువ పని దినాలు కల్పించవచ్చు. ఎక్కువ మంది కూలీలకు మేలు చేయవచ్చు. వాళ్లకు ఇంకా ఎక్కువగా తిండి తినడానికి డబ్బులు వచ్చే పరిస్థితి వస్తుంది. కాని ఈవేళ సిమెంటు రోడ్లని చెబుతూ మెటీరియల్ కాంపోనెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే పరిస్థితి కనిపిస్తున్నది. సిమెంటు రోడ్లకు ఇవ్వొద్దని ఎవరూ చెప్పరు. కానీ ఈ డబ్బుల్లో నుంచి సిమెంటు రోడ్లకు ఇస్తే ఆ మేరకు, అంటే వెయ్యి కోట్ల రూపాయల మేరకు మెటీరియల్‌కు సిమెంటు కొనడానికి, కంకర కొనడానికి, ఇసుక కొనడానికి డబ్బులు డైవర్ట్ చేస్తున్నారు. నీరు–చెట్టు కార్యక్రమం కూడా చెయ్యవద్దు అని ఎవరూ అనడం లేదు. కానీ దీంట్లో నుంచి రూ.2500 కోట్లు ఇస్తే పొక్లెయినర్లను పెట్టి పనులు చేస్తుంటే ఆ మేరకు మెషినరీ కాంపోనెంట్ పెరిగి పేదవాడికి కడుపు నిండే కార్యక్రమం పోతున్నదనే విషయం ఆలోచన చేయదగ్గది అనేది మాత్రం మరచిపోకూడదు. ఆ దివంగత నేత ప్రియతమ నాయకుడు రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు వంద శాతం...(మైకు కట్ చేయబడింది)

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః మీరు చట్టాన్ని తెలుసుకుని మాట్లాడాలి. చట్టంలో 40 శాతం మెటీరియల్ కాంపోనెంటు అని ఉంది. 60 శాతం లేబర్ కాంపోనెంటు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం ఇది. ఆ చట్ట ప్రకారం 60 శాతం లేబర్‌ని ప్రొవైడ్ చేయాలి. ఎంత మంది పని చేయడానికి వస్తారో అంత మందికీ పని కల్పిస్తున్నాం. ఇక్కడున్న ఎంఎల్‌ఏలు అందర్నీ నేను కోరుతున్నాను. ఎంత మందిని మీరు పనికి తీసుకు రాగలిగితే అంత మందికీ ఇస్తాం. ఇది demand driven programme. ఇది supply programme కాదు. నీరు –చెట్టు కింద పొక్లెయినర్లను పెట్టలేదు. పొక్లెయినర్లను ప్రభుత్వ సొమ్ముతో పెట్టాం. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. మభ్య పెట్టవద్దు. ఎవరైతే పనికి వస్తారో వారందరికీ పని కల్పిస్తాం. ఎక్కడైనా పని కల్పించకపోతే మీరు చెప్పండి, నేను యాక్షన్ తీసుకుంటాను. మేము పని దినాలు పెంచాం. ఇక్కడున్న ఎంఎల్‌ఏలకి ఎవరికైనా శక్తి ఉంటే ఇంకొక పది రోజులు పెంచండి. ఒకప్పుడు 100 రోజుల పనిదినాలుంటే 150 రోజుల పని దినాలు కల్పించాం. 150 రోజులు చాలా మంది చేసుకోకపోతే క్యాంపెయిన్ చేస్తున్నాం. ఎక్కడికక్కడ పని చేసుకోమని, ముందుకు రమ్మని పని దినాలని పెంచాలని ముందుకు పోతున్నాం.

అధ్యక్షా, ఈ ప్రోగ్రామ్‌లో మీరు చూస్తే సిమెంటు రోడ్లను ఎస్సీ కాలనీల్లో వేస్తున్నాం. దానికి కూడా 13వ, 14వ ఫైనాన్స్ కమీషన్ ద్వారా తీసుకున్నాం. నాబార్డు డబ్బులు, నరేగా డబ్బులు తీసుకున్నాం. అన్నీ convergence తీసుకుని చేస్తున్నాం. మేము రెండు ఆబ్జెక్టివ్స్ పెట్టుకున్నాం. ఒకటి ఎంప్లాయ్‌మెంటు జనరేట్ చేయడం, రెండు అసెట్ క్రియేట్ చేయడం. శాశ్వతంగా ఒక ఆస్తి క్రియేట్ చేయాలి. కానీ ఇష్టానుసారంగా రాష్ట్రంలో పది సంవత్సరాలు పందికొక్కుల మాదిరిగా భోంచేసి ఎక్కడా అసెట్ క్రియేట్ చేయలేదు.

( ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

నేను అందర్నీ బ్లేమ్ చేస్తున్నాను. ఈరోజు ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా అన్నీ అసెట్స్.....

(ఈ సందర్భంలో శ్రీ కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు)

అవునయ్యా, లేకపోతే ఏంటిది? మీరు చెప్పండి. పది సంవత్సరాల్లో జరిగింది చెబుతున్నాను. మీకేమన్నా సంబంధం ఉందా? గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నావు. నీకు సంబంధం లేదు, పది సంవత్సరాల్లో జరిగింది. గత పాలనలో జరిగింది. ఆ విషయమే నేను చెప్పాను. ఇప్పుడవన్నీ ప్రక్షాళన చేసాను. అన్నీ ఇళ్లకు, దొంగలకు తాళం వేసాను. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ఎవరూ ఒక పైసా కూడా మిస్‌యూజ్ చేయడానికి లేదు. ఈరోజు ఎవరేమి పని చేశారో ఆన్‌లైనులో చూసుకోండి. మీకు ఐడియా ఉంటుంది. ఏ వ్యక్తికి ఎంత డబ్బులు వెళ్లాయో అకౌంట్‌లో చూసుకోండి. అకౌంటు ఉంటుంది. పద్ధతి మార్చాం. స్ట్రీమ్‌లైన్ చేశాం. ఎంప్లాయ్‌మెంటు క్రియేట్ చేస్తాం. ఎన్ని లక్షల మందికి, ఎన్ని కోట్ల మందికి కావాలన్నా ఉపాధి కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వానిది ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరముంది.

ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ డబ్బులిస్తే గడచిన పాలకులు నిర్వహించిన తీరు వల్ల రూ.4000 కోట్లు మెటీరియల్ కాంపొనెంటు పోగొట్టుకున్నాం. ఈ సంవత్సరం ఒక్క పైసా కూడా మెటీరియల్ కాంపోనెంట్ పోయే పరిస్థితి లేదు. పూర్తిగా సద్వినియోగం చేసుకున్న ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిది. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. కచ్చితంగా ఆస్తులు క్రియేట్ చేస్తాం. సిమెంటు రోడ్లు వేశాం. ఆ రోడ్డులో పేదవాడు నడుస్తాడు. వాళ్ల ఉద్దేశం పేదవాడు ఎప్పుడూ బురదలో నడవాలి. వాడి జీవితం బురదలోనే ఉండాలి. అది చూసి మీకు ఆనందం. అది జరగదు. అతనికి మరుగుదొడ్డి ఉండాలి, ఇల్లు ఉండాలి. మెరుగైన జీవన ప్రమాణం ఉండాలి. సిమెంటు రోడ్లు ఉండాలి. ఎస్సీ కాలనీలకు మనం పోను కూడా పోము. ఎందుకంటే అక్కడంతా మట్టి... రోడ్డు ఉండదు. ఆ పక్కకు కూడా పోయే పరిస్థితి ఉండదు.

ఇలాంటివన్నీ వదిలి పెట్టండి. మంచి సూచనలివ్వండి. నేను తీసుకుంటాను. అంతే గానీ వక్రీకరించి మాట్లాడితే మంచిది కాదు. మరలా చెబుతున్నాను. ఎక్కడైనా సరే నీరు-చెట్టు కింద పొక్లెయినర్లను పెడితే అది రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు. నరేగా డబ్బులు కాదు. ఒక్క పైసా కూడా దుర్వినియోగం కావు. అదే అక్కడ మట్టి తీస్తే ట్రాక్టర్ పైన పోస్తే అది ఆటోమోటిక్‌గా నరేగా కింద బుక్ చేస్తాం. That is different. లేబర్‌కు మాత్రం నరేగా నుంచి ఇస్తాం. మెషీన్లకు, మెటీరియల్‌కు మాత్రం అందులో ఉండే కాంపోనెంటు నుంచి తీసుకుంటాం. లేకపోతే ప్రభుత్వమే ఖర్చు పెడుతుంది తప్ప this is what is known as convergence. అన్నీ ఏరియాల్లోని గ్రామ స్థాయిలో మీకందరికీ ఇది కూడా పాఠం చెప్పాలి. Convergence of funds తీసుకు రావాలి. ఒకప్పుడు మీరు పది సంవత్సరాలు చేశారు. ఒక్క సిమెంటు రోడ్డు వేశారా, వేయలేదు. ఈ సంవత్సరం గర్వంగా చెబుతున్నాను. ఇప్పటికే 3600 కి.మీ. సిమెంటు రోడ్లు వేశాం. రాబోయే సంవత్సరం 5000 కి.మీ. సిమెంటు రోడ్డు వేస్తాం. 5 సంవత్సరాల్లో 100 శాతం సిమెంటు రోడ్లు వేస్తాం. అది చేస్తే మీకు బాధ ఎందుకు? సహజంగా మీకు భయముంటుంది, ఎందుకంటే మరలా మీకు ఓట్లు పడవని. మరలా గెలవరని భయముంటుంది. కాబట్టి ఆ భయంతో అడ్డుపడొద్దండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో 83,29,881 కుటుంబాలుంటే దీనికి సంబంధించి 1 కోటి 76 లక్షల మంది ఉపాధి కూలీలుగా నమోదు చేసుకోగా ప్రభుత్వం కేవలం 58 లక్షల మందికే పనులు కల్పిస్తోంది. ఇది అఫిషియల్ రికార్డు. ఇక్కడ ఆ దివంగత నేత, ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు బ్రతికి ఉన్నప్పుడు NREGA ఫండ్స్ మొత్తంలో మెటీరియల్ కాంపోనెంటు లేదు, అంతా లేబర్ కాంపోనెంటు మాత్రమే. నేరుగా పోస్ట్ ఆఫీసులలో, బ్యాంకులలో అకౌంట్లు ఓపెన్ చేసి నేరుగా వాళ్లకు ట్రాన్స్‌ఫర్ చేసిన పరిస్థితి ఆరోజులలో ఉంది. అక్కడ నుంచి నీరుగారుస్తూ పాలసీలల్లో మార్పులు తెస్తూ మెటీరియల్ కాంపోనెంటు పెంచుతూ పోయి ఇవేళ మెటీరియల్ కాంపోనెంటు ఈ స్థాయికి తీసుకు వచ్చే కార్యక్రమం జరుగుతున్నది. ఇవేళ నేను ఒకటి చెబుతున్నాను. మనం ఇక్కడ చట్టాలు చేసే సభలో ఉన్నాం. (మైకు కట్ చేయబడింది).

**4.40 PM (44)**

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఇరిగేషన్ అయిపోయింది. ఇప్పుడు నరేగాకు వచ్చాం.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (మైక్ లేకుండా) : ఆయన గంటసేపు మాట్లాడారు, మాట్లాడిన తర్వాత నాకు మైక్ ఇచ్చారు. మరలా నా మైక్ కట్ చేసి ఆయనకు మైక్ ఇవ్వడమేమిటి అధ్యక్షా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అంటే మీరు చెప్పేది వింటుంటే మీకు అవగాహన లేదని చెప్పాలి. మీకు అవగాహన లేదు. నరేగా (NREGA) ఎవరి పాటికి వాళ్లు చేసుకోవడానికి వీల్లేదు.

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒక వెబ్‌సైట్‌ని పెట్టింది. ఎక్కడికక్కడ బుక్ చేసినప్పుడు మెటీరియల్ కాంపోనెంటు 40 శాతం కంటే క్రాస్ కావడానికి వీల్లేదు. లేబర్ కాంపోనెంట్ కూడా ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు డైవర్ట్ చేయడానికి వీల్లేదు. రూల్స్‌ని ఫ్రేమ్ చేశారు. దాని ప్రకారమే ఢిల్లీ నుంచి డబ్బులు రిలీజ్ చేస్తారు. ఇప్పుడు ఎంత దారుణంగా మాట్లాడుతున్నారంటే, తెలియకపోతే నేర్చుకుంటే మంచిది. కానీ నాకు అర్థం కావడం లేదు. ఆయన అనుకున్నదే చట్టం అనుకుంటున్నాడు. వీళ్ల ప్రభుత్వాలు కేంద్రంలో ఉన్నాయి రాష్ట్రంలో కూడా ఉన్నాయి. చట్టాలను కూడా చేస్తాయి. ఆ చట్టాలను ఆయన ఎటూ ఫాలో కాడు, కాబట్టి ఆయన అనుకున్నదే చట్టమని చేప్పే పరిస్థితిలో ఉన్నాడు. ఇక్కడ క్లియర్‌గా 40 పర్సెంటు మెటీరియల్ కాంపోనెంట్ ఉంది. ఇప్పుడు ఏమంటున్నాడు? మెటీరియల్ కాంపోనేంటే లేదంటాడు. ఏం చెప్పాలి అధ్యక్ష? నాకైతే అర్థం కావడం లేదు. పాపం శ్రీకాంత్‌రెడ్డి గారు నేర్పించడానికి అవస్థలు పడుతున్నాడు, ఆయన వల్ల కావడం లేదు. ఏమి నేర్పిస్తాడు? అసలు ఒరిజినాలిటీ ఉంటే నేర్పిస్తారు, అసలు ఒరిజినాలిటీనే లేకపోతే నీకు ఏమి నేర్పిస్తారయ్యా? (శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి) నేను అడిగేది, సబ్జెక్టు తెలియకపోతే హుందాగా ఉంటే గౌరవంగా ఉంటుంది. ఆ స్థానానికి గౌరవం ఉంటుంది. ఆ hallowness మంచిది కాదు. ఇంతవరకు నా జీవితంలో ప్రతిపక్ష నాయకుడిలో ఇంత hallowness నేను ఎప్పుడూ చూడలేదు.

(ఈ దశలో ట్రెజరీ బెంచీల సభ్యులు 'షేమ్.. షేమ్..' అన్నారు)

నేను ఒక మాట అడుగుతున్నాను. చట్టం తీసుకురండి. మీరు హౌస్ అడ్జర్న్ చేయండి. బీఏసీ పిలుద్దాం. అందరం కూర్చుందాం. చట్టంలో ఏమి ఉందో చూసిన తర్వాత, మళ్లీ వచ్చి ఆయన్నే చెప్పమనండి, నేను ఒప్పుకుంటాను. ఏంటధ్యక్షా ఇది? పద్ధతి లేకుండా మాట్లాడటం. నాకు నోరుందని ఇష్ట వచ్చినట్లు మాట్లడటం, అవాస్తవాలను చెప్పడం, పబ్లిక్‌ని మభ్యపెట్టడం, ఎందుకు ఇవన్నీ? నేను అడుగుతున్నాను, మీరు చెప్పండి. ఈ హౌసులో మళ్లా ఒకసారి రిపీట్ చేస్తున్నాను. నరేగాలో 40 పర్సెంటు మెటీరియల్ కాంపోనెంట్ ఉందా లేదా? ఉంది. 40 పర్సెంటు జనరేట్ అవుతుంది. ఆటోమేటిక్‌గా హండ్రెడ్ పర్సెంటు చేస్తే 60 పర్సెంటు లేబర్‌కి ఖర్చు పెట్టుకోవచ్చు 40 పర్సెంటు మెటీరియల్‌కి ఖర్చు పెట్టుకోవచ్చు. ఇది జిల్లా యాజ్ ఏన్ యూనిట్‌గా ఉంది. నిన్న నాకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ప్రాంతాల్లో ఇంకా రూ.180 కోట్లు ఈ సంవత్సరం ఖర్చు పెట్టకపోతే గట్టిగా వార్నింగ్ ఇచ్చి ఈ నెలంతా మెటీరియల్ కాంపోనెంట్ మొత్తం బుక్ చేయించాను. లేకపోతే రూ.180 కోట్లు వృధా అయ్యేది. నిన్న కూడా నేను టెలికాన్ఫరెన్స్ తీసుకొని, మీరు ఇంకా బుక్ చేసుకోలేదు మీరు ఆ నిధులను ఉపయోగించుకోండి, మెటీరియల్ కొనుక్కోండి, సిమెంటు రోడ్లు వేసుకోండని చెప్పాము. అవన్నీ కూడా చేశాను. అదిగానీ లేకపోతే ఆ మొత్తం ల్యాప్స్ అవుతుంది. ఒక అర్థగంట ఈ హౌస్‌ని అడ్జర్న్ చేద్దాం పర్వాలేదు, వారిని కూడా రమ్మనండి, రూల్స్‌ని చదవమనండి, ఒకవేళ రూల్స్ చదివిన తర్వాత, 40 పర్సెంటు

మెటీరియల్‌కి ఖర్చు పెట్టుకోవచ్చని ఉంటే వచ్చి యాక్సెప్ట్ చేయమనండి. ఇది పద్ధతి కాదు. ఒకవేళ దానికి ఒప్పుకుంటే, మళ్లా ఒకసారి రిపీట్ చేస్తున్నాను. All MLAs, మీకు అపోజిషన్ ఎమ్మెల్యేస్‌కి నరేగాలో, ఇరిగేషన్‌లో పాఠాలు చెప్పాలి. ఇది తప్పేటట్లుగా లేదు. లేకపోతే అభివృద్ధి ఆగిపోతుంది, నా బాధ అది. కాబట్టి మీరందరూ ఓకె అనుకుంటే ఒక అర్ధగంట హౌస్ అడ్జర్న్ చేద్దాం లోపలికి వెళదాం, మొత్తం చదువుకొని వచ్చి మళ్లా సమావేశమవుదాం. నాకేమి అబ్జెక్షన్ లేదు. లేకపోయినట్లయితే నాకు తెలియదండీ నేను ఊహించుకున్నాను, కాబట్టి కరెక్టు కాదని ఆయన ఒప్పుకుంటే నాకేమి అబ్జెక్షన్ లేదు. లేకపోతే మాత్రం హౌసు అడ్జర్న్ చేయాల్సిందే, వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిందే. లోపలికి వెళ్లి అన్ని చదువుకొని మళ్లీ వద్దాం. అపోజిషన్‌లో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గారు ఉన్నారు. మీ అదృష్టం విష్ణుకుమార్ రాజు గారు మీరు ఒక్కరే న్యూట్రల్‌గా ఉన్నారు, మాతో ఉన్నా మీరు న్యూట్రల్ ఎమ్మెల్యేగా మీరు ఒక్కరే ఉన్నారు. మీరు ప్రత్యక్ష సాక్షిగా రెఫరీగా ఉండి, వచ్చిన తర్వాత మాకు జడ్జిమెంటు చెప్పాలి.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడే మాటలు నిజంగా నాకు ఆశ్చర్యంగా ఉన్నాయి. కారణమేమంటే నేను అన్నమాట ఏమంటే రాజశేఖరరెడ్డి గారి హయాంలో అప్పట్లో 100 percent Labour component ఉన్న పరిస్థితి నుంచి ఆ తర్వాత వచ్చిన పాలకులు దానిని మారుస్తూ మారుస్తూ వచ్చి ఇవ్వాళ, పాలకులు అంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే కాదు, సెంట్రల్ గవర్నమెంటు కూడా, కావాలంటే ఆ రోజుల్లో ..(మైక్ కట్ అయ్యింది)

(ఈ దశలో తమ నాయకుడికి అవకాశం ఇవ్వాల్సిందిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో లేచి నిలబడి అభ్యర్థించసాగారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా ఇది రాజశేఖరరెడ్డి చేసిన చట్టం కాదు. మీరు వినాలి (వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీకు ఓపిక ఉండాలి.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (మైక్ లేకుండా): ఆయనకు మైక్ ఇస్తారు, దానికి రిప్లై చెప్పుకునే దానికి కూడా మాకు మైక్ ఇవ్వరు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : వినయ్యా.. ఇది రాజశేఖరరెడ్డి చేసిన చట్టం కాదు.

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్‌రెడ్డి గారూ.. మీరు ఒకటి అర్థం చేసుకోవాలండీ.. Leader of the House has every right to get his mike అది ఫేవర్ కాదు. It is right.

(అంతరాయం)

దయచేసి వినండి.

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి (మైక్ లేకుండా) ః ఇవాళ నేనెట్లా చెబుతున్నాను, దానిని వాళ్లెట్లా వక్రీకరిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడిగా నా గొంతు నొక్కుతున్నారు. మాకు మైకులు రావు ఏ రకంగా న్యాయం జరుగుతుంది?

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన్‌రెడ్డి గారూ.. మీరిట్లా వైల్డ్‌గా మాట్లాడొద్దండీ. అది మీరు నేను మాట్లాడేది కాదు. This is a Legislature right… Leader of the House అడిగినప్పుడు మైక్ ఇవ్వడం It is his right అంతే తప్ప అది ఫేవర్ చేసినట్లు కాదు.

(ఈ దశలో తమ నాయకుడికి అవకాశం ఇవ్వాల్సిందిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వారి స్థానాల్లో లేచి నిలబడి అభ్యర్థించసాగారు)

మిస్టర్ స్పీకర్ ః మీరు దయచేసి కూర్చోండి. ఎస్.. జగన్మోహన్‌రెడ్డి గారూ..

శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ః అధ్యక్షా చంద్రబాబు నాయుడు గారి వక్రీకరణ నిజంగా ఆశ్చర్యంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం మొట్టమొదట ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 100 percent Labour component ఉంది. దాని తర్వాత కేంద్ర ప్రభుత్వం దానిని dilute చేసుకుంటూ వస్తుందంటే దానికి కారణం, ఇక్కడి ముఖ్యమంత్రులు దాని మీద ఒత్తిడి తీసుకొనొచ్చి మెటీరియల్ కాంపోనెంట్‌ని పెంచుకుంటూ పోతున్నారు కాబట్టే ఆ పథకంలో లేబర్ కాంపోనెంట్ తగ్గుతూ ఉంది, మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతూ ఉంది. ఇవాళ నేను చెబుతున్నాను మీ ప్రభుత్వమే ఢిల్లీలో ఉంది. మీ ప్రభుత్వమే ఢిల్లీలో ఉన్నప్పుడు ఎందుకు అది మార్చలేరు? ఏ రకంగా మీరు చెప్పలేరు నాకు అర్థం కావడం లేదు. లేబర్‌కి మేలు చేస్తున్నట్లయితే 100 శాతం లేబర్ కాంపోనెంటని ఎందుకు మార్పు చేయలేరు? నాకు అర్థం కావడం లేదు. మార్పులు మీరు చేయలేరు కారణమేమంటే, కేంద్రం ఇచ్చే డబ్బుల్లో మీరు సిమెంటు రోడ్లకు ఇదే డబ్బులు వాడాలి, పొక్లెయిన్లకు ఇదే డబ్బు ఖర్చు పెట్టాలి. చివరికి ఏమి జరుగుతుందంటే 83 లక్షల 26 వేల మంది కుటుంబాలకు సంబంధించిన కోటి డెబ్బై ఆరు లక్షల మంది ఉపాధి హామీ పని గురించి రిజిస్టర్ చేసుకుంటే, మీరు పని ఇచ్చేది కేవలం 58 లక్షల మందికి మాత్రమేనని ఆఫీషియల్ రికార్డులు చెబుతుంటే, నిజంగా ఇంతకంటే దారుణం మరొకటి ఉండదు. నిజంగా ఇదే ముఖ్యమంత్రి గారికి ఇవాళ చెబుతున్నాను. ఈ ముఖ్యమంత్రి గారు ఇవాళ దళితుల గురించి మాట్లాడారు. ఇదే ముఖ్యమంత్రి గారు అన్నారు. ఎస్సీగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా? అని అన్న ఇదే ముఖ్యమంత్రి, ఇవాళ దళితుల గురించి మాట్లాడుతున్నారంటే, నిజంగా ఇది మన ఖర్మ అనుకోవాలి. ఇదే ముఖ్యమంత్రి గారికి నేను

చెబుతున్నాను. 100 సంవత్సరాల క్రిందట మీకు నేర్పించారు. గురజాడ అప్పారావు గారు అన్నారు. 'ఎంచి చూడగా మనుజులందున మంచి చెడులు రెండే కులములు. మంచి అన్నది మాల అయితే, మాల నేనౌతా ' అని గురజాడ అప్పారావు గారు అన్నారు. 100 సంవత్సరాల క్రిందట ఆయన అన్న మాటలు, ఇవాళ ముఖ్యమంత్రిగా ఉన్న మీరు, ఎస్సీగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా? అని మీరన్న మాటలకు ఎంత తేడా? ఎస్సీల గురించి మీరు మాట్లాడుతున్నారు. నిజంగా ఎస్సీలన్నది కేవలం ఒక ఓటు బ్యాంకు క్రింద వాడుకునేందుకేన్న కార్యక్రమాన్ని మీరు చేస్తున్నారు. (మైక్ కట్ అయ్యింది.)

**సా4.50 (45)**

శ్రీ రావెల కిశోర్‌బాబు(ప్రత్తిపాడు): అధ్యక్షా.......

మిస్టర్ స్పీకర్: ఒక నిమిషం జగన్మోహన్ రెడ్డి గారు....... మినిస్టర్ గారు మాట్లాడండి.

(ఆ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, నారాయణ స్వామి, శ్రీమతి జి.చరితా రెడ్డి, శ్రీమతి వి.కళావతి, శ్రీ వి.రాజేశ్వరి, సర్వశ్రీ కె.శ్రీనివాసులు, బి.రాజశేఖరరెడ్డి, పి.అనిల్ కుమార్, ఎస్.బి.అంజాద్ బాషా, ఆర్.వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, జి.రవికుమార్, జె.వెంకట రెడ్డి, వై.ఐజయ్య, కె.గోవర్ధన్ రెడ్డి, ఎం.గౌతమ్ రెడ్డి తదితరులు వారి వారి స్థానాల్లో నుంచి బయలుదేరి పోడియం దగ్గరకు వచ్చి సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు): అధ్యక్షా, ఈ సభ సాక్షిగా ఇవాళ జగన్మోహన్ రెడ్డి గారు బాబా సాహెబ్ అంబేడ్కర్ గారిని అవమానపరుస్తూ, ఆయన పేరును కించపరుస్తూ, ఆయనకు అప్రతిష్ట తీసుకువస్తూ సభలో ఆయన మీద చర్చ జరగకుండా వారి గురించి మాట్లాడకుండా ఆయన ఆశ, ఆశయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలనుకుంటున్నటువంటి ప్రభుత్వ ఉద్దేశాన్ని అడ్డుకుంటూ, వారి యొక్క ఆశలు, ఆలోచనా విధానం, ఆయన సమ సమాజ నిర్మాణానికి సంబంధించిన భావాజాలం మా ప్రభుత్వం అమలుచేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు అపర అంబేడ్కర్ గారి లాగా ఇవాళ అనేకమైన కార్యక్రమాలను, పథకాలను, విధి విధానాలను రూపొందిస్తుంటే, దాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తూ, ఇవాళ రాజకీయ కుట్ర చేస్తున్నారు.

శ్రీ ఎస్.బి.అంజాద్ బాషా (కడప): (పోడియం దగ్గర నిల్చొని) సార్, వాళ్లు బూట్లు వేసుకుని అంబేడ్కర్ గారి విగ్రహానికి దండలు వేశారు. ఆ మహానాయకుడిని అవమానపర్చారు.

మిస్టర్ స్పీకర్: దయచేసి వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

శ్రీ కె.నారాయణ స్వామి (గంగాధర నెల్లూరు): (పోడియం దగ్గర నిల్చొని) వాళ్ల నాయకుడు అంబేడ్కర్ గారి విగ్రహానికి బూట్లు విప్పకుండా దండలు వేశారు. అందుకు గాను సభకు క్షమాపణ చెప్పాలి.

(ప్రతిపక్షపార్టీ సభ్యులు పోడియం దగ్గర నిల్చొని సభకు అంతరాయం కల్గించసాగారు)

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా..........

మిస్టర్ స్పీకర్: అచ్చెన్నాయుడు గారూ, మాట్లాడండి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత అంతరాయం కొనసాగింపు)

శ్రీమతి వి.కళావతి (పాలకొండ): సార్, గౌరవ ప్రతిపక్షనాయకుడికి మైక్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: ఇస్తానమ్మ. దయచేసి వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి. మాట్లాడండి అచ్చెన్నాయుడు గారు......... Please go back to your seats.

శ్రీ కె. అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ఎంత దౌర్భాగ్యమంటే, గౌరవ ప్రతిపక్షనాయకుడు అజ్ఞానంలో ఉన్నటువంటి వ్యక్తి ఎంత సభా సమయాన్ని వృథా చేస్తున్నాడో మనం ఒకసారి ఈరోజున పరిశీలన చేస్తే తెలుస్తుంది. జాతీయ ఉపాధి హామీ పథకం గురించి అవగాహన లేకుండా సామాన్య మానవుడు, చదువులేనోడికి కూడా ఈ పథకం గురించి అవగాహన ఉంటుంది. కానీ, ప్రతిపక్షనాయకుడికి ఆ పథకం గురించి సరైన అవగాహన లేకపోవడం మన దౌర్భాగ్యం. జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం ప్రతిపక్షనాయకుడి తండ్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారో, వారి తాత రాజా రెడ్డి గారో తీసుకురాలేదు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి చట్టం ఈ జాతీయ ఉపాధి హామీ పథకం చట్టం. ప్రజలను ఎంత మభ్యపెట్టారంటే, రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన తరువాత ఉపాధి హామీ పథకం మరి ఉండదు, ఇది రాజశేఖర్ రెడ్డి గారే తెచ్చారని మాయమాటలను ప్రజలకు వీళ్లు చెప్పారు. ఇటువంటి పథకాన్ని ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే విధంగా తీసుకువస్తుంటే, దీన్ని కూడా తప్పుదారి పట్టించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిపక్షపార్టీ సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. దయవుంచి మీరంతా కూడా ఒకసారి మీ నాయకుడి ప్రవర్తన గురించి ఆలోచించాలి. ఇటువంటి నాయకుడి క్రింద పనిచేస్తున్నటువంటి సభ్యులందరూ ఒకసారి ఆలోచన చేయాలి. ఒక అవగాహన లేదు, ఒక సబ్జక్ట్ మీద నాలెడ్జ్ లేదు, ఎవరైనా చెబితే వినే ఓపిక లేదు. ఇటువంటి నాయకుడు ప్రతిపక్షనాయకుడిగా ఉండటం మన రాష్ట్రానికి ఒక దౌర్భాగ్యకరమైన పరిస్థితి కల్గింది. అంతకంటే వేరేది లేదు. ప్రతిపక్షమంటే ప్రభుత్వం చేసినటువంటి, చేస్తున్నటువంటి కార్యక్రమాలకు ఏమైనా అదనంగా సమాచారం ఉంటే ఇవ్వాలి. తెలియకపోతే తెలుసుకోవాలి.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత అంతరాయం కొనసాగింపు)

కానీ, నేను చెప్పిందే వేదం, నేను చెప్పిందే వాస్తవం అని చెప్పి అడ్డగోలుగా వాదించే ఇటువంటి ప్రతిపక్షనాయకుడిని ఇంతవరకు చూడలేదు. దయవుంచి మీ పార్టీ సభ్యులైనా సరే, ఆయనకు చెప్పండి. లేకపోతే సభాపతిగా మీరైనా సరే ఈ సభా గౌరవాన్ని కాపాడండి. అవగాహన లేకుండా, ఆలోచన లేకుండా, సబ్జక్ట్ లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడి ప్రతిపక్ష నాయకుడు సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. ఈరోజు ఒక మంచి ఉద్దేశంతో అంబేడ్కర్ గారి యొక్క 125వ జయంతి ఉత్సవాలను ఏ రకంగా జరుపుకోవాలి, దళిత వర్గానికి, అణగారిన వర్గానికి ఏరకంగా న్యాయం చేయాలని ముఖ్యమంత్రి గారు సభలో స్టేట్‌మెంట్ ఇస్తే, నీ దగ్గర సబ్జక్ట్ ఉంటే, అదనంగా ఏదైనా సమాచారం ఉంటే, ఇంకా మంచి చేయాలనే ఆలోచన మీలో ఉంటే ఏమైనా సహకరించాలి తప్ప, ఆలోచన లేకుండా, అవగాహన లేకుండా, సబ్జక్ట్ లేకుండా ఇష్టానుసారంగా మాట్లాడి సభా గౌరవాన్ని, ఈ సభకు ఉన్నటువంటి ఔన్నత్యాన్ని కించపర్చే విధంగా చేయడం భావ్యం కాదు. మీరైనా మీ నాయకుడికి చెప్పమని ప్రతిపక్ష సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల చేత అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: ఇదేమి పద్ధతండి? సభ నడవనీయకుండా చేయడం ఏమి పద్ధతి? మీ లీడర్ మాట్లాడితే మీరు కూర్చుంటారు. లేకపోతే ఎవరినీ మాట్లాడనీయరు. వెళ్లి మీ స్థానాల్లో కూర్చోండి.

జగన్మోహన్ రెడ్డి గారు, please listen. చర్చ ప్రక్కదోవన పోతోంది. అంబేడ్కర్ గారిని వదిలిపెట్టి మిగతావన్ని మాట్లాడుతున్నారు మీరు. ఏదైనా మీరు క్లుప్తంగా మాట్లాడి ఏమైనా suggestions ఉంటే చెప్పండి. మీకు ఎంత సమయం కావాలి? ఎంత టైమ్ కావాలి?

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): Agreed అధ్యక్షా, వాళ్లు కూడా అంబేడ్కర్ గారి టాపిక్ మీదనే ఉండమని చెప్పండి. నేను కూడా అందుకు ఒప్పుకుంటాను. అంబేడ్కర్ గారి టాపిక్ నుంచి ఎందుకు రాజశేఖర్ రెడ్డి గారి టాపిక్‌లోకి వాళ్లు పోతున్నారు? వాళ్లేమో పోవచ్చు. మేం ఏమి మాట్లాడినా కూడా, బడ్జెట్ గురించి మేం ఏమి మాట్లాడినా కూడా, సలహాలిస్తున్నా కూడా అది తప్పే అవుతుంది. ఏ రకంగా అది కరెక్టు? ఈయన రావెల కిశోర్‌బాబు గారు ఇవాళ అంబేడ్కర్ గారి గురించి మాట్లాడుతున్నప్పుడు నేను వారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దయచేసి ఒక నిమిషం జగన్మోహన్ రెడ్డి గారు, నేను చెప్పేది వినండి. లీడర్ ఆఫ్ ది హౌస్ అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా ఒక సంవత్సరం పాటు ఏమేమి చేస్తారో చెప్పారు. అవి చాలవు, లేకపోతే ఇంకా పెద్దవి చేయాలంటే, మీరు చెప్పండి. మీరే ఉపాధి హామీ పథకాన్ని

తీసుకుని వెళ్లారు. దాని వల్లే చర్చ ప్రక్కకు పడింది. నా ఉద్దేశమేమిటంటే, మీరు మాట్లాడండి. You have right. కానీ, హౌస్‌లో ఎప్పుడైనా సరే intervene అయ్యే అవకాశం, హక్కు Leader of the House కు ఉంది. మీరు ఆయన్ను ఛాలెంజ్ చేస్తూ మాట్లాడటమనేది కరెక్టు కాదు. మీరు మాట్లాడండి. Confine to the subject. Give advice, please.......

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, పోనీలేండి. మీరు చెప్పిన పద్ధతి ప్రకారమే నడుచుకుందాం. సబ్జెక్ట్‌లోకే పోదాం. ఒకటే అడుగుతున్నాను. ఇదే సభలో నేను అడుగుతున్నాను. అంబేడ్కర్ గారి స్ఫూర్తి గురించి ఆశయాల గురించి, వారి 125వ జయంతి ఉత్సవాల నిర్వహణ గురించి మనం మాట్లాడుతున్నాం. షెడ్యూల్ 5 ప్రకారం Tribes Advisory Committee ఏర్పాటు అన్నది Constitutional Right. ఎస్టీలకు సంబంధించిన Constitutional right. Tribes Advisory Committee లో ట్రైబ్స్ శాసనసభ్యులు అంటే ఎస్టీ శాసనసభ్యులు 75% అంటే మూడు భాగాల మంది ఎస్టీ శాసనసభ్యులు Tribes Advisory Committee లో సభ్యులుగా ఉండాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏడు శాసనసభ స్థానాల్లో ఆరుగురు ఎస్టీ శాసనసభ్యులు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులన్న ఒకే ఒక కారణం చేత ఇప్పటివరకు Tribes Advisory Committee ని వేయకుండా ఎందుకు ఉన్నారని నేను అడుగుతున్నాను. రెండేళ్ల తరువాత Tribes Advisory Committee అన్నది Constitution లోని షెడ్యూల్ 5 ప్రకారం ఏర్పాటుకావాలన్నది Constitutional Right. అయినా ఆ కమిటీని ఎందుకు ప్రభుత్వం ఏర్పాటుచేయడం లేదని నేను అడుగుతున్నాను. ఎక్కడ మీరు అంబేడ్కర్ గారి స్ఫూర్తిని పాటిస్తున్నారని నేను అడుగుతున్నాను. నేను అడిగే వాటికి సమాధానాలు మీ దగ్గర నుంచి రావు. ఇంతవరకు కూడా నేను చెప్పిందేమిటి? ఏమైనా నేను ఇంత వరకు చెప్పిన ప్రతి అంశంలో కూడా వాళ్లకు ఏ రకంగా మేలు చేయాలనే చెబుతున్నాను. ఇవాళ కూడా నేను N.R.E.G.A. గురించి చెప్పిందేమిటి? ఈ మాదిరిగా చేస్తే వాళ్లకు మంచి జరుగుతుందనే చెప్పాను. ఈ మాదిరిగా చేయడానికి ప్రయత్నం చేయండని చెబుతున్నాను. ఈ మాదిరిగా అవసరమైతే రూల్స్ మార్చండి అని చెబుతున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ కూడా మీదే అయినప్పుడు, ఆ విధంగా మార్పులు తీసుకురండని చెబుతున్నాను. ఇది చేస్తే మంచిది అని సలహాలిస్తున్నాను. సలహాలిస్తున్నా కూడా తీసుకునే పరిస్థితిలో కూడా మీరు లేకుంటే, దాంట్లోకి కూడా వక్రీకరణ తీసుకుని వచ్చి, దాంట్లో కూడా ఏవేవో మాట్లాడే ప్రయత్నం చేయడం ధర్మమేనా అని అడుగుతున్నాను.

MR SPEAKER: Please, come to the subject. సబ్జెక్ట్‌లోకి రండి.

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి: అధ్యక్షా, మీ మాటను గౌరవించి, We struck to the topic and we are yielding also కానివ్వండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా.........

MR SPEAKER: Now, you have concluded Jagan Mohan Reddy garu........

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): Yes, Sir.

MR SPEAKER: O.K. Gollapalli Surya Rao garu... గౌరవ సభ్యులందరికి కూడా చెప్పేదేమిటంటే, క్లుప్తంగా, స్పెసిఫిక్‌గా, సింపుల్‌గా కంక్లూడ్ చేయండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా, తమరు చెప్పినట్టుగానే నేను మాట్లాడతాను. అధ్యక్షా, ఈ భారత దేశంలో ఎక్కడైనా ఏ సభా వేదిక మీద నుంచైనా ఈ భారత జాతి గురించి మనం మాట్లాడుకునేటప్పుడు అంబేడ్కర్ లేనటువంటి భారతదేశం, భారతదేశంలో అంబేడ్కర్‌ని ఉదాహరణకు తీసుకుని మాట్లాడుకునే ఈ భారత దేశంలో అంబేడ్కర్ గారి యొక్క 125వ జయంతి సందర్భంగా ఈ ప్రభుత్వ పక్షాన తీసుకున్నటువంటి నిర్ణయాలు ఒక విశాలమైనటువంటి భావాలతో, ఈ రాష్ట్ర ప్రగతికి లేకపోతే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అణగారిన వర్గాలకు ఏదైనా వేదిక ఉందంటే, అది అంబేడ్కర్ జీవితమే అనేటటువంటి ఒక గొప్ప ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినంటువంటి లేదా ఈ సభకు సమర్పించినటువంటి ఈ నివేదికను చూసి నిజంగా మేం హర్షిస్తున్నాం. ఇవాళ నేను గమనిస్తున్నాను. ఈ బడ్జెట్ సెషన్ అంతా అణగారినటువంటి లేదా అణిచివేతకు గురైనటువంటి ఒక పక్షంగా, ఆహంకారం, అధికారం మాత్రమే...

(ఆ సందర్భంలో ప్రతిపక్షసభ్యులు వారి స్థానాల్లో నిల్చొని సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారి ప్రసంగానికి అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, ఇప్పుడు మీరు గొప్ప విశాలమైనటువంటి ప్రజాస్వామ్యవాది. అందుచేత మీరు ఈ సభను సరైనటువంటి సమయంలో కంట్రోల్ చేసి, సభను ఒక సక్రమమైనటువంటి ప్రజాస్వామ్యబద్ధంగా నడిపించడానికి మీరు చేస్తున్న కృషిని మేం అభినందిస్తున్నాం. గమనిస్తున్నాం. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి అనేకానేకమైన పథకాలు, కార్యక్రమాలు దళిత పక్షాన చేసినటువంటివి, చేపట్టే కార్యక్రమాలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎందుకంటే, నేను మీరు చెప్పినట్టుగానే క్లుప్తంగానే మాట్లాడుతున్నాను.

MR SPEAKER: O.K. please, no controversial.......

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా, మేమందరం కూడా అణిచివేతకు గురైనటువంటి వారమే. ఏదో తపన మాలో ఉంది. ఈ రాష్ట్ర ప్రజలకు,ఈ రాష్ట్ర ప్రయోజనాలకు, ఈ రాష్ట్రం మరల అనేక

సంవత్సరాలు ఈ నవ్యాంధ్రప్రదేశ్ ప్రపంచంలోనే తెలుగుజాతికి మరల పూర్వవైభవం తీసుకురావడం కోసం ఆరాటం మా వైపు కనబడుతుంటే, ఇటువైపు....

(ఆ సందర్భంలో ప్రతిపక్షసభ్యులు వారి స్థానాల్లో నిల్చొని సభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారి ప్రసంగానికి అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, ప్లీజ్.......

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, వాళ్లు నన్ను అంటున్నారు... వాళ్ల యొక్క ఆలోచనను నేను మీకు మనవి చేస్తున్నాను. అనేకమంది మహానుభావులు. గురజాడ గారి గురించి గానీ, జాషువ గారి గురించి గానీ, భీమన్న గారి గురించి గానీ, ఇలాంటి గొప్ప మహాకవులందరూ మన భారతదేశంలో జన్మించారు. వాళ్లందరి తపన, ఆలోచన, ఆవేదన ఏమిటంటే ప్రతి మనిషిని మానవతా దృక్పథంతో చూడమనేదే ఆనాటి గొప్ప వాళ్ల కలలు, ఆలోచనలు, ఆవేదన.

**5.00PM (46)**

దానికి అనుగుణంగానే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అణగారిన వర్గాలకు సమానత్వం కావాలి. వారికి సౌభ్రాతృత్వం కావాలి. వాళ్లను అభివృద్ధిలో భాగస్వాములను చెయ్యాలి. వారు సమాజంలో పీస్తున్న స్వేచ్ఛా వాయువులు సమానంగా పీల్చుకునే వ్యక్తులుగా తయారు చేయాలనే తపన ప్రభుత్వ పక్షాన కనిపిస్తుంటే దానిని వారు హేళనగా చూస్తున్నారు. అందుకే అంటారు “He is a Father of the Indian Constitution అని అంబేడ్కర్ గారిని“.

రెండు వేల సంవత్సరాలు ఈ భారతదేశంలో వందలాది మంది సామ్రాజ్యవాదులు చక్రవర్తులు, రాజులు, మహారాజులు, సామంతులు, రెండువేల సంవత్సరాలు ఈదేశాన్ని పరిపాలించారు. నిజమైన భారతదేశం ఈ 68 సంవత్సరాల నుండే ఉంది. రెండు వేలసంవత్సరాల భారతదేశం, భరత ఖండం, ఆఫ్ఘనిస్తాన్ నుండి భర్మాదేశం నుండి, హిమాలయాలు దగ్గర నుండి శ్రీలంక వరకు ఉన్నటువంటి భరత ఖండం వందలాది మంది సామంతులు, చక్రవర్తులు, పరిపాలించినటువంటి ఈదేశం 68 సంవత్సరాల నుండి మాత్రమే ఇదొక నిజమైన ప్రజాస్వామ్య భారతదేశంగా పరిగణలోకి తీసుకోవాల్సిన వయస్సు 68సంవత్సరాలే.

ఈదేశాన్ని నిర్మించిన వారు డా.బాబాసాహెబ్ అంబేడ్కర్. ఏదైతే ఆయన ఆకాంక్షించారో మీరన్నట్లు, ప్రభుత్వాలు అనుకున్నట్లుగా పొలిటికల్ రిజర్వేషన్స్ ఉన్నాయి. పంచాయితీ సభ్యుని దగ్గరనుండి పార్లమెంట్ సభ్యుని వరకు రిజర్వేషన్స్ ఉన్నాయి. అటెండర్ దగ్గర నుండి ఐఏఎస్ వరకు రిజర్వేషన్స్ ఉన్నాయి. అంబేడ్కరు ఏదైతే నాప్రజలకు సమానత్వం కావాలని, ఆర్థిక సమానత్వం కావాలని

కోరుకున్నారో, అది వచ్చిన రోజునే, దేశంలో నా మనష్యులను మనష్యులుగా గుర్తిస్తారనే ఆకాంక్షను నిజంగా చూస్తున్నప్పుడు సబ్‌ప్లాన్ కేటాయింపులు, వాటి వినియోగింపుల తీరును చూస్తున్నప్పుడు మేము గర్వపడుతున్నాం. గత 7–8 సంవత్సరాలుగా ఇస్తున్నారు ఉన్నాయి ఆనోట్ ప్రతి ఒక్కరిదగ్గర ఉంది. నేను వాటి జోలికి వెళ్లడం లేదు. ఈ రెండు సంవత్సరాలుగా మా పక్షానికి సబ్‌ప్లాన్ కేటాయింపుల ద్వారా చేకూరిన ఆర్థిక అభివృద్ధి ఏదైతే ఉందో అది ఈ రెండు సంవత్సరాలుగానే ఉంది. ముఖ్యమంత్రిగారు పెట్టిన ప్రతిపాదనతో మా బిడ్డలయొక్క భవిష్యత్తుకు పునాదులు నవ్యాంధ్రప్రదేశ్‌లో పడుతుందనే ఆశ కలుగుతుంది.

అందుకే ఆనాడు గౌతమ బుద్ధుడు కూడా అంబేడ్కరు లేనటువంటి భారతదేశాన్ని చూడలేం... అంబేడ్కర్ మాటను ఎలా మననం చేసుకుంటామో, గౌతమ బుద్ధుడు లేనటువంటి అంబేడ్కర్‌ను మనం చూడలేము. అమరావతి రాజధాని అంటే ప్రపంచం గర్వపడుతుంది. యావత్ భారత జాతి గర్వపడుతుంది.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్... కంక్లూడ్..

శ్రీ జి.సూర్యారావు : నిజంగానే అంబేడ్కరు అన్న గౌరవం కాని, అంబేడ్కరు మహనీయులు నిర్మించినటువంటిది ఈ సభ అనే అలోచన వీరికి లేదు. పార్లమెంట్ కాని, శాసనసభలు కాని, న్యాయవ్యవస్థ, ఎగ్జిక్యూటివ్ కాని అంబేడ్కర్ గారి ఆలోచనా విధానాలే. అణగారిన వర్గాలకు నుండి వచ్చిన ఒక శాసనసభ్యునిగా నేను మాట్లాడుతుంటే, నన్ను మాట్లాడనీయకుండా అడ్డుపడటం దురదృష్టకరం.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్... కంక్లూడ్. Please be brief and conclude.

శ్రీ జి.సూర్యారావు : స్పీకర్ సార్, ఈసభలోనే గమనించాం. దేశం మీద భక్తి లేదు. రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన చట్టాల మీద విశ్వాసం లేనటువంటి వ్యక్తులు అక్కడ కూర్చోవడం మన దురదృష్టం. 1950 జనవరి 26వ తారీకున ఎదైతే స్వతంత్ర భారతదేశంగా స్వాతంత్ర్యపు హక్కుతో ఏరోజైతే ఆవిర్భవించిందో ఆరోజు నుండి లెక్కేసుకుంటే 68 సంవత్సరాలు అయింది. నిజమైన భారతదేశం ఈ 68సంవత్సరాలు నుండే. అంబేడ్కరు గారి నిర్మించిన ఈ చట్టసభల్లో మనం మాట్లాడుకుంటున్నామంటే వారికి ఏమాత్రం కూడా అవగాహన కలుగడం లేదంటే నేనేమి చేయలేను.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

ఏది ఏమయినా మా ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన విధానాల్ని రాబోయే రోజుల్లో అమలు చేయడం జరుగుతుంది. ఈదేశంలో అంబేడ్కర్ రచనలు ఉన్నాయి. చాలా రచనలు ఉండగా ఇంకా మరికొన్ని రచనలు తెలుగు అనువాదంలోకి రాలేదు. అంబేడ్కరు గారి పేరుతో అవసరం అయితే యూనివర్శిటీని కూడా పెట్టుకోవాలి. ఇప్పటికే డా.బీఆర్ అంబేడ్కర్ ఓపన్ యూనివర్శిటీ ఉమ్మడి రాష్ట్రంలో ఉంది.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః సూర్యారావు గారూ.. లాస్ట్ సెంటెన్స్ ఫర్ యు..

శ్రీ జి. సూర్యారావు ః స్పీకర్ సార్.. స్పీకర్ సార్ ఏదైతే ముఖ్యమంత్రిగారి విజన్ ఉందో దళిత వాడల్లో మంచి రోడ్లు, మంచినీరు, స్కూల్స్ భవనాలుండాలి విద్యుత్ సౌకర్యం ఉండాలి అని ఏదైతే వారి విజన్ ఉందో అది మాకు సంతృప్తిని కలుగజేస్తుంది. సబ్‌ప్లాన్ వచ్చిన తరువాత గ్రామాల్లో రూ.20-40లక్షల వరకు కొన్ని గ్రామాల్లో రూ.1.00కోటితో కూడా పనులు చేస్తూ అభివృద్ధి పథంలో నడుస్తోంది. భవిష్యత్తులో కూడా చక్కని యూనివర్శిటీ అంబేడ్కరు పేరుతో ఉండాలి. భవిష్యత్తు కోసం అంబేడ్కరు గారి రచనలను తెలుగులో అనువాదం చేయాలి. మహారాష్ట్ర , కర్నాటక రాష్ట్రాల్లో చూశాను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అంబేడ్కరు గారికి ఇస్తున్న గౌరవం మాటలతో చెప్పలేనటువంటిది. అధునాతన పరిశోధనా కేంద్రం అంబేడ్కరు గారి పేరుతో రావాలి.

శ్రీ కె.శ్రీనివాసులు (కోడూరు)ః అధ్యక్షా, ఈరోజు డాక్టరు బిఆర్. అంబేడ్కరు గారి 125వ జయంతిని పురస్కరించుకొని ఈశాసనసభలో వారిపై చర్చించుకోవడం చాలా అభినందనీయం. పెద్దలు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు అంబేడ్కర్ గారు దేశంలోనే ఉత్తమ నాయకుడుగా ఉంచుకోవడం సంతోషం. ఆయన ఒక చిన్నకుటుంబంలో జన్మించి ఎన్నో దేశాల్లో విద్యాభ్యాసం చేసి ఆయన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా డ్రాఫ్టింగ్ కమిటీకి ఛైర్మన్ అయ్యారు. వారు చేసిన ఎన్నో పదవులు మనకు తెలుసు. వారు చదువుకునే రోజుల్లో ఉన్న అంటరాని తనం కావచ్చు, చివరకు రాజకీయాల్లో కూడా అంటరాని తనం ఉండేది. అంబేడ్కరు ఎస్సీ,ఎస్టీ బీసీలకే కాదు ఆయన ఒక దేశ సంపద.

డా.బి.ఆర్. అంబేడ్కరు గారి 125వ జయంతిని పురస్కరించుకొని మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారి ఆదేశాల మేరకు మేం విజయవాడలో డా.బి.ఆర్.అంబేడ్కరు యొక్క జయంతి పుష్కరాలను మొదలుపెట్టాం. ఆరోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వైఎస్‌ఆర్ పార్టీ పండుగ జరుపుకుంది.

**5.10 pm (47)**

అధ్యక్షా, మేము ఒకటే అడుగుతున్నాము. ఈరోజు అంబేడ్కర్‌గారి 125వ జయంతి ఉత్సవాలు. మీరు ఏదైతే ఆయన ఆశయాలు, ఆయన ఉన్నత విలువలను కొనియాడుతున్నారో, ఈరోజు చాలా వాటిలో, మీరు పెట్టిన పథకాలు ఏవైతే ఉన్నాయో, ఎక్కడా కూడా కనీసం మా కనుచూపు మేరలో కనపడడంలేదు. ఈరోజు మేము రిక్వెస్ట్ చేసుకొంటున్నాము. ఈరోజు అంబేడ్కర్‌గారి మీద చర్చ జరుగుతుంది కాబట్టి, కొద్దిగా మాకు సమయం ఇవ్వండి. డా. బి.ఆర్.అంబేడ్కర్‌గారి ఆశయాలు ఏవైతే ఉన్నాయో, ఏదైతే ఎస్సీ, ఎస్టీలు ground level నుంచి up lift రావాలని, అందరితో సమానంగా పైకి రావాలని ఆయన ఆశయాలు ఏవైతే ఉన్నాయో, అవి ఎక్కడా కూడా కనపడలేదు, ఎక్కడా అమలు కాలేదు. గతంలో దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు చాలా పథకాలు పెట్టారు. చాలా పథకాలలో ప్రతీ ఒక్కటి కూడా free of cost ఉండేది. అంటే free of cost ఉన్న ప్రతీ దానిలో 80 శాతం మంది దళితులే ఉండేవారు. ఆరోగ్య శ్రీ గాని, పావలా వడ్డీ గాని, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివన్నీ కూడా.

అధ్యక్షా, ఈరోజు అడుగుతున్నాను. ఈరోజు ప్రభుత్వానికి మేము కొన్ని సూచనలు చేస్తున్నాము. దాదాపు రెండు సంవత్సరాలనుంచి ఎక్కడా కూడా ఒక బ్యాక్‌లాగ్ పోస్టు భర్తీ చేయలేదు. అదేవిధంగా దాదాపు రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ కమీషన్‌ను reconstitute చేయలేదు. గతంలో దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఆయన ఎస్సీ కమీషన్ వేశారు. నేను ఇంకొకటి అడుగుతున్నాను. ఎస్సీ కమిషన్ వేయకపోగా, ఏదైతే ఎస్సీ కార్పోరేషన్ ఉందో, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ కార్పోరేషన్‌లో కూడా చట్టబద్ధత తేకపోగా ఏదైతే జన్మభూమి కమిటీ పెట్టారో దాంట్లో ఎస్సీలను పూర్తిగా రుణాలకు అర్హులు కాకుండా చేస్తున్నారు.

అదేవిధంగా ఈరోజు హౌసింగ్‌లో చూసినట్లయితే, ఈ రెండు సంవత్సరాల్లో ఎక్కడా ఇండ్లు ఇచ్చిన పరిస్థితి లేదు. అదేవిధంగా ఎస్సీ కాలనీలలో ఎక్కడా కూడా మౌలిక సదుపాయాలు లేవు. ఈరోజు చాలా పథకాలు పెడుతున్నామని అంటున్నారు. మౌలిక సదుపాయాలు లేవు, ప్రధానంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 68 సంవత్సరాలు అవుతున్నా కూడా, ఇంతవరకు ఎక్కడా గాని, చరిత్రలో ఎస్సీ కాలనీలపైన కరెంటును ఆపుచేసి, వాళ్లపైనా దాడిచేసే పరిస్థితి మొట్టమొదటగా ఈ తెలుగుదేశం ప్రభుత్వంలోనే చూస్తున్నాను. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా drive పెట్టారు. ఎస్సీ కాలనీలకు పైన కరెంట్ తీసేసి మొత్తం మీటర్లు పెట్టారు. మేము ఒక సలహా ఇస్తున్నాము. ఏదైతే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఉందో, ఏదైతే జనాభా దామాషా ప్రకారం ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 7 శాతం ఇస్తున్నామో, దాంట్లోనే వాళ్లకు మీటరు కూడా కనెక్ట్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అదేవిధంగా మీద్వారా ఈ ప్రభుత్వాన్ని ఇంకో విషయం అడుగుతున్నాను. ఈరోజు దాదాపు NSFDC కింద గాని, అదేవిధంగా ఎస్సీ కార్పోరేషన్‌కు గాని ఎక్కడా కూడా బ్యాంక్ లింకేజీ ప్రోగ్రాం లేకుండా నేరుగా ఎస్సీలకు బెనిఫిట్ కలిగించే విధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

MR SPEAKER: Ok, please conclude.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులుః అధ్యక్షా, ఈరోజు మీరు చూసినట్లయితే, చాలా ప్రాంతాల్లో ఎక్కడా కూడా మౌలిక సదుపాయాలు, రోడ్లు, రహదారులు లేని పరిస్థితిని ఈరోజు మనం చూస్తున్నాము. మునిసిపాలిటీలోగాని, వేరే వాటిలో కూడా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించిన పరిస్థితి లేదు. ఈరోజు మునిసిపాలిటీలో దాదాపు వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులున్నారు. పని మాత్రం ఇంతకుముందు కేవలం కాంట్రాక్టరుకు ఇచ్చేవాళ్లు, ఇప్పుడు state wide వర్క్ మొత్తం outsourcing కు ఇచ్చే పద్ధతి నడుస్తోంది. ఇటీవలే చాలామంది అసెంబ్లీకి వచ్చి మా పరిస్థితిని అసెంబ్లీలో వివరించి, మాకు న్యాయం చేయండీ అని అడిగారు.

నేను ఒకటే అడుగుతున్నాను. ఇందాకే చెప్పాము. అంబేడ్కర్‌గారి ఆశయాలు గాని, ఆయన విలువలు గాని ఒక్క ఎస్సీ, ఎస్టీలకే కాదు, యావత్తు భారతదేశానికి, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్క మనిషికీ అవసరమని మీద్వారా నేను తెలియజేస్తున్నాను.

MR SPEAKER: Ok, please conclude.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులుః అధ్యక్షా, కడప నడిబొడ్డులో, సచివాలయం వలె ఉన్న కడప Collectorate లో అంబేడ్కర్‌గారి విగ్రహం పెట్టుకోమని అనుమతి ఇచ్చిన తరువాత, అంబేడ్కర్‌గారి విగ్రహం పెడితే, మొన్న స్వయాన కలెక్టరుగారే దానిని ధ్వంసం చేయించి demolition చేసిన పరిస్థితి ఈరోజు మన రాష్ట్రంలో చూస్తున్నాము. ఇంతకన్నా దారుణం ఏముంటుంది? (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు షేమ్ షేమ్ అని అన్నారు) కచ్చితంగా అంబేడ్కర్‌గారి విగ్రహం మళ్లీ నెలకొల్పాలని మీద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాము.

(ఈ సందర్భంలో సాంఘిక సంక్షేమ శాఖామంత్రి శ్రీ రావెల కిషోర్‌బాబుగారు సమాధానం చెప్పేందుకు నిలబడ్డారు)

MR SPEAKER: Ok, please conclude. Please be seated.

శ్రీ కొరముట్ల శ్రీనివాసులుః మినిష్టరుగారూ ఒక్క నిమిషం ఉండండి సార్, ఇందులో ఎవర్నీ విమర్శించలేదు. సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగారు స్వయాన డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారికి కనీసం తన

చెప్పులు విప్పకుండా నేరుగా దండ వేసిన ఘనత ఆయనది. ఇంకొకటి, మేము ఒకటే.. (మైకు నిలిపివేయబడింది)

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, అలాగే సభ్యులు శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (మైకు లేకుండా) మట్లాడుతూ రూల్ 344 ఏమైందని గౌరవ సభాపతిని అడిగారు.)

మిస్టర్ స్పీకర్: ఇప్పుడు, డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన, అందులోని అంశాల్ని ఈ సభ పూర్తిగా బలపరుస్తుంది, వారియొక్క ఆదేశాలు, ఆదర్శాలను కొనసాగించవలసిందిగా కోరుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఒక అభినందన తీర్మానాన్ని ప్రవేశపెడతారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఈరోజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన రోజు. ఒక సుదినం కూడా. ఒక మహా నాయకుడు తెలుగుదేశం పార్టీ పెట్టిన సందర్భం. అలాంటి సందర్భంలో ఇక్కడ సభలో కూడా (1) పట్టిసీమను పూర్తి చేసుకుని, ఇప్పుడే దానిగురించి సభలో కూడా మనం చర్చ చేసుకున్నాము. ఇది రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తయారుచేయడానికి పనికొస్తుంది. (2) బడుగు, బలహీన వర్గాలను ఏవిధంగా అభివృద్ధి చేయాలి, అంబేడ్కర్ స్ఫూర్తిని ఏవిధంగా ప్రజలలోకి తీసుకువెళ్లాలో దానిని కూడా చర్చించుకున్నాము.

(3) నిన్ననే సినిమా ఫీల్డ్‌లో జాతీయ అవార్డులు వచ్చాయి. ఒకటి 'బాహుబలి', రెండవది 'కంచె'. ఈ రెండు సినిమాలకు అవార్డులు వచ్చాయి. ఈరోజు మీరంతా చాలామంది సినిమాలు చూసే ఉంటారు. 'బాహుబలి' కి జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా అవార్డు రావడం, అదేమాదిరిగా one of the best technologies గా రావడం చాలా గర్వించదగ్గ విషయం. దీని రచన గాని, నటన గాని, దర్శకత్వం గాని ఇలాంటివన్నీ కూడా మనం చూసినప్పుడు, ఆ పిక్చర్‌ని చూసినప్పుడు one of the most beautiful pictures గా వచ్చింది. అందుకే ఎంపిక అయింది. అదే సమయంలో మనం ఒకసారి చూస్తే, తెలుగుదేశం పార్టీ ఒక మహా నటుడు ఎన్.టి. రామారావుగారు పెట్టిన పార్టీ. అదేమాదిరిగా పార్టీకి సినిమా రంగంతో ఎప్పుడూ అవినాభావ సంబంధం ఉండేది. దీంట్లో కూడా ఒకసారి పూర్వపరాలకు పోతే, కీర్తి శేషులు బి.ఎన్.రెడ్డిగారు, శ్రీ ఎల్.వి. ప్రసాద్‌గారు, చిత్తూరు నాగయ్యగారు, ఎస్.వి. రంగారావుగారు, ఎన్.టి. రామారావుగారు, అక్కినేని నాగేశ్వరరావుగారు, శ్రీమతి భానుమతి, శ్రీమతి సావిత్రి ఇలాంటి వారు చాలామంది భాషలకు, ప్రాంతాలకు అతీతంగా కీర్తి ప్రతిష్టలు పెంచి, ఈరోజు ఒక గౌరవాన్ని తీసుకొచ్చారు. తెలుగు జాతి యొక్క ఆత్మ గౌరవాన్ని ప్రపంచం మొత్తం చాటి చెప్పిన నటుడు ఎన్.టి.రామారావుగారు. (అధికార పార్టీ సభ్యుల చప్పట్లు) ఆ విధంగా ఎప్పటికప్పుడు ఇవన్నీ కూడా జరుగుతూ వచ్చాయి. అయితే ఈరోజు సాంకేతిక ప్రతిభతో ఒక బ్రహ్మాండమైన పిక్చర్‌ని, సత్తాని

కూడా విశ్వ వ్యాప్తంగా బ్రహ్మాండంగా చాటి చెప్పిన పిక్చర్ 'బాహుబలి'. దీనిని డైరెక్ట్ చేసిన శ్రీ రాజమౌళి గారిని కూడా, అదేమాదిరిగా ఆ పిక్చర్‌లో నటించిన నటీనటుల్ని, సాంకేతిక సిబ్బందిని, అందర్నీ కూడా మనం అభినందించాల్సిన అవసరముంది. ఎందుకంటే ఈరోజు మనం చూస్తే, మన యొక్క ప్రతిభ మన రాష్ట్రంలోనే కాకుండా, విదేశాలకు కూడా చాటిచెప్పే పరిస్థితి తీసుకొచ్చారు. ఒకప్పుడు సినిమా రంగం మన రాష్ట్రంలో చూస్తే పదుల కోట్ల రూపాయలలో వ్యాపారం ఉంటే, దానిని వందల కోట్ల రూపాయలకు తీసుకుపోయిన ఘనత ఈరోజు శ్రీ రాజమౌళిగారి లాంటి డైరెక్టరుకు దక్కింది. అంటే టాలెంట్‌లో మన వాళ్లు ప్రపంచంలో ఎవ్వరి కంటే తక్కువ కాదు అని నిరూపించుకున్నారు. బ్రహ్మాండంగా చేశారు. దీనికి మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఈ సభలో మీద్వారా కూడా ఒక తీర్మానం పెట్టి వాళ్లందర్నీ కూడా అభిమానించాల్సిందిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఇటీవలే శ్రీ రాజమౌళిగారికి పద్మశ్రీ అవార్డు ఇచ్చారు. అదే మాదిరిగా ఈ పిక్చర్ కూడా బ్రహ్మాండంగా విజయవంతమైంది.

రెండవది ఇంకో పిక్చర్ కూడా, ఈరోజు ఈ సందర్భంగానే రెండవ ప్రపంచ యుద్ధం నేపథ్యంలో నడిచే ఒక కథను తీసుకుని, మానవ సంబంధాలను ఎంతో ఉన్నతంగా చిత్రీకరించిన సినిమా 'కంచె'. ఈ సినిమా అయితే ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా జాతీయ అవార్డుకు ఎంపిక కావడం చాలా సంతోషం. ఈ పిక్చర్‌లో మనుషులు కులాల పేరుతో, మతాల పేరుతో, ప్రాంతాల పేరుతో తమ మధ్య నిర్మించుకున్న కంచెలను, అడ్డుగోడలను ఏవిధంగా తొలగించుకోవాలో ఈ సినిమాలో చూపించడం జరిగింది. సమాజానికి పెద్ద సమస్య ఈ కులము, మతము, ప్రాంతము. వీటికి అనుగుణంగా మనమందరం ముందుకుపోవలసిన అవసరముంది. అలాంటి సినిమా బ్రహ్మాండంగా తీశారు. ఈ సినిమా తీసిన దర్శకుడు శ్రీ క్రిష్ గారిని, నిర్మాతని, ఇందులో నటించిన నటీనటుల్ని, సాంకేతిక సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

**5.20pm (48)**

ఈరోజు తెలుగువారి ప్రతిష్టని జాతీయ స్థాయిలోకి తీసుకుపోయిన ఈ రెండు సినిమాల యొక్క డైరెక్టర్లనీ, నిర్మాతలనీ, నటీనటుల్ని, సాంకేతిక సిబ్బందినీ మనస్ఫూర్తిగా ఈ సభ ద్వారా అభినందిస్తే సబబుగా ఉంటుంది. వారిని అభినందించాల్సిందిగా మీద్వారా తీర్మానం పెడితే ఇంకా బాగుంటుంది. మీరు ఆ తీర్మానాన్ని చదవాల్సిందిగా మిమ్మల్ని కోరుకుంటూ, మరొక్కసారి లీడర్ ఆఫ్ ది హౌస్ గా, ముఖ్యమంత్రిగా వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను. వాళ్లంతా బ్రహ్మాండంగా చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సినిమాలు ఇంకా రావాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నిజంగా సినిమా గొప్పది. దానికి నిజంగానే అభినందించాల్సిన అవసరం కూడా ఉంది. అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్‌ను ఇక్కడ ఇవ్వాల్సి ఉంది, ఎందుకంటే చంద్రబాబునాయుడు గారు ఈ మాట అన్నారు కాబట్టి చెబుతున్నాను. ఇది Act నుండి చదువుతునానను. "the ratio of wage cost to material cost should be no less than the minimum norm of 60%." ఇదే సభలో చంద్రబాబునాయుడు గారు అన్న మాటలకు క్లారిఫికేషన్ ఇస్తున్నాను. Act లో minimum 60% ఉండాలి అని అన్నారు. Maximum ఎంతైనా కూడా పోవచ్చని చెప్తున్నారు. The ratio of wage cost to material cost should be no less than the …….. (మైకుకట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్ : 2015 వ సంవత్సరం 63 వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో భాగంగా, జాతీయ ఉత్తమ చిత్రంగా, ఉత్తమ స్పెషల్ ఎఫెక్ట్స్ చిత్రంగా 'బాహుబలి' రెండు అవార్డులను దక్కించుకుంది. ఈ ఘనత దక్కిన తొలి తెలుగు సినిమా 'బాహుబలి' కావడం మన తెలుగు ప్రజలందరికీ గర్వకారణం. ఈ చిత్ర దర్శకులు శ్రీ ఎస్.ఎస్.రాజమౌళి గారికి, ఈ చిత్రంలోని నటీనటులు మరియు సాంకేతిక నిపుణులకు ఈ శాసనసభ అభినందనలు తెలియజేస్తోంది.

రెండవ ప్రపంచ యుద్ధంలో జాతి, కుల వివక్ష కథాంశాలతో తెరకెక్కించిన 'కంచె' ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా ఎంపిక కావడం పట్ల, ఈ శాసనసభ అభినందనలు తెలుపుతుంది. 'కంచె' సినిమా దర్శకులు, నటీనటులు మరియు సాంకేతిక నిపుణులకు శాసనసభ అభినందనలు తెలుపుతుంది. భవిష్యత్తులో తెలుగుజాతి గర్వించే విధంగా అనేక ఉత్తమ చిత్రాలు నిర్మించాలని తెలుగు చలనచిత్ర రంగాన్ని ఈ సభ కోరుతుంది.

**Now, the House is adjourned to meet again tomorrow at 9.00 a.m.**

**(Then the House adjourned at 5.22 p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 30th March, 2016.)**